ఈనాడు
తూర్పుగోదావరి


శుక్రవారం 5 జనవరి 2018 · · 16 పేజీలు



సీపీఎం జిల్లా మహాసభల ప్రారంభం సందర్భంగా గురువారం రాజమహేంద్రవరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తలు

-వివరాలు 11లో

పట్టణ పేదలకు గృహయోగం



న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

నగరాలు, పట్టణాల్లో సొంత స్థలం ఉన్న పేదలకు గృహాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీంతో జిల్లాలో వేలాది మంది లబ్ధిపొందనున్నారు. 2017-18 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద జిల్లాకు 16,530 ఇళ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ,. రాజమహేంద్రవరం నగరాలు, మండపేట, రామచంద్రపురం, పెద్దాపురం, సామర్లకోట పట్టణాలు, ఏలేశ్వరం, ముమ్మిడివరం, గొల్లప్రోలు నగర పంచాయతీలకు మాత్రమే గృహాలు కేటాయించారు. పిఠాపురం, అమలాపురం పురపాలక సంఘాలకు ఇళ్లు మంజూరు చేయలేదు. తుని పట్టణంలో సొంతంగా స్థలం ఉన్న లబ్ధిదారులకు గత ఆర్థిక సంవత్సరంలో 1,143 గృహాలు మంజూరు చేసినా వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోయారు.

ఇంకా 340 గృహాలకు ఎవరూ దరఖాస్తులు అందజేయలేదు. జిల్లాలో రెండు నగరపాలక సంస్థలు, ఏడు పురపాలక సంఘాలకు 'అందరికీ ఇళ్లు' పథకం కింద 2016-17 సంవత్సరానికి 19,242 గృహాలు **(మిగతా 7లో)**



తునిలో నిర్మాణంలో ఉన్న ఇల్లు

దయచేసి వినండి

రైలు సమస్యల దారి పట్టిందండీ..!

- జిల్లాలో ప్రధాన రైల్వే స్టేషన్లలోనూ సౌకర్యాల లేమి
- కనీస వసతులూ కరవై ప్రయాణికుల ఇక్కట్లు
- నేడు దక్షిణ మధ్య రైల్వే జీఎం పర్యటన

-వివరాలు 3లో



సామర్లకోట స్టేషన్‌లో పట్టాలు దాటి రైలు ఎక్కుతున్న ప్రయాణికులు



కాకినాడలో వలోడర్ సందడి

కాకినాడకు గురువారం విచ్చేసిన మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా ఎస్మా వలోడర్ -7లో

లోపల...

CLASSIFIEDS

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

మనీ ట్రాన్సఫర్, టికెట్ బుకింగ్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్, కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.

BUSINESS OFFER

ICMAS - Abacus & Vedic Maths Franchisee for Rs.25K only, Ltd. Centers available, Cont. 92904 46775/ www.icmas.info

అద్భుత అవకాశం, ప్రముఖ మ్యాట్రిషన్ కంపెనీలో మీ ఏరియానుంచే బిజినెస్ చేసుకుంటూ అధిక ఆదాయం పొందవచ్చు, ఆందరూ అర్హులే, వెలపతిరావు ✆ 93470 63794.

★ రూ.75,000/-లకే పేపర్ ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం, గవర్నమెంట్ రిజిస్టర్డ్ కంపెనీ. సంప్రః 91548 29851.

కొత్త బిజినెస్ ఆఫర్: చాయ్‌బాబు చాయ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ & టీ స్టాల్స్ కొరకు సంప్రదించండి. ★ అమలాపురం మరియు విశాఖపట్నం. Contact: 90141 42345.

WEBSITES

Free Publicity, Full Business in high standards just use Google, Social Media & Digital Supports. More details ✆ 9505067556.

EDUCATION

Acquisition/ Patenership with Junior & Degree Colleges we are National Level Skills Development Organisation Looking for Junior & Degree Colleges for Acquisition or Pertering Skill Programme ✆ 9121651615 sda.org.in@gmail.com

M.B.A., M.A., M.Sc. (All Sub), B.Com., B.A., B.Sc. (All Sub), Diploma. B.Tech., M.Tech., M.Phil., Ph.D., D-Parmacy, Paramedical Courses. Blise, Mlise, Clise. Noble Institute of Education, Mangalavarapu-peta, Rajahmundry. 0883-2436376, 80083 03655

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 73964 94115, 91339 57644.

HEALTH CARE

HOME NEEDS

HOME APPLIANCES



PEOPLE CARE

OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్, వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

వృద్ధులను, పక్షవాతం, పేషెంట్లను మా Old Age Homeలో అనుభవం కలిగిన నర్సుల పర్యవేక్షణలో చేర్చుకొనబడును. మీ ఇంటివద్దకు కేర్ టేకర్స్‌ను పంప బడును. రాజమండ్రి, ✆ 83175 59228.

REAL ESTATE

FLAT FOR SALE

28 లక్షలకే 2 BHK & 3 BHK S/F & N/F Flats కాకినాడ, గోకులం గుడి వెనుక, వివేకానంద స్కూల్ రోడ్ కల్వర్ట్ దగ్గరలో అన్నివసతులతో గృహప్రవేశానికి రెడీగా ఉన్నవి అమ్మబడును కలవు. ✆ 92474 61155, 94942 56858.

రూ. 50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రాజమండ్రి, విద్యుత్‌కాలనీ 2వ వీధి, సాయిసరోవరం అపార్ట్‌మెంట్ నందు E/F, 3 BHK రెండు Flats అమ్మకమునకు కలవు (లిఫ్ట్, కార్ పార్కింగ్). ✆ 98492 85990, 99892 39821.

PLOT FOR SALE

ప్లాట్.. ప్లాట్.. సంక్రాంతి సందర్భంగా తెలుగువారికి ALTURIMA Ramrise వారి మరో నూతన వెంచర్ Opening సందర్భంగా 20,000లకే Open Plots Bookingతో 90% Bank Loan సదుపాయం, అన్ని పేమెంట్స్ కలవు (Near నన్నయ యూనివర్శిటీ). Rjy, ✆ 73829 28298, 76748 69519, 76809 67850.

రాజమహేంద్రవరంలో అల్టూరిమా ఇన్‌ఫ్రా వారి నూతన DTCP వెంచర్ నేషనల్ హైవేకు దగ్గరలో GIET, నన్నయ యూనివర్శిటీకి అనుకుని Open Plots, 90% బ్యాంక్‌లోన్, దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో DTCP హౌసింగ్ ప్రాజెక్ట్‌లో అన్ని వసతులతో Independent & Duplex ఇళ్ళు (IT Returns లేకపోయినా Loan), ఫ్రీ విజిట్. సెల్: 84639 95599.

కాకినాడ, కలెక్టర్ ఆఫీస్ నుండి 5 Km దూరంలో రామేశ్వరం వయా A.Pత్రయం, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా 14 ఎ॥ DTCP అప్రూవ్ లే-అవుట్‌లో ఇంటి స్థలాలు మరియు గృహప్రవేశానికి రెడీగా ఉన్న 2 బెడ్‌రూమ్ ఇండ్ల కొరకు 1 Lakhతో బుకింగ్, బ్యాంక్ లోన్. ✆ స్వర్ణభూమి రియల్ ఎస్టేట్స్, 70136 94484.

రాజమండ్రిలో వేమగిరి దగ్గర కొండపైన 600 చ॥గ॥ స్థలం (Plot) అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర॥ 99852 25064.

రాజమండ్రి, మున్సిపల్‌కాలనీ నందు ఈస్ట్ ఫేసింగ్ 133 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. Contact Cell: 96663 99944, 91105 58370.

మంగళగిరి - హాయ్‌ల్యాండ్ & ఎల్లక్టానిక్స్ సిటీకి 1 KM, NRI & Int. స్టేడియంకు 5 KM, రాజధానికి 2 KMలలో 70% లోన్‌తో CRDA Plots. ✆ 93948 92988, 88856 63889

శ్రీకృష్ణ హౌసింగ్ వారి సంక్రాంతి కానుక. చ॥గ॥ 1,500/-, 3,000/-, 4,500/-లలో వక్కలి DTCP ఇండ్ల స్థలములు, ప్రగతి ఇంజినీరింగ్ కాలేజ్ దగ్గరలో, కాకినాడ 4 లైన్ల ADB రోడ్‌కి చేరువలో. సెల్: 99483 27270.

కాకినాడ స్పోర్ట్స్‌సిటీకి అతిచేరువలో మెగా గేటెడ్ కమ్యూనిటీ DTCP లేఅవుట్‌లో అన్నివసతులతో ప్లాట్లు కలవు. Cont. Cell: 93931 41555, 93937 95555.

WANTED

రాజమండ్రి సిటీ పరిధిలో 300 నుండి 350 గ॥లు (100 x 300 కొలతలు) గల ఖాళీస్థలం అద్దెకు గాని, లీజుకు గాని కావలెను. Cell: 62819 17010.

TO-LET

COMMERCIAL

Multiple Vacant Lands Available for Rent/ Lease in Kakinada. Direct Parties Contact 8639473113, 8712211222.

JOBS

WANTED 1.M.B.A.-HR, 2.M.B.A.-Marketing & Finance, 3.Hardware & Networking, 4.Web Developer, 5.Telecallers, only Freshers. Send to Email: resume.vmc@gmail.com Cont: 76749 99905, Rjy.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail: irpinfratech@yahoo.in.

Hotel SVN Grand, Wanted Receptionist, Sr. Stewards, Captains, Order Taker, Security Guards/ Supervisors, Cooks. ✆ 96663 01303, Email: hrkkd@svnhotels.in

Third i Imaging we wanted Receptionist (F), X-Ray & Lab Technicians (M/F), Work at Bhanugudi Jn., Kakinada. ✆ 87907 58866.

హైదరాబాద్‌లో 5 స్టార్ హోటల్స్‌కి సర్వీస్ బాయ్స్, హెల్పర్స్, సెగ్యూర్స్ కావలెను. జీతం: 13200-15000. రూం+ భోజనం ఫ్రీ. ✆ 9550284808, 9885311366

RJY, ప్రముఖ లి॥ సంస్థలో మంచి ఆర్థికంగా సంపాదించాలని ఆలోచన ఉన్న వ్యక్తులు పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్ చేయుటకు 40 సం॥లు దాటినవారు కావలెను. ✆ 94905 80952.

రాజమండ్రి ఆఫీస్‌లో వర్క్ & ఏరియాలో లోకల్ వర్క్ చేయుటకు (Gents) కావలెను. Quf: ఇంటర్, డిగ్రీ. Age: 40 సం॥లోపు లోకల్‌వారు సంప్ర: 93462 99944.

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 7032256333, 7680801780.

WANTED SALES Staff and Helpers for Readymade Garment Shop in Rajahmundry రాజమండ్రిలో రెడీమేడ్ గార్మెంట్స్ షాపులో పనిచేయుటకు సేల్స్ స్టాఫ్, హెల్పర్స్ కావలెను. ✆ 90523 81026.

రాజమండ్రి, ఏలూరు, కాకినాడలో HR GROUP All Home Needs Store & షోరూమ్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ & గోడౌన్ ఇన్‌ఛార్జ్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. Q: 10th డిగ్రీ, జీ: 9 -11,500, A: 22- 45y, . Send Your Resume Mail Id:hrgroups997@gmail.com. ✆ 94415 46479.

ప్రముఖ MNC కన్‌స్ట్రక్షన్ కంపెనీకి VJA, GNT, Hyd కొరకు సివిల్/ టెక్నికల్ స్టాఫ్ కా॥. Q: ITI, Dip., B.Tech. Exp/ ఫ్రెషర్స్. జీ: 14-18 వేలు. ✆ 9700487797.

చెన్నైలోని- ఆంధ్రాఫుడ్ డెలివరి స్టోర్స్‌లో పనిచేయుటకు మేనేజర్స్, హెల్పర్స్, డెలివరి బాయ్స్, బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వయస్సు: 18-35, జీతం: 9000 - 12000/-. ఫ్రీ భోజనం + వసతి. ✆ 098401 66389, 099400 49814.

RJY, ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 88861 55554, 95538 12444.

కార్గో సర్వీసెస్‌లో పనిచేయుటకు లోడర్స్, టెల్లర్స్, ప్యాకింగ్ బాయిస్, సెక్షన్ సూపర్‌వైజర్స్ (స్త్రీ/పు) కావలెను. జీతం: రూ. 14000 - 19000/- Age: 18-35 లోపు. ✆ 95423 73962, 95423 27384.

జాబ్ For Male in MNC, Age: 18 to 26 సం॥ (No Fees), Direct జాబ్, సంపాదన 10,000/- with ఫ్రీ హాస్టల్. ✆ 90104 42100.

సెక్యూరిటీ మార్కెటింగ్‌లో 2సం॥ల అనుభవం, కాకినాడలో పనిచేయాలి. ఏదైనా డిగ్రీ, స్వంత వాహనం, మంచి జీతం, అలవెన్సులు, మొబైల్ సౌకర్యం, ఇన్సెంటివ్‌లు పొందవచ్చు. సురభి సెక్యూరిటీ సర్వీసెస్, కాకినాడ ✆ 7995599940

రాజమండ్రి హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి సేవలు చేయుటకు 45 సం॥లోపు వర్కర్స్ (M/F) కావలెను. జీతం: 10,000 + వసతి + భోజనం. ✆ 90002 30525.

రాజమండ్రి, హాస్పిటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (Male), 12 Hrs మరియు హౌస్‌కీపింగ్ లేడీస్ 6 Hrs డ్యూటీ కావలెను. ✆ 89777 74118, 77028 01786.

కాకినాడ, సర్పవరం జంక్షన్, సూర్య గ్లోబల్ హాస్పిటల్ ప్రక్కన ఆరోగ్య మెడికల్స్ నందు పనిచేయుటకు ఫార్మాసిస్ట్ కమ్ సేల్స్‌మెన్ మరియు సీనియర్ సేల్స్‌మెన్స్ కావలెను. ✆ 0884-2346677.

బిందు ఏరియోటర్స్ నందు ఏరియోటర్స్ మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: 95507 51166, 96182 34566.

AP ప్రభుత్వ సంస్థ APSSDC ద్వారా ఉచితముగా బ్యూటీషియన్, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ శిక్షణ ఇవ్వబడును. (SC వారికి మాత్రమే). రాజమండ్రి, ✆ 94915 99748, 94912 24536.

ప్రముఖ MNC కంపెనీలో పనిచేయుటకు (1) ఎగ్జిక్యూటివ్స్ - 7500/- + ఇన్సెంటివ్, (2) టీమ్ మేనేజర్స్ - 15,000/- + ఇన్సెంటివ్. మార్కెటింగ్‌లో అనుభవం వారికి ప్రాధాన్యత. ✆ 70138 23747.

RJY, KKD సంస్థలో ఉద్యోగం చేయుటకు Marketing సిబ్బంది మరియు Staff Urgentగా కావలెను. స్టేట్ & సెంట్రల్ Govt. ఉద్యోగులు అర్హులు, Age: 40+. ✆ 94405 79695.

RJYలో హాస్టల్‌లో పనిచేయుటకు ఏ బాదరబందీ లేని స్త్రీ వార్డెన్స్, వంట మనుషులు కావలెను. జీతం + వసతి + భోజనం. వర్క్ ఇన్ యాక్షన్, H.No. 107, మున్సిపల్ కాలనీ, ✆ 73860 96289.

ప్రముఖ రియల్‌ఎస్టేట్, కాకినాడ బ్రాంచ్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Age: below 26 yrs, జీతం + Incent. ✆ 83410 71242, 95058 31155.

పిఠాపురం 7 స్టార్ హోండా షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, హెల్పర్స్ కావలెను. ఇంటర్వ్యూ: 5-1-18. Cont: 08869-255466, 78010 21777.

RJY, రామకృష్ణ థియేటర్ ప్రక్కన ప్రముఖ లాడ్జిలో పనిచేయుటకు రూమ్ బాయ్స్, రిసెప్షనిస్ట్, వాచ్‌మెన్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 81216 07038.

Online ఎగ్జామినేషన్స్ సెంటర్‌లో పనిచేయుటకు Network, Admin., ఎలక్ట్రీషియన్ కావలెను. సంప్ర: 0883-2466333 & 95730 20514.

MARKETING / SALES

Urgent Openings for Leading Telecom Company in Rajahmundry, Retention Executive (Field/ Office) ✆ 9581586836.

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpopcorn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 76809 44361, Email your Resume. exceltrading.ind@gmail.com

FACULTY / TEACHERS

WANTED TEACHERS Higher P.S. & Social Studies. Work at School in Kakinada. ✆ 98857 76555.

TOURS & TRAVELS

10 రో॥ బద్రీయాత్ర- హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్ రైల్లో యాత్ర. తేది: 10-06-18, మనిషి ఒక్కరికి 11,999/-. Shree Rajesh Travels, Vizag. 9347559136, 9963186928.

నెక్ కోడిగుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. 3-88 పై॥
★ గోదావరి జోన్ రైతు ధర రూ. 3-88 పై॥

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనదారును బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



విరాళాన్ని ఈవోకు అందిస్తున్న దాత

వసతి సముదాయానికి మరో రూ.10 లక్షల విరాళం

అన్నవరం, న్యూస్‌టుడే : దేవస్థానంలో సత్యగిరిపై నిర్మించనున్న 138 గదుల వసతి సముదాయం(శివసదన్)కు విరాళాలు పెద్దమొత్తంలో వస్తున్నాయి. డోనర్ స్కీమ్‌లో భాగంగా ఇప్పటికే పలువురు దాతలు విరాళాలు ఇవ్వగా హైదరాబాద్‌కు చెందిన దాతలు రూ. 10లక్షల విరాళాన్ని గురువారం అందించారు. సంకు సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ వారి తల్లిదండ్రుల పేరున విరాళాన్ని చెక్కురూపంలో ఈవో జితేంద్రకు అందించారు. దాతకు ఈవో అభినందనలు తెలిపారు. డోనర్ స్కీమ్‌లో వసతి సముదాయ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశించడం, దానికి అనుగుణంగా ధర్మకర్తల మండలిలో తీర్మానం చేయడంతో ఒక గదికి రూ. 9లక్షలు చొప్పున విరాళాలు సేకరించాలని నిర్ణయించారు. అయితే ఇప్పటికే పలువురు దాతలు అంగీకారం తెలిపి విరాళాలు ఇస్తుండటంతో ఆయా వివరాలను కమిషనర్‌కు పంపి త్వరితగతిన పనులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఈరంకి జగన్నాథరావు, ధర్మకర్తల మండలి సభ్యురు సింగిలిదేవి సత్తిరాజు, సూపరింటెండెంట్ దామెర కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మెప్మా పీడీ పోస్టు మళ్లీ ఖాళీ

న్యూస్‌టుడే, కాకినాడ నగరం: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ప్రాజెక్టు డైరెక్టర్(పీడీ) పోస్టు మళ్లీ ఖాళీ అయింది. ప్రస్తుతం పీడీగా పనిచేస్తున్న కె.రత్నబాబును ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనను అమరావతిలోని ప్లానింగ్ డిపార్టుమెంట్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. రత్నబాబు 2017 ఏప్రిల్‌లో మెప్మా పీడీగా బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఏడాదికాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. అప్పట్లో ఈ పోస్టులో వైద్య, ఆరోగ్యశాఖకు చెందిన రామాంజనేయులును పీడీగా నియమించారు. కొద్దికాలానికే మరలా ఆయన్ను సొంతశాఖకు బదిలీ చేశారు. తదుపరి రత్నబాబుకు పీడీగా బాధ్యతలు అప్పగించారు. ఏడాది తిరక్కుండానే మరలా ఆయన్ను కూడా బదిలీ చేశారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	13,800
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	13,000
గటగట	9,000
కొత్తకాయ:	
గండేరా	12,000
గటగట	9,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	12000-13,000
కొత్త(పచ్చి)కాయ	12,000-13,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	3600
1 కిలోకు	260

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	250	100
చక్రకేళి (తెలుపు)	300	120
చక్రకేళి (ఎరుపు)	350	150
అమృతపాణి	300	150
బుషావళి	280	150
దేశవాళీ (కూరఅరటి)	300	150

చికెన్ ధర

కిలోకు రూ॥లలో (వెన్‌కాబ్)


ఫారంరేటు	84-00
రిటైల్ లైవ్	106-00
డ్రెస్ట్	154-00
స్కిన్‌లెస్	175-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్ -	660	46-47 కౌంట్ -	350	73-80 కౌంట్ -	270
22 కౌంట్ -	600/560	48-50 కౌంట్ -	340	82 కౌంట్ -	260
25 కౌంట్ -	500	52 కౌంట్ -	320	83-90 కౌంట్ -	250
26-30 కౌంట్ -	440	53-60 కౌంట్ -	310	92 కౌంట్ -	240
32 కౌంట్ -	420	62 కౌంట్ -	300	93-100 కౌంట్ -	230
33-40 కౌంట్ -	370	63-70 కౌంట్ -	290		
42-45 కౌంట్ -	360	72 కౌంట్ -	280		

దయచేసి వినండి... పరిష్కరించండి





జీఎం రాక నేపథ్యంలో ముస్తాబవుతున్న సామర్లకోట స్టేషన్

సామర్లకోట

రైల్వే ప్రయాణికులకు రానురాను సేవలు కుదించేస్తున్నారు. సుమారు 7 మండలాలకు ప్రధాన కేంద్రమైన సామర్లకోట రైల్వే జంక్షనులో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

✦ రైల్వే స్టేషన్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సేవలు పెంచాలి అయితే పూర్వం ఉన్న ఎఫ్ఓబీ కాలం చెల్లిందని దానిని తొలగించి పార్సిల్ కార్యాలయం వద్ద ఎఫ్‌వోబీ, లిఫ్టలను ఏర్పాటు చేశారు. ప్రయాణికులు చివరనుంచి వంతెన వద్దకు రాలేక పట్టాలు దాటి ప్లాట్ ఫారాలు మారుతున్నారు. నూతనంగా వంతెన, ఎస్కలేటర్ నిర్మించేందుకు ప్రతిపాదలు పెట్టామని చెబుతున్నారు తప్పా వాటిని నిర్మించడం లేదని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు.

✦ ప్లాట్‌ఫారాలపై పూర్తి స్థాయిలో షెడ్లు లేకపోవడంతో ప్రజలు చెట్లు నీడన, ట్రాలీలపై కూర్చుని పడిగాపులు కాస్తున్నారు. టికెట్ కౌంటర్ల వద్ద వేచియుండేందుకు పూర్వం కుర్చీలు ఏర్పాటు చేశారు. వాటిని తొలగించి ప్లాట్ ఫారంపై ప్రయాణికులు వేచిఉండే గదిలో ఏర్పాటు చేశారు.

✦ రైల్వే స్టేషన్ ఆవరణలో ఉన్న ఆసుపత్రిలో వైద్యులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదు. ఉన్న వైద్యురాలిని డిప్యుటేషన్‌పై వారానికి రెండు రోజులు ఇతర ఆసుపత్రులకు పంపుతున్నారు. దీంతో సిబ్బంది, ప్రయాణికులకు ఇబ్బంది తప్పడం లేదు.



టికెట్ కౌంటర్ల వద్ద బల్లలు తొలగించడంతో నేలపై కూర్చున్న ప్రయాణికులు

● విశాఖ నుంచి వచ్చే ఏ రైలు అయినా వాయివేగంతో కడియం వరకు దూసుకొస్తుంది. అక్కడ్నుంచి రాజమహేంద్రవరం స్టేషన్‌కు రావాలంటే కనీసం మధ్యలో పది నిమిషాలైనా ఆగాలి.

● కాకినాడకు వెళ్లే రైళ్లు సామర్లకోట వరకు పరుగులు పెడతాయి. అక్కడ్నుంచి పోర్టు నగరానికి నిమిషాల వ్యవధిలో చేరొచ్చు... కాకుంటే గంటల సమయం పడుతుంది.

● సామర్లకోట రైల్వేస్టేషన్లో లిఫ్ట్ మొరాయించడం.. ప్రయాణికులు ఆందోళన చెందడం షరామామూలుగా మారింది.

● రైల్వేపరంగా జిల్లావాసులు ఎదుర్కొంటున్న ఇలాంటి సమస్యలెన్నో ఉన్నాయి. దక్షిణ మధ్యరైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ శుక్రవారం జిల్లాకు రానున్నారు. కాకినాడ, రాజమహేంద్రవరంతోపాటు జిల్లాలోని పలు ముఖ్య రైల్వేస్టేషన్లను ఆయను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే పరంగా కొన్నేళ్లుగా జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా ప్రయాణికులు కోరుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, ఆనందనగర్ (రాజమహేంద్రవరం), భానుగుడి కూడలి (కాకినాడ), సామర్లకోట, అనపర్తి



శిథిలావస్థకు చేరిన సిబ్బంది నివాస భవనాలు

రాజమహేంద్రవరం

జిల్లాలో అత్యంత ప్రధానమైన రైల్వే స్టేషన్ రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్. ఈ స్టేషన్ నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులు నిత్యం 20 వేల మంది ఉంటారు.

✦ ఉభయగోదావరి జిల్లాలకు ప్రధాన వ్యాపార కూడలి అయిన రాజమహేంద్రవరానికి ఇతర రాష్ట్రాలకు వెళ్లేవారు, అక్కడనుంచి వచ్చే ప్రయాణికులు సంఖ్య ఎక్కువే. కొన్ని ప్రధాన ఎక్స్‌ప్రెస్‌లు ఈ స్టేషన్‌లో ఆగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వారానికి ఒకసారి ఉండే స్పెషల్‌ట్రైను ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్ (హౌరా టూ ప్రశాంతినిలయం), భువనేశ్వర్ నుంచి రామేశ్వరం, భువనేశ్వర్ పూణె, చెన్నై న్యూజల్పాయ్‌గురి(అస్సోం) రైళ్లు రాజమహేంద్రవరంలో నిలుపుదల చేయాలని ప్రజల ఆకాంక్ష

✦ విజయవాడ నుంచి విశాఖపట్నం మీదుగా వారణాసికి కొత్తరైలు ప్రతిపాదన ఉన్నా కార్యరూపం దాల్చలేదు.

✦ నగరం మధ్యలో ఉన్న గోదావరి రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఎక్స్‌ప్రెస్ రైలు 2 నిమిషాలు సమయం ఆగేలా చర్యలు తీసుకోవడం వల్ల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.

✦ రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ పరిధిలో భద్రతాపరమైన అంశాలపై దృష్టిసారించిన దాఖలాలు లేవు. మెటల్ డిటెక్టరు ద్వారం తూతూమంత్రంగా ఏర్పాటుచేసినా పూర్తిస్థాయిలో పనిచేసిన దాఖలాలు లేవు.

✦ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాంలపై ఉత్తరం వైపు మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

✦ అత్యవసర సమయంలో ప్రధాన గేటు వద్దకు రావాల్సి వస్తోంది. అక్కడ మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉంది.

✦ స్టేషన్‌లో విక్రయించే ఆహారం నాణ్యతగా ఉండాలని, అధిక ధరలకు విక్రయాలు చేయకుండా అధికారుల పర్యవేక్షణ నిత్యం జరగాలని కోరుతున్నారు.

✦ రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ ప్రాధాన్యత దృష్ట్యా 30ఏళ్ల క్రితమే సిబ్బంది సౌకర్యార్థం 800 వసతి గృహాలు నిర్మించారు. కాలక్రమేణ నిర్వాహణ సక్రమంగా లేకపోవడంతో వాటిలో 500 గృహాలు పూర్తిగా శిథిలమై నిరుపయోగంగా ఉన్నాయి. ఏళ్లతరబడి ఈ పరిస్థితి ఉన్నా వసతి గృహాలు నిర్మించడంలో జాతీయస్థాయిలో నిర్ణయం తీసుకోవాలన్న సాకుతో అధికారులు తప్పించుకుంటున్నారు.

అనపర్తి

✦ అనపర్తి రైల్వే స్టేషన్‌లో తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండడలేదు.

✦ స్టేషన్‌లో డిస్‌ప్లే బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

✦ ప్రయాణికులు జన్మభూమి, శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లు ఆపాలని కోరుకుంటున్నారు.

✦ కొన్నిసార్లు రాత్రి వేళ్లల్లో రెండు, మూడు నంబర్ల ప్లాట్‌ఫారాలపై దీపాలు వెలగకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు

కాకినాడ రైల్వేస్టేషన్‌లో...

జిల్లా కేంద్రం కాకినాడలో రెండు స్టేషన్లు ఉన్నాయి. నగరవాసుల అవసరాలకు తగ్గట్టుగా మరిన్ని సౌకర్యాలు అందించాల్సి ఉంది. మరిన్ని ప్రాంతాలకు రైళ్లు నడపాలన్నది ప్రయాణికుల ఆకాంక్ష.

- టౌన్ రైల్వేస్టేషనులో భానుగుడివైపు లిఫ్టు ఏర్పాటు చేయాలి
- నాలుగో నంబరు ప్లాట్‌ఫారంను ఎత్తు చేయాలి
- 2, 3 ప్లాట్‌ఫారాలపై డిజిటల్ నంబరు ప్లేట్లను ఏర్పాటుచేయాలి.
- కాకినాడ నుంచి న్యూదిల్లీ వయా వారణాసి, కోల్‌కతా-జోధ్‌పూర్‌కు కొత్త రైళ్లను నడపాలని నగరవాసులు కోరుతున్నారు.
- రైళ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు పిట్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



ప్లాట్‌ఫారంపై షెడ్ల నిర్మాణానికి వేసిన పిల్లర్లు ఇలా ...

సీపీఎస్ రద్దయ్యేవరకు పోరాటం

9న తాలూకా కేంద్రాల్లో ధర్నా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, విశ్రాంత ఉద్యోగులకు సామాజిక భద్రత లేకుండా చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) రద్దయ్యేవరకూ పోరాడాలని నాయకులు పిలుపు నిచ్చారు. కాకినాడలోని ఏపీఎన్జీవో భవన్‌లో సీపీఎస్ రద్దు సాధన సమితి జిల్లా సన్నాహక సమావేశాన్ని గురువారం జిల్లా ఐకాస ఛైర్మన్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 16న విజయవాడలో ఏపీఎన్జీవో, ఫాప్టో, జాక్టో సీపీవో సంఘం సంయుక్తంగా సీపీఎస్ రద్దు సాధన సమితి ఏర్పాటయ్యిందన్నారు. రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ కన్వీనర్‌గా ఏపీ ఐకాస ఛైర్మన్ అశోక్‌బాబును నియమించారని తెలిపారు. ఇక్కడ మూడు దశల ఉద్యమ కార్యాచరణ ప్రకటించారని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో ఈనెల 9న అన్ని తాలూకా కేంద్రాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. తరువాత కలెక్టరేట్ వద్ద ధర్నా, చలో అసెంబ్లీపై నిర్ణయిస్తారని తెలిపారు. ఈలోగా రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దశలవారీ పోరాటాలకు అందరూ సిద్ధం కావాలన్నారు. సమావేశంలో జిల్లా ఐకాస కన్వీనర్ టి.కామేశ్వరరావు, ఫాప్టో జిల్లా ఛైర్మన్ డీవీ రాఘవులు, ఐకాస కో-ఛైర్మన్ పీఎన్‌వీవీ సత్యనారాయణ, ఏపీటీఎఫ్ నాయకులు వై.వెంకటరాజు, కె.ధర్మరాజు, ఏపీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎండీ జియావుద్దీన్, జిల్లా ఐకాస సభ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఐకాస ఛైర్మన్ బూరిగ, చిత్రంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 3, 2018 విజేతలు

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీసాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్ చూడవచ్చు.

జేఎన్‌టీయూలో నేడు సదస్సు

జగన్నాథపురం (కాకినాడ): రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్‌పై కాకినాడ జేఎన్‌టీయూ అలూమ్ని ఆడిటోరియంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సదస్సు నిర్వహించనున్నట్లు పీఆర్‌వో సాయిబాబు ఒకప్రకటనలో తెలిపారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మాజీ డైరెక్టర్ బి.ఎన్.దీక్షతులు ముఖ్యవక్తగా పాల్గొంటారన్నారు.

చలనచిత్రాలు **తిరుమల** - జుమాంజీ, **వీర్‌కమల్**- జవాన్, **ఆనంద్**- 2 కంట్రీస్, **అంజని** - చిలుకూరి బాలాజీ, **సంగీత్**- ఒక్కక్షణం, **గీత్**- అమెజాన్ అడ్వెంచర్, **దేవీస్రీన్ 1**- ఒక్కక్షణం, **దేవీస్రీన్ 2**- ఇన్సీడియస్, **దేవీస్రీన్ 3**- 2 కంట్రీస్, **శ్రీప్రియ**- ఎంసీఏ, **పద్మప్రియ** - హలో, **సిఅండ్‌సి 1**- మరణశాసనం, **సిఅండ్‌సి 2**- ఖాకీ, **లక్ష్మి** - ఇన్సీడియస్, **సత్యగౌరి** - జవాన్

కాకినాడ నగరం

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో 1కి ధర రూ.లలో)

టమోటా-10, వంకాయలు-14, బెండకాయలు-34, బీరకాయలు-34, దొండకాయలు-32, కాకరకాయలు-32, పచ్చిమిరప-26, 30, క్యాబేజీ-24, క్యారెట్-40, కాలీఫ్లవర్- 15, బీట్‌రూట్-40, చిక్కుడు-24, గోరుచిక్కుడు-20, దోసకాయ-14, ఆనపకాయ-14, ఉల్లి-42, బంగాళాదుంపలు-12, అల్లం-48.

సమస్యలు సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ డివిజన్ వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:
95335 65656
80085 74159

వంతెన... ఇంతేనా!



ఊచలు తేలిన వంతెన స్తంభం



వంతెన కింద పేరుకుపోయిన చెత్తకుప్ప

జగన్నాథపురం వంతెన జీర్ణావస్థలో ఉంది. ఊచలు తేలిన స్తంభాలు, రంధ్రాల రహదారి, నిర్వహణ లేని నడకదారుల్లో రాకపోకలకు వాహన చోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. కిందినుంచి ఓడలు వెళ్లేటప్పుడు ఎవరు పైనుంచి చెత్తను వేస్తారో తెలియని పరిస్థితి. ఆకర్షణీయ నగరంగా రూపుదిద్దుకుంటున్న కాకినాడలో ప్రధానమైన వంతెనలకు మరమ్మతులు చేసి మెరుగులు దిద్దాలని నగరవాసులు కోరుతున్నారు.

– ఈనాడు, కాకినాడ



నడకదారి కింద ఇలా..



శిథిలావస్థలో రక్షణ కంచె



రజత చీర అలంకరణలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

అమ్మవారికి వెండి చీర అలంకరణ

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని జగన్నాథపురంలోని విష్ణాలయంలో గల శ్రీమహాలక్ష్మిదేవికి శ్రీవైకుంఠ నారాయణ సేవా సమితి సభ్యులు పదికిలోల వెండితో రూపొందించిన రజత చీరను భక్తుల సమక్షంలో గురువారం ఆలయ అర్చకులకు అందజేశారు. సంప్రోక్షణ అనంతరం చీరను ఆలయ ప్రధానార్చకులు కేవీఎస్ ఆచార్యులు అమ్మవారికి అలంకరింపజేశారు.

సేవలు అభినందనీయం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పెద్దల జ్ఞాపకార్థం సామాజిక సేవలు చేయడం అభినందనీయమని నగరపాలక సంస్థ భాజపా ఫ్లోర్ లీడర్ సాలిగ్రామ లక్ష్మీప్రసన్న, కార్పొరేటర్ బవులూరి రామకృష్ణ అన్నారు. డివిజన్‌కు చెందిన తామరపల్లి కనక సురేష్ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీప్రసన్న, రామకృష్ణ హాజరై పేదలకు దుస్తులను అందదచేశారు.

వామపక్షాలు, దళిత సంఘాల ధర్నా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పూణేలో దళితులపై దాడిచేసిన ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ వద్ద వామపక్షాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ఏడాది జనవరి 1న కోరేగాం స్థూపం వద్ద నివాళులు అర్పించి తిరిగి వెళుతున్న దళితులపై ఆకస్మాత్తుగా దాడికి పాల్పడ్డారని, దీనిలో ఒకరు మృతి చెందగా, 16 మంది ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నారని, దీనికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు అయితాబత్తుల రామేశ్వరరావు మాట్లాడుతూ దళితులపై దాడికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడినాటి నుంచి దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై దాడులు అధికమయ్యాయని ఆరోపించారు. ఇటువంటి ఘటను పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం డీఆర్వో నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి కెవెస్ శ్రీనివాస్, గుడాల కృష్ణ, నూకరాజు, సీహెచ్ అజయ్‌కుమార్, బి.రత్నం, దాసరి వెంకట్, ఎం.వీరలక్ష్మి, సబ్బతి ఫణేశ్వరరావు, బయ్యా రాజేంద్ర తదితరులు నాయకత్వం వహించారు.



ధర్నా నిర్వహిస్తున్న వామపక్షాలు, దళిత సంఘాల కార్యకర్తలు

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకువెళ్లి, పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టేల ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు పలివెల నవీన్, వల్లూరి సత్తిబాబు, పూలా భాస్కరరావు, ఎన్.రాజు, తాతపూడి దివాకర్, దూలపల్లి కృష్ణ, ఎం.నూకరాజు, పి.ప్రకాశ్, రెల్లిసంఘం నాయకులు భూపతి అప్పారావు కూర్చున్నారు.



దీక్షలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు



పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించిన విద్యార్థులతో సత్యాజీరావు తదితరులు

నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్ననాటి నుంచే సాంకేతికతను అందిపుచ్చుకుని, నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ సైంటిస్టు హెడ్ డాక్టర్ వైఆర్.సత్యాజీరావు అన్నారు. స్థానిక అశోక్‌నగర్, వెంకట్‌నగర్ రవీంద్రభారతి పాఠశాలలకు చెందిన విద్యార్థులు నాసా స్పేష్ సెటిల్మెంట్ ప్రాజెక్టు పోటీలో పాల్గొని రెండు బృందాలుగా తాము రూపొందించిన ప్రాజెక్టును అందజేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని అశోక్‌నగర్ పాఠశాలలో బృంద సభ్యులను ముందస్తు అభినందన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సైంటిస్టు సత్యాజీరావు మాట్లాడుతూ పాఠశాల నుంచి ప్రతి ఏడాది పోటీలకు విద్యార్థులను తయారుచేయడం అభినందనీయమన్నారు. యూఎస్‌లో నిర్వహిస్తున్న ఈపోటీల్లో విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉభయగోదావరి జిల్లాల జోనల్ ఇన్‌ఛార్జి ఎ.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

తూనికల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: వినియోగదారులను మోసగించేలా తూనికలు, కొలతల్లో వ్యాపారులు మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తూనికలు, కొలతల శాఖ సహాయ అధికారిణి ఎంఎన్ఎస్ మాధురి అన్నారు. గురువారం కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్సు వద్దగల రైతుబజార్‌లో పలు దుకాణాల్లో తూనికల్లో జరుగుతున్న అవకతవకలపై అందిన ఫిర్యాదు మేరకు వెంటనే తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు రైతులు, వ్యాపారులు తమవద్ద ఉన్న కాటాలు, రాళ్ల తూకంలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆమె గుర్తించారు. వెంటనే కాటాలకు, రాళ్లకు సీల్ వేయించుకోవాలని ఆదేశించారు. వినియోగదారులను మోసగించే చర్యలను ఉపేక్షించమన్నారు. రైతుబజార్‌కు వచ్చే వినియోగదారులకు తూకం విషయంలో అనుమానం కలిగితే వెంటనే తూకం వేసుకునేందుకు వీలుగా రైతుబజార్‌లో పదిరోజుల్లోగా ఎలక్ట్రానిక్ కాటాను తమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామన్నారు. ఎవరికైనా తూకం, కొలతల్లో అనుమానం కలిగితే తమకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈవో గోవిందరాజులు తగిన చర్యలు చేపట్టాలన్నారు.



రైతుబజార్‌లో కాటాలను తనిఖీచేస్తున్న తూనికలు, కొలతలు జిల్లా అధికారి ఎంఎన్ఎస్.మాధురి

కాకినాడ నగరం

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

కాకినాడ కలెక్టరేట్: డెయిరీ ఫారం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈపీడీసీఎల్ డీఈ ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకూ రాజీవ్‌గృహకల్ప, రెవెన్యూ కాలనీ, పర్లోపేట, నూకాలమ్మ మాన్యం ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

జన్మభూమితోనే ప్రజా సమస్యల పరిష్కారం

ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమాల ద్వారా పలు సమస్యలు పరిష్కారమవుతున్నాయని నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. నగరంలోని 14వ డివిజన్ నుంచి 24వ డివిజన్ల పరిధిలో గురువారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వనమాడితోపాటు మేయర్ సుంకర పావని, డిప్యూటీ మేయర్ కాళ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మభూమి ప్రభుత్వ కార్యక్రమమన్నారు. ఇక్కడ ఇచ్చే వినతులకు జవాబుదారీతనం ఉంటుందని పేర్కొన్నారు. గత జన్మభూమిలో ఇచ్చిన ఫిర్యాదుల మేరకే కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని వనమాడి వివరించారు. కార్యక్రమాలలో ఆయా డివిజన్ ప్రజలు పాల్గొని తమ సమస్యలు విన్నవించుకోవచ్చునని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలలో సామూహిక సీమంతాలు, చంద్రన్న కానుకల పంపిణీ, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం వంటివి అందచేశారు. కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్ బాలసుబ్రహ్మణ్యం, కమిషనర్ శివపార్వతి, కార్పొరేటర్లు వనమాడి ఉమాశంకర్, మల్లాడి గంగాధరరావు, చోడిపిల్లి సత్యప్రసాద్, చవ్వాకుల రాంబాబు, పలివెల రవి, కొప్పనాతి సత్యనారాయణ, బుర్ర విజయ్‌కుమార్, ఎంజీకే కిషోర్, మీసాల ఉదయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



జానపద నృత్య ప్రదర్శన



చంద్రన్న సంక్రాంతి సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వనమాడి. చిత్రంలో మేయర్ పావని, కార్పొరేటర్ రాంబాబు తదితరులు

అలరించిన నృత్య ప్రదర్శనలు

కాకినాడ కలెక్టరేట్: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రం కాకినాడలో గురువారం రాత్రి నిర్వహిచిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. జిల్లా సాంస్కృతిక శాఖ, సమాచార, పౌరసంబంధాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రాజాట్యాంకు పార్కులో జన్మభూమి స్ఫూర్తి కేంద్రంలో వివిధ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. రాజమహేంద్రవరానికి చెందిన కె.రమేశ్‌కుమార్ కూచిపూడి, జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. రాజమహేంద్రవరానికి చెందిన షేక్ హుస్సేన్ మిమిక్రీ కడుపుబ్బ నవ్వించింది. కాకినాడకు చెందిన నరసింహారావు స్కిట్, వినోద ప్రదర్శన అలరించాయి.

హాకీ పోటీలకు ఐడియల్ విద్యార్థులు

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే: బెంగళూరులో ఈనెల 22న జరిగే అఖిల భారత సౌత్‌జోన్ హాకీ పోటీలకు కాకినాడ ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గోపి అజయ్, మోసే రాజు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ టి.శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 2, 3 తేదీల్లో బాబా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(విశాఖ)లో జరిగిన దక్షిణభారత హాకీ పోటీల్లో జేఎన్టీయూకే జట్టు తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను వీరిని అఖిల భారత పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, పీడీ కాశిని కళాశాల ఛైర్మన్ పరుచూరి కృష్ణారావు, సెక్రటరీ పి.చిరంజీవినీకుమారి అభినందించారు.

సిస్టర్ నివేదిత ఔన్నత్యాన్ని తెలుసుకోవాలి

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే: ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఆధ్యాత్మిక వేత్త సిస్టర్ నివేదిత జయంతి వేడుకల సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రామకృష్ణ మిషన్ వివేక వాహిని స్వామి సేవానంద మహారాజ్ మాట్లాడుతూ సిస్టర్ నివేదిత ఆధ్యాత్మిక చింతనను, తద్వారా ఆమె పొందిన ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని విద్యార్థినులకు వివరించారు. రామకృష్ణ పరమహంస, మాతా శారాదాదేవి, స్వామి వివేకానంద భోదనలు సమాజానికి మార్గదర్శకులన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.కరుణ, వైస్ ప్రిన్సిపల్ జి.నాగశ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్పీఐ(ఏ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటుగా జిల్లాకు చెందిన అయినాపురపు సూర్యనారాయణను నియమించారు. కేంద్ర మంత్రి, జాతీయ ఆర్పీఐ అధ్యక్షుడు రాందాస్ అథవాలే అధ్యక్షతన ఇటీవల దిల్లీలో జరిగిన జాతీయ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సూర్యనారాయణ నియామకాన్ని ఖరారు చూస్తూ ఆర్పీఐ తెలుగు రాష్ట్ర కన్వీనర్ పేరం శివనాగేశ్వరరావు గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను గురువారం ఆర్పీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా వరప్రసాద్ తనకు అందచేశారని సూర్యనారాయణ తెలిపారు. ప్రస్తుతం సూర్యనారాయణ ఆర్పీఐ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తానన్నారు.

మద్యం మత్తులో పినాయిల్ తాగి....

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఓ వ్యక్తి పినాయిల్ తాగి అస్వస్థతకు గురైన ఘటన కాకినాడ సూర్యనారాయణపురంలో చోటుచేసుకుంది. మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు పోలవరపు బాబి(23) వాహన చోదకుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి మద్యం తాగి ఇంటికి వెళ్లాడు. మద్యం మత్తులో ఇంట్లోనే ఉన్న పినాయిల్‌ను మద్యంగా భావించి తాగాడు. తీవ్ర అస్వస్థతకు గురికాగా అతడి స్నేహితుడు జీజీహెచ్‌లో చేర్పించాడు.

నేర వార్తలు

పురుగుల మందుతాగి...

వ్యక్తిగత కారణాల నేపథ్యంలో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసుల కథనం మేరకు కాకినాడ సాంబమూర్తినగర్‌కు చెందిన తాతపూడి రవిచరణ్(35) గురువారం ఉదయం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. తల్లి రాణి గమనించి అతడ్ని జీజీహెచ్‌లో చేర్పించింది. ఈ ఘటనపై కాకినాడ మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ఓడీఎఫ్ పాత్ర అమోఘం

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆరోగ్య, బలమైన సమాజాన్ని నిర్మించడంలో బహిరంగ మల విసర్జన రహితం(ఓడీఎఫ్)గా తీర్చిదిద్దడం ముఖ్యపాత్ర వహిస్తుందని జేఎన్‌టియూకే రెక్టార్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం అన్నారు. జేఎన్‌టీయూకే ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బహిరంగ మల విసర్జనకు(ఓడీఎఫ్) వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేలా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జేఎన్‌టీయూకే గేటువద్ద రెక్టార్ పూర్ణానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రధానంగా విద్యార్థులు బహిరంగ మల విసర్జన వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈర్యాలీ యూనివర్శిటీ మొయిన్‌గేటు నుంచి ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని జిల్లా క్రీడా మైదానం వరకూ కొనసాగింది.



ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీలో పాల్గొన్న రెక్టార్ పూర్ణానందం, ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు, ప్రొఫెసర్లు

నగరంలో నేడు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మెక్లారిన్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా పారిశ్రామిక, వ్యవసాయ, ఫల, పుష్ప ప్రదర్శనలలో సందర్శకులను అలరించేందుకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని కమిషనర్ కె.శివపార్వతి తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం ప్రదర్శనలలో ప్రముఖ కళాకారిణి తోట తులసి బృందం హరికథా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

అఖిల భారత యువజన సమాఖ్య సమావేశం

న్యూస్‌టుడే, జగన్నాథపురం :అఖిల భారత యువజన సమాఖ్య సమావేశం గురువారం జిల్లా కార్యాలయంలో వై.బాబీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యాయన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం సమగ్ర యువజన జాతీయ విధానం అమలుచేయాలన్నారు.

ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని సరస్వతి గానసభ ఆధ్వర్యంలో మూడురోజులపాటు సూర్యకళామందిరంలో జరిగే త్యాగరాజ ఆరాధనోత్సవాలను గురువారం సాయంత్రం సంగీత విద్వాంసురాలు పెద్దాడ సూర్యకుమారి ప్రారంభించారు. శ్రీసద్గురు సంగీత విద్యాలయంకు చెందిన సంగీత విద్యార్థులు త్యాగరాజ స్వామి కీర్తనలను ఆలంపించారు. అనంతరం సంగీత వాయిద్య సమ్మేళన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. సరస్వతిగానసభ అధ్యక్షుడు కొమ్మిరెడ్డి శ్రీరామనరసింగరావు, ఉపాధ్యక్షురాలు ఎల్.శేషకుమారి, కార్యదర్శి రంగనాథ్, గౌరవాధ్యక్షుడు బాదం మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



సంగీత కచేరి నిర్వహిస్తున్న కళాకారులు

ద్రాక్షారామలో బాలలకు సాహిత్య పోటీలు రేపు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే : ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు బీఎస్ నెప్రూహా స్మృతి దినోత్సవంలో భాగంగా ద్రాక్షారామ పీవీ ఆర్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలలకు సాహిత్య పోటీలు నిర్వహించనున్నట్లు నెప్రూహా సాహితీ సమితి ప్రతినిధులు తెలిపారు. పద్యపఠనం, సాహిత్య సమాహారం (క్విజ్), పురాణాలలో ప్రశ్నలు, ముఖాభినయం, తెలుగు మాట్లాటం, వక్తృత్వ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగుతాయని, హాజరైన వారికి భోజన ఏర్పాట్లు కూడా చేసినట్లు వారు వివరించారు. ఆసక్తి గల బాలలు జిల్లాలోని ప్రతి పాఠశాల నుంచి హాజరుకావచ్చని వివరాలకు 98663 10618 సెల్ నంబరులో సంప్రదించాలని కోరారు. పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందజేస్తామని చెప్పారు.

'భూసేకరణ చట్టానికి సవరణలు ఆమోదించవద్దు'

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టానికి తెచ్చిన సవరణల బిల్లును రాష్ట్రపతి ఆమోదించరాదని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ అన్నారు. గురువారం కాకినాడ రైతు సంఘ కార్యాలయంలో జంపన ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఏపీ రైతుసంఘ జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో అన్ని రాజకీయపార్టీలు ఆమోదించిన 2013 భూసేకరణ చట్టాన్ని దుర్మార్గపూరిత సవరణలు తెచ్చేందుకు విఫలయత్నం చేస్తున్నారన్నారు. రైతుసాధికారిక సంస్థకు పూర్తిస్థాయి సీఈవోను నియమించి రుణమాఫీ సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. దేవాదాయ ధర్మాదాయ కౌలురైతుల సమస్యలపై ఫిబ్రవరి 9న అంతర్వేదిలో జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు రైతుసంఘ రాష్ట్ర కోశాధికారి చెల్లుబోయిన కేశవశెట్టి ఈసందర్భంగా ప్రకటించారు .రైతుసంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు కె.సత్తిబాబు మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో విపత్తుపై చర్చించి మార్చినెలలో అమలాపురంలో సదస్సు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీను, వ్యవసాయ కార్మికసంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కిషోర్, రైతు సంఘ నాయకులు రమేష్, వరుణ్‌బాబు, శ్రీనివాసరావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూక్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 కిర్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస – (ఉ.6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
- ★ హోమియో – మెనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
- ★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

జీ తెలుగు — **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం,11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI — **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO — **ఉదయం:** 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మర్ఫ్స్: ది గ్రేటర్ గుడ్.

రైతేరాజు

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. వేరుశనగలో పొగాకు లద్దెపురుగు నివారణ
2. పోషకాల గని 'బ్రొకొలి' సాగు
3. రబీ వరిపైరును ఆశించే పురుగులు - నివారణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. పాలీహౌస్‌లో చామంతుల హాసం అధిక దిగుబడులతో రైతుల ఆనందం
2. డీఎన్ఏ ప్రయోగశాలకు జాతీయ గుర్తింపు శాస్త్రవేత్తలు, రైతుల్లో సంతోషం

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

నువ్వు సాగులో జాగ్రత్తలు



వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్ల, వాటి నివారణ పద్ధతులను పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు: గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రాములు కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు: ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు: ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.

– న్యూస్‌టుడే, జీలుగుమిల్లి

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

- ★ మొక్కజొన్న జళ్ళు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.
- ★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.
- ★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.
- ★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

అధికారుల తీరుపై ఆగ్రహం

❑ సమస్య పరిష్కరించలేదంటూ విద్యుత్తు ఏఈతో వాగ్వాదం

❑ గ్రామం నుంచి వెళ్లకుండా అడ్డగింత ❑ జన్మభూమి- మాఊరు గ్రామ సభలో ఉద్రిక్తత

కిర్లంపూడి, న్యూస్‌టుడే: మండలంలోని భూపాలపట్నం, గెద్దనాపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి - మాఊరు గ్రామసభలు రసాభాసగా మారాయి. భూపాలపట్నంలో విద్యుత్తు సమస్యలపై ట్రాన్స్‌కో అధికారులు సకాలంలో స్పందించడంలేదంటూ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. దీనిపై సమాధానం చెప్పబోయిన మండల ట్రాన్స్‌కో ఏఈఈ నాగేశ్వరరావుపై ఒక్కసారిగా వెళ్లి దురుసుగా ప్రవర్తించారు. ఇంతలో అక్కడున్న పోలీసులు ఆందోళనకారులను వెనక్కి తీసుకొచ్చారు. శాంతించని గ్రామస్థులు జన్మభూమి గ్రామసభను పూర్తిచేసుకుని బయలుదేరుదామనుకుంటున్న అధికారులను అడ్డుకుని వేదిక ముందు బైఠాయించారు. గ్రామంలోని దళితపేటలో 15రోజుల కిందట విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ పోయిందని దానిని మరమ్మతులు చేయమని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, కొత్త విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ తెచ్చి బిగించేవరకు అధికారులను బయటకు వెళ్లనివ్వబోమని పట్టుబట్టారు. దీనిపై అదే గ్రామానికి చెందిన జడ్పీటీసీ సభ్యుడు వీరంరెడ్డి కాశిబాబు, జన్మభూమి ప్రత్యేక అధికారిణి రత్నప్రశాంతి ట్రాన్స్‌కో సమస్యలపై జగ్గంపేట డీఈఈ ప్రసాద్‌తో మాట్లాడి గ్రామంలో విద్యుత్తు సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో ఏ చిన్న విద్యుత్తు సమస్య వచ్చినా పక్కనున్న గెద్దనాపల్లి వెళ్లి స్విచ్ ఆపాల్సి వస్తుందన్నారు. గ్రామంలో తరచూ విద్యుత్తు సమస్యలు ఏర్పడుతున్నాయని దీనివల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు అధికారులకు వివరించారు. దీనిపై ట్రాన్స్‌కో ఏఈఈ నాగేశ్వరరావు వివరణ ఇస్తుండగా గ్రామస్థులు ఏఈపై తిరగబడ్డారు. దీంతో గ్రామసభలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. రాత్రి పొద్దుపోయాక కొత్త విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు గ్రామానికి తెప్పించారు. ప్రత్యేక అధికారిణి రత్నప్రశాంతి, ఇతర అధికారులు రాత్రి 8గంటల సమయం తరువాత గ్రామం నుంచి బయటకు వెళ్లారు.



భూపాలపట్నంలో బైఠాయించిన గ్రామస్థులు

గెద్దనాపల్లిలో....

గెద్దనాపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో మరుగుదొడ్లకు బిల్లులు మంజూరు చేయడంలేదని జన్మభూమి గ్రామసభలో ఉపాధి జేఈఈని సర్పంచి సూరిశెట్టి వెంకటశివ నిలదీశారు. బిల్లుల ఇవ్వకపోతే మిగిలిన వారు ఏవిధంగా మరుగుదొడ్లు నిర్మించుకుంటారంటూ నిలదీశారు. గ్రామంలో కాలువ వ్యవస్థ సరిగాలేదని మురుగునీరు రోడ్లపై పారుతుందని గ్రామానికి చెందిన మహిళలు గ్రామసభలో ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ప్రత్యేక అధికారిణి రత్నప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కాశిబాబు సత్వరమే గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు మంజూరు చేయాలంటూ ఉపాధి అధికారులను ఆదేశించారు. కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి

క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదగాలి

కస్తూర్బా గాంధీ విద్యాలయాల క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

రంపచోడవరం రూరల్(గంగవరం), న్యూస్‌టుడే: ప్రతి క్రీడాకారిణి ఏదో ఒక క్రీడాంశాన్ని ఎన్నుకుని జాతీయ స్థాయిలో రాణించేలా సాధన చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి కోరారు. గురువారం గంగవరం మండలం కొత్తాడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా స్థాయి క్రీడాపోటీలను ఆమె ప్రారంభించారు. తుని, కోటనందూరు, శంకవరం, చింతూరు, రంపచోడవరం, కూనవరం, వీఆర్ పురం, వై.రామవరం, కొత్తాడ, మారేడుమిల్లి, ఎటపాక, తొండంగి కస్తూర్బా గాంధీ విద్యాలయాల నుంచి 378 మంది క్రీడాకారిణిలు పోటీల్లో పాల్గొంటున్నారు. తొలుత ఎంపీపీ తీగల ప్రభ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రాజేశ్వరి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం క్రీడాకారిణుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు పాము సూర్యాకాంతం, డీజీసీడీవో విజయదుర్గ, ఎస్ఎస్ఏ ఏపీవో దేవుడు, ఎస్ఎస్ఏ సీఎంవో ఐ.వెంకటరావు, ఎంఈవో వై. మల్లేశ్వరరావు, కొత్తాడ కేజీబీవీ ప్రత్యేకాధికారిణి పద్మావతి, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

● తొలిరోజు 400 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా కొత్తాడ కేజీబీవీ విద్యాలయం క్రీడాకారిణులు ఎం.కమల ప్రథమ, కె.ప్రవళిక తృతీయ స్థానం, కోటనందూరు కేజీబీవీ విద్యాలయం క్రీడాకారిణి ఎ.అనిత ద్వితీయస్థానం కైవసం చేసుకున్నారు.

పందేనికి తమిళ కో‘ఢీ’

రూ.10 వేల వరకు ధర పలుకుతున్న వైనం

రాజమహేంద్రవరం, ఈనాడు : సంక్రాంతి వచ్చిందటే చాలు జిల్లాలో కోడి పందేలా జోరు కొనసాగుతుంది. న్యాయస్థానాల ఆదేశాలు.. పోలీసుల ఆంక్షలు చివరి నిమిషంలో ఆచరణకు నోచుకోక పోవడం పరిపాటిగా మారింది. ఈ పందేల్లో పాల్గొనేందుకు ఇతర రాష్ట్రాల నుంచి సైతం పలువురు తరలివస్తుంటారు. ఈ ఏడాది జిల్లాలో పందేలకు తమిళనాడుకు చెందిన కోళ్ల ముందుగానే కాళ్లు దువ్వుతున్నాయి. రాజమహేంద్రవరంలో ఈ కోళ్లను పెద్ద ఎత్తున విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఒక్కో కోడి ధర రూ. నాలుగు వేల నుంచి రూ. 10 వేలకు పైగా పలుకుతోంది. కోరుకొండ, రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం తదితర ప్రాంతాల్లో ఇప్పటికే కోడి పందేల జోరు కొనసాగుతుండగా, పందెం కోళ్ల పెంపకం ఓ కుటీర పరిశ్రమగా మారింది. ఈ సీజన్ వస్తే కోళ్లలో రకాన్ని ఆధారంగా రూ.వేలల్లో ధర నిర్ణయిస్తున్నారు. పందేల నిర్వహణకు పది రోజుల ముందే కొనుగోలు చేసి వాటికి మంచి ఆహారం, తర్ఫీదు ఇచ్చి సిద్ధం చేసేందుకు ప్రత్యేకంగా శిక్షకులను సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు.



‘నువ్వా.. నేనా’- కాలుదువ్వుతున్న పందెం కోళ్లు



పందెం కోళ్లను కొనుగోలు చేస్తున్న చిత్రం

కాకినాడలో మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా ఎస్మా వలోడర్ గురువారం కాకినాడలో సందడి చేశారు. నగరంలో నిర్వహించే ఓ ప్రైవేటు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా గురువారం నగరంలోని ఓ వస్త్ర దుకాణాన్ని సందర్శించారు. చీర కట్టులో తనను తాను చూసుకుని మురిసిపోయారు. ఎస్మా వలోడర్ శుక్రవారం పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.



మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా ఎస్మా వలోడర్

పోలీసుల అదుపులో ఆరు లారీలు

❑ కొనసాగుతున్న విజిలెన్స్ విచారణ ❑ ఆగని మట్టి అక్రమ తవ్వకాలు

రంగంపేట, న్యూస్‌టుడే : మట్టి అక్రమ తవ్వకాలు సాగిస్తూ విజిలెన్స్ అధికారులకు పట్టుబడిన ఆరు లారీలు రంగంపేట పోలీసు స్టేషన్ వద్దకు బుధవారం రాత్రి చేరుకున్నాయి. రంగంపేట మండలం దొడ్డిగుంటలో ఆరు లారీలు, ఒక పొక్లెయిన్‌ను పోలీసులకు పట్టుబడ్డాయి. వీటిలో ఆరు లారీలను పోలీసు స్టేషన్ వద్దకు చేర్చారు. పొక్లెయిన్‌ను పోలీసు స్టేషన్ వద్దకు తీసుకురావడం ఇబ్బందిగా మారడంతో సంఘటనా స్థలంలోనే వీఆర్వో పర్యవేక్షణలో ఉంచారు. అనుమతి లేకుండా సుమారు 24 వేల క్యూబిక్ మీటర్ల వరకు తవ్వినట్లు సమాచారం. దీనిపై కేసు నమోదు చేసి విజిలెన్స్, భూగర్భ గనుల శాఖ అధికారులు విచారణ చేపట్టారు. మెట్ట మండలమైన రంగంపేటలో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు సాగిస్తున్నా రెవెన్యూ శాఖ పట్టించుకోకపోవడంతో విజిలెన్స్ అధికారులు దృష్టి సారించాల్సి వచ్చింది. ఇప్పటికీ రెవెన్యూ శాఖ చోద్యం చూస్తుండడంతో విజిలెన్సు శాఖ మిగిలిన చోట్ల అక్రమ తవ్వకాలపై నిఘా ఉంచినట్లు తెలిసింది.

పట్టణ పేదలకు గృహయోగం

(మొదటి పేజీ తరువాయి) మంజూరు చేశారు. వీటికి స్థలాలు గుర్తించి గృహ సముదాయాల నిర్మాణానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు సంబంధించి సొంత స్థలం ఉన్నవారు లబ్ధిదారు వాటాగా రూ.25 వేలు చెల్లిస్తే సరిపోతుంది. 72 చదరపు గజాల స్థలం ఉంటే ఇల్లు నిర్మించుకునే అవకాశం ఉంది. కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలతో పాటు మిగిలిన ప్రాంతాల్లోనూ 50 చదరపు గజాల స్థలం ఉన్నా ఇళ్లు నిర్మించుకునేందుకు వెసులుబాటు ఉంటుందని జిల్లా గృహనిర్మాణ సంస్థ అధికారులు చెబుతున్నారు. ఒక్కో ఇంటి యూనిట్ విలువ రూ.3.50 లక్షలుగా నిర్ణయించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేస్తాయి. రూ.75 వేలు బ్యాంకు రుణంగా ఇప్పించనున్నారు. బ్యాంకు రుణం అవసరం లేకుండానూ లబ్ధిదారులు తమ వాటాగా రూ.లక్ష నేరుగా చెల్లించినా యూనిట్‌ను మంజూరు చేస్తారు. ప్రస్తుతం పూరిళ్లలో నివసిస్తున్న వారికి, బాగా పాడైన పెంకుటిళ్లలో ఉంటున్న వారికి ఈ పథకం కింద గృహాల మంజూరులో ప్రాధాన్యమిస్తారు.

జిల్లాలో నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలకు ఇళ్ల కేటాయింపు వివరాలివీ..

కాకినాడ	- 5,864
రాజమహేంద్రవరం	- 2,186
ఏలేశ్వరం	- 2,145
ముమ్మిడివరం	- 2,114
మండపేట	- 1,050
సామర్లకోట	- 935
గొల్లప్రోలు	- 875
పెద్దాపురం	- 773
రామచంద్రపురం	- 588

జన్మభూమిలో దరఖాస్తు చేయాలి

ఈ పథకం కింద గృహాల మంజూరు కోసం నగరాలు, పట్టణాల్లో సొంతంగా స్థలం ఉన్నవారు ప్రస్తుతం జరుగుతున్న ‘జన్మభూమి-మాఊరు’ వార్డు/డివిజన్ సభల్లో దరఖాస్తు చేసుకోవాలి. తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు నకళ్లను దరఖాస్తులకు జత చేసి జన్మభూమిలో నగర, పురపాలక సంఘాల కమిషనర్లకు అందజేయాలి. గతంలో సొంతంగా స్థలం ఉన్నవారు ఇళ్ల కోసం దరఖాస్తులు దాఖలు చేశారు. గృహ నిర్మాణ సంస్థ వద్ద 11 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మరో అయిదు వేల మందికి అవకాశం ఉంది. సొంత స్థలం ఉన్న అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి.

– వీరేశ్వరప్రసాద్, పథక సంచాలకులు, జిల్లా గృహ నిర్మాణ సంస్థ

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అర్తమూరుకు చెందిన కె.సతీష్(27) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సతీష్ పట్టణంలోని హెచ్‌డీఎఫ్ బ్యాంకులో రుణాల విభాగంలో ఎగ్జిక్యూటివ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై అర్తమూరు వెళుతండగా వెనుక నుంచి వ్యాన్ ఢీకొనడంతో కింద పడిపోగా తల పైనుంచి వాహనం చక్రం వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అధిక రక్తస్రావం కావడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, కుమారుడు ఉన్నారు. సతీష్ మృతితో అర్తమూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. బంధువులు, స్నేహితులు, స్థానికులు విలపించిన తీరు కంటతడిపెట్టించింది. పట్టణ సీఐ గీతారామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చిరకాలం... చిరుజ్ఞాపకం



■ చిన్నారుల పుట్టిన రోజు వేడుకలకు ప్రత్యేక పాటలు

■ ఆధునికతకు అనుగుణంగా సరికొత్తగా ఆహ్వానం ■ 'ప్రియం'అయినా.. వ్యయం చేస్తున్న తల్లిదండ్రులు

సినీ నటులైన నాగార్జున, అమల దంపతుల కుమారుడు అఖిల్ బుడిబుడి అడుగులు వేస్తూ చిన్నతనంలో నటించిన సిసింద్రీ చిత్రం రెండు దశాబ్దాలు దాటినా, అఖిల్ ఈ రోజు కథానాయకుడిగా ఎదిగినా.. నాటి అల్లరి చేష్టలు, నవ్వులు, హావభావాలు అఖిల్‌తోపాటు తల్లిదండ్రులు, బంధుమిత్రులు, ప్రేక్షకుల మదిలో చెరగని ముద్రవేసి గుర్తొస్తూనే ఉన్నాయి. మళ్లీ మళ్లీ చూసుకునే సౌకర్యం ఎప్పటికీ ఉండిపోయింది. ఇలానే... ఆలీ, శ్రీదేవి, బాలకృష్ణ, మహేష్‌బాబు ఇలా ఎందరో తారలు చిన్నతనంలోనే వెండి తెరపై మెరిసి ఎన్నో జ్ఞాపకాలను భద్రపర్చుకున్నారు. అదీ దృశ్యానికి ఉండే ప్రాధాన్యం. ఇదే తరహా ఆలోచనలతో మన జిల్లాలోని నేటితరం తల్లిదండ్రులు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తమ పిల్లల తీపిగుర్తులు కలకాలం నిలిచిపోయేలా ఖర్చుకు వెనుకాడకుండా చిత్రీకరణ చేయిస్తూ పదిలపర్చుకుంటున్నారు.



✦ ఒక ఆలోచనను నాటితే అది పనిగా ఎదుగుతుంది. ఒక పనిని నాటితే అది అలవాటుగా ఎదుగుతుంది. ఒక అలవాటును నాటితే అది వ్యక్తిత్వంగా ఎదుగుతుంది. ఒక వ్యక్తిత్వాన్ని నాటితే అది తలరాతగా ఎదుగుతుంది. అందుకే మీ తలరాతను సృష్టించుకొనేది మీరే.

- డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం

న్యూస్‌టుడే, తుని

'మా పాప మొదటి పుట్టిన రోజు వేడుకలకు మీరంతా తప్పకుండా రావాలని రెండు దశాబ్దాల కిందట ఉత్తరాల ద్వారా.. ఆ తర్వాతి రోజుల్లో ల్యాండ్ ఫోన్‌లో.. మొన్నటివరకూ సెల్‌ఫోన్లలో బంధుమిత్రులను ఆహ్వానించడం మనందరికీ తెలిసిందే.

మరిప్పుడు..

మారిన ఆలోచనలు, అభిరుచులతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తమ గారాలపట్టి పుట్టిన రోజు వేడుకల కోసం ఎంతో హంగూ ఆర్భాటం చేస్తున్నారు. తమ హోదాకు, అభిరుచికి తగ్గట్లు బంధుమిత్రులను ఆహ్వానించాలని కొత్త తరహా పిలుపులకు శ్రీకారం చుట్టారు. పుట్టిన రోజు వేడుకలకు ముందే చిన్నారిపై ఓ చక్కటి పాటను చిత్రీకరించి దానిని తమ వారి ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, యూట్యూబ్‌లలో అప్‌లోడ్ చేసి వేడుకలకు ఆహ్వానిస్తూనే... ఆశీర్వాదం అందించాలని కోరుతున్నారు. రాజమహేంద్రవరం, కోనసీమ, కాకినాడ, పెద్దాపురం, తుని తదితర ప్రాంతాల్లోని ఉద్యానాలు, గోదావరి, చెరువు గట్లు, ప్రధాన రహదారులు, కొండలు, గుట్టలు, పొలాలు.. ఇలా అన్నింటి వద్దా అందమైన దుస్తుల్లో చిన్నారిని ముస్తాబుచేసి తల్లిదండ్రులు ఆమెను ఆడిపాడిస్తున్నట్లు, లాలిస్తున్నట్లు చిత్రీకరణ చేయిస్తున్నారు. ఇటీవలే తుని మండలం ఎస్.అన్నవరానికి చెందిన ఓ వ్యాపారి తన కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా పెద్దాపురంలోని పార్కులో ప్రత్యేక కెమెరాలు వినియోగించి ప్రొఫెషనల్ వీడియో, ఫొటోగ్రాఫర్‌లతో ఓ పాటను చిత్రీకరించి ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో అప్‌లోడ్ చేశారు. చిత్రీకరించిన పాటలను వేడుక జరిగేరోజు వచ్చిన వారంతా వీక్షించేలా ప్రత్యేక స్క్రీన్‌లు, టీవీల్లో వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇంట్లోనుంచే ప్రత్యేక పాటలు సిద్ధం

వివిధ సినిమాల్లో చిన్నారుల పుట్టిన రోజు సన్నివేశాల్లో ఉండే పాటలకు తమ బిడ్డ చిత్రాలను అన్వయించి ఇంట్లోంచే ఆండ్రాయిడ్ ఫోన్లలో ఉన్న వివిధ రకాల యాప్‌ల ద్వారా చక్కగా వీడియోలు తయారు చేయించుకుంటున్నారు. మరికొందరు తల్లిదండ్రులు బిడ్డ పుట్టినప్పటినుంచి 12వ నెల వరకూ వరుసగా బిడ్డ ఎదిగిన క్రమాన్ని చూపుతూ ఈ పాటల్లో చిత్రాలు, వీడియోలు మిక్సింగ్ చేయిస్తున్నారు.

ఖర్చుకు వెనుకాడటం లేదు..

అతిథులకు మర్యాదలు చేయడానికి, వారికి అనేక రకాల వంటకాలు వడ్డించడానికి, ఎల్లప్పుడూ గుర్తుండిపోయేలా బహుమతులు ఇవ్వడానికి అనేక మంది ఎంతో ఖర్చుచేస్తున్నారు. స్తోమతనుబట్టి రూ. 50 వేల నుంచి రూ. 1.50 లక్షలపైనే ఖర్చుచేస్తున్నారు. ఇటీవలే తుని, పిఠాపురం, సామర్లకోట, అమలాపురం తదితర ప్రాంతాల్లో ఈ తరహా వేడుకలు ఎంతో ఆహ్లాదకరంగా నిర్వహించారు.

ఆధునికతో ఉపాధి

జిల్లాలో ఈ ఆధునికత అభిరుచితో ఎందరో యువత ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలతో పాటు పలు పట్టణాల్లోనూ రూ.లక్షలు వెచ్చించి డ్రోన్ కెమెరాలు, వాటి సామగ్రి, మిక్సింగ్ యూనిట్లు కొనుగోలు చేస్తూ శిక్షణతో ప్రత్యేక గీతాలు, జన్మదిన వేడుకలకు మరింత హంగులు తెస్తున్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానానికి తమ సృజనను జోడించి ప్రత్యేకత చూపుతున్నారు.

ఎప్పడికప్పుడు అప్‌డేట్ కావాలి



పోటీ పెరిగిన ప్రస్తుత తరుణంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాల్సిన అవసరం ఉంది. సాంకేతిక పరిజ్ఞానంతో దేశవిదేశాల్లో ఉన్నవారు సైతం అంతర్జాలం ద్వారా లైవ్‌లో వివిధ వేడుకలు చూసే వీలు కలుగుతోంది. కొత్త విధానాలను అందిపుచ్చుకుని ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, మిక్సింగ్ యూనిట్ల నిర్వాహకులు ఇలా అంతా మారితేనే ఉపాధి కనిపిస్తుంది.

- ఎంఏ ముక్తార్, మిక్సింగ్ యూనిట్ నిర్వాహకుడు, తుని

అంతకన్నా ఆనందం ఏముంది



పిల్లల పుట్టినరోజు వేడుకలు అన్ని హంగులతో జరిపి, బంధుమిత్రులతో గడపడం కన్నా ఆనందం ఏముంటుంది. ఈ రోజుల్లో ఖర్చుకు ఎవరూ వెనుకాడటం లేదు. కొత్త పద్ధతిలో ఎలా చేశామనే చూస్తున్నారు. రానున్న రోజుల్లో వివిధ శుభకార్యాలు మరింత వేడుకగా ఘనంగా జరగడం మనం చూస్తాం.

- పలకా బాబ్జీ, తుని



పుట్టిన రోజు వేడుకలకు ఏర్పాట్లు

గ్రామస్థులను కదిలించారు... సౌకర్యాలు కల్పించారు



పొందిన పురస్కారాలతో అరుణకుమారి

పేరు: జి.అరుణకుమారి
పనిచేస్తున్న పాఠశాల: మేడిచర్లపాలెం
చేస్తున్న కృషి: కృత్యాధార విధానాలతో అర్థమయ్యే రీతిలో విద్యా బోధన, పిల్లలు.. వారి తల్లితండ్రులు, గ్రామస్థుల సాయంతో పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తున్నారు. గ్రామంలోని దాతల నుంచి దాదాపు రూ.7 లక్షల మేరకు విరాళాలు సేకరించి ప్రాథమిక పాఠశాలలో సైతం కంప్యూటర్, డిజిటల్ తరగతిని ఏర్పాటు చేశారు. మేడిచర్లపాలెం యూపీ పాఠశాలకు బదిలీపై వచ్చిన ఆమె జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో మేడిచర్లపాలెం పాఠశాల గణితం విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకునేలా కృషిచేశారు.

-న్యూస్‌టుడే, మలికిపురం

బతుకు పాఠాలు నేర్పుతూ...
భవితను తీర్చిదిద్దుతూ...

రాష్ట్రస్థాయి పురస్కారం పొందిన ఉపాధ్యాయినుల కృషి ఇది...

సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విద్య ఒక్కటే మార్గమని నమ్మిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే. ఆ దిశగా స్త్రీలను చైతన్యవంతులను చేశారు. మన జిల్లాలోనూ పలువురు ఉపాధ్యాయినులు బాలలను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే కాదు... ధైర్యవంతులుగా, రేపటి తరానికి ప్రతినిధులుగా ఎదిగేలా చేస్తున్నారు. బోధనలో వినూత్నంగా ముందుకు సాగుతున్నారు. అందులో కొందరు సావిత్రీబాయి పూలే జయంతి రోజున రాష్ట్రస్థాయి పురస్కారాలను పొందారు. విద్యాభివృద్ధికి వాళ్ల స్ఫూర్తిదాయక అడుగులను ఒక్కసారి పరిశీలిస్తే...

శతశాతం ఫలితాలు



పేరు: లక్ష్మీకనక దుర్గ, ఒప్పంద ఉపాధ్యాయురాలు
పాఠశాల: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, తొండంగి
చేసిన కృషి: అమలాపురం మండలానికి చెందిన లక్ష్మీకనకదుర్గకు ఇంటర్మీడియట్‌లో వివాహం జరిగింది. అయినప్పటికీ విద్యపై ఆసక్తి తగ్గకపోవడంతో వివాహం జరిగిన పదేళ్లకు డిగ్రీ, బీఈడీ పూర్తి చేశారు. 2013లో ఎస్ఎస్ఏ వారు నిర్వహించిన పరీక్షలో మొదటి స్థానంలో నిలిచారు. ఒప్పంద ఉపాధ్యాయురాలిగా తొండంగి కేజీబీవీలో విధులు నిర్వర్తిస్తున్నారు. నాలుగేళ్లుగా పాఠశాలకు సమీపంలోనే ఉంటూ విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. ఈ నాలుగేళ్లలో సామాన్య శాస్త్రం సబ్జెక్టులో విద్యార్థినులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం, పదికి పది మార్కులు పొందేలా తీర్చిదిద్దారు.

- న్యూస్‌టుడే, తొండంగి



ఎన్‌సీసీ విద్యార్థులకు సూచనలు ఇస్తూ...

ధైర్యే... సాహసే శ్రీదేవి

పేరు: శ్రీదేవి, ఆంగ్ల ఉపాధ్యాయిని
పాఠశాల: జడ్పీ ఉన్నత పాఠశాల, తుని
చేస్తున్న కృషి: గత 21 సంవత్సరాలుగా ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న ఈమె నిరంతరం విద్యార్థినులతో మమేకమై చదువు, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో వారు చురుకుగా పాల్గొనేలా చేస్తున్నారు. విద్యార్థినులు జీవితంలో ధైర్యంగా ముందుకు సాగేలా ఎన్‌సీసీ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఆమె సేవలకు 2004లో ఎన్‌సీసీ ద్వారా ఉత్తమ ఏఎన్‌వో, 2014లో ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారాలు దక్కాయి. 'ఏ సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొనేలా బాలికలకు అలవాటు చేసుకోవాలని, అప్పుడే వాటిని అధిగమించే మార్గాలు కనిపిస్తాయని' అంటారు శ్రీదేవి.

- న్యూస్‌టుడే, తుని

మట్టిలో మాణిక్యాలు వెలికితీస్తూ....

పేరు: అనురాధా సరస్వతి, వ్యాయామోపాధ్యాయురాలు
పాఠశాల: సాలిపేట నగరపాలక పాఠశాల, కాకినాడ
చేస్తున్న కృషి: క్రీడా ఉపాధ్యాయురాలిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. అదనపు సమయాన్ని కూడా పిల్లల కోసం కేటాయిస్తున్నారు. వాలీబాల్, హాకీ, కబడ్డీ వంటి క్రీడల్లో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా కృషిచేశారు. తన వద్ద ఆటలు నేర్చుకున్న పలువురు విద్యార్థినులు క్రీడా ఉపాధ్యాయినిలుగా ఎంపికయ్యేలా ప్రోత్సహించారు. పిల్లలు ఆటలాడుకునేందుకు దాతలను ప్రోత్సహించి, సొంత సొమ్ములు వెచ్చించి మరీ క్రీడా సామగ్రిని సమకూరుస్తున్నారు. ఈ కృషికి గతంలో 2009లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.

- న్యూస్‌టుడే, కాకినాడ నగరం



విద్యార్థులతో ఆటలాడిస్తున్న అనురాధా సరస్వతి

నేర్చుకుని.. నేర్పుతూ...



పేరు: వరలక్ష్మి,
పాఠశాల: ఎన్‌వీఆర్ పాఠశాల, తాడితోట.
చేస్తున్న కృషి: తన పిల్లలు మానసికంగా దివ్యాంగులు కావడంతో వారి కోసం నేర్చుకున్న విద్య అలాంటి లోపం ఉన్న వారికి అందించేలా చేసింది. ఇలా భవిత కేంద్రంలో మానసిక దివ్యాంగులకు ఉపాధ్యాయునిగా వరలక్ష్మీ ఎంపికయ్యారు. తన కుమారుడు, కుమార్తె మానసిక వికలాంగులు కావడంతో వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు డీఎంఆర్ కోర్సును పూర్తి చేశారు. అలాంటి పిల్లల విషయంతో తల్లిదండ్రులు ఎదుర్కొనే ఇబ్బందులు ఏమిటన్నది ఆమెకు తెలుసు. 'మానసిక వికలాంగుల పట్ల ఎంతో ఓర్పు, సహనం ఉండాలి. ఉపాధ్యాయులు వారి మనస్తత్వం తగ్గట్టుగా మారినప్పుడే వారు తిరిగి మన మనస్తత్వంలోకి మారతారు.' అంటారు వరలక్ష్మి.

- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ

చదువుబాట పట్టిస్తూ...

పేరు: రాజేశ్వరి, ఎస్‌వో
పాఠశాల: కస్తూర్బిగాంధీ పాఠశాల, వి.కొత్తూరు
చేస్తున్న కృషి: చదువును మధ్యలో మానేసిన బాలికలను తిరిగి చదువుబాట పట్టించే కృషి చేస్తున్నారు రాజేశ్వరి. జాతీయ స్థాయిలో నిర్వహించే ఆంగ్ల ఒలింపియాడ్‌కు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. పోటీ పరీక్షల్లో పాల్గొన్న ఓ విద్యార్థి బంగారు పతకాన్ని సాధించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పాఠశాల నుంచి సమాజంలోకి అడుగుపెట్టే బాలికలను పరిపూర్ణ విద్యావంతులుగా తీర్చిదిద్దడమే కాకుండా వారితో ఆత్మస్థైర్యం నింపేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయుని తెలిపారు.

- న్యూస్‌టుడే, తుని గ్రామీణం



వంటశాలలో కూరలను రుచి చూస్తున్న రాజేశ్వరి

విద్యార్థే రచయితగా..

✦ కళాశాల పత్రికల రూపకల్పనతో అవకాశం

న్యూస్‌టుడే, అమలాపురం

విద్యార్థుల్లో రచనా పటిమను వెలికి తీసే అవకాశం విద్యార్థి దశలోనే కల్పించే మంచి వేదికగా ఏటా ముద్రించే కళాశాల పత్రికలతో లభిస్తుంది. ఆ దిశగా కళాశాలలు ప్రోత్సహించాల్సిఉంది.

తమను తామే తీర్చిదిద్దుకునేందుకు..

ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రజ్ఞ దాగి ఉంటుంది. అంతర్లీన ప్రతిభాపాటవాలను వెలికితీయడం ద్వారా వారిలో కొత్తకోణాల్ని ఆవిష్కరించవచ్చు. దేశానికే గర్వకారణంగా నిలిచిన భారత మాజీ రాష్ట్రపతి, దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తన విద్యార్థి జీవితంలో మేగజైన్‌లో వ్యాసాలు రాశారు. విశ్వవిద్యాలయాల సావనీర్లలో కలాం తన అనుభవాలను, తన విజ్ఞానాన్ని భావి శాస్త్రవేత్తలకు పంచారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ కూడా పలు కళాశాల చదువులో కొన్ని వ్యాసాలు రాశారని చెబుతారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి కూడా తన కళాశాల జీవితంలో మేగజైన్‌లో కవితలు రాసినవారే.



వివిధ కళాశాలల పత్రికలు

విశ్వవిద్యాలయాల్లో ఇలా..

విశ్వవిద్యాలయాల్లో, పేరుగడించిన ప్రభుత్వ కళాశాలల్లో పత్రికల రూపకల్పన అనేది ఖచ్చితమైన నిబంధన. వాటి రూపకల్పనకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. ఇదే కోవలో పలు ఇంజినీరింగ్ కళాశాల్లో, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో మేగజైన్ల రూపకల్పన చేయించాలన్న సూచనలున్నా అవి కొన్ని మాత్రమే పాటిస్తున్నాయి. కాకినాడ జేఎన్‌టీయూకే, నన్నయ్య విశ్వవిద్యాలయం, ఎస్‌కేబీఆర్ కళాశాల, రాజమహేంద్రవరం, కాకినాడలోని ప్రభుత్వ కళాశాలలు మేగజైన్ల రూపకల్పనపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాయి.

సృజనాత్మకతను వెలికితీయవచ్చు



మేగజైన్లలో విద్యార్థులతో వ్యాసాలు, కవితలు తదితరాలు రాయించడం ద్వారా వారిలో ఉండే సృజనాత్మకతను మరింత వెలికితీసే అవకాశం కలుగుతుంది. అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు విద్యార్థులు ప్రయత్నించాలి.

- డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరి, తెలుగు విభాగాధిపతి, ఎస్కేబీఆర్ కళాశాల, అమలాపురం

సద్వినియోగం చేసుకోవాలి..



ఎందరో మహోన్నతులంతా కళాశాల స్థాయిలో రచనాశైలికి మెరుగులు దిద్దుకున్న వారే. కళాశాల మేగజైన్లలో రాసేందుకు ఎటువంటి అవకాశం వచ్చినా ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి.

- కె.సుకృతవల్లి, పీజీ విద్యార్థిని, రాజోలు

గజ్జెకట్టి.. మైమరపించి!

కూచిపూడి నృత్యంలో ప్రతిభ చాటుతున్న విద్యార్థినులు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

గోదావరి తీరంలో గజ్జెల సవ్వడి వినిపిస్తున్నారు విద్యార్థినులు. చదువుకుంటూనే సంప్రదాయ నృత్యంలో రాణిస్తున్నారు. పాఠశాల, కళాశాల తరగతుల సమయం తర్వాత తమకు ఆసక్తి ఉన్న కూచిపూడి నృత్యంలో నిత్యం సాధన చేసి ప్రతిభ సంపాదించారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇచ్చి కళాకారిణులుగా ప్రశంసలు పొందుతున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన బాలికలు. నాట్యగురువులు జి.బి.నారాయణ, ఉమాజయశ్రీ శిక్షణలో ఇటీవల ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరిగిన అంతర్జాతీయ నృత్య పోటీల్లో కళాకీర్తి పురస్కారాలను అందుకున్నారు. ఈ నేపథ్యంలో వారు సాధించిన విజయాలు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, సాధన తదితర అంశాలపై 'న్యూస్‌టుడే' కథనం.

ఇప్పటికి 80 ప్రదర్శనలు



కె.దీపిక నాట్యంపై ఆసక్తి చూపడంతో గమనించిన తల్లిదండ్రులు కూచిపూడి నృత్యంలో నాలుగేళ్లుగా శిక్షణ ఇప్పిస్తున్నారు. నగరంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. పాఠశాల సమయం పూర్తయ్యాక నృత్య శిక్షణకు హాజరవుతుంది. ఇంతవరకు దేశవ్యాప్తంగా 80 వరకు ప్రదర్శనలు చేసింది. సిమ్లాలో గతేడాది జరిగిన అంతర్జాతీయ నృత్యోత్సవాల్లో పతకం సాధించింది. డెహ్రాడూన్‌లో జరిగిన యూనివర్సల్ రంగ్ మహోత్సవ్‌లో పాల్గొని కళాకీర్తి పురస్కారం దుకుంది.

చదువు.. నాట్యం



చిన్నతనం నుంచి నాట్యంపై అమితమైన ఆసక్తి కనబరుస్తున్న సునందకు ఆమె తల్లి అరుణకుమారి, తండ్రి విజయ్‌కుమార్‌లు కూచిపూడి నృత్యంలో అయిదేళ్లుగా శిక్షణ ఇప్పిస్తున్నారు. దేశంలోని ప్రముఖ ఆలయాలు, నాట్యకేంద్రాల్లో ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు అందుకుంది. దేశవ్యాప్తంగా ఇంతవరకు 70కి పైగా ప్రదర్శనలు చేసిన సునంద గతేడాది సిమ్లాలో జరిగిన అంతర్జాతీయ నృత్యోత్సవంలో యూత్ విభాగంలో ప్రథమ బహుమతి అందుకుంది. డెహ్రాడూన్‌లో జరిగిన యూనివర్సల్ రంగ్ మహోత్సవ్‌లో కళాకీర్తి పురస్కారం అందుకొంది. ప్రస్తుతం బీబీఏ పూర్తిచేసిన సునంద ఒకవైపు విద్యలోను, మరో వైపు నాట్యంలోను రాణిస్తోంది.

11 ఏళ్లకే 75 చోట్ల



నాట్యం అంటే ప్రాణంగా భావించే బి.సాయిముత్యలక్ష్మిశ్రుతి అయిదేళ్ల నుంచి కూచిపూడి నాట్యంలో శిక్షణ పొందుతోంది. గోదావరి హారతి, పుష్కరాలు, కృష్ణా పుష్కరాలు, తిరుమల తిరుపతి దేవస్థానంలోను చేసిన ప్రదర్శనలకు ప్రముఖుల నుంచి సత్కారాలు అందుకుంది. కర్నూలు అభినయ ఆర్ట్స్ వారిచే నాట్య కిశోరం పురస్కారం అందుకున్న ఈ చిన్నారి దేశవ్యాప్తంగా 75కి పైగా ప్రదర్శనలు ఇచ్చింది. ఇటీవల డెహ్రాడూన్‌లో జరిగిన యూనివర్సల్ రంగ్ మహోత్సవ్‌లో కళాకీర్తి పురస్కారం అందుకుంది. ప్రస్తుతం అయిదో తరగతి చదువుతోంది.

నాట్య మయూరి కృష్ణసాహితి

నాట్యంపై అమితమైన ఆసక్తిని కనబరుస్తున్న కె.కృష్ణసాహితి అయిదేళ్ల ప్రాయంలోనే కాలికి గజ్జెలు కట్టుకుని ముచ్చటగా కూచిపూడిలో శిక్షణ మొదలుపెట్టింది. ఒకవైపు చదువుకుంటూనే పాఠశాల సమయం పూర్తయిన వెంటనే తన గురువు జి.బి.నారాయణ సూచనతో సాధన చేసేది. దేశవ్యాప్తంగా 70కి పైగా ప్రదర్శనలు ఇచ్చింది. కర్నూలు అభినయ ఆర్ట్స్ వారిచే గతేడాది నాట్య కిశోరం పురస్కారాన్ని అందుకుంది. ఇటీవల డెహ్రాడూన్‌లో జరిగిన యూనివర్సల్ రంగ్ మహోత్సవ్‌లో పాల్గొని న్యాయనిర్ణేతల ప్రశంసలు పొంది కళాకీర్తి పురస్కారం సాధించింది.





డెహ్రాడూన్‌లో జరిగిన యూనివర్సల్ రంగ్ మహోత్సవ్‌లో కళాకీర్తి పురస్కారం అందుకుంటున్న శివుని వేషధారణలో ఉన్న సత్యశ్రేయ

భళా సత్య

కూచిపూడి నృత్యంలో ఆరేళ్లుగా శిక్షణ పొందుతోంది నగరానికి చెందిన జి.సత్యశ్రేయ. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న ఆమె దేశవ్యాప్తంగా 50కి పైగా ప్రదర్శనలు ఇచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానం, సింహాచలం, విజయవాడ వంటి ప్రసిద్ధ పుణ్య క్షేత్రాల్లో ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు గోదావరి పుష్కరాలు, కృష్ణా పుష్కరాల్లో చేసిన ప్రదర్శనలకు ప్రశంసలు అందుకుంది. డెహ్రాడూన్‌లో జరిగిన యూనివర్సల్ రంగ్ మహోత్సవ్‌లో పాల్గొని కళాకీర్తి పురస్కారాన్ని పొందింది. ఉత్తమ కళాకారిణి కావాలనేదే ఆశయమని చెబుతోంది శ్రేయ.

తిమ్మాపురంలో.. రేసు గుర్రం!



పోటీల్లో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన రేసు గుర్రం

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

సంక్రాంతి వేళ కోడిపందేలు, ఇతర జూదాలతో చేతిలో సొమ్ములు పోగొట్టుకొని ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్న తీరునుంచి యువత దృష్టి మరల్చాలనే లక్ష్యంతో తిమ్మాపురం గ్రామస్థులు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించి, క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

వినోదం.. స్ఫూర్తి లక్ష్యంగా..

గ్రామంలో గతేడాది రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించిన యనమల స్పోర్ట్సు అండ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు ఈ ఏడాది సంక్రాంతి సంబరాల్లో భాగంగా గుర్రపు అందాల, పందేల పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి సమయంలో యువతకు వినోదం అందించడమే లక్ష్యమని వారంటున్నారు. గడిచిన పదేళ్లలో మూడు సార్లు రాష్ట్రస్థాయి ఎడ్లపందేలు నిర్వహించగా మరోసారి నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటిక పోటీల్లో ప్రముఖ నాటకరంగ నటులతోపాటు సినిమాల్లో నటించినవారూ పాల్గొనడం విశేషం. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలూ నిర్వహించారు. ఓ ఏడాది నృత్య పోటీల్లో బుల్లితెర నటులుసైతం పోటీపడ్డారు.

గుర్రపు పందేల పోటీలు..

ఈనెల 7వ తేదీన గుర్రపు పందేలకు నిర్వాహకులు సన్నాహాలు పూర్తి చేశారు. మహావిష్ణు ఆలయ సమీపంలో చెరువు గట్టుపై సుమారు 1,050 మీటర్ల పొడవు గల ట్రాక్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలనుంచి సుమారు 150కిపైగా రేసుగుర్రాలు పోటీల్లో పాల్గొనున్నాయి.



గతేడాది నిర్వహించిన కబడ్డీ పోటీ

తీపి గుర్తులుగా మిగులుతాయి...

తిమ్మాపురంలో ఏటా నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలు ఇక్కడకు వచ్చేవారికి తీపి గుర్తులు మిగుల్చుతున్నాయి. ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీలు నిర్వహిచడం విశేషం. ఈసారి నిర్వహించే గుర్రపు పందేలు తిలకించేందుకు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది.

- నడిగట్ల సూరిబాబు, మాజీ సర్పంచి, రేఖవానిపాలెం

యువతలో క్రీడా స్ఫూర్తి లక్ష్యంతో..

సంక్రాంతి వేళల్లో కోడిపందేలు, ఇతర జూదాలు, ఆపై క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతూ యువత ఆర్థిక ఇబ్బందుల్లోపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంగా గ్రామంలో ఏటా పోటీలు నిర్వహిస్తున్నాం.

- పోల్నాటి శేషగిరిరావు, గుర్రపు పందేల నిర్వహణ కమిటీ ఛైర్మన్

తూర్పు ఆర్టీసీ నం.1

- లాభాల్లో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమం
- అమలాపురం డిపో ద్వితీయ స్థానం
- కాకినాడ డిపో తృతీయ స్థానం

న్యూస్‌టుడే, దానవాయిపేట

ప్రగతి రథ చక్రం నష్టాల నుంచి లాభాల బాటపట్టింది. ఆర్టీసీ ప్రగతి పథంలో ముందుకు సాగుతుంది. రాష్ట్రంలోని 12 రీజియన్లలో మన జిల్లా రీజియన్ లాభాల బాటలో పయనిస్తూ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. 123 డిపోలతో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిధిలో జిల్లాలోని అమలాపురం డిపో లాభాల్లో ద్వితీయ స్థానాన్ని, కాకినాడ డిపో తృతీయ స్థానాన్ని దక్కించుకున్నాయి. జిల్లాలోని తొమ్మిది ఆర్టీసీ డిపోల పరిధిలో 657 సంస్థ బస్సులు, 200 అద్దె బస్సులు నడుస్తున్నాయి. ఇవి రోజుకు 3,36,044 కి.మీ. దూరం తిరుగుతూ సుమారు 38 వేల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. రోజుకు రూ. కోటికి పైగా ఆదాయం సమకూర్చుకుంటోంది. ఆదాయంతో పాటు అదే స్థాయిలో ఖర్చు పెరగడంతో ఈ రీజియన్ నష్టాలతో సతమతమయ్యేది. ఖర్చులను తగ్గించుకుని, రద్దీగా ఉన్న మార్గాల్లో అదనపు బస్సు సర్వీసులను పెంచడంతో లాభాల బాటలో పడింది. సంస్థకు అనుబంధంగా నిర్వహిస్తున్న పార్సిల్, కొరియర్ లావాదేవీలపై ప్రస్తుతం రోజుకు ఈ రీజియన్‌లో రూ.6 లక్షలకు పైగా లాభాన్ని ఆర్జిస్తోంది. గత నవంబరు నెలాఖరు నాటికి ఈ రీజియన్ రూ. 11.56 కోట్ల లాభం నమోదు చేసుకుంది. జిల్లాలోని తొమ్మిది డిపోల్లో అమలాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం, రాజోలు, తుని, రావులపాలెం డిపోలు లాభాల బాటపట్టగా, గోకవరం, ఏలేశ్వరం, రామచంద్రపురం డిపోలు ఇంకా నష్టాల బాటలోనే పయనిస్తున్నాయి. ఏలేశ్వరం, గోకవరం డిపోల పరిధిలో మన్యం ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నందున ఆశించినంతగా ఆదాయం ఆర్జించలేకపోతోంది. రామచంద్రపురం డిపో పరిధిలో ఆటోలు అధిక సంఖ్యలో నడపడం వల్ల ఈ డిపోనకు ఆశించినంత ఆదాయం రాక నష్టాలను చవిచూస్తోందని ఆర్టీసీ యాజమాన్యం గుర్తించింది. ఈ మూడు డిపోల విషయంలో అధికారులు చేసే ప్రయత్నాలన్నీ తాత్కాలికంగా విఫలం కావడంతో వీటి నిర్వహణ జిల్లా అధికారులకు సవాలుగా మారింది.



జిల్లాలోని డిపోల వారీ లాభ నష్టాల వివరాలు..
(రోజూ తిరిగే కిలోమీటర్లు.. లాభాలు.. నష్టాలు.. రూ. కోట్లలో)

డిపో	బస్సులు	కి.మీలు	లాభం	నష్టం
అమలాపురం	147	60,382	5.75	
రాజమహేంద్రవరం	154	59,072	3.47	
రావులపాలెం	73	25,979	1.50	
కాకినాడ	162	75,476	5.51	
తుని	73	25,839	0.46	
రాజోలు	67	25,538	0.83	
గోకవరం	66	23,635	--	1.11
రామచంద్రపురం	63	21,269	--	1.92
ఏలేశ్వరం	53	18,854	--	1.45



గొర్రిపూడిలో చీపుర్లతో పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎమ్మెల్సీ

పేద విద్యార్థులను చదివిస్తా: ఎమ్మెల్సీ

కరప, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విలువలతో కూడిన ఉత్తమ బోధన అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు సూచించారు. కరప మండలంలోని నడకుదురు, గొర్రిపూడి, కరప తదితర గ్రామాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు. కుల, మతాలకు అతీతంగా పేద విద్యార్థులను తన సొంత ఖర్చుతో చదివిస్తానని, ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు. సీపీఎస్‌ను రద్దు చేయించేందుకు తనవంతు కృషి చేస్తానని, పాఠశాలల్లో కంప్యూటర్ బోధకులు, భాషా పండితుల నియామకం, ప్రహరీల నిర్మాణం, నైట్ వాచ్‌మెన్ల నియామకానికి కృషిచేస్తానన్నారు. గొర్రిపూడిలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సర్పంచి సుబ్బలక్ష్మి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు వడ్డి వెంకటేశ్వరరావు, పేపకాయల రాజబాబు, బి.శ్రీనివాసరావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేది కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం: కలెక్టర్

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ పాలకమండలి సభ్యులు, సేవా బృందాల సమన్వయంతో ఘనంగా నిర్వహిద్దామని కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ఈనెల 24 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు కల్యాణోత్సవాలు జరగనున్న విషయం తెలిసిందే. వీటి నిర్వహణపై ఆలయ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాల సమయంలో భక్తుల సౌకర్యార్థం శాఖల వారీగా చేస్తున్న ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారులపై గుంతల పూడ్చివేతకు చర్యలు తీసుకోవాలని ర.భ.శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ముందుగా రథం సామర్థ్యాన్ని పరిశీలించి అనుమతి మంజూరు చేయాలన్నారు. ఉత్సవాల నేపథ్యంలో సుమారు 1500 మందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీఐ క్రిష్టోఫర్ వివరించారు. వలంటీర్లు, సేవా బృందాలను కూడా వినియోగించుకుంటామన్నారు. కల్యాణం రోజున అక్షింతల కోసం తొక్కిసలాటను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాగునీటి ఇబ్బందులు నివారణకు గతంలో కంటే అధికంగా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని, వాడుక అవసరాలకు స్థానికంగా ఉన్న చెరువును శుభ్రం చేసి, రక్షిత నీటితో నింపాలని ఆర్‌డబ్ల్యూఎస్, జలవనరులశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లో నాలుగు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని, 104, రెండు 108 వాహనాలు, అంబులెన్స్ అందుబాటులో ఉంటాయని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి చెంచయ్య తెలిపారు. స్నానాల రేవు, బీచ్‌లో 4 బోట్లు, 70 మంది గజీతగాళ్లు ఉంటారని మత్స్యశాఖ ఏడీ కృష్ణారావు చెప్పారు. ఈనెల 21 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఇక్కడ మద్యం విక్రయాలను నిషేధించాలని ఆ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సారి ఉత్సవాల్లో రెవెన్యూ సిబ్బందికి వాకీటాకీలు సమకూరుస్తామని, ఆలయం, స్నానాల రేవుల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. భక్తులు కల్యాణాన్ని తిలకించేందుకు ఆరు ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులకు సూచించారు. కవరేజీకి డ్రోన్‌ని వినియోగించాలన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ కల్యాణోత్సవాల సమయంలో పన్నులు అధికంగా వసూలు చేస్తుండడంతో చిరు వ్యాపారులు భరించలేక రెండు రోజులకే వెళ్లిపోతున్నారని, వాటిని తొలగిస్తే ఉత్సవాల అనంతరం మరో పది రోజులు వ్యాపారాలు కొనసాగిస్తారని ఎమ్మెల్యే కలెక్టర్‌కు వివరించారు. పంచాయతీ వేలం పాట ద్వారా వచ్చే నిధులతోపాటు నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుంచి రూ.2 లక్షలు అందజేస్తానని చిరువ్యాపారులపై పన్నులు తొలగించాలని ఆయన కోరారు. దీనిపై సంబంధిత అధికారులతో చర్చించి చెబుతానని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ఈ కృష్ణారావు, డ్వామా పీడీ రాజకుమారి, ఆర్డీవో బి.వి.రమణ, దేవాదాయశాఖ డీసీ రమేష్, గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ సాయిబాబు రాజు, సర్పంచి గణపతి, ఎంపీటీసీ సభ్యుడు వాసు, ఎంపీపీ లక్ష్మీసరస్వతి, జడ్పీటీసీ సభ్యురాలు రావి ఆలేంద్రమణి, దేవస్థానం పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎంపీ మిడియం బాబూరావు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

- మాజీ ఎంపీ మిడియం బాబూరావు
- సీపీఎం జిల్లా మహాసభలు ప్రారంభం

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని సీపీఎం రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు పిలుపునిచ్చారు. సీపీఎం 22వ జిల్లా మహాసభలు గురువారం రాజమహేంద్రవరంలో ప్రారంభమయ్యాయి. సుబ్రహ్మణ్య మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకూ అభివృద్ధి పేరుతో 8 లక్షల ఎకరాలను ప్రభుత్వం లాక్కొందని విమర్శించారు. భూ బ్యాంకు పేరుతో దోపిడి చేస్తున్నారన్నారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో 4 లక్షల మంది గిరిజనులను జల సమాధి చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. జన్మభూమి కమిటీలు పెత్తందార్ల అవతారం ఎత్తి ప్రజలను దోచుకు తింటున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ కమిటీలు ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టించారన్నారు. రేషన్‌కార్డు, పింఛన్ల కోసం వారి చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఏజెన్సీ మండలాల్లో చాపరాయిలో 24 రోజుల్లో 26 మంది చనిపోయారన్నారు. అప్పటికప్పుడు ప్రభుత్వం స్పందించినట్లు నటించి, తర్వాత ఎటువంటి ప్రత్యామ్నాయం చూపలేదన్నారు. ఇప్పటికీ అక్కడ సౌకర్యాలు మెరుగుపర్చలేదన్నారు. 'బడి పిలుస్తోంది' అని చెబుతున్న చంద్రబాబు గడిచిన రెండు విద్యా సంవత్సరాల్లో ఏజెన్సీలో 750 పాఠశాలలను మూసి వేశారన్నారు. ప్రధాని మోదీ కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని విమర్శించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మరో సభ్యుడు దడాల సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి నిధులు తగ్గించేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు టి.ఎన్.ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల సామాన్య, మధ్య తరగతి ప్రజానీకం బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు సీతా రామయ్య, అబ్బాయి, మురళి, కొమరం పెంటయ్య, పోలిన వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, మేకల నాగేశ్వరరావు, రంగ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎరుపెక్కిన నగరం.. సీపీఎం జిల్లా మహాసభల ప్రారంభం సందర్భంగా ముందుగా నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలో కార్మికులు ఎర్ర జెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు. కోటిపల్లి బస్టాండ్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన డీలక్స్‌సెంటర్, మెయిన్‌రోడ్డు, కోటగుమ్మం, పుష్కరఘాట్ మీదుగా సుబ్రహ్మణ్య మైదానం వరకు సాగింది. ఇందులో గిరిజనుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో గీతాలను ఆలపించారు.

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

న్యూస్‌టుడే, కాకినాడ నగరం: విభిన్న ప్రతిభావంతులను చిన్నచూపుకుండా అన్ని విషయాల్లోనూ వారిని ప్రోత్సహించాలని సర్వశిక్షాభియాన్ పీవో ఎం.శేషగిరి కోరారు. సర్వశిక్షాభియాన్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం లూయి బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పీవో శేషగిరి, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ సత్యనారాయణ, జాతీయ అంధుల సమాఖ్య సమన్వయకర్త సీహెచ్ సుబ్బారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో పీవో మాట్లాడారు. సర్వశిక్షాభియాన్ ద్వారా భవిత, భవితేతర కేంద్రాలలో బ్రెయిలీ లిపి ద్వారా విద్యాబోధన సాగుతోందన్నారు. వీరికి బ్రెయిలీ లిపి పుస్తకాలు, రవాణా ఛార్జీలను చెల్లిస్తున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ సత్యనారాయణ మాట్లాడుతూ తమ శాఖ ద్వారా ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. సుబ్బారావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ఇళ్లస్థలాలు, ఉద్యోగాలు, తదితర అన్ని సంక్షేమ కార్యక్రమాలలో కచ్చితంగా రిజర్వేషన్లను అమలు చేసేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందచేశారు.



పరుగు పందెం పోటీల్లో పాల్గొన్న విభిన్న ప్రతిభావంతులు



కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసనలో పాల్గొన్న మల్లాడి కృష్ణారావు, మత్స్యకార సంఘ నాయకులు

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ధర్నా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మత్స్యకారులను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో వివిధ మత్స్యకార సంక్షేమ సంఘాలు ఆందోళన నిర్వహించాయి. జడ్పీ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. తెదేపా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తీర ప్రాంత మత్స్యకారులు, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పుదుచ్చేరి రాష్ట్ర మంత్రి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఈనెల 9, 10 తేదీల్లో ప్రధాని మోదీని కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని వేగవంతం చేయకపోతే జాతీయస్థాయి ఉద్యమాన్ని చేపడతామన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమానికి మత్స్యకార ఎస్టీ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు, మాజీ ఎమ్మెల్సీ బి.ఇందిర, బడే గోవిందు, విశ్వనాధపల్లి శ్రీనివాసరాజు తదితరులు నాయకత్వం వహించారు.

గృహ రుణాలకు 20 వేల దరఖాస్తులు

ఉప్పలగుప్తం(గడియారస్తంభం), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సాయం లేకుండా 2014 జూన్ తరవాత వేలాది మంది గృహాలు నిర్మించుకున్నారని, వారిలో 20 వేల మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు గృహనిర్మాణశాఖ పీడీ ప్రసాద్ తెలిపారు. మండలంలోని గొల్లవిల్లి, అమ్మన్న అగ్రహారం, వాడపర్రు తదితర గ్రామాల్లో గురువారం పర్యటించి దరఖాస్తుదారుల వివరాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నియమించిన వేర్వేరు బృందాలు ఈనెల 9 వరకు దరఖాస్తులన్నింటినీ పరిశీలిస్తాయని చెప్పారు. తదనంతరం ప్రభుత్వానికి తుది నివేదిక అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట గృహనిర్మాణశాఖ ఈఈ సుధాకర్ పట్నాయక్, డీఈ రామచంద్రరావు, ఏఈ జేవీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



ఢిల్లీలో కేంద్రమంత్రి సురేష్‌ప్రభును కలిసిన పొగాకు రైతు ప్రతినిధులు

కేంద్ర మంత్రిని కలిసిన పొగాకు రైతులు

రంగంపేట, న్యూస్‌టుడే : పొగాకు సాగుతో అప్పుల్లో కూరుకుపోయి ఒక్కసారిగా వెయ్యి ఎకరాల్లో పొగాకు సాగుకు స్వస్తి చెప్పిన మెట్ట రైతులు పరిహారం కోసం కేంద్ర మంత్రి సురేష్‌ప్రభును గురువారం దిల్లీలో కలిశారు. జిల్లాకు చెందిన ఎంపీలు మురళీమోహన్, తోట నరసింహంలతో పాటు పలువురు తెదేపా ఎంపీల సమక్షంలో వారి సమస్యలను మంత్రి వద్ద ప్రస్తావించారు. పొగాకు సాగును విరమించినా 200 వరకు పొగాకు బ్యారెన్లు నిరుపయోగంగా ఉన్నాయని, ఒక్కో బ్యారెన్‌కు రూ.10 లక్షలు చొప్పున ప్రభుత్వం పరిహారం అందించి తమ లైసెన్సులు వెనక్కి తీసుకోవాలని రైతు నాయకులు పోతుల వెంకటరాజు, కోట వీర్రాజు, వుండవిల్లి కల్యాణరావు, పైడిశెట్టి భూలోకం, నిమ్మలపూడి సత్యనారాయణ కోరారు. పదిహేనేళ్ల క్రితం బ్యారెన్‌కు రూ.5 లక్షలు చొప్పున ఇచ్చి ప్రభుత్వం లైసెన్సులు వెనక్కి తీసుకుందని, ఆ సమయంలో తాము ముందుకు రాలేదని, ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా లైసెన్సుల రద్దుకు పరిహారం రూ.10 లక్షలు కోరుకుంటున్నట్లు వారు చెప్పారు. దీనిపై సమీక్షించి 10 రోజుల్లో తగు నిర్ణయం ప్రకటిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు రైతు ప్రతినిధులు తెలిపారు.

5 నెలలు.. స్తంభాలు

❑ సమయం సమీపిస్తున్నా.. ముందుకు సాగని పనులు

❑ అంతర్ రాష్ట్ర వంతెన నిర్మాణానికి ఆటంకాలు



ఇంకా ఐదు స్తంభాలు నిర్మించవలసిన వంతెన

చింతూరు, న్యూస్‌టుడే: ఏపీ, ఒడిశా రాష్ట్రాలను కలిపేందుకు సీలేరు నదిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం ముందుకు సాగడం లేదు. 2016 డిసెంబరులో పనులు ప్రారంభం కాగా.. వరదల కారణంగా గతంలో, సీలేరు నీటి విడుదలతో ప్రస్తుతం ఇబ్బందులు ఎదురవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది జూన్ నాటికి నిర్మాణం పూర్తి కావలసి ఉండగా.. ఆ పరిస్థితి కనిపించడం లేదు.

ఇదీ పరిస్థితి..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టుల ప్రాబల్య ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా చింతూరు నుంచి ఒడిశాలోని మోటును కలిపేలా కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారిని మంజూరు చేసింది. అప్పట్లో ఆ రహదారి నిర్మాణం చేపట్టిన గుత్తేదారులు సీలేరు నదిపై వంతెన నిర్మాణాన్ని నిలిపివేసి కాంట్రాక్టు రద్దు చేసుకున్నారు. రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ పభుత్వం దీనిపై దృష్టి సారించింది. రూ. 23 కోట్లతో కొత్తగా టెండర్లు పిలిచి 2016 చివరిలో వంతెన నిర్మాణ పనులు చేపట్టింది. కొంత వరకు పనులు జరగగా. . అనంతరం నిలిచిపోయాయి. ప్రస్తుతం పొల్లూరులోని జలవిద్యుత్తు కేంద్రంలో నీటి విడుదల అధికంగా ఉండటంతో నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో ముందుకు సాగడం లేదు.

ఇదీ పరిస్థితి..

ఉభయ గోదావరి జిల్లాల్లో రబీ సాగుకు నీరందించే లక్ష్యంతో నీటిపారుదల శాఖ పొల్లూరులోని జల విద్యుత్తు కేంద్రం నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేస్తూ.. ఆ నీటిని గోదావరిలోకి విడుదల చేస్తోంది. దీంతో సీలేరు నదిలో నీటి ప్రవాహం పెరిగింది. దీంతో వంతెనకు అవసరమైన స్తంభాల నిర్మాణం ముందుకు సాగడం లేదు. జూన్‌తో గడువు ముగిస్తుండటం... అప్పటికీ పూర్తికాకపోతో మళ్లీ వరదులు వచ్చే అవకాశం ఉండటంతో మళ్లీ ఇబ్బందులు తప్పవు. ఈ వంతెనకు 12 స్తంభాలు నిర్మించవలసి ఉండగా.. ఇప్పటి వరకు ఏడు మాత్రమే పూర్తయ్యాయి. దీనిపై ఆర్‌అండ్‌బీ అధికారులు ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



వడిగా ప్రవహిస్తున్న సీలేరు నది

నిర్మాణం పూర్తయితే..

సీలేరు నదిపై వంతెన నిర్మాణం పూర్తయితే ఏపీ, ఒడిశా రాష్ట్రాల మధ్య మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ మీదుగా మన రాష్ట్రానికి మార్గం ఉంది. ఇది ఎక్కువ దూరం కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వైద్యం, వ్యాపారం కోసం ఆ రాష్ట్రం నుంచి ప్రజలు, వ్యాపారులు విజయవాడ, రాజమహేంద్రవరంతోపాటు ఇతర ప్రాంతాలకు వస్తుంటారు. ప్రస్తుతం వారంతా ఆ రాష్ట్రం నుంచి ఛత్తీస్‌గడ్‌లో కుంటలో శబరి నది దాటి వస్తున్నారు. ఇటు నుంచి అటు వెళ్లాలన్నా అదే పరిస్థితి. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే నేరుగా చింతూరు మీదుగా రాకపోకలు సాగుతాయి. దీంతో రెండు రాష్ట్రాల ప్రజల ఇబ్బందులు తీరుతాయి.

అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం

వంతెన నిర్మాణంలో జాప్యం విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాం. సీలేరు నీటిని నిలుపుదల చేయాలని వివరించాం. త్వరతిగతిన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తాం.

–సాయివెంకటలక్ష్మి, డీఈఈ, రంపచోడవరం

వాహనం గుట్టు ఇట్టే తెలుస్తుంది

ఆధునిక ఈ-చలానా యాప్ ప్రారంభించిన పోలీసులు

ఆనంద్‌నగర్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం అర్బన్‌జిల్లా ట్రాఫిక్ విభాగంలో ఈ-చలానా విధానంలో ప్రవేశపెట్టిన కొత్త యాప్‌ను ఎస్పీ బి.రాజకుమారి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీని ద్వారా వాహనం వివరాలు పూర్తిగా తెలుస్తాయన్నారు. చోరీకి గురై నిందితుడి వద్ద ఉంటే తనిఖీ సమయంలో అసలు యజమాని ఎవరో తెలిసిపోతుందన్నారు. ఈ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక ట్యాబ్, బ్లూటూత్ అందజేస్తారని, రవాణా శాఖ కార్యాలయంతోనూ అనుసంధానమై వాహన సమాచారం తెలుసుకునేందుకు సులుభంగా ఉంటుందని తెలిపారు. దీనిని రూపొందించిన డేటా ఎవాల్వ్ సంస్థ ఎండీ సీహెచ్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా జరిమానా వేసే అధికారులు ఉండే ప్రదేశం ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలుస్తుందని, వాహనం యజమాని కాకుండా బయట వ్యక్తి ఉపయోగించి తనిఖీల్లో రికార్డులు లేకుండా పోలీసులకు చిక్కితే జరిమానా పడిన విషయం వాహనం నడుపుతున్న వ్యక్తితో పాటు దాని యజమానికి సంక్షిప్త సందేశం రూపంలో తెలుస్తుందన్నారు. వాహన చోదకులు జరిమానాను ఏపీ ఆన్‌లైన్, మీ-సేవ, మొబైల్‌యాప్, ఏపీ చలానా ఆర్గనైజ్ వెబ్‌పోర్టల్స్‌లో చెల్లించవచ్చని పోలీసులు తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారు స్వైపింగ్ మిషన్‌ద్వారా అప్పటికప్పుడు డెబిట్ కార్డును ఉపయోగించి జరిమానా కట్టవచ్చన్నారు. అతి భద్రమైన ఈ యాప్‌లో మార్పుచేర్పులు చేసేందుకు ఎటువంటి పరిస్థితుల్లో వీలుకాదని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రజనీకాంత్‌రెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ వై.వి.రమణకుమార్, ఇన్‌స్పెక్టరు జి.సత్యనారాయణ, ఎ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



యాప్‌ను ప్రారంభిస్తున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి

10న ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

❑ లబ్ధిదారులకు యూనిట్లు సిద్ధం చేయాలి ❑ అధికారులు, బ్యాంకర్లకు కలెక్టర్ సూచన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఈనెల 10న సీఎం చంద్రబాబు పాల్గొంటారని, విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. గురువారం రాత్రి ఆయన కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు, ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ల అధికారులతో సమీక్షించారు. ఈనెల 10న ముమ్మిడివరం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని, పెద్ద సంఖ్యలో పేదలకు వివిధ కార్పొరేషన్ల ద్వారా యూనిట్లు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో ప్రగతి చూపాలన్నారు. ఈనెల 11న జన్మభూమి ముగింపు రోజున అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించే గ్రామ సభల్లో పేదలకు లబ్ధి చేకూరే యూనిట్లు పంపిణీ చేయాలన్నారు. జన్మభూమి గ్రామ సభలు ప్రతీరోజూ సాయంత్రం 5 గంటలలోపు ముగించాలని అధికారులకు సూచించారు. నిర్వహిస్తున్న వైద్య శిబిరాలపై ముందుగా ప్రజలకు సమాచారం అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జేసీ మల్లికార్జున, జేసీ-2 రాధాకృష్ణమూర్తి, ఎల్‌డీఎం సుబ్రమణ్యాం తదితరులు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న కలెక్టర్ కార్తికేయ, చిత్రంలో ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, రామకృష్ణారెడ్డి, అధికారులు



One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

What is 'Compressibility factor'?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\, nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2} nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of $CO_2 = 30.98$°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A.\ \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

Z = 1. $\qquad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\, H_2O_2 \rightarrow 2\, H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainty. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O}_2$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O}_2$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x

+ 4 (–2) = 0

∴ x = +6

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\, N_2$

$N_1 = \frac{V_2\, N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

A: $\Delta G° = -2.303\ RTlog\ K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\,(g) + 3\,H_2\,(g) \rightleftharpoons 2\,NH_3\,(g)$


Writer:
ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\,(s) \rightleftharpoons CaO\,(s) + CO_2\,(g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H+]

$pH = -\log [5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

= –[0.6990 – 2] = 1.3010

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration pH = –log [H+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log \frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log \frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS
REASONING

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N   II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V   (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V   (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:


1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F   2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A   4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤   2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, <   4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, =   2) ≥, >   3) <, ≥
4) ≥, =   5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) #   2) %   3) $ 4) ★   5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap   2) cap lap yap
3) pap map cap   4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD©   2) U★ZRIMDD
3) UKZRIMDD   4) D★ZRIMDU   5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ&   2) @IRDWEQ&
3) &IRDWEQ@   4) &IRDWEQK   5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)



మావంతు వచ్చింది!

గోదావరిలో నీటిలభ్యత తక్కువగా ఉండడంతో జిల్లాలో శివారు ఆయకట్టుకు నీరందని పరిస్థితి నెలకొంది. తూర్పు డెల్టాలో 80 శాతం నాట్లు పూర్తయ్యాయి. ఈ క్రమంలో ఇప్పట్నుంచే వంతుల వారీ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పెద పూడి మండలం పెద్దాడ గ్రామం పంట కాల్వకు బరకా అడ్డుగా పెట్టి ఆయకట్టుకు నీటిని ఇలా మళ్లిస్తున్నారు రైతులు.

– ఈనాడు, కాకినాడ

రాజమహేంద్రవరంలో సిరి మదుపరుల అవగాహన సదస్సు ఈ నెల 6న

ఈనాడు సిరి ఇన్వెస్టర్స్ క్లబ్ - హెచ్.డి.ఎఫ్.సి. మ్యూచువల్ ఫండ్ మరియు జియోజిత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సు ఈ నెల 6న రాజమహేంద్రవరంలో జరగనుంది. ఈ సదస్సులో ప్రముఖ స్టాక్ మార్కెట్ నిపుణులు పాల్గొని "ఈక్విటీ మార్కెట్‌లు - పెట్టుబడి అవకాశాలు మరియు మ్యూచువల్ ఫండ్స్" పై అవగాహన కల్పిస్తారు. ఈ సదస్సు లా హాస్పిన్ హోటల్, పుష్కర్ ఘాట్ దగ్గర, రాజమహేంద్రవరం నందు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరుగుతుంది. హాజరు కాదలచిన వారు ఉచిత సభ్యత్వ నమోదు కోసం 8008376262 నంబరులో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు. SMS ద్వారా రిజిస్ట్రేషన్‌కు SIRIRJY<space>NAME To 9246190909. ప్రవేశం ఉచితం.

రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే

కాకినాడ గ్రామీణం, న్యూస్‌టుడే: సంకురాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా పేదలకు ఉచితంగా నేత్ర వైద్యసేవలందిస్తున్న డా.సంకురాత్రి చంద్రశేఖర్ ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని జిల్లా అదనపు ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రశంసించారు. కాకినాడ గ్రామీణంలోని శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి 25వ వార్షికోత్సవంలో భాగంగా మంజరి సంకురాత్రి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ దామోదర్ మాట్లాడుతూ రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనని, ముఖ్యంగా యువత రక్తదానం చేయడానికి ముందుకురావాలని కోరారు. అనంతరం డా.సంకురాత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆపదలో ఉండి రక్తం కోసం ఎదురుచూసే వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశామన్నారు. ఈ సందర్భంగా 219 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో బ్లడ్‌బ్యాంక్ వైద్యుడు కామరాజు, డా.అవినాష్ మహేంద్రకర్, సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ ఏఆర్ దామోదర్, ఆసుపత్రి ఎండీ డా.సంకురాత్రి చంద్రశేఖర్

10న భవిష్యనిధి అదాలత్

దానవాయిపేట, న్యూస్‌టుడే: ఉద్యోగ భవిష్యనిధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన భవిష్యనిధి అదాలత్ (నిధి ఆప్కే నికాత్) నిర్వహిస్తున్నట్లు రాజమహేంద్రవరంలోని అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్-1 నందరామ్ మీనా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అదాలత్ రాజమహేంద్రవరం దానవాయిపేటలోగల పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జరుగుతుందన్నారు. ఉద్యోగులు, యజమానులు, భవిష్యనిధి సంస్థకు చెందిన విషయాల గురించి చర్చించి వాటి పరిహారం, విన్నపాలు, ఫిర్యాదులు సంస్థ అభివృద్ధికి పలు సలహాలను అందజేయాలని ఆయన కోరారు.

అందరి దృష్టినీ ఆకర్షించేలా అభివృద్ధి సాధించాలి

అంతర్వేది జన్మభూమి గ్రామసభలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా



జన్మభూమిలో విద్యార్థికి ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్

అంతర్వేది, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అందరి దృష్టిని ఆకర్షించేలా అభివృద్ధి సాధించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. అంతర్వేది దేవస్థానంలో సర్పంచి గణపతి అధ్యక్షతన గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాజకుమారి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా గ్రామాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని కోరారు. ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతంలో గడిచిన 42 నెలల్లో సుమారు రూ. 22 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 28 సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, జడ్పీటీసీ సభ్యురాలు ఆలేంద్రమణి, ఎంపీపీ లక్ష్మీసరస్వతి, ఎంపీటీసీ సభ్యుడు వాసు, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, డీసీ ఓగూరి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.



సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.26 కోట్లు

అన్నవరం, న్యూస్‌టుడే : గడిచిన 38 రోజులకుగానూ సత్యదేవుని హుండీ ఆదాయం రూ. 1.26 కోట్లు సమకూరింది. ఈవో జితేంద్ర, ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో గురువారం హుండీలను తెరిచి లెక్కించారు. హుండీల ద్వారా రికార్డు స్థాయిలో రూ. 1,19,30,658 నగదు, రూ. 6,95,527 చిల్లర నాణేలు.. మొత్తం రూ. 1,26,26,185 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. 133 గ్రాముల బంగారం, 780 గ్రాముల వెండి, యు.ఎస్.ఎ. డాలర్లు 760, ఖతార్ సెంట్రల్ బ్యాంకు, సింగపూర్, మలేషియా, ఇంగ్లాండ్, కెనడా దేశాల డాలర్లు కూడా సమకూరాయి. ఇదిలా ఉండగా ఇప్పటికీ రద్దైన పాతనోట్లు హుండీల ద్వారా వస్తూనే ఉన్నాయి. రద్దైన రూ.వెయ్యి నోట్లు 11, రూ. 500 నోట్లు 58 మొత్తం రూ.40 వేలు వచ్చింది. ధర్మకర్తల మండలి సభ్యులు సింగిలిదేవి సత్తిరాజు, కొత్త వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తూ..
(అంతరచిత్రం) హుండీల్లో వచ్చిన వెండి విగ్రహం

అమలాపురం

చలనచిత్రాలు అమలాపురం: **శ్రీ వెంకటరమణ (ఏసీ):** 2 కంట్రీస్, **వెంకటరామా(ఏసీ):** జుమాంజి, **వెంకట పద్మావతి సినీప్లెక్స్ (వి.పి.సి): స్క్రీన్: 1** ఎంసీఏ, **స్క్రీన్:2** ఇన్సిడియస్, **శేఖర్ (ఏసీ) స్క్రీన్: 1** హలో, **స్క్రీన్:2** అడ్వెంజర్, **రమా(ఏసీ):** ఒక్క క్షణం, **శ్రీ గణపతి:** మరణశాసనం.

ఆరోగ్య నియమాలు పాటించాలి

కొంకాపల్లి(అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు ఆరోగ్య నియమాలు పాటించాలని వైద్యుడు రమణారావు అన్నారు. స్థానిక ఎస్‌కేబీఆర్ కళాశాలలో గురువారం ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి అలవాట్లతో మెలగాలని సూచించారు. యువత దేశ సంపదని, అనారోగ్యానికి గురైతే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల్ని సంప్రదించాలన్నారు. కళాశాల ప్రధానాచార్యులు వి.కృష్ణమోహన్, జన్మభూమి సమన్వయకర్త డాక్టర్ ఎన్.వి.రమణ, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతులు డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, కె.సత్యనారాయణ, సుందరరామయ్య, డాక్టర్ ఆశీష్‌బాబు, మహిళా విభాగం కన్వీనర్ సి.నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

అమలాపురం, న్యూస్‌టుడే: అమలాపురం సబ్ డివిజన్ పరిధిలో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ ఏఎల్‌వీ ప్రసన్నకుమార్ హెచ్చరించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో గురువారం సీఐలు, ఎస్సైలతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పందేలు జరిగే స్థలాల యజమానులకు నోటీసులు పంపాలని సూచించారు. కోళ్లకు కత్తులు కట్టేవారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. మార్చి 31 వరకు సెక్షన్- 30 అమల్లో ఉంటుందన్నారు. బహిరంగ సభలకు అనుమతుల్లేని స్పష్టంచేశారు. ఊరేగింపులకు విధిగా అనుమతులు తీసుకోవాలని కోరారు. కోడిపందేలకు అడ్డుకట్ట వేయడానికి ప్రతి మండలంలోనూ జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. కమిటీలో ఎస్సై, ఏజీవోలు, జీవకారుణ్య సంస్థ ప్రతినిధులు, వీడియోగ్రాఫర్, ఇద్దరు కానిస్టేబుళ్లను నియమించాలని దిశానిర్దేశం చేశారు. ఈనెల 10న ముమ్మిడివరం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో.. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

'దళితులపై దాడులను ఖండించాలి'

ఈదరపల్లి(అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: దేశంలో దళితులపై దాడులు నిత్యకృత్యమవుతున్నాయని, వాటిని ముక్తకంఠంతో ఖండించాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె.సత్తిబాబు అన్నారు. స్థానిక ఈదరపల్లి ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం సీపీఐ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యమొచ్చి 70 ఏళ్లు గడుస్తున్నా నేటికీ కులవివక్షత కొనసాగడం బాధాకరమన్నారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. నాయకులు కామిరెడ్డి చంద్రరావు, చింతపల్లి సత్యనారాయణ, కుడిపూడి సత్యనారాయణ, కొండా దుర్గారావు, కొప్పుల కృష్ణ, అడపా సత్తిబాబు ఉన్నారు.

ఏకపక్ష నిర్ణయాలు సరికావు

ఈదరపల్లి(అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉన్నతాధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఫలితంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో గురువారం యూనియన్ నాయకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈనెల 9 నుంచి జిల్లావ్యాప్తంగా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. రీజినల్ మేనేజర్ వ్యవహారశైలి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీసులోని 23 అంశాలను పరిష్కరించాలని కోరారు. అనంతరం సమ్మె సన్నాహక యాత్ర నిర్వహించారు. ఈయూ రాష్ట్ర కార్యదర్శి పి.సత్యానందం, జోనల్ అధ్యక్షుడు జి.విజయభాస్కరరావు, రీజినల్ నాయకులు మేడిద శ్రీనివాసరరావు, ఎస్.కె.మూర్తి, జి.జె.ఆర్.కృష్ణ, జంగా నాగేశ్వరరావు, డి.రాధాకృష్ణ, పి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

✦ ఎమ్మెల్యే ఆనందరావు ✦ ఈదరపల్లిలో నిలదీసిన మహిళలు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని, ఇందుకోసం అధికార యంత్రాంగం కృషి చేయాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గ్రామీణ మండలంలోని గున్నేపల్లి అగ్రహారం, సాకుర్రు, ఈదరపల్లి గ్రామాల్లో గురువారం సర్పంచుల అధ్యక్షతన జన్మభూమి- మాఊరు గ్రామ సభలు జరిగాయి. ఈదరపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూగర్భ మురుగు కాలువల వ్యవస్థను తీసుకొస్తున్న ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కొందరు బురదజల్లే యత్నం చేస్తున్నారని, వాటిని మానుకోవాలని హితవు పలికారు. ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు మాట్లాడుతూ.. తెదేపా అధికారంలోకి వచ్చాక గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యేకి చేదు అనుభవం

తమ గ్రామంలో అభివృద్ధి జరగడం లేదని ఈదరపల్లికి చెందిన కొందరు మహిళలు ఎమ్మెల్యేని నిలదీశారు. పదో వార్డులో రహదారి నిర్మించలేదని వాపోయారు. పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరులో అనర్హులకు అందలం ఎక్కిస్తున్నారని ఆరోపించారు. తన భూమిని ప్రభుత్వ స్థలంగా చూపిస్తున్నారని, దీనిపై అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా.. పట్టించుకునే నాథుడే కరవయ్యారని మరో మహిళ ఎమ్మెల్యేకి మొరపెట్టుకుంది. ఆయన స్పందిస్తూ.. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సభ సజావుగా సాగింది. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి అడబాల విశ్వేశ్వరరావు, ఎంపీడీవో అంబటి శారారాణి, తహసీల్దార్ బేబీజ్ఞానాంబ, ఈవోపీఆర్డీ జి.శివరామకృష్ణయ్య, సర్పంచులు కాండ్రేగుల రాంబాబు, చొల్లంగి సత్యసాయిబాబా, నక్కా సంపత్‌కుమార్ ఎంపీటీసీలు కడిమి చిరంజీవి, గోసంగి ఆనందరావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

అమలాపురం: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తెదేపా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం కోడూరుపాడు, బెండమూర్లంక గ్రామాల్లో గురువారం జన్మభూమి- మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి నమూనా రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీపీ చింతా ఝాన్సీలక్ష్మీగౌరి, తహసీల్దార్ వి.సత్యవతి, ఎంపీడీవో వి.శాంతామణి, మాజీ ఎంపీపీ గుబ్బల మాతాకస్తూరి, ఎంపీటీసీ పెనుపోతు వెర్రియ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు యాళ్ల బ్రహ్మానందం, నీటి సంఘాధ్యక్షుడు యాళ్ల వెంకటేశ్వరరావు, సర్పంచులు గుబ్బల సత్యనారాయణమూర్తి, కాండ్రేగుల నాగవేణి, నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.



కోడూరుపాడులో లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే

చంద్రన్న కానుకల పంపిణీ

పురపాలక సంఘంలోని 1, 30 వార్డుల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నూతన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పింఛన్లు అందజేశారు. పురపాలక కమిషనర్ సీహెచ్‌వీవీ బాపిరాజు, కౌన్సిలర్లు మట్టపర్తి శ్రీరామమూర్తి, గొవ్వాల వెంకటలక్ష్మి, తెదేపా పట్టణాధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, పార్టీ విప్ నల్లాస్వామి, మద్దింశెట్టి సూరిబాబు, వాసంశెట్టి జగదీశ్, బత్తుల ప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పెద్దపీట

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): జన్మభూమి వేదికగా ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మండలంలోని చినగాడవిల్లిలో సర్పంచి గంటి సత్యనారాయణ అధ్యక్షతన గురువారం జన్మభూమి గ్రామసభ జరిగింది. భీమనపల్లిలో సర్పంచి ఆకేటి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పశువైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పశువులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. సమస్యలపై అర్జీలు స్వీకరించారు. సొసైటీ అధ్యక్షుడు నిమ్మకాయల జగ్గయ్యనాయుడు, సర్పంచి దోనిపాటి వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, డీసీ ఛైర్మన్ నిమ్మకాయల చెల్లయ్యనాయుడు, మండల ప్రత్యేకాధికారి సీహెచ్ శ్రీనివాసులు, తహసీల్దారు సలాది సుబ్బారావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో జేఎల్‌ఎన్ దీక్షితులు, ఎన్ఆర్జీఎస్ ఏపీఎం సీతారాం, వెలుగు ఏపీఎం సత్యనారాయణ, వ్యవసాయాధికారి వై.శోభ, పశువైద్యాధికారి వై.శోభ హాజరయ్యారు.



ఈదరపల్లిలో ఎమ్మెల్యే ఆనందరావుకు సమస్యలు వివరిస్తున్న వృద్ధురాలు

మరుగుదొడ్ల వినియోగంతో స్వచ్ఛతకు బాటలు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలంతా మరుగుదొడ్లు వినియోగించుకుని స్వచ్ఛతకు బాటలేయాలని ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు కోరారు. గ్రామీణ మండలంలని గున్నేపల్లి అగ్రహారంలో గురువారం మరుగుదొడ్ల వినియోగంపై చైతన్య ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బహిరంగ మల, మూత్ర విసర్జనతో వ్యాధులు ప్రబలుతున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛఆంధ్రప్రదేశ్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. దీనికోసం ప్రోత్సాహక నగదు అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి అడబాల విశ్వేశ్వరరావు, ఎంపీడీవో అంబటి శారారాణి, తహసీల్దార్ బి.బేబీజ్ఞానాంబ, ఈవోపీఆర్డీ జి.శివరామకృష్ణయ్య, సర్పంచి కాండ్రేగుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

ఈదరపల్లిలో గురువారం కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ వాసుదేవ్, పాఠశాల ఇన్‌ఛార్జి భూపతి ప్రకాశ్‌రావు, శ్రీనివాసరావు, టి.రాంబాబు పాల్గొన్నారు.

★ సవరప్పాలెం గ్రామంలో శ్రీరామ పాఠశాల విద్యార్థులు బహిరంగ విసర్జనపై చైతన్య ర్యాలీ చేపట్టారు. మరుగుదొడ్ల వినియోగంతో కలిగే ప్రయోజనాలపై ప్లకార్డులతో నినాదాలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ పి.సరస్వతిదేవి, ప్రిన్సిపల్ పి.లక్ష్మీగణేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తొలగించాలని ధర్నా

బండారులంక(అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామీణ మండలంలోని బండారులంక పంచాయతీ దంగేటివారిపాలెంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ గురువారం ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ.. మద్యం దుకాణం తొలగించాలని గతంలోనూ పలుదఫాలు నిరసనలకు దిగినా స్పందన లేదన్నారు. జనావాసాల మధ్య దుకాణం ఏర్పాటుతో మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఐద్వా నాయకురాళ్లు టి.నాగవరలక్ష్మి, కండిబోయిన వెంకటలక్ష్మి, డి.నాగలక్ష్మి, డి.దుర్గాభవాని తదితరులు ఉన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

ఉప్పలగుప్తం(గడియారస్తంభం), న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని, విశ్వవ్యాప్తంగా సర్వప్రాణులకు ఆదర్శనీయమని బైబిల్ మిషన్ దైవజనుడు గొలకోటి సత్యప్రసాద్ అన్నారు. స్థానిక చల్లపల్లి మహిమ స్వస్థతశాల ప్రార్థనా మందిరంలో గురువారం ప్రత్యేక క్రిస్మస్ ఆరాధన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉత్తమ సేవలందిస్తున్న అల్లవరం డీసీ ఛైర్మన్ నిమ్మకాయల చెల్లయనాయుడు, వీఆర్వోలు మహదశ శ్రీరామ్, నంద్యాల బాలాజీ, ఇండియన్ బ్యాంకు మేనేజరు హరీశ్‌కుమార్, నిమ్మకాయల పేరయ్యనాయుడును సన్మానించారు. అంతకుముందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో దైవజనులు గొలకోటి అద్భుతకుమార్, నారీమణి, తెలుగు యువత కార్యదర్శి గొలకోటి శ్రీనివాసరావు, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న గొలకోటి సత్యప్రసాద్

సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం

ఈదరపల్లి(అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: ఈదరపల్లి సంస్కారభారతి కార్యాలయంలో గురువారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేత, సంస్కారభారతి రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు నముడూరి వీరవెంకటసత్యనారాయణ సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి సేవలను కొనియాడారు. డాక్టర్ గోదశి గంగరాజు, గోకరకొండ కృష్ణబలరామ్ గోవిందం, పేరి లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

గడియారస్తంభం: అమలాపురానికి చెందిన ఆర్ఎస్ఎస్ నాయకుడు ఎన్‌వీవీ సత్యనారాయణ ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. స్థానిక భాజపా పట్టణ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు ముదునూరి రంగరాజు, ఆర్‌వీ నాయుడు, మోకా సుబ్బారావు, పెయ్యల శ్యామ్‌ప్రసాద్, అరిగెల తేజ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం

నిన్నటి రైతుబజారు ధరలు (కిలో ఒక్కంటికి)

కె.అగ్రహారం: రైతుబజారులో కూరగాయల ధరలను ఎస్టేట్ అధికారి సి.హెచ్.రామకృష్ణ వెల్లడించారు. గురువారం నాటి ధరలిలా(కిలో- రూపాయలలో).. టమోటా- 14, వంకాయలు- 24, బెండకాయలు- 36, పచ్చిమిర్చి- 28, బీరకాయలు- 40, దొండకాయలు- 32 బంగాళదుంపలు- 14, క్యారెట్- 60, ఉల్లిపాయలు- 40, 45 కంద- 30, క్యాబేజీ- 25, అల్లం- 50, ఆనబకాయ- 18, దోసకాయ- 28, చిలకడ దుంపలు- 35, బీట్‌రూట్- 35, కాలీఫ్లవర్- 15, చిక్కుడుకాయలు- 30.

ఆలయ దర్శిని

ఐ.పోలవరం: ✦ మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నిత్యాభిషేకాలు జరుగుతాయి. 72 మంది భక్తులు నిత్య కల్యాణంలో పాల్గొన్నారు. ఆలయంలో వసతిగదులు అందుబాటులో లేవు. స్వామివారి నిత్య కల్యాణాలు ఎనిమిది ఖాళీగా ఉన్నాయి. ఆలయానికి రూ.34,884 ఆదాయం సమకూరింది. నిత్యాన్నదాన పథకానికి రూ.1,579 ఆదాయం సమకూరింది. అన్నదాన పథకంలో 113 మంది భక్తులు భోజనాలు చేశారు.

జాతీయస్థాయి కర్రసాము పోటీలకు విద్యార్థులు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: స్కూలు గేమ్స్ ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో కర్రసాము క్రీడాకారులు దిల్లీలో జరిగే 63వ జాతీయ స్థాయి కర్రసాము(సిలంబస్) పోటీలకు వెళ్లినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీరామచంద్రమూర్తి గురువారం తెలిపారు. జిల్లా నుంచి అండర్-14, 19 విభాగాలకు చెందిన విద్యార్థులు పోటీల్లో తలపడనున్నట్లు చెప్పారు. అండర్-19 బాలికల విభాగంలో తాళ్లరేవు జడ్పీ హైస్కూలుకు చెందిన పాకలపాటి రిషితాశ్రీ, రత్నా సౌజన్య, అండర్-19 బాలుర విభాగంలో బి.రాజా అంబేడ్కర్, సీహెచ్.శివకృష్ణప్రసాద్, అండర్-17 బాలుర విభాగంలో సీహెచ్.రోహిత్ దుర్గాజీ, టి.తరుణ్ తేజ, శుభనికేతన్, అండర్-14 బాలికల విభాగంలో ఎం.సుదీప్తిలు ఈనెల 9 వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

పాడి ఉత్పత్తిదారుల సమావేశం

కాట్రేనికోన: పాడి రైతులకు విశాఖడెయిరీ అందిస్తున్న పథకాలు ప్రయోజనకరంగా ఉన్నాయని ఎంపీపీ ఆకాశం సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం కందికుప్ప విశాఖ పాల డెయిరీ వద్ద పాల ఉత్పత్తిదారుల సమావేశాన్ని పందిరి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విశాఖ డెయిరి సంక్రాంతి పండుగకు రైతులకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వడం హర్షణీయమన్నారు. డెయిరీ సిబ్బంది మాట్లాడుతూ డెయిరీ సంక్షేమ పథకాలైన పాడిరైతుల జనరల్ ఇస్సురెన్సు, పాడి పశువుల ఇన్సురెన్సు, ఉచిత టీకాలు, రాయితీపై మందులు ఇతరత్రా పథకాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం 100 మంది పాడి రైతులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

చిత్రమాలిక... సమస్యలు తీరాలిక



దుకాణం.. సమస్యలు అనన్యం

సమస్య: అమలాపురం పట్టణంలోని ప్రధాన రహదారుల పక్కనే కొందరు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ఫలితంగా పాదచారులు నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. సమస్యను పలుదఫాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు.

– సాధానాల తానేష్, అమలాపురం

సమాధానం: పట్టణంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. సంబంధిత దుకాణాదారులతో సమావేశమై.. సమస్యను పరిష్కరిస్తాం.

– వైఆర్‌కె శ్రీనివాస్, పట్టణ సీఐ, అమలాపురం

వంతెన.. ప్రమాదం అంచున

సమస్య: ఉప్పలగుప్తం మండలం సరిపల్లి పుంతలో గతంలో కాలువపై వంతెన నిర్మించారు. అయితే అప్రోచ్‌లు ఏర్పాటు చేయలేదు. ఈ కారణంగా రాకపోకలు సాగించే వాహనదారులతో పాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– కె.బాలకృష్ణ, సరిపల్లి

సమాధానం: వంతెన అప్రోచ్‌లను పూర్తిస్థాయిలో చేపట్టేందుకు కృషి చేస్తాం.

– గెడ్డం స్వరూపరాణి, సర్పంచి, సరిపల్లి



సమస్యను సచిత్రంగా పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా...

తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబరు:

అమలాపురం: 79950 67045
అమలాపురం రూరల్: 91000 20948
అల్లవరం: 80086 22199

తొలగని చెత్త.. ప్రజలకు చింత

సమస్య: అమలాపురం గొవ్వాలవారి వీధి సమీపంలో రహదారి పక్కనే చెత్తాచెదారాలు పడేస్తున్నారు. ఫలితంగా ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు ముక్కులు మూసుకుంటున్నారు. పైగా దోమల బెడద అధికంగా ఉంది. నాలుగైదు రోజులకోసారి కూడా చెత్తాచెదారాలు తొలగించడం లేదు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. పురపాలక అధికారులు స్పందించి ప్రతిరోజూ విధిగా చెత్త తొలగించాలి

– ఎన్.సత్యప్రకాష్, అమలాపురం

సమాధానం: రహదారులపై చెత్త పడేసే వారికి అవగాహన కల్పిస్తాం. చెత్తను తొలగించి సమస్యను పరిష్కరిస్తాం. రోజూ పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తీసుకెళ్లేలా ఆదేశాలు జారీ చేస్తాం.

– చిక్కాల వినాయకరావు, పురపాలక సంఘం అధ్యక్షుడు, అమలాపురం



అమలాపురం నుంచి దూరప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల సమాచారం



సర్వీసు	బయలుదేరు సమయం
హైదరాబాద్ వైపు	
శంషాబాద్	13:00, 19:00, 19:45, 20:00
బి.హెచ్.ఇ.ఎల్	18:00, 19:00, 20:00, 20:15, 20:30, 21:30
ఇ.సి.ఐ.ఎల్	18:30, 21:00
జీడిమెట్ల	19:30
అమరావతి (ఏసీ) బి.హెచ్.ఇ.ఎల్	20:15
అమలాపురం నుంచి ...	
తిరుపతి	13:45
శ్రీశైలం	16:45
మణుగూరు	07:00
భద్రాచలం	20:00
గుంటూరు	05:15, 06:15, 08:15, 14:45, 15:45, 18:45, 21:30, 22:30, 23:30
విశాఖపట్టణం	04:30, 05:30, 06:30, 07:30, 08:00, 08:30, 09:30, 10:30, 11:30, 12:30, 13:30, 14:30, 15:30, 16:00, 16:30, 17:30, 18:30, 20:30, 21:45, 22:00, 22:15, 22:30, 23:00, 23:15, 23:30
టెక్కలి	08:00, 19:00
విజయవాడ	03:45, 04:45, 05:45, 06:45, 07:15, 07:45, 08:45, 09:45, 10:45, 11:45, 12:45, 13:15, 14:15, 15:15, 16:15, 17:15, 19:30

సత్యనారాయణరావు ఆశయ సాధనకు కృషి

ఆర్థికశాఖ మంత్రి యనమల



ఉప ముఖ్యమంత్రి చినరాజప్పకు జ్ఞాపిక అందజేస్తున్న రమణబాబు

అమలాపురం, న్యూస్‌టుడే: దివంగత మాజీ మంత్రి డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. మండల కేంద్రం అమలాపురంలో గురువారం మెట్ల సత్యనారాయణరావు 77వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోనసీమ అభివృద్ధి, తెదేపా బలోపేతానికి శ్రమించారని చెప్పారు. అన్నివర్గాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. సత్యనారాయణరావు, జీఎంసీ బాలయోగి లాంటి ఇద్దరు బలమైన నాయకుల్ని కోనసీమ కోల్పోవడం బాధాకరమన్నారు. ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి చినరాజప్ప మాట్లాడుతూ.. 35 ఏళ్ల రాజకీయంలో సత్యనారాయణరావు ప్రజల సంక్షేమానికి పాటుపడారని కొనియాడారు. ఆయన దారిలో తామంతా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. తన తండ్రి జ్ఞాపకార్థం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు ఉచితంగా వైద్యశిబిరం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. తదుపరి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, దాట్ల బుచ్చిబాబు, పులపర్తి నారాయణమూర్తి, తెదేపా జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, పురపాలక సంఘ అధ్యక్షుడు చిక్కాల వినాయకరావు, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, చిల్లా జగదీశ్వరి, చెల్లి వివేకానంద, ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చేట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ క్రికెట్ జట్టులో స్థానం

కొంకాపల్లి(అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌కేబీఆర్ కళాశాల విద్యార్థులు ఆకుల శివశంకరప్రసాద్, ఎస్.ఎన్.మణికంఠ విశ్వవిద్యాలయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జట్టులో స్థానం దక్కించుకున్నారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ వక్కలంక కృష్ణమోహన్, అధ్యాపక బృందం అభినందించారు.

ఎం.ఎల్.ఎస్. కేంద్రం పరిశీలన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలోని పౌరసరఫరాల శాఖ ఎం.ఎల్.ఎస్. కేంద్రాన్ని ఏపీ ప్రభుత్వ ఆహార కమిషన్ సభ్యుడు నాగాబత్తుల శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా సరఫరా చేస్తున్న బియ్యం, పంచదార, అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న కంది పప్పు, వంటనూనె, చంద్రన్న సంక్రాంతి కానుకలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఏఎస్‌వో నిత్యానందం, ఎం.ఎల్.ఎస్. పాయింట్ అధికారి టి.శ్రీనివాసరావు, ఎ.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

గడియారస్తంభం, న్యూస్‌టుడే: అమలాపురం శ్రేయ దివ్యాంగ పాఠశాలలో గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల డైరెక్టరు డాక్టర్ శ్రీమన్నారాయణ, దశరథరామయ్య, ఉమాదేవి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనపర్తి

దుకాణాన్ని ఢీకొన్న లారీ

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం సింగంపల్లిలో గురువారం ఓ దుకాణాన్ని లారీ ఢీకొంది. దుకాణదారులకు ప్రాణాపాయం తప్పినా ఆస్తి నష్టం వాటిల్లింది. బిక్కవోలు-జగ్గంపేట మధ్య రహదారిపై ఈ ప్రమాదం జరగడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది. ఫిర్యాదు అందక పోలీసులు కేసు నమోదు చేయలేదు.



నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

ఒప్పంద పారిశుద్ధ్య కార్మికుల నిరసన

అనపర్తి, న్యూస్‌టుడే: అనపర్తి గ్రామ పంచాయతీ ఒప్పంద పారిశుద్ధ్య కార్మికులు మూడు నెలల జీతాలు చెల్లించాలని కోరుతూ గురువారం వారు విధులు బహిష్కరించి పంచాయతీ ఎదురుగా గురువారం నిరసన తెలిపారు. మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సక్రమంగా జీతాలు చెల్లించకపోతే బతికేది ఎలా అని ప్రశ్నించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి జగజ్జీవన్‌రావును ప్రశ్నించగా డిసెంబర్ 27వ తేదీన బ్యాంకులో సుమారు రూ. 10 లక్షల వేతనాల చెక్కును వేయడం జరిగిందన్నారు. సాంకేతిక కారణాలతో వారి జీతాలు ఇంకా ఖాతాల్లో జమ కాలేదన్నారు. రెండు మూడు రోజుల్లో వేతనాలు జమ అవుతాయని హామీ ఇవ్వడంతో కార్మికులు విధులకు హాజరయ్యారు.

దళితుల పోరాట యోధుడు వీరరాజు

వేండ్ర (పెదపూడి), న్యూస్‌టుడే: దళితుల పోరాట యోధుడు వీరరాజు అని ఏపీ మాల మహానుడు అధ్యక్షుడు సిద్ధాంతుల కొండబాబు అన్నారు. గురువారం పెదపూడి మండలం వేండ్ర గ్రామంలో దళిత నాయకుడు బత్తుల వీరరాజు సంతాప సభలో ఆయన మాట్లాడారు. వీరరాజు మృతి దళితులకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు గుబ్బల ఆదినారాయణ, దళిత సత్తా జిల్లా నాయకుడు బచ్చల కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అంధుల ఆరాధ్య దైవం బ్రెయిలీ

కరకుదురు (పెదపూడి), న్యూస్‌టుడే: అంధుల ఆరాధ్యదైవమని ఐఈఆర్‌టీ స్వామి అన్నారు. గురువారం పెదపూడి మండలం కరకుదురు భవిత కేంద్రంలో బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించామన్నారు. అంధులకు ప్రత్యేక లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగును ప్రసాదించారన్నారు. స్థానిక ఉపాధ్యాయులు, స్వాతి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బహుమతి ప్రదానోత్సవం

అనపర్తి, న్యూస్‌టుడే: అనపర్తి బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమతులు అందజేశారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బాలుర ఉన్నత పాఠశాలలో వ్యాస రచన, చిత్రలేఖనం, వక్తృత్వ విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్‌ఎంసీ ఛైర్మన్ జాన్ బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు నల్లమిల్లి సత్తిరెడ్డి, ఎస్‌ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహన

దుప్పలపూడి (అనపర్తి), న్యూస్‌టుడే: ప్రజలందరు బ్యాంకు లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని సిండికేట్ బ్యాంకు పీవో స్వాతి అన్నారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు గురువారం గ్రామంలో నిర్వహించిన బ్యాంకు లావాదేవీల అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఇతర లావాదేవీలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు శ్రీనివాసరెడ్డి, కోటయ్య, డైరెక్టర్లు రత్నారెడ్డి, హరినాథ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం అమలులో సాంకేతికత

ప్రత్యేక యాప్‌తో అక్రమాలకు చెక్



మధ్యాహ్న భోజనం పథకం యాప్ లోగో

న్యూస్‌టుడే, పెదపూడి

ప్రతి రోజు పాఠశాలలో మెనూ వివరాలను పుస్తకాలలో నమోదు చేయాలి. నెలకోసారి బిల్లులు రాసి పంపాలి. ఏ ఒక్క రోజు రాయకపోయినా ప్రతి నెలా ఇవన్నీ రాసి పంపే వరకు బిల్లులు అందేవి కావు. దీని వల్ల నెలల తరబడి బకాయిలు పేరుకుపోయేవి. ఒక్క యాప్‌తో ఈ సమస్యలన్నీ పరిష్కారం కానున్నాయి. ప్రతి నెలా బిల్లుల ప్రమేయం లేకుండా బ్యాంకు ఖాతాకు నగదు జమ అవుతుంది. దీని కోసం చేయాల్సిందల్లా చరవాణిలో యాప్‌ను డౌన్‌లోడు చేసుకుని సంబంధిత సమాచారాన్ని ఏ రోజుకు ఆ రోజు అప్‌లోడ్ చేయడమే నిర్వాహకుల పని.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోషకాహారం అందించడానికి, డ్రాప్ అవుట్లను తగ్గించి పేద విద్యార్థులు బాల కార్మికులుగా మారకుండా, వారిని బడివైపు ఆకర్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని కోసం పాఠశాలల్లో విద్యార్థులకు ఏ రోజు, ఏ వంటకాలతో భోజనం పెట్టాలో మెనూ రూపొందించింది. ఈ పథకం ఆరంభంలో విజయవంతంగా నడిచినా ఆ తర్వాత అలసత్వం చోటు చేసుకుంది. దీంతో మెనూ సక్రమంగా అమలు కావడం లేదు. మళ్లీ దీన్ని గాడిలో పెట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ప్రతి రోజు మెనూ సక్రమంగా అమలు చేసి ఏ విధమైన అవకతవకలకు తావు లేకుండా ఒక యాప్‌ను రూపొందించారు. ప్రస్తుతం దీంతో నియోజకవర్గంలో ఆశించిన ఫలితాలు వస్తున్నాయి.

పక్కాగా అమలు

ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకూ చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. దీన్ని పాఠశాల యాజమాన్య కమిటీ, ప్రధానోపాధ్యాయుడు, రిసోర్స్ పర్సన్లు నిరంతరం పర్యవేక్షించాలి. ఆయా మండల విద్యాశాఖాధికారి తరచూ తనిఖీలు నిర్వహించాలి. గ్రామంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పథకాన్ని పర్యవేక్షించవచ్చు. ఆహార పదార్థాల్లో నాణ్యత లోపించినా, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టకున్నా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలి. ఇంత పక్కాగా ఎక్కడా అమలయ్యేది కాదు. గుడ్డు ధర పెరిగిందనే కారణంతో దాన్ని మెనూ నుంచి తొలగించారని, ఉన్నతాధికారులకు చాలా ఫిర్యాదులు అందేవి. ఇక ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా విద్యా శాఖ సాంకేతికతకు చోటు కల్పించింది. మిడ్ డే మీల్స్ యాప్‌ను రూపొందించింది. దాని ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

ఎప్పటికప్పుడు వివరాల నమోదు తప్పనిసరి

మధ్యాహ్న భోజన పథకం యాప్‌లో పాఠశాలకు హాజరైన విద్యార్థుల సంఖ్య, మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య, మెనూ వివరాలు, ఒక రోజు ముందు సరకుల నిల్వ, ప్రస్తుతం నిల్వ వివరాలు, వాటితో పాటు చిత్రాలను కూడా అప్‌లోడ్ చేయాలి. ఈ సమాచారాన్ని జిల్లా విద్యాశాఖాధికారి, కమిషనర్ అంతర్జాలంలో పరిశీలించి ఏ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటుందో వెంటనే తెలుసుకుంటారు. దీనికి కారణాలను అన్వేషించే అవకాశం ఉన్నతాధికారులకు కలుగుతుంది. ఈ యాప్ అమల్లోకి వచ్చాక నియోజకవర్గంలోని మధ్యాహ్న భోజన పథకం కింద భోజనం చేసే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

❑ అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 153 ప్రాథమిక పాఠశాలలు, 38 జిల్లా పరిషత్తు పాఠశాలలు ఉన్నాయి. సుమారు 21,306 మంది విద్యార్థులు చదువుతున్నారు. అనపర్తి, బిక్కవోలు మండలాల్లోని 83 పాఠశాలలకు బుద్ధవరపు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. రంగంపేట, పెదపూడి మండలాల్లోని 70 పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు యాప్‌ను వినియోగిస్తున్నారు.



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

బిల్లులు పంపే విధానానికి స్వస్తి

గతంలో ఏ రోజు మెనూ సమాచారం ఆ రోజు నమోదు చేయాలి. నెలకోసారి బిల్లులు పంపితేనే నిర్వాహకులకు నగదు వచ్చేది. ఆలస్యమైతే నెలల తరబడి వారికి బిల్లులు అందేవి కావు, ప్రస్తుతం నేరుగా కమిషనర్ వారికి, ఉన్నతాధికారులకు మెనూ వివరాలు వెళ్తున్నాయి. బిల్లులు ఆన్‌లైన్లో బ్యాంకు ఖాతాలకు చేరుతున్నాయి. యాప్‌లో ఒక్క రోజు నమోదు చేయకుంటే ఆ రోజు నగదు రాని పరిస్థితి ఉండటం వల్ల ఏ రోజుకు ఆ రోజు అప్రమత్తంగా ఉండాలి. చిత్రాలు అప్‌లోడ్ చేయడం వల్ల అవకతవకలకు తావులేదు.

- వి.సత్యనారాయణ, ఎంఈవో, పెదపూడి

వ్యక్తిగత మరుగుదొడ్లతో ప్రయోజనాలు

రంగంపేట, న్యూస్‌టుడే: బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా ప్రతి గ్రామం తీర్చిదిద్దాలని కోరుతూ రంగంపేట మండలం రంగంపేట, వడిశలేరు విద్యార్థులు గురువారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లతో కలిగే ప్రయోజనాలపై ప్లకార్డులతో నినాదాలు చేశారు. వడిశలేరులో జరిగిన ర్యాలీలో జడ్పీ ఉపాధ్యక్షుడు పెండ్యా నళినీకాంత్, సర్పంచి దొరయ్య, ఉప సర్పంచి చావ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సత్తిరాజు, స్థానిక నాయకుడు బుల్లిదొర పాల్గొన్నారు. రంగంపేటలో జరిగిన ర్యాలీలో ప్రభుత్వ జూనియరు కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

మధుమేహ రహిత గ్రామంగా మారుద్దాం

పొలమూరు (అనపర్తి), న్యూస్‌టుడే: చెయ్యి చెయ్యి కలుపుదాం.. పొలమూరు గ్రామాన్ని చక్కెర రహిత గ్రామంగా మారుద్దామని బుద్ధవరపు ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ బీఎస్‌ఎన్ కుమార్ అన్నారు. గురువారం పొలమూరు బుద్ధవరపు వెంకట సూర్య గోపాలం కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఎక్కువ మంది ఈ వ్యాధి బారినపడుతున్నారని చెప్పారు. పొలమూరు గ్రామాన్ని చక్కెర రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి బుద్ధవరపు ఛారిటబుల్ ట్రస్ట్, జీబీఆర్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, విజ్ఞాన భారతి ముందడుగు వేస్తున్నాయని అన్నారు. పొలమూరు గ్రామంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేసి, ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమం 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్, డిగ్రీ కళాశాల డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి, విజ్ఞానభారతి రాష్ట్ర సమన్వయకర్త సుబ్బరాయ శాస్త్రి, సర్పంచి రామ్‌కుమార్, జన్మభూమి సభ్యుడు ఈశ్వరరెడ్డి, సొసైటీ ఛైర్మన్ వీరాంజనేయరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్

సీఐ రాంబాబుకు వీడ్కోలు

అనపర్తి, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా సీఐ రాంబాబు సేవలందించారని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ఎన్‌ఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్లో బదిలీపై కాకినాడ రూరల్ సీఐగా వెళ్లిన రాంబాబు వీడ్కోలు అభినందన సభలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి మాట్లాడుతూ తన హయాంలో పనిచేసిన అధికారులు ఎందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. నిబద్ధత కలిగిన ఉద్యోగులను ప్రజలు గుర్తించి గౌరవిస్తారని డీఎస్పీ సంతోష్ అన్నారు. పోలీసు, ప్రజల మధ్య మైత్రి భావం నిరంతరం కొనసాగాలని కోరారు. సీఐ రాంబాబు దంపతులను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దంపతులు ఘనంగా సత్కరించారు. సీఐలు పాలా శ్రీనివాస్, గీతా రామకృష్ణ, లక్ష్మణరెడ్డి, ఎస్సైలు రజనీ కుమార్, కిశోర్‌బాబు, సురేష్, వినయ్ ప్రతాప్, ఎంపీపీలు తేతలి ఉమా మహేశ్వరి, బేరా వేణమ్మ, జడ్పీటీసీ సభ్యుడు కరపోతు రాణి, జీబీఆర్ విద్యా సంస్థల అధినేత కొండబాబు, సత్తి దేవదానరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం ఉపాధి పనులు

పెదపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో చేపట్టే ఉపాధి పనులు నిబంధనల ప్రకారం చేపట్టాలని ఏపీవో అన్నపూర్ణ అన్నారు. గురువారం పెదపూడి మండలంలోని రామేశ్వరం, అచ్యుతపురత్రయం గ్రామాల్లో చేపడుతున్న పనులను పరిశీలించామన్నారు. నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలన్నారు. స్థానిక క్షేత్ర సహాయకులు పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి నమోదు చేయాలన్నారు.

అనపర్తి

రాష్ట్రోపాధ్యాయ సంఘం సమావేశానికి పిలుపు

బిక్కవోలు: రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా సమావేశం ఈ నెల 7న రాజానగరంలో నిర్వహించనున్నారని, ఈ సమావేశానికి మండలానికి చెందిన ఎస్టీయు కార్యకర్తలంతా హాజరు కావాలని ఈ సంఘం మండల శాఖ అధ్యక్షుడు సబ్బారపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వెలగల భామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హాజరవుతారని వారు చెప్పారు.

శాస్త్ర నమూనాల ప్రదర్శన

కొమరిపాలెం (బిక్కవోలు): కొమరిపాలెం శ్రీరామ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గురువారం సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్, పరిసరాలు, వాతావరణ కాలుష్యం మున్నగు విజ్ఞానానికి సంబంధించిన నమూనాలు ప్రదర్శించారు. ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి బహుమతులు అందించారు. కె.పి.ఆర్. సంస్థల డైరక్టర్ సత్యనారాయణ రెడ్డి, శ్రీరామ ఐటీఐ కరస్పాండెంటు జి.సత్తిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే...

మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సప్ నంబర్లు:

91000 20947

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

జన్మభూమి-మా ఊరు సభలో ఎమ్మెల్యే

రామవరం (అనపర్తి), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం చేపట్టామని అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. కుతుకులూరు, రామవరం గ్రామాల్లో గురువారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను సమర్థంగా నెరవేర్చుతున్నారని అన్నారు. మన రాష్ట్రానికి పరిశ్రమలు రావడంతో రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన యంత్ర పరికరాలను, ఎరువులను, మందులను రాయితీలపై ప్రభుత్వం అందిస్తుందన్నారు. చంద్రన్న బీమా, వ్యవసాయ పనిముట్లు, చంద్రన్న సంక్రాంతి కానుక, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది, హోమియో శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్థులకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి అధికారిణి సీతామహాలక్ష్మి, ఎంపీపీ ఉమామహేశ్వరి, అన్నవరం దేవస్థానం సభ్యుడు సత్తి దేవదాన రెడ్డి, సర్పంచి సత్తి సూర్యబ్రహ్మానందరెడ్డి, ఉప సర్పంచి శ్రీనివాసరెడ్డి, పీహెచ్‌సీ ఛైర్మన్లు పులగం అచ్చిరెడ్డి, రామ్మూర్తిరెడ్డి, ఎంపీడీవో మాలతి, తహసీల్దార్ ఆదినారాయణ, ఇతర అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ మన లక్ష్యం కావాలి

రంగంపేట: వ్యాధులు దరి చేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం రంగంపేట మండలం చండ్రేడులో సర్పంచి మాతా పాప అధ్యక్షతన జరిగిన 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంట్లో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని, మరుగుదొడ్లు లేని వారు ప్రభుత్వ చేయూతతో నిర్మించుకోవాలని సూచించారు. పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన చాగల్నాడు ఎత్తిపోతల పథకాన్ని రూ.7 కోట్లతో అభివృద్ధి చేశామని, వచ్చే ఏడాది కాలువలను అధునికీకరించి 35 వేల ఎకరాలకు గోదావరి జలాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే, జడ్పీ ఉపాధ్యక్షుడు పెండ్యాల నళినీకాంత్, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ త్రిమూర్తులు సమక్షంలో ఎంపీపీ వీరవేణి మహిళలకు సీమంతం జరిపించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు కోరుమిల్లి లక్ష్మి, అధికారులు హాజరయ్యారు. పెదరాయవరంలో ఎంపీటీసీ సభ్యుడు మోదుకూరి గోపాలకృష్ణ, స్థానిక ప్రతినిధి బొల్లి దొరరాజు ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది.

కరకుదురు (పెదపూడి): పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడారు. ఏటా రెండో పంటకు పూర్తి స్థాయిలో సాగు నీరందించి ముందుగానే నాట్లు వేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి, సాధికారమిత్రలకు గుర్తింపు కార్డులు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, చంద్రన్న సంక్రాతి కానుకలు అందజేశారు. తెదేపా నేతలు సత్తి దేవదాన రెడ్డి, మార్ని వెంకట రామారావు, సింగినీడి నాగతిరుపతిరావు (దత్తుడు), జుత్తుక కృష్ణ, కొటికలపూడి సత్తిబాబు, సర్పంచి సానా ఉమా పార్వతి, అధికారులు పాల్గొన్నారు.

తెదేపా హయాంలోనే మహిళల అభివృద్ధి

దోమాడ (పెదపూడి): మహిళల అభివృద్ధి తెదేపా ప్రభుత్వ హయాంలోనే జరిగిందని ఎంపీపీ జుత్తుక సూర్యకుమారి అన్నారు. గురువారం పెదపూడి మండలం దోమాడ గ్రామంలో నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తెదేపా హయాంలో మహిళల అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం సాధికారమిత్రలను ఏర్పాటు చేసి మహిళల పురోభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బి.విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు చిర్రా వరప్రసాద్, ఎంపీడీవో పి.చక్రధరరావు, తెదేపా నేతలు గోవిందు, ఎం.దొరబ్బాయి పాల్గొన్నారు.



చంద్రన్న బీమా మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే



దోమాడలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

నేడు ముకుందవరం, సుభద్రంపేటలలో సభలు

రంగంపేట: రంగంపేట మండలం ముకుందవరం, సుభద్రంపేటలలో శుక్రవారం జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో విజయ్‌భాస్కర్, తహసీల్దారు కృష్ణమూర్తి తెలిపారు.

ఎమ్మెల్యే పర్యటన

పెదపూడి: పెదపూడి మండలంలో శుక్రవారం అనపర్తి శాసనసభ్యుడు నల్లమల్లి రామకృష్ణారెడ్డి పర్యటించనున్నారని మండల తెదేపా అధ్యక్షుడు జుత్తుక కృష్ణ తెలిపారు. పెద్దాడ గ్రామంలో నిర్వహించనున్న 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని ఆయన చెప్పారు.



ర్యాలీ చేస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు

స్వచ్ఛభారత్ ర్యాలీ

అనపర్తి: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా అనపర్తి సాయిమాధవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గురువారం స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి ర్యాలీని ప్రారంభించి పరిశుభ్రతకు సంబంధించి నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అమ్మిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



కొంకుదురు విద్యార్థుల ర్యాలీ

విద్యార్థుల అవగాహన ర్యాలీ

కొంకుదురు (బిక్కవోలు): అయిదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం కొంకుదురు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు బహిరంగ మలమూత్ర విసర్జనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల కలిగే అనర్థాలను వారు ప్లకార్డులు ప్రదర్శిస్తూ వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు అమ్మిరెడ్డితో పాటు సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పందలపాక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు పారిశుద్ధ్యంపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కాలుష్య నివారణపై ప్రచారం నిర్వహించారు. ర్యాలీలో ప్రధానోపాధ్యాయుడు డీవీవీఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

వామనావతార వైభవం

అనపర్తి, న్యూస్‌టుడే: అనపర్తి తితిదే కల్యాణ మండపంలో జరుగుతున్న శ్రీత్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం జరిగిన వామనావతార వైభవం ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ముఖ్య అతిథి చింతా వీర్రాఘవరెడ్డి జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలకొల్లుకు చెందిన పురాణ ప్రవచనకర్త గొర్తి సుబ్రహ్మణ్యశర్మ ప్రసంగిస్తూ మహా విష్ణువు, బలి చక్రవర్తిని పాతాళ లోకానికి పంపడానికి, ఇంద్రుడు రాజ్యాన్ని తిరిగి బలి చక్రవర్తి నుంచి తన అన్న దేవేంద్రుడికి ఇవ్వడానికి ఉపేంద్రుడుగా వామనావతారాన్ని ధరించాడనాన్నరు. మానవులకు ధనమే ముఖ్యం కాదని, ఆ ధనమును దాన రూపేణా అందరికీ ఇవ్వాలని, ఈ అవతార విశిష్టతను, ప్రతి ఒక్కరు విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, సత్యాన్ని తెలుసుకుని అందరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ల గంగరాజు శర్మ, వి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం, దుర్భా శ్రీరామ్మూర్తి, చెల్లారెడ్డి, కళా సమితి సభ్యులు చిన ఆదిరెడ్డి, మురళీ మోహన్, బాలకృష్ణారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, వీర్రాజు, రామారెడ్డి పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తున్న సుబ్రహ్మణ్య శర్మ

కోడిపందేలు ఆడితే కఠిన చర్యలు

కుతుకులూరు (అనపర్తి): సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు ఆడకూడదని, ఆడిన వారిపై కఠిన చర్యలు తప్పవని అనపర్తి ఎస్సై రజనీకుమార్ హెచ్చరించారు. కుతుకులూరు పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జూదం, గుండాట, అశ్లీల నృత్యాలు ఎక్కడ జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లైసెన్సు లేని పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు రకరకాల సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. సర్పంచి, ఉప పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, అనపర్తి గ్రామ కాపురస్తులైన కొవ్వూరి సత్యన్నారాయణరెడ్డి గారి కుమారుడు శ్రీనివాసరెడ్డి అను నేను ఇందుమూలముగా యావన్మందికీ తెలియచేయునది ఏమనగా,

నేను మరియు నా స్థానీయులు అనపర్తి గ్రామమునకు చెందిన తేతల సత్తిరెడ్డి గారి కుమారుడు వెంకటరెడ్డి గారి తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయింపతలంచి దివి. 18-12-2017వ తేదీన క్రియ అగ్రిమెంట్‌ను వ్రాయించుకొని యున్నందున సదరు ఆస్తిని కొనుగోలు చేయు విషయమై ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి పదిహేను రోజులలోగా ఈ దిగువ తెలిపిన అడ్రస్‌నకు తెలియపరచగలవారనియు మరియు పదిహేను రోజులు దాటిన పిదప సదరు ఆస్తిని నిర్వివాద, నిష్పేచిత ఆస్తిగా భావించి సక్రమమైన క్రియ దస్తావేజును సదరు వెంకటరెడ్డి గారి వద్దనుండి నేను లేదా నా స్థానీయులు వ్రాయించుట జరుగునని ఇందుమూలముగా యావన్మందికీ ఈ ప్రకటనపూర్వకముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి సబ్‌రిజిస్ట్రీలో చేరియున్న అనపర్తి మండలం, అనపర్తి గ్రామము తాలూకు R.S.No. 324/3లో 6వ బ్లాకు శేషగిరిరావుపేటలోని డోరు నెంబర్లు 6-22/3 మరియు 6-22/4నకు సమీపములో గల 107.78 చ॥గ॥ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.

తూర్పు: తేతల సత్తిరెడ్డి గారి తాలూకు ఆస్తి

పడమర: రాజవీధి

ఉత్తరం: కొవ్వూరి రఘురామ ప్రసాదరెడ్డి గారి ఇంటిగోడ

దక్షిణం: తేతల చిరంజీవిరెడ్డి గారి స్థలము.

సదరు హద్దుల మధ్యస్థమైన 107.78 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలమున్ను, అందలి సమస్త ఈజిమెంట్ రివాజు నీటి నడక మార్గములతో సహా.

కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, బి.ఎ., బి.ఎల్.

అనపర్తి, అడ్వొకేట్, D.No.6-153, శేషగిరిరావుపేట,

04-01-2018. అనపర్తి, ఫోన్ నెం: 98490 78396

27 నుంచి విద్యుత్తు ఒప్పంద కార్మికుల సమ్మె

రామచంద్రపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులను సంస్థలో విలీనం చేసి శాఖాపరంగా నేరుగా జీతాలివ్వాలన్న తమ డిమాండ్లకు అంగీకారం కోరుతూ ఈ నెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఒప్పంద విద్యుత్తు కార్మికులు సమ్మె చేయనున్నారు. ఆ సంఘ అధ్యక్షుడు దుగ్గిరాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పి.చిన్నబాబు, కార్యదర్శి ఎన్.నరేష్‌కుమార్ తదితరులు గురువారం మాట్లాడుతూ రెండు దశాబ్దాల నుంచి రాష్ట్రంలో 23 వేల మందికి పైగా ఒప్పంద కార్మికులు పనిచేస్తున్నారన్నారు. దుర్భరమైన జీవితం గడుపుతూ పనిచేస్తున్నారని చెప్పారు. న్యాయమైన డిమాండ్లను సాధించే వరకు ఉద్యమం ఆపమని, జనవరి 27 నుంచి నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రామచంద్రపురం డీఈ సురేష్‌బాబుకు సంఘ నాయకులతో కలసి సమ్మె నోటీసు అందజేశారు.

జగ్గంపేట

చలనచిత్రాలు జగ్గంపేట: **కృష్ణవేణి** - ఒక్క క్షణం, జె.వి.ఆర్. సినిమాస్ స్క్రీన్ 1 - ఎం.సి.ఎ., జె.వి.ఆర్. సినిమాస్ స్క్రీన్ 2- హలో, **నాగేశ్వర:** 2 కంట్రీస్, **గోకవరం: పద్మప్రియ** - ఎం.సి.ఎ., **శ్రీనివాస:** మళ్లీ రావా.

గొలుసు దుకాణాలను నియంత్రించాలి

వెంగయమ్మపురం(జగ్గంపేట), న్యూస్‌టుడే: మండలంలోని వెంగయమ్మపురం గ్రామంలో నాటుసారా, మద్యం గొలుసు దుకాణాలు అధికంగా ఉన్నాయని పలువురు మహిళలు గురువారం ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల వద్ద తమ బాధను మొరపెట్టుకున్నారు. పలుసార్లు నాటుసారా, మద్యం గొలుసుకట్టు దుకాణాలు నియంత్రించాలని విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. నాటుసారా లేకుండా చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు.

'సమ్మెను విజయవంతం చేయండి'

గోకవరం, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 9న జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి పి.భానుమూర్తి తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపో వద్ద గురువారం సాయంత్రం యూనియన్ డిపో అధ్యక్షుడు పైడిమళ్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమ్మెకు గల కారణాలను వివరించారు. సమ్మెకు కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి అక్కిరెడ్డి కృష్ణ, జల్లూరి ఉమామహేశ్వరరావు, గొర్లె త్రిమూర్తులు, బీకే పాదం, సీహెచ్ సుబ్బారావు, డీజీ రాజు, టీఎస్ రావు పాల్గొన్నారు.

యువత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సామర్లకోట: ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ ఐఏఎస్ ఆనంద్ కోరారు. గురువారం సామర్లకోట వచ్చిన ఆయన టీటీడీసీలో జరుగుతున్న ఈడబ్ల్యూఆర్‌సీ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీసీలో ఏ శిక్షణలు జరుగుతున్నాయి, విద్యార్థులకు శిక్షణ ఏ విధంగా ఇస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ ఇన్‌ఛార్జి ప్రసాద్‌ను, శిక్షణ పొందిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఇస్తున్నారా, లేదా అని ప్రశ్నించారు.

పల్లె కబుర్లు

భావవరం: మండలంలోని భావవరం గ్రామంలో చేతిపంపులు పనిచేయడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సీతారాంపురం: మండలంలోని సీతారాంపురం నుంచి రాజపూడి వచ్చే రహదారి పక్కన చెత్త, చెదారం వేస్తున్నారు. ఇబ్బందికరంగా ఉంటుంది. రహదారి పక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కృష్ణాపురం: రాజపూడి శివారున కృష్ణాపురంలో ప్రధాన రహదారిపై విద్యుత్తుతీగలు వేలాడుతున్నాయి. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గొల్లలగుంట: గ్రామ శివారున సీతంపేటలో మంచినీటి పథకం లేకపోవడంతో తాగునీరు సరిపోవడంలేదు. జి.ఎల్.ఆర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మంచినీటి పథకాన్ని నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గుర్రంపాలెం: పంచాయతీ శివారున సగరపేటలో ర.భ. శాఖ రహదారిపై మురుగునీరు పారుతోంది. దీంతో రహదారికి తూట్లు పడుతున్నాయి. రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, జగ్గంపేట

చంద్రబాబు హయాంలోనే సుపరిపాలన

ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప

జగ్గంపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలోనే రాష్ట్రంలో సుపరిపాలన అందుతుందని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. మండలంలోని మల్లిశాల గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో చినరాజప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం కల్పిస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా చంద్రబాబు పాలన ఉంటుందన్నారు. గ్రామాల్లో సమస్యలు లేకుండా చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సిమెంటు రహదారులు, పింఛన్లు, గృహాలు, రేషన్‌కార్డులను అర్హులందరికీ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

కాపులకు మంచి రోజులు

కాపులకు మంచి రోజులు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులను బీసీల్లోకి చేర్చే అంశంపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారన్నారు. ఎన్నడూ లేనివిధంగా కాపుల ఆర్థిక భరోసా కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఎంతోమంది రుణాలు తీసుకుని ఆర్థికంగా స్థిరపడే పరిస్థితి ఉందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సుబ్బారావు, డీసీసీబీ



మల్లిశాలలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప

ఛైర్మన్ వరుపుల రాజా, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ అప్పలరాజు, అన్నవరం ట్రస్టుబోర్డు సభ్యుడు కొత్త కొండబాబు, ఎంపీపీ గుడేల రాణి, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు మారిశెట్టి భద్రం, సర్పంచి సాలాపు పైడిమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కుమార్, తహసీల్దారు ఎల్.శివమ్మ, ఎంపీడీవో వాసుదేవరావు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

జగ్గంపేటలో నిర్మించిన పలు భవనాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప ప్రారంభించారు. రూ.62 లక్షలతో నిర్మించిన విశాల సహకార పరపతి సంఘ భవనం, రూ.40 లక్షలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్‌లో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీని మంత్రి ప్రారంభించారు. మార్కెట్‌కమిటీ ఛైర్మన్ అప్పలరాజు కుమారుడు సుధీర్‌బాబు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

కిర్లంపూడి: గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు వీరంరెడ్డి కాశీబాబు పేర్కొన్నారు. మండలంలోని గెద్దనాపల్లి, భూపాలపట్నం గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామసభలను ఆయా గ్రామాల సర్పంచులు సూరిశెట్టి వెంకటశివ, దేవరకొండ నాగు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యుడు కాశీబాబు మాట్లాడుతూ రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రజాసంక్షేమాన్ని ఎక్కడా విస్మరించలేదన్నారు. ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చే కార్యక్రమంతోపాటు గ్రామాల్లో కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు రూ.కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. అనంతరం గెద్దనాపల్లి, భూపాలపట్నం గ్రామాలలో చంద్రన్న బీమా ద్వారా మంజూరైన ఉపకార వేతనాలను, రేషన్‌కార్డులను, కౌలుదారీ గుర్తింపు కార్డులను, నూతనంగా మంజూరైన పింఛన్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బీశెట్టి భూలక్ష్మి, తహసీల్దారు మహబూబ్ ఆలీ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో రామాచారి పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా తెదేపా ప్రభుత్వం



ఉప్పలపాడులో మాట్లాడుతున్న కొండయ్యదొర

గండేపల్లి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా తెదేపా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ కందుల కొండయ్యదొర పేర్కొన్నారు. గురువారం మండలంలోని సుబ్బయ్యమ్మపేట, ఉప్పలపాడు గ్రామాల్లో 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కందుల కొండయ్యదొర మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఏడాది జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తూ అధికార యంత్రాంగాన్ని గ్రామీణులకు చేరువ చేసిందన్నారు. సుబ్బయ్యమ్మపేట గ్రామంలో 10మందికి పింఛన్లు, 36 మందికి ఉపకారవేతనాలు, ఇద్దరికి రేషన్‌కార్డులు అందజేశారు. ఉప్పలపాడు గ్రామంలో 20 పింఛన్లు, 82 మందికి ఉపకారవేతనాలు, 8 మందికి రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్యమ్మపేట సర్పంచి బొండా శ్రీనివాస్, ఉప్పలపాడు సర్పంచి తలారి అప్పారావు, సూరంపాలెం సర్పంచి కుంచే రాజా, ఎంపీడీవో రమేష్, తహసీల్దారు గీతాంజలి, ఏడీఏ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం

గోకవరం: ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ అన్నారు. తంటికొండ గ్రామంలో సర్పంచి మళ్ల శారద ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు కొండ శ్రీను గ్రామంలో జీఎల్ఆర్ ట్యాంకు శిథిలావస్థకు చేరిందని మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరగా సమస్యను పరిష్కరిస్తామని సబ్‌కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలను ఆయన పరిశీలించి వారిని అభినందించారు. ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, విద్యార్థులతో కలిసి వ్యక్తిగత మరుగుదొడ్ల



విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ

వినియోగించాలని ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం గాదెలపాలెం గ్రామంలోని జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి డేవిడ్‌రాజు, మండల ప్రత్యేక అధికారి చిట్టిబాబు, జడ్పీటీసీ సభ్యుడు పాలూరి బోసుబాబు, దేవస్థానం ఛైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, బద్దిరెడ్డి రవి పాల్గొన్నారు.

అధ్వానంగా పారిశుద్ధ్యం

సమస్య: జగ్గంపేట మెయిన్‌రోడ్డులో సహకార సంఘ భవనం సమీపంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. *- తాతాజీ, జగ్గంపేట*

సమాధానం: పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. కాలువలో పూడిక తీయించి మురుగునీరు నిల్వలేకుండా కృషి చేస్తాను. - వై.గణేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, జగ్గంపేట

- న్యూస్‌టుడే, జగ్గంపేట





కుంగిన రహదారి

సమస్య: గెద్దనాపల్లి గ్రామశివారు ర.భ.రహదారిలో పుష్కర కాలువ కల్వర్టు వద్ద ర.భ.రోడ్డు కుంగిపోయి ఉంది. రహదారికి మరమ్మతులు చేపట్టాలి.

- పంతం రాజబాబు, గెద్దనాపల్లి.

సమాధానం: పుష్కర కల్వర్టు వద్ద కుంగిపోయిన రోడ్డును మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

- మంగాదేవి, ర.భ.ఏఈఈ.

ఆదమరిస్తే ప్రమాదమే

సమస్య: పాలెం గ్రామంలోని కాలనీ నుంచి గోనేడ వైపు వెళ్లే రహదారిలో కాలిబాట వంతెన వద్ద రోడ్డు ప్రమాదకరంగా మారింది. రోడ్డు చెంతనే కాలువ ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు రహదారిని అభివృద్ధి చేయాలి.

- ఏ.వి. సుధాకర్, పాలెం.

సమాధానం: కాలనీ నుంచి గోనేడ వెళ్లే సిమెంటు రహదారిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

- వాసుదేవరావు, మండల ఇంజినీరింగ్ అధికారి, కిర్లంపూడి

- న్యూస్‌టుడే, కిర్లంపూడి



మీరూ... పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబర్లు: జగ్గంపేట: 80085 74201
గోకవరం: 80086 22066, కిర్లంపూడి: 80085 74203
గండేపల్లి: 79950 67052

జగ్గంపేట

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గోకవరం, న్యూస్‌టుడే: వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు గాయపడి చికిత్స పొందుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రంపచోడవరం మండలం ఉసిరిజొన్నల గ్రామానికి చెందిన చోడి గంగన్నదొర, చోడి శ్రీను గురువారం ద్విచక్రవాహనంపై రాజమహేంద్రవరం బయలుదేరారు. బావాజీపేట వద్దకు వచ్చే సరికి వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొంది. ఈ సంఘటనలో ఇద్దరు గాయపడ్డారు. వీరిని 108 వాహనంలో రాజమహేంద్రవరం తరలించగా అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

చెరకు తోట దగ్ధం

గండేపల్లి: విద్యుత్తు తీగలు తెగి పడడంతో దాదాపు రెండు ఎకరాల చెరకుతోట దగ్ధమైంది. జగ్గంపేట అగ్నిమాపక శాఖ అధికారుల వివరాల ప్రకారం... గండేపల్లికి చెందిన కంటిపూడి నరేంద్రబాబు అయిదున్నర ఎకరాల్లో చెరకుతోట సాగు చేశారు. ఈ తోటపై నుంచి వెళుతున్న విద్యుత్తు తీగలు గురువారం రాత్రి తెగి పడ్డాయి. ఈ సంఘటనలో రెండు ఎకరాల చెరకుతోట అగ్నికి ఆహుతైంది. జగ్గంపేట ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి మంటలను అదుపుచేశారు.



ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ తదితరులు

మంత్రి లోకేష్ పర్యటనకు ఏర్పాట్లు

గండేపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 6వ తేదీన మంత్రి నారా లోకేష్ పర్యటన ఉండడంతో విస్తృత ఏర్పాట్లకు నాయకులు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ శనివారం మండలంలోని కె.నాయకంపల్లి గ్రామంలో నారా లోకేష్ పర్యటన ఉంటుందన్నారు. దాదాపు రూ.2 కోట్ల వ్యయంతో వేయనున్న రంగంపేట మండలం కోటపాడు మీదుగా గండేపల్లి మండలం జడ్.రాగంపేట గ్రామానికి ఉన్న రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కె.నాయకంపల్లిలో రూ.కోటి వ్యయంతో వేసిన నూతన సీసీ రోడ్లు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి కావాల్సిన సభా వేదికను, ఏర్పాట్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఇతర ప్రజాప్రతినిధులు పరిశీలించారు.



తాళ్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

స్వచ్ఛత సాధించేందుకు కృషి

గండేపల్లి, న్యూస్‌టుడే: వందకు వందశాతం స్వచ్ఛత సాధించేందుకు నూతన సంవత్సరంలో కృషి చేయాలని తాళ్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని పి.నాగమణి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తాళ్లూరు గ్రామంలో, జడ్పీ, ఎంపీపీ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఓడీఎఫ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని నాగమణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయి స్వచ్ఛత సాధించాలంటే విద్యార్థులే వారధులుగా పని చెయ్యాలని ఆమె అన్నారు. ప్రతీ విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్నేహితులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా



ఖోఖో ఆడుతున్న విద్యార్థినిలు

గండేపల్లి, న్యూస్‌టుడే: ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో జన్మభూమి..మా ఊరు కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు ఒక చక్కని అవకాశం కల్పించింది. గ్రామీణ స్థాయిలో నిర్ణీత వయసు గల విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తూ క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో గ్రామాల వారిగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా నూతన రేషన్ కార్డులను, పింఛన్లను, విద్యార్థులకు ఉపకరవేతనాలు అందిస్తున్న అధికారులు జన్మభూమి నియమాల ప్రకారం గ్రామంలో 18 ఏళ్ల లోపు విద్యార్థినీ, విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహిస్తున్నారు. వాలీబాల్, ఖోఖో, షటిల్, కబడ్డీ తదితర ఆటలను ఆడిస్తున్నారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని ఉల్లాసంగా ఆడుతున్నారు.

గ్రామీణ విద్యార్థుల్లో క్రీడోత్సాహం

5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం ఏ గ్రామంలో కార్యక్రమం నిర్వహిస్తే ఆ గ్రామంలో లేదా పరిసర పాఠశాలల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఆటల పోటీలను నిర్వహించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలకు మండల స్థాయి సంక్రాతి వేడుకల్లో బహుమతులు అందజేయనున్నారు.

క్రీడలకు ప్రాధాన్యం ఆనందదాయకం...



ప్రభుత్వ కార్యక్రమాల్లో క్రీడలను ఒక భాగం చేయడం బాగుంది. ఈ క్రీడల ద్వారా ఏ గ్రామంలో ఎంత మంది ప్రతిభావంతులు ఉన్నారో తెలుస్తుంది. ఈ క్రీడల ద్వారా మాలో ఉన్న ప్రతిభ తెలుస్తుంది.

– జ్యోతి, విద్యార్థిని

ప్రతి సంవత్సరం నిర్వహించాలి



ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా, మండల స్థాయిలో క్రీడలు జరిగినప్పుడు తప్ప రోజూ తూతూ మంత్రంగానే ఆడుకుంటాం. జన్మభూమిలో భాగంగా క్రీడలు నిర్వహించి ప్రతిభకు బహుమతి ఇవ్వడం క్రీడకారులను ప్రోత్సహించినట్లే. – పి.జియన్న, విద్యార్థి

విద్యార్థినులకు చక్కటి అవకాశాలు



ప్రస్తుతం బాలురతో పాటు బాలికలకు ఖోఖో, కబడ్డీ వంటి పోటీలు నిర్వహిస్తున్నారు. ఆడపిల్లల్లోని ప్రతిభను గుర్తిస్తున్నారు. దీని ద్వారా చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలనే ఆసక్తి పెరుగుతుంది.

– టి.గంగా భవాని, విద్యార్థిని



కబడ్డీ ఆడుతున్న సూరంపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు

విద్యార్థులు సామాజిక సేవల్లో పాలుపంచుకోవాలి

గండేపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవల్లోనూ చురుగ్గా పాల్గొనాలని ప్రగతి కళాశాల ఛైర్మన్ కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని సూరంపాలెం ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు.

ఎస్సీ, ఎస్టీలకు భూములను పంపిణీ చేయాలి

మల్లవరం(గోకవరం), న్యూస్‌టుడే: మల్లవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పోరంబోకు భూమిని నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలకు పంపిణీ చేయాలని అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు డిమాండ్ చేశారు. మల్లవరం గ్రామంలోని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, వ్యవసాయకూలీ సంఘం నాయకులతో కలిసి గురువారం ధర్నా చేశారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామంలోని 51/11 సర్వేనంబరులో సుమారు 40 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమి ఉందని, దానిని ఎస్సీ, ఎస్టీలకు పంపిణీ చేయాలన్నారు. పేదవాడు కనీసం ఉండేందుకు చోటైనా లేకుండా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం కంపెనీలకు వేలాది ఎకరాలను దారాదత్తం చేస్తుందన్నారు. ఇప్పటికైనా అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ ఖాళీ భూములను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకూలీ సంఘం నాయకులు అల్లిచంద్రరావు, నలమాటి సూర్యారావు, అల్లి సూర్యారావు, నాగులపల్లి శివకుమార్, కాసారపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, వ్యవసాయకూలీ సంఘం నాయకులు

బూరుగుపూడిలో కొనసాగుతున్న శిక్షణ

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలోనూ ప్రజా ప్రతినిధులు చైతన్యంతో చెత్త నుంచి సంపద కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని బూరుగుపూడి సర్పంచి పాటంశెట్టి సూర్యచంద్ర పేర్కొన్నారు. గురువారం బూరుగుపూడి సంసద్ ఆదర్శ గ్రామంలో పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన సర్పంచులకు, చెత్త నుంచి సంపద కేంద్రాల ఇన్‌స్ట్రక్టర్లకు, హరితవనం నిర్వాహకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచి సూర్యచంద్ర వారికి పలుసూచనలు చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు సంపద కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. వీటివల్ల గ్రామాలు ఎంతో అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

సామర్లకోట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు భీమేశ్వరాలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ జగదీష్‌మోహన్ పేర్కొన్నారు. గురువారం ఆలయంలో శివరాత్రి ఉత్సవాలపై ఈవో నారాయణమూర్తి ఆధ్వర్యంలో భక్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టుబోర్డు ఛైర్మన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 11 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు కుమారారామ భీమేశ్వరాలయంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాల్లో లైటింగ్, రథసంబరం, పచ్చిపూల అలంకరణ, గ్రామోత్సవాలు తదితర ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా మానవహక్కుల పరిరక్షణ సంఘం నాయకులు అప్పలకొండ మాట్లాడుతూ భీమేశ్వరాలయం వద్ద ఏకశిలా స్తంభంపై ఉన్న నంది విగ్రహం దుండగులు అపహరించుకుపోయారని, అప్పటి నుంచి విగ్రహం ఏర్పాటు చేయలేదన్నారు. ఇప్పటి వరకు దొంగలను పట్టుకోలేదన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సీసీ పుటేజీల ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. వరుస దొంగతనాలు జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదని దీపారాధన సంఘం నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు మహంకాళి వెంకట గణేష్, పడాల వీరబాబు, గొల్లపల్లి కామరాజు, తదితరులు పాల్గొన్నారు.



రంపయర్రంపాలెంలో చెంబుకు శవయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్న జడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులు

పాఠశాలల్లో 'చెంబుకు శవయాత్ర'

గోకవరం, న్యూస్‌టుడే: రంపయర్రంపాలెం జడ్పీఉన్నత పాఠశాలలో గురువారం చెంబుకు శవయాత్ర కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 'చెంబు చచ్చింది ఆత్మగౌరవం బతికింది' అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ చెంబుకు శవయాత్రను నిర్వహించి అనంతరం గ్రామ శివారులో పాతిపెట్టారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈకార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు ఉన్నాయని వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు, వార్డు సభ్యుడు కర్రి శివరామకృష్ణ, పాఠశాల సిబ్బంది ఆంజనేయులు, పీఈటీ ఎం.శ్రీలక్ష్మి, పి.సుబ్బారావు, ఎం.వీరకుమారి పాల్గొన్నారు. అదేవిధంగా గోకవరం జడ్పీఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చిమ్మరాజుదొర ఆధ్వర్యంలో చెంబుకు శవయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్టాఫ్‌సెక్రటరీ డి.రవికుమార్, సీతామహాలక్ష్మి, పి.జగన్మోహిని, జి.రాంబాబు, ఎం.పోసియ్య పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎ.శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఆర్ఐవో ఎ.వెంకటేష్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకినాడ గ్రామీణం

చలనచిత్రాలు **తిరుమల** - జుమాంజీ, **వీర్‌కమల్**- జవాన్, **ఆనంద్**- 2 కంట్రీస్, **అంజని** - చిలుకూరి బాలాజీ, **సంగీత్**- ఒక్కక్షణం, **గీత్**- అమెజాన్ అడ్వెంచర్, **దేవీస్క్రీన్ 1**- ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 2**- ఇన్సిడియస్, **దేవీస్క్రీన్ 3**- 2 కంట్రీస్, **శ్రీప్రియ**- ఎంసీఏ, **పద్మప్రియ** - హలో, **సిఅండ్‌సి 1**- మరణశాసనం, **సిఅండ్‌సి 2**- ఖాకీ, **లక్ష్మి** - ఇన్సిడియస్, **సత్యగౌరి** - జవాన్



లూయిస్ బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దివ్యాంగులు

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

వాకలపూడి (సర్పవరంజంక్షన్), న్యూస్‌టుడే: వాకలపూడి గ్రామపంచాయతీ పరిధిలోని ఉమా మనోవికాస కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమాన్ని దివ్యాంగ విద్యార్థుల మధ్య గురువారం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన జియో రిహేబిటేషన్ సెంటర్ డైరెక్టర్ లక్ష్మినారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి నివాళులర్పించి మాట్లాడుతూ అంధుల జీవితాల్లో వెలుగునింపిన లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలని, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో ఉమా మనోవికాస కేంద్రం డైరెక్టర్ ఎస్.పి.రెడ్డి, పీడీ కె.నారాయణరెడ్డి, ఎస్.ఉమారెడ్డి, ఎస్‌ఏ నాయుడు, ప్రత్యేకావసరాలు గల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

కరప, న్యూస్‌టుడే: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగ ఉపకులాల అభ్యున్నతికి తోడ్పాటునందించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, మంద కృష్ణమాదిగ దీక్షను భగ్నం చేసినందుకు నిరసనగా గురువారం కరప తహసీల్దారు కార్యాలయం వద్ద రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకుడు వంగలపూడి నూకరాజుమాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం 23సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మంద కృష్ణమాదిగను ఇటీవల హైదరాబాద్‌లో అరెస్టు చేయడం బాధాకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చాట్ర శ్రీనివాసు, ఉపాధ్యక్షుడు పలివెల రమేషబాబు, గౌరవాధ్యక్షుడు పల్లేటి ప్రేమసాగర్, చేట్ల శేఖర్, కె.నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటిన పూర్వ విద్యార్థులు

ఇంద్రపాలెం, న్యూస్‌టుడే: ఇంద్రపాలెంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు క్రీడాపరికరాలను గురువారం అందజేశారు. గతంలో తాము చదువుకున్నప్పుడు క్రీడలకు ఎలాంటి సదుపాయాలు లేవని, ఆ పరిస్థితి ప్రస్తుత విద్యార్థులకు రాకుండా క్రీడాసామగ్రి అందిస్తున్నామని పూర్వ విద్యార్థి సూరంపూడి మాధవ్ అన్నారు.

చదువుల కోవెలలో దాహం కేకలు

విద్యార్థులను వేధిస్తున్న తాగునీటి సమస్య



ఇళ్ల నుంచి తెచ్చుకున్న నీళ్లసీసాలు చూపుతున్న ఈశ్వర్‌కాలనీ పాఠశాల విద్యార్థులు

విద్యార్థుల్లో పోషకాహార లోపం, హాజరు తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రారంభించింది. అయితే మంచినీటి సదుపాయం లేదు. భోజనం వడ్డిస్తున్నా నీళ్లులేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు.

తూరంగి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు ఖర్చుచేస్తున్నా మౌలిక వసతులు దరిచేరడం లేదు. ముఖ్యంగా నీటి కొరత ఎక్కువగా ఉంది. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న పాఠశాలల్లోను నీళ్లులేక ఇబ్బందులుపడుతున్నారు. ఈ పరిస్థితి ఒకటి రెండు పాఠశాలల్లో కాదు.. దాదాపు అన్నిచోట్లా ఇలానే ఉంది. కాకినాడ గ్రామీణ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు - 14, రెసిడెన్షియల్- 2, ఎయిడెడ్ పాఠశాల ఒకటి, ప్రాథమిక- 58, యూపీ పాఠశాలలు - 4 ఉండగా మొత్తం 26,602 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

✦ తూరంగి పంచాయతీ వద్ద ఉన్న మండల పరిషత్ పాఠశాలలో తాగునీటి సమస్య ఉంది. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఇంటి నుంచి తెచ్చి భోజన సమయంలో ఇస్తున్నారు. అయితే భోజనం చేశాక పాత్రలు శుభ్రం చేసేందుకు వాడుక నీరు లేకపోవడంతో ఉన్న మంచినీళ్లను వినియోగిస్తున్నారు.

ఉన్నతాధికారులకు తెలిపాం

కొన్ని పాఠశాలల్లో తాగునీటి సమస్య ఉంది. పిల్లల ఇబ్బందులను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. తాగు నీటి సమస్యను స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిష్కరించాలి.

-ఎల్.గణేష్‌బాబు, మండల విద్యాధికారి

దీంతో తాగునీటికి కొరత ఏర్పడుతోంది. ✦ పగడాలపేటలో ప్రాథమికోన్నత పాఠశాలలో మూడేళ్ల క్రితం ట్యాంకు నిర్మించారు. కొన్ని రోజులు బాగానే ఉన్నా ప్రస్తుతం నీళ్లు రావడం లేదు. పిల్లలు ఇళ్ల నుంచి సీసాల్లో తాగు నీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులకు ఉపాధ్యాయులు విన్నవించినా స్పందన లేదు. ✦ కొవ్వాడలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో తాగునీటి సమస్యలతో విద్యార్థులు తల్లడిల్లుతున్నారు. బోరునీళ్లతో దాహం తీర్చుకుంటున్నారు. కొవ్వూరు గ్రామంలోను కొరత ఉంది.

ప్రజల జీవనాడి పోలవరం

తూరంగి, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయకపోవడంతో రైతులు, పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పీసీసీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కాకినాడ గ్రామీణ మండలంలోని ఇంద్రపాలెం గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1980లో అంజయ్య ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగినా నేటికీ పూర్తి కాలేదు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లయినా చేసిందేమీ లేదన్నారు. పోలవరం సాధనకోసం ఈనెల 7 నుంచి 9 వరకు ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు పాదయాత్ర చేపట్టి, 10న బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. మొదట్లో తామే పూర్తి చేస్తామని చెప్పిన సీఎం చంద్రబాబునాయుడు, నేడు తమకు కేంద్రప్రభుత్వం సహకరించడంలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సబ్బతి ఫణేశ్వరరావు, పెద్దాడ సుబ్బారావు, కొప్పాడిగోపాలకృష్ణ, పెంకే వెంకటరమణ, గంగాధర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు



విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

స్వచ్ఛభారత్ మన లక్ష్యం

తూరంగి, న్యూస్‌టుడే : కాకినాడ గ్రామీణ మండలంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. తూరంగి, చీడిగ, రేపూరు, గంగనాపల్లి, కొవ్వాడ, కొవ్వూరు, ఇంద్రపాలెం తదితర గ్రామాల్లో పంచాయతీల కార్యదర్శులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు స్వచ్ఛభారత్ వైపు అడుగులు వేస్తున్నారని, మనం అదేబాటలో నడవాలని, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవని ఉపాధ్యాయులు గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

ప్రజాసమస్యల పరిష్కారవేదిక జన్మభూమి

6న పండూరు నీటిపథకాన్ని ప్రారంభిస్తాం: ఎమ్మెల్యే

కొరిపల్లి(కరప), న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారానికి చక్కటి వేదికగా జన్మభూమి కార్యక్రమం ఎంతో దోహదపడుతోందని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. కరప మండలంలోని కొరిపల్లి గ్రామంలో గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి రెడ్డి వీరవెంకటసత్యనారాయణ అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఐసీడీఎస్ ద్వారా బాలికా శిశు బీమా సంరక్షణ నగదు పత్రాలను పంపిణీ చేశారు. పలువురికి కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక, చంద్రన్న బీమా పత్రాలను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా స్థానిక మహిళలతో కలిసి ఎమ్మెల్యే సంక్రాంతి రంగవల్లికలను వేసి అందరికీ నగదు పారితోషికంతోపాటు జ్ఞాపికలు అందజేశారు. అదేవిధంగా ఉప్పలంక గ్రామంలో ఇన్‌ఛార్జి తహసీల్దారు సీహెచ్ విజయశ్రీ ఆధ్వర్యంలో గ్రామసభ జరిపి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, ఎంపీపీ జి.శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బి.సింహాద్రి, మండల ప్రత్యేకాధికారి, జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడీ ప్రసాద్, ఎంపీడీవో కామశాస్త్రి, మండల తెదేపా అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



తిమ్మాపురంలో బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు

గ్రామీణ మండలంలో...

తిమ్మాపురం (సర్పవరంజంక్షన్): కాకినాడ గ్రామీణ మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సర్పంచి అనసూరి జగ్గారావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభ జరిగింది. ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ... ఈనెల 6న గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా పండూరు మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు, తిమ్మాపురంలో 47 మందికి రేషన్‌కార్డులు, 67 మందికి పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఈ సభకు తెదేపా నేత సత్యనారాయణమూర్తి, మండల ప్రత్యేకాధికారిణి ఏడీఏ భవాని, జడ్పీటీసీ సభ్యురాలు సత్యవతి, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, తహసీల్దార్ జె.సింహాద్రి, ఉప సర్పంచి సత్యనారాయణ, మండల తెదేపా అధ్యక్షుడు రాందేవ్ సీతయ్య దొర, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరయ్యారు.



కొరిపల్లిలో సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే అనంతలక్ష్మి తదితరులు

పండుగలా జన్మభూమి: డీఆర్‌డీఏ పీడీ

పండూరు: జన్మభూమి- మా ఊరు గ్రామసభలు ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిలుస్తున్నాయని డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు తెలిపారు. గురువారం పండూరు గ్రామపంచాయతీలో జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభకు సర్పంచి వీరబాబు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ప్రత్యేకాధికారిణి ఏడీఏ భవానీ, డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబర్లు

కరప: 91775 05761

కాకినాడ గ్రామీణం : 80085 74325

కొత్తపేట

కొత్తపేటలో హోటళ్ల బంద్

కొత్తపేట, న్యూస్‌టుడే: కొత్తపేటలోని ఓ హోటల్ యజమాని సూదా వెంకటరత్నం మృతికి సంతాపంగా గ్రామంలో గురువారం హోటళ్లు, మిఠాయి దుకాణాలు బంద్ పాటించారు. సంతాప సభ నిర్వహించి వెంకటరత్నం చిత్రపటానికి నివాళి అర్పించి మౌనం పాటించారు.

చలనచిత్రాలు కొత్తపేట: శ్రీలక్ష్మీనారాయణ: ఎంసీఏ, సత్యచంద్ర: ఒక్క క్షణం, **రావులపాలెం:** పద్మశ్రీ: ఎంసీఏ, అక్షర స్క్రీన్1: 2 కంట్రీస్, అక్షర స్క్రీన్2: ఒక్క క్షణం, వెంకటేశ్వర: ఇన్విడియస్



విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న కెనరా బ్యాంకు సిబ్బంది

చదువుపై శ్రద్ధ వహించాలి

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కెనరా బ్యాంకు మేనేజర్ అమీన్ అలీ సూచించారు. రావులపాలెం మండలం ఈతకోట జడ్పీ ఉన్నత పాఠశాలలోని 8, 9, 10వ తరగతి ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల్లో ఉత్తమ ప్రగతి సాధించిన వారికి ఆయన నగదు బహుమతులు అందించారు. ఆ పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయిని జి.జ్ఞానేశ్వరి అధ్యక్షతలో జరిగిన ఓ కార్యక్రమంలో భరతలక్ష్మీప్రసన్న, ముమ్మిడివరపు రిషిత, యార్లగడ్డ ప్రేమజ్యోతికి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతులను అందించారు. కార్యక్రమంలో దినేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుబజార్లలో ధరలు (ఒక కిలో రూ.లలో)



కొత్తపేట: టమోటాలు 33, వంకాయలు 14, పచ్చిమిర్చి 22, కాకరకాయలు 20, బీరకాయలు 20, దొండకాయలు 16, బెండకాయలు 20, చిక్కుళ్లు 27, గోరు చిక్కుళ్లు 26, క్యాబేజీ 37, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, చామదుంపలు 29, కంద 22, బంగాళా దుంపలు 12, ఉల్లిపాయలు 30, అల్లం 40, బొబ్బర్లు 22, పొట్లకాయ 10, ఆనపకాయ 7, అరటికాయ 3, ఆకాకర 60, దోసకాయ 12, కీరదోసకాయలు 24, క్యాప్సికం 64, చిలకడదుంప 20, బీన్స్ 46, బరాణీగింజలు 50, మునక్కాయ 3 నుంచి 7, మామిడికాయలు 70, చింతకాయలు 18, కొత్తిమీర 50, ఆకుకూర 5.

రావులపాలెం గ్రామీణం: ఉల్లిపాయలు 30 నుంచి 40, బంగాళాదుంపలు 12, వంకాయలు 20, టమోటాలు 11, బెండకాయలు 32, కాకరకాయలు 22, మిర్చి 20, బీరకాయలు 24, క్యాలీఫ్లవర్ 6 నుంచి 10, క్యారెట్ 36, క్యాబేజీ, 18, దొండకాయలు 18, గోరుచిక్కుడు 28, దోసకాయలు 15, పొట్లకాయ 10, అరటికాయ 5, ఆనపకాయ 10, మునక్కాయ 4 నుంచి 8, బీట్‌రూట్ 28, కీర 24, క్యాప్సికం 45, చేమ 29, బీన్స్ కాయలు 45, గింజలు 55, మామిడికాయలు 70, చిలకడ దుంపలు 20 నుంచి 35, బరాణీలు 50, ఆకుకూర కట్ట 5, ముల్లంగి 24, అల్లం 30, ఆకాకర 60, చిక్కుడుకాయలు 20 నుంచి 35, కొత్తిమీర 12. బొబ్బర్లు 22, చింతకాయలు 20.

మరణానంతర నేత్రదానం



రావిపాటి రత్తాలు(దాచిన చిత్రం)

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రాజవరం గ్రామానికి చెందిన రావిపాటి రత్తాలు(86) తన మరణానంతరం నేత్రదానం చేయాలని భావించారు. ఆమె గురువారం ఉదయం తనువు చాలించారు. ఆశయం నెరవేర్చాలని భావించిన కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరం గౌతమి నేత్రాలయానికి సమాచారం అందించారు. అక్కడి నిపుణులు వచ్చి రత్తాలు కార్నియాలను సేకరించారు. నేటికీ అవయవదానం చేయడానికి వెనుకంజ వేస్తున్న ఎందరికో ఆమె ఆదర్శంగా నిలిచారు. ఆమె మృతికి ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, సర్పంచి కోమలి సత్యనారాయణ, మాజీ సర్పంచి కందుకూరి సుబ్బారావు, కొల్లి శ్యామ్‌సన్, తెదేపా నేత ముళ్లపూడి భాస్కరరావు, మాజీ విశ్రాంత విద్యాశాఖాధికారి అయ్యగారి వెంకట్రామయ్య తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

పండుగకైనా సొమ్ము అందేనా..?

కుటుంబాన్ని పోషించుకునేందుకు ఉపాధి హామీ పథకంలో పనులు చేసి వేతనాలు ఎప్పుడు వస్తాయా అని నెలలుగా ఎదురు చూస్తున్నారు. సకాలంలో కూలీ డబ్బు అందక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. తాము చేసిన పనులకు వేతనాలు ఇప్పించాలంటూ అధికారులను వేడుకుంటున్నా నిధులు విడుదల కాక నానా అవస్థలు పడుతున్నారు. ఆరు నెలలకు పైగా ఉపాధి కూలీల దుస్థితి ఇది.

✦ నెలలు గడుస్తున్నా అందని ఉపాధి హామీ వేతనాలు

✦ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామంటూ కూలీల ఆవేదన

న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం

నియోజకవర్గంలోని రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కొత్తపేట మండలాల్లో మొత్తం 42,697 జాబ్ కార్డులను ఉపాధి కూలీలకు అందించారు. వీరిని ఆయా గ్రామాల్లో గ్రూపుల వారీగా చేర్చి పనులు కల్పిస్తున్నారు. వీరు చేసిన పనులకు వారం రోజులకు ఒకసారి మస్టర్లు వేసి మూడు రోజుల లోపు కూలీ సొమ్ము అందించాల్సి ఉంది. జులై నుంచి వీరికి వేతనాలు నిలిచిపోవడంతో పనులు చేస్తున్న కూలీలు అప్పటి నుంచి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఈ కూలీలకు అందాల్సిన వేతనాలు రూ.1.09 కోట్ల వరకూ ఉన్నాయి. ఇవి ఎప్పుడు విడుదల అవుతాయో..? తమకు ఎప్పుడు అందుతాయో..? అని కూలీలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. వచ్చే సంక్రాంతి పండుగ నాటికైనా తమకు రావాల్సిన బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.

మరుగుదొడ్ల నిధులు సైతం

ఉపాధి హామీ పథకంలో నిర్మించుకున్న మరుగుదొడ్లకు అందాల్సిన నిధులు కూడా సక్రమంగా విడుదల కాకపోవడంతో అప్పులు చేసి నిర్మించుకుని తాము ఇబ్బంది పడుతున్నామంటూ పలువురు వాపోతున్నారు. ప్రభుత్వం సొమ్ము ఇస్తుంది కదా అని బయట అప్పు తెచ్చి మరుగుదొడ్లను నిర్మించుకున్నామని, నిధులు మాత్రం తమ ఖాతాల్లో జమకావడం లేదని వాపోతున్నారు.



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ఆధార్ అనుసంధానంతో..

ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు కేంద్రం నుంచి నేరుగా నిధులు అందించేందుకు ప్రతి కూలీ తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలనే నిబంధన పెట్టడంతో వేతనాల విడుదల మరింత ఆలస్యం అవుతోంది. బయటి ప్రపంచం పెద్దగా తెలియని కూలీలు, వృద్ధులు ఆధార్ అనుసంధానం అంటే ఏమిటో తెలియక బ్యాంకులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బ్యాంకుల్లో ఆధార్ అనుసంధానం చేస్తున్నామంటున్నారని ఇక్కడ మాత్రం నమోదు కాలేదంటున్నారని వాపోతున్నారు.

బకాయిలు ఇలా..

మండలం	బకాయిలు
ఆలమూరు	రూ. 25,85,254
ఆత్రేయపురం	రూ. 22,78,308
కొత్తపేట,	రూ. 33,67,985
రావులపాలెం	రూ. 27,36,423

వేతనాలు విడుదలవుతున్నాయి

ఉపాధి పథకంలో పని చేసిన కూలీలకు ఇప్పటి వరకు రావాల్సిన వేతనాలు ప్రస్తుతం వారి ఖాతాల్లో జమ అవుతున్నాయి. ప్రతి కూలీ తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేసుకుంటే మరింత వేగంగా అందుతున్నాయి. మిగిలిన బకాయిలు కూడా మరో 10 రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి.

-ఆనంద్, రాజామణి, రామారావు, సత్యవతి, కొత్తపేట, రావులపాలెం, ఆలమూరు, ఆత్రేయపురం ఏపీవోలు

సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

కొత్తపేట, న్యూస్‌టుడే: సామాజిక విప్లవ ఉద్యమకారిణి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సరోజినీదేవి అన్నారు. కొత్తపేట జడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని ప్రధానోపాధ్యాయిని, యూటీఎఫ్ సహాధ్యక్షురాలు పి.ఇందిరాబాయి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. లింగ వివక్ష నేటికీ కొనసాగడం దారుణమన్నారు. స్త్రీల సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ స్పందించాలని సావిత్రిబాయిపూలే జీవిత విధానమే దీనికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఎం.వి.వి.సత్యనారాయణ, సహాధ్యక్షుడు యెలిశెట్టి మురళి, ప్రధాన కార్యదర్శి టి.విజయకృష్ణ, కార్యదర్శులు అన్నే మార్త, సి.హెచ్.పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న చిన్నారులు

లూయిస్ బ్రెయిలీ సేవలు నిరుపమానం

కొత్తపేట, న్యూస్‌టుడే: లూయిస్ బ్రెయిలీ అంధులకు చేసిన సేవలు నిరుపమానమని భవిత కేంద్రం ఫిజియోథెరపీ వైద్యుడు డా.గౌతమ్‌గంగాధర్ అన్నారు. కొత్తపేట గౌతమీనగర్ మండల పరిషత్తు పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో గురువారం ప్రధానోపాధ్యాయిని కె.సరోజిని అధ్యక్షతన లూయిస్ బ్రెయిలీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండీ అలీబేగ్, ఐఈఆర్‌టీ ఎం.వాణి, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతి ప్రయోజనకరం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వరినాట్లు ఆలస్యమైతే వెద జల్లు, డ్రమ్ సీడర్ పద్ధతులు అవలంబించాలని వ్యవసాయాధికారి కె.సునీత తెలిపారు. ఆమె గురువారం గ్రామాల్లోని రైతులను కలిసి తగిన సూచనలు ఇచ్చారు. నాట్లు వేసేటప్పుడు పైపైన వేసుకుంటే మూన త్వరితగతిన తిరగడం, ఎక్కువ పిలకలు వేయడం జరుగుతుందన్నారు. దమ్ము చేసే రైతులు సూపర్ పాస్పేటు వేసుకుంటే చేలో ఉన్న వరి మోదులు చివికి భూమికి సారం ఏర్పడుతుందన్నారు. కొంత మంది చేలో ఉన్న గడ్డికి నిప్పంటిస్తున్నారన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు.

బహిరంగ మలవిసర్జనను విడనాడాలి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, బహిరంగ మలవిసర్జనను విడనాడాలని రావులపాలెం ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు వెంకటరెడ్డి, మోహన్ కోరారు. రావులపాలెం మండలం దేవరపల్లిలో జరిగిన గ్రామసభకు రావులపాలెం జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు ర్యాలీగా నడుచుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారులు మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాలు పడవేయకుండా స్వచ్ఛతకు సహకరించాలన్నారు.

ఆత్రేయపురం: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం సాధ్యమని ఎంఈవో పి.వి.ప్రసాదరావు అన్నారు. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల సాధనలో భాగంగా రాజవరం మండల పరిషత్తు పాఠశాల, లొల్ల జడ్పీ ఉన్నత పాఠశాల, ఆత్రేయపురం మహాత్మాగాంధీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడారు. ప్రతి విద్యార్థి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.వి.వి.సత్యనారాయణ, పి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ దేవామణి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట: ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని అప్పుడే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కోలా వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.



రావులపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు

బొబ్బర్లంకలో వానరాల బెడద

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: బొబ్బర్లంక గ్రామంలో వానరాల బెడద ఎక్కువ అవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇళ్ల వద్ద ఉన్న సామగ్రి చిందరవందర చేయడం, ఒక్కో వస్తువు పట్టుకెళ్లిపోవడంతో పాటు మనుషుల్ని గాయపరుస్తున్నాయి. ఇటీవల గ్రామంలో 8 మందిని గాయపర్చాయి. కొంత మంది కర్రలతో కాపలా కాయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రాజమహేంద్రవరం వంటి ప్రాంతాలకు అరటి గెలలు పట్టుకెళ్లే రైతుల సైకిళ్లపై ఒక్కసారిగా దుమికి గెలలను పాడు చేస్తున్నాయి. రైతులు కిందపడి గాయాల పాలవుతున్న సందర్భాలున్నాయి. అధికారులు తగిన చర్యలు తీసుకుని వానరాలను పట్టుకుని అటవీ ప్రాంతాల్లో విడిచి పెట్టి ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కొత్తపేట

'ఇసుక రేవుల్లో బాట ఛార్జీలు తగ్గించాలి'

రావులపాలెం పట్టణం: ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అవలంబిస్తున్న నేపథ్యంలో ఇసుక రేవుల్లో బాట నిర్వహణ పేరుతో వసూలు చేస్తున్న సొమ్మును తగ్గించాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తమనంపూడి రామకృష్ణారెడ్డి అన్నారు. రావులపాలెంలో ఆ పార్టీ నాయకులతో కలిసి గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాట నిర్వహణ కోసం వసూలు చేస్తున్న సొమ్ము రోజుకు రూ.లక్షపైన వస్తోందని, ఉచిత ఇసుక విధానం కాబట్టి లారీల వద్ద నుంచి రూ.300 వసూలు చేయకుండా రూ.100 వసూలు చేయాలన్నారు. ర్యాంపుల్లో కొందరు వ్యక్తులు దందా చేస్తున్నారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అధికారులు చూడాలన్నారు. వాటర్ ట్యాంకు నిర్వహణకు ప్రస్తుతం రూ.2,500 ఇస్తున్నారని, కొంతమంది రూ.1,700కే చేస్తామని ముందుకొస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనల ప్రకారం ర్యాంపులు నడవకపోతే ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో కర్రి సుబ్బారెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, సీతారామిరెడ్డి, ఎం.కృష్ణ, శంకర్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభ స్థలం మార్పు

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం ఈతకోటలో శుక్రవారం జరగనున్న జన్మభూమి - మా ఊరు గ్రామసభ స్థలాన్ని మార్పు చేసినట్లు ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు తెలిపారు. ముందుగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభను నిర్వహించేందుకు నిర్ణయించినప్పటికీ స్థలాభావం కారణంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల వద్దకు మార్చామన్నారు. అధికారులు, నేతలు, ప్రజలు ఈ మార్పును గుర్తించి, సమావేశానికి హాజరు కావాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



అవిడిలో రేషన్ కార్డు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తున్న సుబ్రహ్మణ్యం, సత్యానందరావు తదితరులు

అవిడి(కొత్తపేట), న్యూస్‌టుడే: అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని శాసన మండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. అవిడి పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం సర్పంచి నెల్లి పద్మవేణి అధ్యక్షతన జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ మూడున్నరేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. మరో ముఖ్యఅతిథి నియోజకవర్గ బాధ్యుడు బండారు సత్యానందరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను సుబ్రహ్మణ్యం, సత్యానందరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. శాఖల వారీగా పలువురు అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతిని వివరించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తపేట, మండపేట నియోజకవర్గాల ప్రభుత్వ పరిశీలకుడు, ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ విజయ్‌కుమార్, మండల పరిషత్తు అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ సభ్యుడు ధరణాల రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు చిట్టూరి సాయికుమారి, మండల పరిషత్తు అభివృద్ధి అధికారిణి పి.వీణాదేవి, తహసీల్దారు ఎన్.శ్రీధర్, మండల విద్యాశాఖాధికారి ఎం.హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నర్సిపూడి(ఆలమూరు): ఆలమూరు మండలం నర్సిపూడి, చొప్పెల్ల గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామ సభలు వాడీవేడిగా జరిగాయి. నర్సిపూడిలో నిర్వహించిన సభకు ముందుగా వచ్చిన శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం లేదని విమర్శించారు. అనంతరం వచ్చిన ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే జన్మభూమి గ్రామసభల్లో, రాజకీయ విమర్శలకు దిగటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే చాలా మందికి పలు సంక్షేమ పథకాలు కేటాయించామని, సాంకేతికంగా ఇబ్బందులున్నవారికి మంజూరు కాకపోతే అధికారులు పరిష్కరిస్తారన్నారు. చొప్పెల్లలో జరిగిన సభలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఇవే అంశాలను లేవనెత్తారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చొప్పెల్ల సభలో మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులందరికీ కచ్చితంగా సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తోందన్నారు. నర్సిపూడిలో పొలాలకు సాగు నీరు అందటం లేదని రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను పరిష్కరించాలని ప్రత్యేకాధికారి నాగభూషణం జలవనరుల శాఖ ఏఈ శివకుమార్‌ను ఆదేశించారు. ఎ.ఎం.సి అధ్యక్షుడు ఈదల నల్లబాబు, ఎంపీపీ ధనలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మమత, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తహసీల్దారు పద్మావతి, ఎంపీడీవో నాతి బుజ్జి పాల్గొన్నారు.



రంగవల్లులను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నర్సిపూడిలో రేషనుకార్డు పంపిణీ చేస్తున్న జగ్గిరెడ్డి

ఆత్రేయపురం: గ్రామ వికాసం కోసమే జన్మభూమి అని కొత్తపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేగేశ్న చంద్రరాజు అన్నారు. గురువారం రాజవరంలో సర్పంచి కోమలి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గ్రామంలో పశుసంవర్ధకశాఖ నిర్మించిన పశువుల బోనును ఆయన ప్రారంభించారు. సీమంతంలో పాల్గొని గర్భిణులను ఆశీర్వదించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు. అనంతరం వెలిచేరులో సర్పంచి వేగేశ్న పద్మావతి అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, నియోజకవర్గ అభివృద్ధి అధికారి పాండురంగారావు, మండల ప్రత్యేకాధికారి రామలింగప్రసాదు, ఎంపీడీవో జె.ఎ.ఝాన్సీ, తహసీల్దారు వరదా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం గ్రామీణం: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులైన పేదలందరికీ అందించేందుకు కృషి చేస్తున్నట్లు శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం తెలిపారు. రావులపాలెం మండలం దేవరపల్లి పంచాయతీ వద్ద సర్పంచి గన్నవరపు వెంకట్రావు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా హాజరైన శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందంటూ విమర్శించారు. అనంతరం ఆయన అక్కడి నుంచి వెళ్లిపోగా తర్వాత అక్కడకు వచ్చిన రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను నిలిపివేయడం లేదన్నారు. పేదలందరికీ సమన్యాయం చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నామన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను, ఉపకార వేతనాలను ఆయన లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట చెల్లయ్య, జడ్పీ ప్రతిపక్షనేత కుడుపూడి శ్రీనివాసు, మండల ప్రత్యేకాధికారి శేషగిరిరావు, ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు, తహసీల్దారు ఉదయ్‌భాస్కర్, ఎంపీటీసీ సభ్యుడు నామాల నాగేశ్వరరావు, మట్టపర్తి సుబ్రహ్మణ్యం, గుత్తుల రాంబాబు, కుడుపూడి శ్రీనివాసు, ఏడుకొండలు, వాసంశెట్టి రామకృష్ణ, ఈవోపీఆర్డీ దుర్గాప్రసాదు, ఏపీవో రాజమణి తదితరులు పాల్గొన్నారు.



పినపళ్లలో సంక్రాంతి సంబరాల సందర్భంగా కోలాటం ఆడుతున్న చిత్రం

గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు

పినపళ్ల, మోదుకూరు(ఆలమూరు): సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆలమూరు మండలం మోదుకూరు, చొప్పెల్ల, పినపళ్ల గ్రామాల్లో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. మోదుకూరులో ఒ.డి.ఎఫ్‌పై విద్యార్థులతో అవగాహన ర్యాలీ చేపట్టారు. పినపళ్లలో కోలాటం, హరిదాసు, గంగిరెద్దుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చొప్పెల్లలో విద్యార్థుల విచిత్ర వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, హరిదాసు వేషాలతో అలరించారు. పంచాయతీ కార్యాలయాల ప్రాంగణాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో సర్పంచులు బిట్రా వనమయ్య, కొత్తూరి వీరన్ననాయుడు, మెర్ల సత్యవతి, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా రావులపాలెం సీఆర్సీలో నిర్వహించే కబడ్డీ పోటీలకు గురువారం క్రీడాకారులను ఎంపిక చేశారు. ఆత్రేయపురం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాల మైదానంలో ఆత్రేయపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులకు పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేశారు. వీరు ఈ నెల 15 నుంచి రావులపాలెం సీఆర్సీ నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు నాగబాబు, రవిరాజు తదితరులు తెలిపారు.

ఆంజనేయస్వామి గ్రామోత్సవం

రావులపాలెం పట్టణం: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని రావులపాలెంలోని పెద్ద ఆంజనేయస్వామి వారి ఊరేగింపు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యువకులు దేవతామూర్తుల వేషధారణలు వేసి ట్రాక్టర్లపై ఊరేగారు. డప్పువాయిద్యాలు, బాణసంచా కాల్పుల నడుమ స్వామివారిని ఊరేగిస్తూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు.

నర్సిపూడి(ఆలమూరు): ఆలమూరు మండలం నర్సిపూడి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం లక్షతులసి పూజ నిర్వహించారు. అంతకుముందు స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామస్థుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



ట్రాక్టర్లపై దేవతామూర్తుల అలంకరణలో చిన్నారులు



పొగమంచు కమ్మేయడంతో వాహనాల లైట్లు ఆన్ చేసుకుని ప్రయాణిస్తున్న చిత్రం

మంచు పూల తోవ

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలంలో గురువారం ఉదయం పొగమంచు ఎక్కువగా కురవడంతో రోడ్లన్నీ కనిపించకుండా పోయాయి. రోడ్లు సరిగా కనిపించక వాహన చోదకులు ఉదయం 7 గంటలు దాటినా లైట్లు వేసుకునే రాకపోకలు సాగించారు. మరో వైపు పొగమంచు కురుస్తున్నా సూర్యుడు ఎర్రని రంగులో కనిపించడంతో ప్రజలు ఎంతో ఆహ్లాదానికి గురయ్యారు.

మండపేట

చలనచిత్రాలు మండపేట: **సప్తగిరి:** ఒక్క క్షణం, **సప్తగిరి మినీ:** చిలుకూరి బాలాజీ, **అంబిక:** ఎంసీఏ, **సత్యశ్రీ:** మరణశాసనం, **విజయ:** అమేజింగ్ అడ్వంచర్, **రాజరత్న:** హలో, **రాజరత్న మినీ:** ఇన్‌సీడియస్, అంగర: **శ్రీ భీమేశ్వర థియేటర్:** ఎంసీఏ, **వెంకట మాణిక్యాంబ:** ఒక్క క్షణం.

నేడు జన్మభూమి- మాఊరు సభలు

కపిలేశ్వరపురం, అంగర: జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు శుక్రవారం మండలంలోని నాలుగు గ్రామాల్లో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అబ్రహం లింకన్ తెలిపారు. గురువారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు నల్లూరు, అచ్యుతాపురం, మధ్యాహ్నం 2 గంటలకు మాచర, కోరుమిల్లి గ్రామాల్లో పంచాయతీని కార్యాలయాల వద్ద ఉంటుందన్నారు.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబర్లు
80085 74183
80085 74185
80085 65533



నీరందించండి మహాప్రభో...

సమస్య: అంగరలోని సామాజిక భవనం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేతిపంపు మరమ్మతులకు గురైంది. ఇది నిరుపయోగంగా మారింది. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చేతిపంపును బాగు చేయించాలి.

–వి.సత్యనారాయణమూర్తి, అంగర

సమాధానం: చేతిపంపు బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. సమస్యను పరిష్కరిస్తాం.

–నాగార్జున, ఇన్‌చార్జి కార్యదర్శి

–న్యూస్‌టుడే, అంగర

మురుగు పోయింది



అంగర, న్యూస్‌టుడే: అంగరలోని ఇస్లాం కాంప్లెక్స్ సమీపంలో మురుగునీటి సమస్యను అధికారులు పరిష్కరించారు. రహదారిపైకి మురుగు చేరి ఆ ప్రాంతం అధ్వానంగా మారుతుందంటూ ఈనెల 2వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన వాట్సాప్ కథనానికి అధికారులు స్పందించారు. మురుగునీరు రోడ్డుపైకి రాకుండా తాత్కాలికంగా గాడి ఏర్పాటు చేశారు. ఇబ్బంది తీరడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



ప్రజా సంక్షేమమే తెదేపా లక్ష్యం

జన్మభూమి సభలో ఎమ్మెల్యే వేగుళ్ల

లొల్ల/సోమేశ్వరం(రాయవరం), న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. గురువారం లొల్ల, సోమేశ్వరం గ్రామాల్లో సర్పంచులు పాండ్రాకుల గంగరాజు, యండమూరి రాజ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి మా ఊరు సమావేశాల్లో ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులకు సీమంతాలను నిర్వహించారు. సమావేశం వద్ద ఏర్పాటు చేసిన వ్యవసాయ, వైద్య, వర్మీ కంపోస్ట్ స్టాల్స్‌ను ఎమ్మెల్యే వేగుళ్ల పరిశీలించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మాకన మీనాక్షి, ఎంపీటీసీ సభ్యులు చాట్రాతి వీరవెంకట సత్యనారాయణ, ఆనాపు సత్యవతి, జన్మభూమి కమిటీ సభ్యులు వై.ఆర్.కె.పరమహంస, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సునీత, మండల ప్రత్యేకాధికారి డా.రామకోటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు, పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ ఫలాలు

మండపేట రూరల్: అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఏడిద, ఏడిదసీతానగరం గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నల్లమిల్లి వీర్రెడ్డి, ఎంపీపీ గోసాలసుజాత, వైస్ ఎంపీపీ వైట్ల భాస్కరరావు, సొసైటీ అధ్యక్షుడు వైట్ల శ్రీహరి, మండల ప్రత్యేకాధికారి బాబూరావు, బలుసు పెద్దబ్బు, చిన్నబ్బు, మేకా జేజిబాబు, డాక్టర్ ప్రసన్న, ఎంపీడీవో అడపా వెంకటలక్ష్మి, నీటి సంఘ అధ్యక్షుడు కొలుపోటిబాబు, ఆలమూరు ఆత్మ కమిటీ అధ్యక్షుడు నూని వీర్రాజు, మండలస్థాయి పలు శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే..

మండపేట: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక 18, 19, 20, 21వ వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారథీ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ శ్రీవరప్రకాష్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల

శుభ్రతకు సహకరించండి

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణంలో పరిశుభ్రతకు పురపాలక సంఘానికి ప్రజలు సహకారం అందించాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానికంగా ర్యాలీ నిర్వహించారు. దీన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ మాట్లాడుతూ పురసేవ యాప్ ద్వారా ఇంటి వద్ద నుంచే తాము ఎదుర్కొంటున్న 94 రకాల సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యాలయం చుట్టూ తిరిగి సమయం వృథా చేసుకోవద్దని కోరారు. మండపేటకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు దక్కేందుకు ప్రజలు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.వి.కన్యాకుమారి, కౌన్సిలర్లు, పట్టణ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

చెంబు శవయాత్ర

మండపేట: బహిరంగ మలవిసర్జనను రూపుమాపాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. బహిరంగ మలవిసర్జన మానాలని కోరుతూ వినూత్నంగా చెంబుకు శవయాత్ర నిర్వహించారు. పాడెకట్టి దానిపై చెంబు ఉంచి బాణసంచా కాలుస్తూ డప్పులు కొడుతూ నృత్యాలు చేస్తూ చితికి వెలిగించేందుకు నిప్పు చేత పట్టుకుని ప్రధాన వీధుల్లో శవయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ వీవీ కన్యాకుమారి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





చెంబు శవయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఛైర్మన్ తదితరులు (అంతర్‌చిత్రం) పాడెపై చెంబు ఉంచి శవయాత్ర నిర్వహిస్తూ..

విద్యార్థుల ర్యాలీ

రాయవరం: బహిరంగ మలవిసర్జన రోగాలకు మూలమని, వ్యక్తిగత మరుగుదొడ్డ వినియోగాన్ని ప్రోత్సహించాలంటూ విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. వీఎస్ఎం ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో ఆరోగ్యసూత్రాలపై విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి పాలింగి చినబాబు, ఉపసర్పంచి టి.గంగాధరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె.బులివీరన్న, సంపద తయారీ కేంద్ర డీఆర్పీ ఎం.ఎస్.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.జి.కె.నూకరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు తడి, పొడి చెత్త సేకరణపై ర్యాలీ నిర్వహించారు.

గ్రామసభల్లో రోజుకో శాఖపై సమీక్ష

కపిలేశ్వరపురం, న్యూస్‌టుడే: ఈనెల 2న ప్రారంభమైన జన్మభూమి- మాఊరు గ్రామసభల్లో గ్రామాల్లోని ప్రజల నుంచి పలు సంక్షేమ పథకాల లబ్ధిని కోరుతూ అందుతున్న వినతిపత్రాలు స్వీకరించడంతోపాటు రోజుకో శాఖపై సమీక్ష నిర్వహించే చర్యలు చేపట్టినట్టు ఎంపీడీవో వి.అబ్రహంలింకన్ తెలిపారు. కపిలేశ్వరపురంలో గురువారం మాట్లాడుతూ పంచాయతీల్లో నిత్యం జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రోజుకో శాఖ చొప్పున వివిధశాఖలకు చెందిన గ్రామస్థాయి ఉద్యోగులతో సమీక్షించి క్షేత్రస్థాయిలో ఆ శాఖలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి ప్రజల నుంచి వస్తున్న వినతులు, మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవలసిన చర్యలు వంటి అంశాలు చర్చించి ప్రభుత్వ ప్రత్యేక నివేదికలో నమోదుచేస్తున్నట్టు తెలిపారు.

కూలేందుకు సిద్ధంగా...

అంగర, న్యూస్‌టుడే: అంగరలోని ఇనుప వంతెన కాలువ గట్టుపై ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతిరోజూ ఈ గట్టు పైనుంచి రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. రజకులు అక్కడి కాలువలో దుస్తులు ఉతుకుతుంటారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి గట్టుపైకి వస్తుంటారు. స్తంభం ఒరిగి ఉండటంతో ఎప్పుడు కూలి ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధితశాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



కాలువ గట్టుపై ఒరిగిపోయిన విద్యుత్తు స్తంభం

మండపేట రైతుబజారులో నిన్నటి కాయగూరల ధరలు

మండపేట, న్యూస్‌టుడే: టమోటా రూ.12, తెలుపు వంకాయలు రూ.18, నలుపు రూ.16, దొమ్మేరువి రూ.20, బెండకాయలు రూ.34, పచ్చిమిర్చి రూ.26, కాకరకాయలు రూ.30, బీరకాయలు రూ.38, కాలీఫ్లవర్ రూ.15, క్యాబేజీ రూ.18, క్యారెట్ 42, దొండకాయలు రూ.28, బంగాళదుంపలు రూ12, ఉల్లిపాయలు రూ.43, గోరుచిక్కుడు రూ.22, దోసకాయ రూ.18, ఆనపకాయ రూ.15, పొట్లకాయ రూ.13, అరటికాయ రూ.6, చిక్కుడు రూ.26, చేమదుంప రూ.34, ములక్కాడ రూ.8, ఆకుకూర కట్ట రూ.5, కంద రూ.28, బీట్‌రూట్ రూ.28, కీరదోసకాయ రూ.20, బీన్స్ రూ.32, అల్లం రూ.36, కేప్సికం రూ.42, బొబ్బర్లు రూ.24, పెండలం రూ.30, చిలకడ దుంప రూ.22, చింతకాయలు రూ.24, డజను నిమ్మకాయలు రూ.16, బీన్స్ గింజలు రూ.68, బఠాణి రూ.54.

బీమా గ్రామ్‌గా వెంటూరు

వెంటూరు(రాయవరం), న్యూస్‌టుడే: వెంటూరు బీమా గ్రామ్‌గా రెండోసారి ఎంపికైంది. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి వాసంశెట్టి అనంతలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జీవిత బీమా సంస్థ రామచంద్రపురం శాఖ మేనేజరు వి.శ్రీనివాస్ మాట్లాడుతూ 100 పాలసీలతో రూ.5 లక్షలకు పైగా మొదటి ప్రీమియంతో ఆదర్శంగా నిలిచిన గ్రామానికి బీమా గ్రామ్ పథకంలో రూ.50 వేలు ప్రోత్సాహక బహుమతి అందిస్తున్నామన్నారు. రెండోసారి గ్రామం ఎంపిక కావడం గర్వకారణమని ఏబీఎం వి.విజయకుమార్ అన్నారు. రెండు విడతలుగా వచ్చిన రూ.లక్షతో పాటు దాతల సహకారంతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేయనున్నట్లు సర్పంచి తెలిపారు. కార్యక్రమంలో బీమా గ్రాం ఏజెంట్ శ్రీధర్‌శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం

చెల్లూరు(రాయవరం), న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్ సారథ్యంలోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త వేగుళ్ల పట్టాభిరామయ్య అన్నారు. గురువారం చెల్లూరులో పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలను నెరవేర్చని తెదేపాను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పాలిక రాఘవాగోవిందు, పసలపూడి సహకార సంఘ అధ్యక్షుడు వెంకటరెడ్డి, బొడ్డపాటి సురేష్‌కుమార్, సిరిపురపు శ్రీనివాసరావు, స్థానికులు పాల్గొన్నారు.



టేకి 2వవార్డులో ప్రమాదకరంగా మారిన గొయ్యి.

తవ్వారు...వదిలేశారు

ప్రమాదకరంగా మారిన తూముగొయ్యి

టేకి(కపిలేశ్వరపురం), న్యూస్‌టుడే: టేకి గ్రామంలోని 2వ వార్డులో లోతైన తూము గొయ్యి ప్రమాదకరంగా మారింది. సీసీ రహదారి తవ్వి వదిలేయడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు ప్రమాదానికి గురవుతున్నారు. రాత్రిపూట గోతిలో ప్రమాదవశాత్తు పడి గాయాలపాలవుతున్నారు. ఎడమవైపు మురుగుకాలవ నుంచి కుడివైపు మురుగుకాలవకు సీసీ రహదారి కిందనుంచి తూము ఏర్పాటు చేశారు. ఈ తూములో చెత్త, వ్యర్థాలు అడ్డం పడడంతో మురుగు రోడ్డెక్కింది. స్థానికుల విన్నపాలతో పంచాయతీ అధికారులు చెత్త,వ్యర్థాలను తొలగించడానికి పారిశుద్ధ్య కార్మికులతో రహదారిని, తూముని కొంతమేరకు తవ్వారు. ఆ తరువాత అలాగే వదిలేసి, ఏడాదిపైనే గడిచిపోయింది. తూము పునరుద్ధరించి, రహదారి గొయ్యిని పూడ్చాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పంచాయతీ పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. వెంటనే సమస్యను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి కె.రామకృష్ణను వివరణ కోరగా పరిశీలించి తగు చర్యలు చేపడతామన్నారు.

కూర్మావతారంలో వేంకటేశ్వరస్వామి

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో దశావతార మహోత్సవాలు రెండో రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు అంగర రామకృష్ణ శోభన్‌బాబు ఆధ్వర్యంలో స్వామి ఉత్సవమూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం కూర్మావతారం, సాయంత్రం వరాహావతారంలోనూ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. వెండి తులసీ దళాలతో స్వామికి సహస్రనామార్చన, లక్ష్మీనారాయణపూజలు నిర్వహించారు.

నేడు చెల్లూరులో తపాలా జీవిత బీమా మేళా

చెల్లూరు(రాయవరం), న్యూస్‌టుడే: చెల్లూరు తపాలా కార్యాలయంలో గురువారం నిర్వహించే తపాలా జీవిత మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాజమహేంద్రవరం పోస్టల్ సూపరింటెండెంట్ మొహమ్మద్ అజ్మతుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. చక్కెర కర్మాగారం వద్ద ఉన్న తపాలా కార్యాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక మేళాను నిర్వహించనున్నామన్నారు.

చదువు.. సామాజిక బాధ్యత

- ఉపాధ్యాయురాలి ఉత్తమ సేవలకు గుర్తింపు
- సావిత్రిబాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానం

న్యూస్‌టుడే, మండపేట,

చదువు నేర్పించడమే కాదు.. క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అందిస్తూ రాష్ట్రస్థాయిలో సావిత్రిబాయి పూలే ఉత్తమ అవార్డు గెలుచుకుని వేములపల్లిలోని ఎస్‌వీపీ నగర్ ఎంపీపీ మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూరి వరలక్ష్మీదేవి ఆదర్శంగా నిలిచారు. పాఠాలు చెప్పి రాయించడమే వృత్తిగా పెట్టుకోలేదు.. ఏవిధంగా చెబుతే పాఠ్యాంశం అర్థం అవుతుందో.. ఆ మేరకు పరికరాలు తయారు చేసి బోధన చేయడంలో ఆమె సఫలీకృతమయ్యారు. అందుకే ఆమె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యత తీసుకున్న వెంటే విద్యార్థుల సంఖ్య పెంచడంపై దృష్టి సారించారు. అప్పటి వరకు 200 లోపు ఉన్న విద్యార్థుల సంఖ్య 260కి పెంచగలిగారు.

మహిళా విద్యపై...

గతంలో రాజమహేంద్రవరం సమీపంలో తొర్రేడు ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ఆమె అనేక ఉపకరణాలు తయారుచేసి బోధన నిర్వహించేవారు. అక్షర గోదావరి, అక్షర సంక్రాంతి కార్యక్రమాలు నిర్వహించి నిరక్షరాస్యులైన మహిళలకు, కూలి పనులు చేసుకునేవారికి సాయంత్రం సమయాల్లో చదువుచెప్పి చదవడం, రాయడం నేర్పించేవారు. 2012లో బదిలీపై వేములపల్లి పాఠశాలకు వచ్చారు. గత అయిదేళ్లగా ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఆమె పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు బాలికల చదువు పట్ల అత్యంత శ్రద్ధ తీసుకున్నారు. తల్లిదండ్రులను ఒప్పించి బాలికలను పాఠశాలకు రప్పించారు. 'ఈనాడు'తోపాటు వివిధ దినపత్రికల్లో వచ్చిన కథనాలను కత్తిరించి పుస్తకాలుగా తయారుచేసి చిన్న పాటి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు.

సామాజిక బాధ్యత పెంపొందించేందుకు..

విద్యార్థులలో చదువుతోపాటు సామాజిక బాధ్యత పెంపొందించేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపటిట్ట వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, వాటి వల్ల కలిగే లాభాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సొంత నిధులు రూ.6వేలు వెచ్చించి పాఠశాల సమీపంలో మొక్కలు నాటించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఐటీసీ సంస్థ ద్వారా ట్రీ గార్డులు తెప్పించి వారు నాటిన మొక్కలకు రక్షణ ఏర్పాటు చేశారు. మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా చదువు పట్ల అవగాహన కల్పించారు. బడిరుణం తీర్చుకుందాం.. కార్యక్రమం ద్వారా స్థానికుల నుంచి సేకరించిన రూ.50వేల విరాళంతో పాఠశాలకు కావలసిన టీవీ, సైన్స్ పరికరాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేశారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మొక్కలు నాటించారు. ఇంకుడు గుంతలు తవ్వించారు.

సేవకు దక్కిన అవార్డులు

విద్యార్థులకు ఆసక్తి కలిగేలా నూతన బోధనా విధానాలతో పాఠ్యాంశాలు బోధించినందుకు 2015లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్నారు. రెండు రోజుల క్రితం విశాఖపట్నంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో సావితిబాయి పూలే అవార్డును అందుకున్నారు.



ఈనాడు ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

బాలికలు అందరూ చదువుకోవాలి



గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు కూలిపనులకు వెళితే బాలికలను చదువు మానిపించి పనిబాధ్యత అప్పగిస్తున్నారు. ఈ విధానంలో మార్పు రావాలని తల్లిదండ్రులను ఒప్పించి వారింట్లో ఉన్న చిన్నపిల్లలను సైతం పాఠశాలకు తీసుకు వచ్చి చదువుకునేలా ప్రోత్సహిస్తున్నాం. ప్రతి ఆడపిల్ల చదువుకుని తన కాళ్లమీద తాను నిలబడే పరిస్థితి వచ్చినపుడే సమాజంలో ఆశించిన మార్పు వస్తుంది.

-అనసూరి వరలక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయురాలు, ఎస్‌వీపీనగర్ ఎంపీపీ మోడల్ ప్రాథమిక పాఠశాల, వేములపల్లి.

చిట్టి చేతులు... పెద్ద సాయం

వెదురుపాక(రాయవరం),న్యూస్‌టుడే: తోటివారికి సాయం చేయాలన్న తలంపు ఉంటే కొద్దిపాటి సొమ్ముతోనే సాయం చేయవచ్చని వెదురుపాక జడ్పీ పాఠశాల విద్యార్థులు నిరూపించారు. ప్రధానోపాధ్యాయులు శాంతిసునీత తెలిపిన వివరాల ప్రకారం నూతన ఆంగ్ల నామ సంవత్సరంలో ఆపన్నులను ఆదుకోవాలన్న ఆకాంక్షను ఏడో తరగతి విద్యార్థులు తరగతి ఉపాధ్యాయుడు కె.శ్రీనివాస్ వద్ద వ్యక్త పరిచారు. తమ పాకెట్ మనీతో పాటు స్థానికుల నుంచి స్వచ్ఛందంగా సేకరించిన రూ.3,500 నగదుతో స్థానిక ఇందిరాకాలనీలోని 20 మంది వృద్ధులకు గురువారం వస్త్రాలను పంపిణీ చేశారు. చిన్నారుల్లో సేవా స్ఫూర్తిని ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని సర్పంచి కొండేపూడి సత్యప్రభ, వైస్ ఎంపీపీ సత్తి హిమరాణిసావిత్రిదేవి తదితరులు అభినందిచారు. కార్యక్రమంలో కాలనీ ప్రధానోపాధ్యాయులు డోరతి, ఎస్పీ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'గ్రామసభల పేరుతో ప్రజాస్వామ్యం ఖూనీ'

మండపేట, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైకాపా అమలాపురం పార్లమెంటరీ జిల్లా కన్వీనర్ పిల్లి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు విమర్శించారు. గురువారం స్థానిక కామత్ కార్యాలయంలో మాట్లాడుతూ పులివెందుల జన్మభూమి సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతుండగా సీఎం మైక్ లాక్కోవడం ఇందుకు నిదర్శనమన్నారు.

చెల్లూరులో తాటాకిళ్లు దగ్ధం

- రోడ్డున పడ్డ అయిదు కుటుంబాలు
- రూ.3 లక్షల ఆస్తి నష్టం

కృష్ణమ్మచెరువు/చెల్లూరు(రాయవరం), న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటలకు తాటాకిళ్లు దగ్ధమవ్వడంతో అయిదు కుటుంబాలు నిరాశ్రయులైన ఘటన చెల్లూరు శివారు కృష్ణమ్మ చెరువులో గురువారం జరిగింది. బాధితులు, రామచంద్రపురం అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా తాటాకు ఇంటిలో అనసూరి సత్యనారాయణ, కడియాల సత్తిబాబు, అనసూరి శ్రీను వేర్వేరు పోర్షన్లలో ఉంటుండగా, పలివెల లక్ష్మీకాంతం వేరే తాటాకు ఇంటిలో నివస్తున్నారు. బాధితులు కూలి పనులకు వెళ్లిన సమయంలో సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన నిప్పురవ్వలు తాటాకు ఇంటికి అంటున్నాయి. సమీప ఇంటిలో ఉన్న పలివెల లక్ష్మీకాంతం మంటలను గమనించి కేకలు వేస్తూ అప్రమత్తం చేయడంతో వేర్వేరు పోర్షన్లలో ఉన్నవారంతా పిల్లా పాపలతో బయటపడ్డారు. మంటలను అదుపు చేసేందుకు స్థానికులు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో రామచంద్రపురం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. రెండు తాటాకు ఇళ్లు పూర్తిగా అగ్నికి ఆహుతికాగా కాకి సత్యవేణి పెంకుటిళ్లు పాక్షికంగా దెబ్బతింది.



చెల్లూరు శివారు కృష్ణమ్మ చెరువు వద్ద దగ్ధమవుతున్న తాటాకిళ్లు

రోడ్డున పడిన బాధితులు

క్షణాల్లో వ్యాపించిన మంటలతో ఇంటిలోని సామాన్లు తెచ్చుకునే అవకాశం దక్కలేదని బాధితులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. కూలి వెళ్లిన వారితో పాటు ఇంటి వద్ద నున్న కుటుంబసభ్యులు కట్టుబట్టలతో మిగిలారు. దాచుకున్న కొద్దిపాటి బంగారం, బట్టలు, బీరువాలు, టీవీ తదితర ఇంటి సామాగ్రితో పాటు కౌలు వ్యవసాయానికి తెచ్చుకున్న సొమ్ములు పూర్తిగా కాలిపోయాయి. అయిదు కుటుంబాలకు చెందిన ఆస్తినష్టం రూ.6 లక్షలకు పైగా ఉంటుందని బాధితులు కడియాల సత్తిబాబు, పలివెల లక్ష్మీకాంతం, కాకి సత్యవేణి, అనసూరి సత్యనారాయణ, శ్రీనులు వాపోయారు. నిలువ నీడలేని బాధిత కుటుంబాలను సమీపంలోని సామాజిక భవనంలో తలదాచుకునేందుకు ఏర్పాట్లు చేశారు. అగ్నిప్రమాద సమాచారంతో సర్పంచి మోరంపూడి రాజ్‌కుమార్, తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు చుండ్రు వీర్రాజు, ఎంపీటీసీలు దేవు శ్రీను, పాలిక రాఘవా గోవిందు ఘటనాస్థలానికి చేరుకుని బాధితులకు ఓదార్చారు. ఆర్.ఐ గౌతమి సుజాత, వీఆర్వో సత్యానందం విచారణ చేపట్టారు. మంటలను ఆర్పిన అనంతరం రామచంద్రపురం అగ్నిమాపకాధికారి ఎన్.నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రెండు తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయని, పాక్షికంగా ఆస్తినష్టం రూ.3 లక్షలు అంచనా వేశామన్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం

తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు వంక సాయికుమార్ చెల్లూరు చేరుకుని బాధితులను పరామర్శించారు. అయిదు కుటుంబాలకు రూ.10,500 నగదు వ్యక్తిగతంగా అందజేశారు. సర్పంచి రాజ్‌కుమార్, మాజీ సర్పంచి యేసుబాబు, చుండ్రువీర్రాజు, ఎంపీటీసీ సభ్యురాలు పీతల రాజేశ్వరి తదితరులు బాధిత కుటుంబాలకు భోజన వసతి కల్పించి వంద కేజీల బియ్యాన్ని అందజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త వేగుళ్ల పట్టాభిరామయ్య ఘటనాస్థలంలో బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున నగదు సహాయాన్ని అందజేశారు.

ముమ్మిడివరం

చలనచిత్రాలు ముమ్మిడివరం: **శ్రీ కృష్ణా:** ఆక్సిజన్, **శ్రీ వెంకటేశ్వరా:** ఒక్క క్షణం, కాట్రేనికోన: **పరమేశ్వరి:** ఒక్క క్షణం, తాళ్లరేవు: **దేవిమహల్:** ఆక్సిజన్, యానాం: **శ్రీ పద్మ పిక్చర్ ప్యాలస్** ఎంసీఏ, **వీరేశ్వరా:** ఒక్క క్షణం, అమలాపురం: **శ్రీ వెంకటరమణ(ఏసీ):** 2 కంట్రీస్, **వెంకటరామా(ఏసీ):** జువాంజి, **వెంకట పద్మావతి సినీ ప్లెక్స్ (ఏ.పి.సి): స్క్రీన్-1 :** ఎంసీఏ, **స్క్రీన్-2:** ఇన్సిడియస్, **శేఖర్ (ఏసీ)స్క్రీన్-1 :** హలో, **స్క్రీన్-2:** అడ్వెంజర్, **రమా(ఏసీ):** ఒక్క క్షణం, **శ్రీ గణపతి:** మరణ శాసనం.

ఆలయ దర్శిని

ఐ.పోలవరం: ✦ మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నిత్యాభిషేకాలు జరుగుతాయి. 72 మంది భక్తులు నిత్య కల్యాణంలో పాల్గొన్నారు. ఆలయంలో వసతిగదులు అందుబాటులో లేవు. స్వామివారి నిత్య కల్యాణాలు ఎనిమిది ఖాళీగా ఉన్నాయి. ఆలయానికి రూ.34,884 ఆదాయం సమకూరింది. నిత్యాన్నదాన పథకానికి రూ.1,579 ఆదాయం సమకూరింది. అన్నదాన పథకంలో 113 మంది భక్తులు భోజనాలు చేశారు.



పరిపాలనాధికారి కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న చిత్రం

నిధుల వ్యయంపై మంత్రి సమీక్ష

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్వినికుమార్ శనివారం యానాం ప్రజాఉత్సవాలు, ఫల, పుష్ప ప్రదర్శనల్లో పాల్గొనేందుకు వస్తున్న నేపథ్యంలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో శాఖల వారీగా నిధుల వ్యయం, పెండింగ్‌లో ఉన్న పనుల గురించి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు గురువారం సాయంత్రం అధికారులతో సమీక్షించారు. స్థానిక పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు సమక్షంలో శాఖల వారీగా అధికార్లను వివిధ అంశాలపై ఆరా తీశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గుజ్జు గౌరీసరోజ, ప్రజా పనులశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇ.రామ్‌దాస్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిడ్ల సత్యనారాయణ, విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్, వ్యవసాయశాఖ డీడీ కె.శివశంకరమురుగన్ తదితరులు పాల్గొన్నారు.



చెయ్యేరులో నిరాహార దీక్ష చేస్తున్న జల్లగుంట గ్రామస్థులు

ఆక్వా తవ్వకాలు నిలిపివేయాలని నిరాహార దీక్ష

చెయ్యేరు(కాట్రేనికోన), న్యూస్‌టుడే: తమ గ్రామానికి ఆనుకుని తవ్విన ఉప్పునీటి ఆక్వా చెరువులను నిలిపివేయాలని చెయ్యేరు పంచాయతీ పరిధి జల్లగుంట వాసులు గురువారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్లగుంటకు ఆనుకుని 50 ఎకరాల్లో అనుమతులు లేకుండా చెరువులు తవ్వడంపై ఎప్పటినుంచో నిరసన వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామంలోని బావుల్లో తాగునీరంతా ఉప్పునీరుగా మారుతుందన్నారు. దీనిపై హైకోర్టులో కేసు వేయగా గత సంవత్సరం సెప్టెంబరులో చెరువుల తవ్వకం నిలిపివేయాలని కోర్టు తెలిపిందన్నారు. కోర్టు ఉత్తర్వులను సైతం లెక్క చేయకుండా మళ్లీ చెరువుల తవ్వకాలు చేపట్టారన్నారు. రెండు నెలల కిందట మత్స్యశాఖ జేడీ కోటేశ్వరరావు వచ్చి చెరువుల సాగు నిలిపివేయాలని, ఉప్పునీటి బోర్లు వేయకుండా చెరువులకు ఇచ్చిన విద్యుత్తు కనెక్షన్లు తొలగించాలని అధికారులకు సూచించినా తూతూమంత్రంగా చర్యలు చేపట్టారన్నారు. ఈ సమస్యపై తహసీల్దార్ రెండు విధాలుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సకిలే సూర్యనారాయణ, కె.కృపారక్షణ, నరేష్‌కుమార్, ఎస్.కుటుంబరావు, ఎం.సత్యనారాయణ, నాగాబత్తుల వెంకన్న, యు.వీరనారాయణ, ఎన్.శ్రీనివాసరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి, మురమళ్ల పంచాయతీ కార్యాలయాల వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం ఉపవాస దీక్షలు చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని నినాదాలు చేశారు. మంద కృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ దీక్షలు చేపట్టామన్నారు. ఎస్.రమణ, ఎల్.సుబ్రహ్మణ్యం, ఉందుర్తి ప్రకాష్, ముమ్మిడివరపు మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను చేరువ చేసేందుకే 'జన్మభూమి'

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు అందించాలనే లక్ష్యంతో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. మండలంలోని గేదెల్లంకలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ తోట ప్రభాకర్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. సమస్యలపై జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు నిర్వహించిన సామూహిక సీమంతాల్లో పాల్గొని వారిని ఆశీర్వదించారు. గ్రామంలో రూ.3 కోట్లతో ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఆయిల్ ఇండియా కంపెనీ సీఎస్‌ఆర్ నిధులతో నిర్మించే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో మార్చి నాటికి నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసి సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. చంద్రన్న బీమా సాయం 9 మందికి రూ.4.66 లక్షలు, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు 82 మందికి రూ.98,400 అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పితాని సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు, జడ్పీటీసీ సభ్యుడు శీలం సత్యనారాయణ, గుత్తుల సాయి, ఆయిల్ ఇండియా కంపెనీ ప్రతినిధి ప్రశాంత్ బరకోటి, గుద్దటి వీరాస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీలో..

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 4, 5, 6 వార్డుల్లో ఛైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి అధ్యక్షతన గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయా వార్డుల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ చేశారు. అనంతరం స్థానిక తిళ్లమ్మచెరువుగట్టు వద్ద నిర్వహించిన గ్రామ సభలో ఛైర్‌పర్సన్‌కు పలువురు తమ సమస్యలను వివరించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.రవివర్మ, దివి మహాలక్ష్మి, లోకినీడి వెంకటేశ్వరరావు, ములపర్తి బాలకృష్ణ, చెల్లి అశోక్, దొమ్మేటి రమణకుమార్, దివి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక

ఐ.పోలవరం: సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామ సభలు వేదికగా నిలుస్తున్నాయని మండల ప్రత్యేకాధికారి షంషీ అన్నారు. ఐ.పోలవరం మండలం భైరవపాలెంలో జన్మభూమి-మాఊరు గ్రామసభను గురువారం నిర్వహించారు. సర్పంచి ధనమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ప్రత్యేకాధికారి షంషీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలో మత్స్యకార సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. పలువురికి మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులను అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి పలు శాఖల అధికారులు సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చింతా శివరామకృష్ణ, ఎంపీడీవో కేసీహెచ్.అప్పారావు, ఎస్సై టి.క్రాంతికుమార్ పాల్గొన్నారు.

పల్లం(కాట్రేనికోన): పభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతోనే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేకాధికారిణి ప్రసూన అన్నారు. అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం పల్లం, చిర్రయానం పంచాయతీల పరిధిలో సర్పంచులు దండుప్రోలు భాగిర్తమ్మ సత్యం, అంగాని నర్సింహమూర్తిల ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. ఇందులో మండల ప్రత్యేకాధికారిణి ప్రసూన, జడ్పీటీసీ సభ్యుడు నాగిడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారిణి మాట్లాడుతూ ప్రజలంతా ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు నాగిడి మాట్లాడుతూ ప్రజలంతా అభివృద్ధిలో ప్రభుత్వానికి సహకరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. పల్లంలో తాగునీటి సమస్య అధికంగా ఉంటుందని, దీనిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. కాట్రేనికోన-చిర్రయానం రోడ్డు గతుకులు పడి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామన్నారు. కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రజాప్రతినిధులు



సుంకరపాలెంలో మాట్లాడుతున్న మండల పరిషత్తు అధ్యక్షురాలు అనంతలక్ష్మి



గేదెల్లంకలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

లబ్ధిదారులకు అందజేశారు. పలువురు విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.రమేష్, ఎంఈవో సత్యప్రసాద్, బి.కల్యాణి, వెంకటేశ్వరరావు, బండారు ఏసుబాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సుంకరపాలెం(తాళ్లరేవు): ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా సాధికారమిత్రలు మెరుగైన సేవలందించాలని మండల పరిషత్తు అధ్యక్షురాలు టేకుమూడి అనంతలక్ష్మి అన్నారు. మండలంలోని లచ్చిపాలెం, సుంకరపాలెం పంచాయతీల్లో గురువారం అయిదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలు సర్పంచులు దాసరి సాంబమూర్తి, మోపూరి శ్రీనివాస్ కిరణ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి పి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామం స్వచ్ఛంగా ఉండాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలన్నారు. పంచాయతీ నిధులు రూ.30 లక్షలతో గ్రామంలో సీసీరోడ్లు, గ్రావెల్ రోడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించినట్లు సర్పంచి తెలిపారు. ఉప్పంగల, సుంకరపాలెం గ్రామ సభల్లో అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు, సంక్రాంతి చంద్రన్న కానుకలను ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు పొన్నమండ రామలక్ష్మి, తాళ్లరేవు ఏఎంసీ ఛైర్మన్ మందాల గంగసూర్యనారాయణ తదితరులు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో 21 మంది గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు టేకుమూడి లక్ష్మణరావు, తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు దున్నా సత్యనారాయణ, వాడ్రేవు వీరబాబు, ఎంపీడీవో సీహెచ్.చినబాబు, తహసీల్దార్ లోడా జోసఫ్, మార్కెటింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, తాళ్లరేవు సర్పంచి వాసంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీసాల వెంకన్నకు లక్ష తులసి పూజ

యానాం: ధనుర్మాసం సందర్భంగా యానాం మీసాల వెంకన్న ఆలయంలో గురువారం లక్ష తులసి పూజను నిర్వహించారు. యానాం దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్, కాదా వెంకటేశ్వరరావుల బృందం ప్రజల ఆయురారోగ్యాలు, సంక్షేమం కోసం నిర్వహించిన ఈ పూజలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. కరకుదురుకు చెందిన వాడపల్లి గోపాలాచార్యులు, పెద్దింటి వెంకటాచార్యులు, లక్ష్మణాచార్యులు, అనంతాచార్యులు లక్ష తులసి, సింధూర పూజ, సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. అనంతరం యానాం ప్రాంతానికి చెందిన భక్తులకు ఆధ్యాత్మిక అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు దేవస్థానం ప్రతినిధులు బహుమతులు అందజేశారు. అనంతరం అన్నసంతర్పణ జరిగింది.



ప్రత్యేక అలంకరణలో యానాం మీసాల వెంకన్న

వేంకటేశ్వరస్వామికి...

తాళ్లరేవు: తాళ్లరేవు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గురువారం లక్ష తులసి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని లక్ష పుష్పాలతో అలంకరించి అభిషేకాలు చేశారు. కడకుదురుకు చెందిన వాడపల్లి గోపాలాచార్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు ఖండవల్లి కేశవచార్యుల పర్యవేక్షణలో లక్ష తులసి పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కొత్త సుభాష్, గ్రామస్థుల సహకారంతో ప్రసాద వితరణ జరిగింది.

పాడి ఉత్పత్తిదారుల సమావేశం

కాట్రేనికోన: పాడి రైతులకు విశాఖడెయిరీ అందిస్తున్న పథకాలు ప్రయోజనకరంగా ఉన్నాయని ఎంపీపీ ఆకాశం సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం కందికుప్ప విశాఖ పాలడెయిరీ వద్ద పాల ఉత్పత్తిదారుల సమావేశాన్ని పందిరి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విశాఖ డెయిరి సంక్రాంతి పండుగకు రైతులకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వడం హర్షణీయమన్నారు. డెయిరీ సిబ్బంది మాట్లాడుతూ డెయిరీ సంక్షేమ పథకాలైన పాడిరైతుల జనరల్ ఇన్సురెన్సు, పాడి పశువుల ఇన్సురెన్సు, ఉచిత టీకాలు, రాయితీపై మందులు ఇతరత్రా పథకాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం 100 మంది పాడి రైతులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మేకల వనితా మీరాసాహెబ్, జి.సూర్యనారాయణ, బి.సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, బొజ్జా రవివర్మ, ఎన్.పెదబాబోజి, కాశి వెర్రియ్య, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నిబంధనలు పాటించాలి

ముమ్మిడివరం: అనాతవరంలోని ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎల్.ఎల్.ఆర్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ భోగేంద్ర పాల్గొని విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన 150 మంది విద్యార్థులు ఎల్.ఎల్.ఆర్ మేళాలో పాల్గొన్నారు. వీరికి 30 రోజుల తర్వాత శాశ్వత లైసెన్సులు అందజేస్తారని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కళాజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మిండగుదటి మోహన్, ట్రెజరర్ కల్వకొలను తాతాజీ, ప్రిన్సిపల్ మేడిద వీరభద్రరావు పాల్గొన్నారు.

ముమ్మిడివరం

విషయ పరిజ్ఞానం అవసరం

చెయ్యేరు(కాట్రేనికోన): విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టుల్లో విషయ పరిజ్ఞానం అవసరమని యూసీఈ-జేఎన్టీయూకే నర్సారావుపేట ప్రిన్సిపల్ కె.మురళీకృష్ణ అన్నారు. గురువారం శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో 'విజయ సోపానానికి అనుసరించాల్సిన సాంకేతిక మెలకువలు' అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బి.టెక్ మొదటి సంవత్సరం నుంచే సంబంధిత విషయాలపై పరిజ్ఞానం, విశ్లేషణాత్మక దృక్పథం అలవర్చుకుంటే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చన్నారు. విజయ సోపానానికి అనుసరించాల్సిన సాంకేతిక మెలకువలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డీఎస్‌వీ.ప్రసాద్, సెక్రటరీ కరస్పాండెంట్ డీవీఎన్ఎస్ వర్మ, డి.రంగరాజు, రమేష్‌రాజు, సందీప్ వర్మ పాల్గొన్నారు.

మెరుగైన సేవలతోనే గుర్తింపు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు తమ ఉద్యోగ సమయంలో అందించే సేవలే వారికి గుర్తింపునిస్తాయని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. ముమ్మిడివరం మండల ఏఈగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వుండవిల్లి రామకృష్ణకు మండల పరిషత్తు, ఇంజినీరింగ్ సిబ్బంది ఏర్పాటు చేసి సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతులైన రహదారులు, తాగునీరు, డ్రెయిన్లు వంటి నిర్మాణాల్లో ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ముమ్మిడివరం పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రమాకాంతరావు, ఏఎంసీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు, ఎంపీపీ పితాని సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు శీలం సత్యనారాయణ, ఎంపీడీవో డి.రాంబాబు పాల్గొన్నారు.

తాళ్లరేవులో లూయిస్ బ్రెయిలీ జయంతి

తాళ్లరేవు: ప్రపంచంలో అంధులందరికీ అక్షర జ్ఞానం అందించి ఎందరికో విజ్ఞాన వెలుగునిచ్చిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కె.ఎం.ఎం.ఆర్.ప్రసాద్ అన్నారు. తాళ్లరేవు మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఉషోదయ మండల దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీతారామపురంలో దీరుభాయి ఏర్లీ ఇంటర్ వెన్షన్ దివ్యాంగుల పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమం జరిగింది. పాఠశాల ఇన్‌ఛార్జులు ఎం.జె.గోపాలరావు, స్టీవెన్‌ల ఆధ్వర్యంలో బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ మండల దివ్యాంగుల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు గుత్తుల మహాలక్ష్మి, కాపూరి శ్రీనివాస్, సబ్బతి దొరబాబు, దడాల శ్రీనివాస్, విత్తనాల గోవిందరాజు, స్వర్ణ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎం.ఎల్.ఎస్. కేంద్రం పరిశీలన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలోని పౌరసరఫరాల శాఖ ఎం.ఎల్.ఎస్. కేంద్రాన్ని ఏపీ ప్రభుత్వ ఆహార కమిషన్ సభ్యుడు నాగాబత్తుల శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా సరఫరా చేస్తున్న బియ్యం, పంచదార, అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న కందిపప్పు, వంటనూనె, చంద్రన్న సంక్రాంతి కానుకలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఏఎస్‌వో నిత్యానందం, ఎం.ఎల్.ఎస్. పాయింట్ అధికారి టి.శ్రీనివాసరావు, ఎ.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో 102 మంది ఎంపిక

ముమ్మిడివరం: ముమ్మిడివరంలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో విశాఖపట్నానికి చెందిన హాస్పిర కంపెనీ నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 102 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. 2017-18 విద్యా సంవత్సరంలో జిల్లాలో డిప్లొమా చివరి సంవత్సరం చదువుతున్న 600 మంది విద్యార్థులు ఎంపికలకు హాజరయ్యారు. హాస్పిర కంపెనీ హెచ్.ఆర్ రాజేష్ ఆధ్వర్యంలోని బృందం 102 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ పెన్మత్స జగ్గప్పరాజు, వైస్ ఛైర్మన్ పెన్మత్స చిట్టిరాజు, డీన్ కృష్ణవర్మ, మహీధర్‌వర్మ తదితరులు అభినందించారు.

క్రీడాపోటీలకు విద్యార్థుల పయనం

యానాం: పుదుచ్చేరిలోని ఉప్పలం నియోజకవర్గంలో ఉన్న ఇందిరాగాంధీ స్టేడియంలో శని, ఆదివారాల్లో జరగనున్న రాష్ట్రస్థాయి పాఠశాలల అథ్లెటిక్స్‌లో పాల్గొనేందుకు యానాం నుంచి 80 మంది క్రీడాకారులు గురువారం బయల్దేరి వెళ్లారు. రెండు బస్సుల్లో విద్యార్థులతో పాటు ఎనిమిది మంది పీఈటీలు, గైడ్ టీచర్లు వెళ్లినట్లు ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ తెలిపారు.

ప్రజా ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు



ఫల, పుష్ప ప్రదర్శనశాలలో వివిధ రకాలు పూల మొక్కలు

యానాం, న్యూస్‌టుడే: యానాంలో ఏటా నిర్వహిస్తున్న ప్రజా ఉత్సవాలు, ఫల, పుష్ప ప్రదర్శన కోసం జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. గురువారం యానాం పట్టణంలోని ప్రభుత్వ రహదారి, బాలయోగి స్టేడియం పరిసరాల్లో ఉత్సవాల సందర్భంగా సందడి నెలకొంది. 19వ ఫల, పుష్ప ప్రదర్శనల కోసం బాలయోగి స్టేడియంలో వివిధ రకాల పూల మొక్కల దిగుమతిని వ్యవసాయశాఖ డీడీ కె.శివశంకరమురుగన్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. పూణె, బెంగళూరు ప్రాంతాల నుంచి గులాబీలు, విదేశీ జాతుల మొక్కలను దిగుమతి చేస్తున్నారు. స్థానిక నర్సరీలో పెంచిన పూల మొక్కలను వేదిక వద్దకు చేర్చుతున్నారు. వీణ, పూల బక్కెట్, తదితర ఏడు రకాలు వస్తువులను పూలతో తయారు చేసి ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా ఉంచనున్నట్లు డీడీ తెలిపారు. శుక్రవారం సాయంత్రానికి ఫల, పుష్ప ప్రదర్శనకు వేదికను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. బాలయోగి స్టేడియంలో పడమర వైపున 16వ ప్రజాఉత్సవాల కోసం విశాలమైన వేదిక నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ ఏర్పాట్లను ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పర్యవేక్షిస్తున్నారు.

ఉత్సాహంగా పోటీలు

యానాం ప్రజా ఉత్సవాల సందర్భంగా స్థానిక కళాకారులకు నిర్వహించే నృత్య పోటీలకు విశేష స్పందన లభించింది. చిల్డ్రన్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ పోటీలకు సోలో విభాగంలో 54 మంది, బృంద విభాగంలో 23 బృందాలు పోటీల్లో ప్రతిభ చూపారు. సబ్ జూనియర్స్ విభాగంలో వి.సాయికార్తికేయ, ఎ.కృష్ణతులసి, జి.దిలీప్‌కుమార్, జూనియర్స్ విభాగంలో కె.లక్ష్మీప్రియ, ఎ.దుర్గాప్రసాద్, కె.లావణ్య, సీనియర్స్‌లో బి.రాంచంద్, ఎస్.కీర్తి, కె.సాగర్ విజేతలుగా నిలిచారు. గ్రూప్ విభాగం సబ్ జూనియర్స్‌లో లిల్లీపుట్, వరుణ్, రాం బృందాలు, జూనియర్స్‌లో లిటిల్ హార్ట్స్, లాస్య, లోకేష్ నృత్య బృందాలు విజేలుగా నిలిచాయి. సీనియర్స్‌లో గణేష్, ఈగల్స్, ఆర్ఎస్‌వీ గ్రూప్ సభ్యులు విజయం సాధించాయి. విజేతలకు జనవరి 8న ప్రజాఉత్సవాల ముగింపు సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు బహుమతి ప్రదానం చేస్తారన్నారు. న్యాయ నిర్ణేతలుగా పఠాన్ ఇబ్రహీం ఖాన్(అమలాపురం), జి.ఉమామహేశ్వర్(జార్జిపేట) వ్యవహరించారు. పోటీలను టి.ఎస్.రాజేశ్వరరావు, చెల్లపిల్ల కృష్ణమూర్తి, చెల్లపిల్ల మైథిలీ, అల్లంరాజు శుభ, టి.సాయిసుధాంజలి, విజయలక్ష్మి బృందం పర్యవేక్షించారు.



ఉత్సవాలకు సిద్ధం చేస్తున్న వేదిక



చిల్డ్రన్ ఆడిటోరియంలో చిన్నారుల ప్రదర్శన

దళిత సంఘాల నిరసన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సంఘం ప్రతినిధులు

తాళ్లరేవు: మహారాష్ట్రలోని భీం మాలేగావ్‌లో దళితులపై జరిగిన దాడికి నిరసనగా మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలేగావ్‌లో దళిత యువకుడి హత్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ కృష్ణకుమారికి సంఘం అధ్యక్షుడు దడాల జగదీశ్వరరావు, కాశి లక్ష్మణస్వామి, జక్కల ప్రసాదబాబు, సాధనాల వెంకట్రావు తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రెడ్డి బాబు, గోడి భాస్కరరావు, కమిడి ఈశ్వరీభాయి, కన్నీడి మంగామణి, జక్కల మోహన్ కుమార్, ఉండ్రు సత్యనారాయణ, వూడా రామకృష్ణ, మందనక్క తనుకురాజు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు గురువారం స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్.జ్యోతి ర్యాలీని ప్రారంభించి స్వచ్ఛభారత్ ఆవశ్యకత, బహిరంగ మల విసర్జన వల్ల వచ్చే అంటురోగాలపై విద్యార్థులకు ఆమె వివరించారు. ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్డు నిర్మించుకోవాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలంటూ విద్యార్థులు నినదించారు. తాళ్లరేవు ప్రభుత్వ కళాశాల నుంచి సంతపేట మీదుగా చెరువుగట్టు, మండల పరిషత్తు కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. కళాశాల అధ్యాపకులు గోవిందు, ప్రకాష్, సర్వేశ్వరరావు, విజయలక్ష్మి, రామలక్ష్మి, కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలమ్మచెరువు ఆధునికీకరణకు పరిశీలన

ముమ్మిడివరం: ముమ్మిడివరంలోని పోలమ్మచెరువు ప్రాజెక్టుకు సంబంధించి దిగబడిపోయిన గట్టు, కుంగిపోయిన వాకింగ్ ట్రాక్‌లను ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజినీర్ టి.ప్రభాకరరావు గురువారం పరిశీలించారు. పోలమ్మచెరువుగట్టు చుట్టూ వాకింగ్ ట్రాక్ కుంగిపోయి పాడైపోవడంతో ఆధునికీకరణకు ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ సీఈని తీసుకొచ్చి అక్కడి పరిస్థితిని ఎమ్మెల్యే వివరించారు. చెరువుచుట్టూ ఉన్న వాకింగ్ ట్రాక్‌ను పునర్నిర్మాణం చేసి పార్కు ఏర్పాటుతో సహా సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బుచ్చిబాబు సీఈని కోరారు. పోలమ్మచెరువు ఆధునికీకరణకు సాంకేతిక కమిటీ ద్వారా పరిశీలన చేయించి అనుమతులు ఇస్తామని సీఈ చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ యువతకు ఉద్యోగ మేళా 6న

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమిషన్, వికాస ఆధ్వర్యంలో ఈనెల 6న ముమ్మిడివరం మండలం అనాతవరంలోని ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ తెలిపారు. ముమ్మిడివరంలో గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ఈ మేళాను ఏర్పాటు చేశామని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 36 కార్పొరేట్ సంస్థలు పాల్గొంటాయన్నారు. ఎస్సీ, ఎస్టీల్లోని 10వ తరగతి నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు చదువుకున్న యువతీ యువకులు పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల శాఖ, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా కల్పిస్తున్న రుణాల మంజూరు విధానంపై కూడా అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దాసరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ మేళా వివరాలను వెల్లడిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ

జాతీయస్థాయి కర్రసాము పోటీలకు విద్యార్థులు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: స్కూలు గేమ్స్ ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో కర్రసాము క్రీడాకారులు దిల్లీలో జరిగే 63వ జాతీయ స్థాయి కర్రసాము(సిలంబస్) పోటీలకు వెళ్లినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీరామచంద్రమూర్తి గురువారం తెలిపారు. జిల్లా నుంచి అండర్-14, 19 విభాగాలకు చెందిన విద్యార్థులు పోటీల్లో తలపడనున్నట్లు చెప్పారు. అండర్-19 బాలికల విభాగంలో తాళ్లరేవు జడ్పీ హైస్కూలుకు చెందిన పాకలపాటి రిషితాశ్రీ, రత్నా సౌజన్య, అండర్-19 బాలుర విభాగంలో బి.రాజా అంబేడ్కర్, సీహెచ్.శివకృష్ణప్రసాద్, అండర్-17 బాలుర విభాగంలో సీహెచ్.రోహిత్ దుర్గాజీ, టి.తరుణ్ తేజ, శుభనికేతన్, అండర్-14 బాలికల విభాగంలో ఎం.సుదీప్తిలు ఈనెల 9 వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కాట్రేనికోన: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త పితాని బాలకృష్ణ అన్నారు. గురువారం రాత్రి కాట్రేనికోన పంచాయతీ పరిధి చెంచులగరువులో వైకాపా రచ్చబండ కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ నల్లా నర్సింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామంలో రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నామన్నారు. తమ గ్రామానికి వచ్చిన ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో వేరేచోట రోడ్లు వేశారన్నారు. దీనిపై పితాని మాట్లాడుతూ చెంచులగరువు గ్రామాన్ని ఎందుకిలా వదిలేశారో ప్రజాప్రతినిధులు, అధికారులు సమాధానం చెప్పాలన్నారు. గ్రామస్థులు చెప్పిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎంపీపీ ఆకాశం సత్యనారాయణమూర్తి, కాశి హనుమంతరావు, పాలెపు ధర్మారావు, కె.వామనమూర్తి, ఎం.అప్పాజీ, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

చలన చిత్రాలు పెద్దాపురం: **లలిత:** జుమాంజి 3డి, **శ్రీలలిత:** ఎంసీఏ, **వీరభద్ర:** ఒక్క క్షణం, **అరుణశ్రీపిక్చర్స్ (శోభ):** హలో, సామర్లకోట: **జయలక్ష్మి కాంప్లెక్స్:** డీవోజీఐఎస్, ఒక్క క్షణం, **సత్యకృష్ణ:** మళ్లీరావా, **విఘ్నేశ్వర :** ఎంసీఏ.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పట్టణం గౌరీకోనేరు కాలనీకి శివారున గురువారం సాయంత్రం ఒక వివాహిత ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..కుటుంబ కలహాల వల్లనే మృతి చెంది ఉంటుందని అనుమానిస్తున్నారు. దీనిపై పెద్దాపురం పోలీసులను వివరణ అడగ్గా దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని వారు పేర్కొన్నారు.

మీరూ పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తు ంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబర్లు:

పెద్దాపురం : 79950 67050
సామర్లకోట : 80085 74200
సామర్లకోట రూరల్ : 76759 19067



విద్యార్థులతో మాట్లాడుతున్న శిక్షణ ఐఏఎస్ ఆనంద్

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ ఐఏఎస్ ఆనంద్ కోరారు. గురువారం సామర్లకోట వచ్చిన ఆయన టీటీడీసీలో జరుగుతున్న ఈడబ్ల్యూఆర్‌సీ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీసీలో ఏఏ శిక్షణలు జరుగుతున్నాయి, విద్యార్థులకు శిక్షణ ఏ విధంగా ఇస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ ఇన్‌ఛార్జి ప్రసాద్‌ను, శిక్షణ పొందిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఇస్తున్నారా, లేదా అని ప్రశ్నించారు. విద్యార్థుల హాజరు శాతం పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

శివరాత్రి ఉత్సవాలకు పక్కాగా ఏర్పాట్లు

సామర్లకోట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు భీమేశ్వరాలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ జగదీష్‌మోహన్ పేర్కొన్నారు. గురువారం ఆలయంలో శివరాత్రి ఉత్సవాలపై ఈవో నారాయణ మూర్తి ఆధ్వర్యంలో భక్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టుబోర్డు ఛైర్మన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 11 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు కుమారారామ భీమేశ్వరాలయంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాల్లో లైటింగ్, రథసంబరం, పచ్చిపూల అలంకరణ, గ్రామోత్సవాలు తదితర ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా మానవహక్కుల పరిరక్షణ సంఘం నాయకులు అప్పలకొండ మాట్లాడుతూ భీమేశ్వరాలయం వద్ద ఏకశిలా స్తంభంపై ఉన్న నంది విగ్రహం దుండగులు అపహరించుకుపోయారని, అప్పటి నుంచి విగ్రహం ఏర్పాటు చేయలేదన్నారు. ఇప్పటి వరకు దొంగలను పట్టుకోలేదన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సీసీ పుటేజీల ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. వరుస దొంగతనాలు జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదని దీపారాధన సంఘం నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు మహంకాళి వెంకట గణేష్, పడాల వీరబాబు, గొల్లపల్లి కామరాజు, బి. త్రిమూర్తులు, వెంకటేశ్వరరావు, బలుసు వాసు, అన్నదాన సమాజం నాయకులు చంద్రు గోపాలకృష్ణ, బిక్కిన సత్యనారాయణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి, చంద్రు బలరాం, యార్లగడ్డ అక్కిరాజు పాల్గొన్నారు.

సరైన సమాచారం ఇవ్వండి.. పథకాలు పొందండి

పెద్దాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో కొంత మంది అర్హులైన వృద్ధులు పింఛన్లను పొందలేకపోవడానికి ప్రధానంగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణకు వచ్చే సిబ్బందికి సరైన సమాచారం ఇవ్వకపోవడంతో ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు,



మాట్లాడుతున్న మున్సిపల్‌ఛైర్మన్ రాజాసూరిబాబురాజు

ఇతర పథకాలను పొందలేకపోతున్నారని మున్సిపల్‌ఛైర్మన్ రాజాసూరిబాబురాజు పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం గురువారం పట్టణంలోని 13,14,15,16 వార్డులకు సంబంధించి మహాత్మాగాంధీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాస్తవంగా వయసు ఎక్కువగా ఉన్నా ఆధార్ కార్డుల్లో తక్కువ వయసు చెప్పుకోవడం ఫలితంగా వాటిని కొందరు పొందలేకపోతున్నారన్నారు. ఎవరైతే అర్హులైనవారుంటారో వారు వైద్యుల వద్దకు వెళ్లి వాస్తవ వయసు ధ్రువీకరణ పత్రంతో తహసీల్దార్ వద్దకు వెళ్లి రాయించుకుని ఆధార్ కేంద్రంలో సవరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సురేష్‌కుమార్, వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, వార్డు కౌన్సిలర్లు కందుల ఝాన్సీలక్ష్మి, నాగమణి, రాయవరపు వరలక్ష్మి, సయ్యద్ అమినాబీబీ, మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, డీఈఈ రమేష్, మేనేజర్ ప్రసాద్, ఏఈ సుధాకర్, లోవరాజు, టీపీవో భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు. ఆరు వార్డుల్లో 102 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో వ్యక్తిగత మరుగుదొడ్డికి 1, రేషన్‌కార్డుకోసం 34, పింఛన్ల కోసం 35, అందరికి ఇళ్లకోసం 26, చంద్రన్న బీమా పథకం కోసం 1, దీపం 1, ఇతరవి 2, అంత్యోదయ కోసం 3 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ శేషాద్రి వివరించారు.

సమస్యలపై విన్నవించండి: జేసీ

కట్టమూరు,(పెద్దాపురం రూరల్): గ్రామంలోని సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేయాలనుకునేవారికి 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం వేదికగా ఉందని, ప్రతి ఒక్కరూ జన్మభూమి సభలను సద్వినియోగం చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ మల్లికార్జున కోరారు. మండలంలోని కట్టమూరులో గురువారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి జేసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఆర్డీవో విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలోని రేషన్ దుకాణాల్లో బియ్యం సక్రమంగా ఇస్తున్నారా? లేదా? పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేదానిపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో పి.వసంత మాధవి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు.

అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొని గర్భిణులకు చీర,సారెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ముత్యాల వీరభద్రరావు , జడ్పీటీసీ సభ్యుడు శివనాగరాజు, సర్పంచి దిమ్మల పుష్పరత్నం, ఎంపీటీసీ సభ్యులు గుత్తుల సూర్యావతి, అడపా గంగాధరం పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై జేసీకి ఫిర్యాదు

కట్టమూరు గ్రామంలో ఇటీవల నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై వైకాపా నాయకులు, పలువురు గ్రామస్థులు సంయుక్త కలెక్టర్ మల్లికార్జునకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో 400కి పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించారని, ప్రతి లబ్ధిదారుడి నుంచి రూ.2వేలు వసూలు చేసినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో నిర్మాణాలను చేపట్టలేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. 'ఈనాడు'లో 'ఆరంభిస్తారు-ఆపేస్తారు'అనే శీర్షికన ప్రచురితమైన కథనాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో విచారణ చేపడతామన్నారు. దీంతో అధికారులకు, గ్రామస్థులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. లబ్ధిదారుల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేయకుండా మరుగుదొడ్లు నిర్మిస్తామన్నవారికి ఎన్జీవో విధానాన్ని అమలు చేయకుండా, ఇష్టానుసారంగా అధికారులు వ్యవహరించారని వైకాపా నాయకుడు రంగనాధం శ్రీను మండిపడ్డారు.



వాగ్వాదానికి దిగిన అధికారులు, గ్రామస్థులు

కాండ్రకోటలో..

గుడా డైరెక్టర్ ఎలిశెట్టి నాని ఆధ్వర్యంలో కాండ్రకోట గ్రామంలో జన్మభూమి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా గ్రామస్థులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. గ్రామస్థుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడాల రమేష్, సర్పంచి కుంచే గాంధీ, ఉప సర్పంచి ఎలిశెట్టి చక్రప్రకాష్, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గవరసాన రాజశేఖర్ పాల్గొన్నారు.

సామర్లకోట: సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి అన్నారు. గురువారం సామర్లకోట పట్టణంలో అయిదవ విడత జన్మభూమి-మాఊరు సభలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం సంతవద్ద 3,9 వార్డుల్లో కౌన్సిలర్లు పోలుపల్లి హైమావతి, కంచర్ల సుష్మా మోహిని ఆధ్వర్యంలో, స్థానిక బచ్చుఫౌడేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 25, 26, 27 వార్డుల్లో కౌన్సిలర్లు మన్యం చంద్రరావు, మట్టపల్లి లక్ష్మి భ్రమరాంబ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల కార్యక్రమం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి, భీమేశ్వరాలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కంటే జగదీష్ మోహన్, నీటి సంఘం అధ్యక్షుడు బావిశెట్టి చక్రం పాల్గొన్నారు. ఎస్పీహెచ్‌వో చంద్రరావు, వైద్యులు సిద్ధార్థ, శైలజ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ మల్లికార్జున

గ్రామగ్రామాన....

ప్రజా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గొడత మార్త అన్నారు. గురువారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జి.మేడపాడు, జి.కొత్తూరు గ్రామాల్లో ప్రత్యేక అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ ఛైర్మన్ పాలకుర్తి శ్రీనివాసాచారిచౌదరి, సర్పంచులు బేదంపూడి సూర్యకుమారి, గోలి బృందావనం మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు, ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ జగ్గారావు, ఉప ఎంపీపీ ఆకునూరి సత్తిబాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



కొత్త రేషన్ కార్డులు అందిస్తున్న నాయకులు



భూ సర్వే శిక్షణలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భూ సర్వేపై అవగాహన పెంచుకోవాలి

పెద్దాపురం రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని రెవెన్యూ ఉద్యోగులందరూ భూ సర్వేపై అవగాహన కలిగి ఉండాలని సర్వే ఇన్‌స్పెక్టర్ రంగప్రసాద్ పేర్కొన్నారు. పెద్దాపురం సమీపంలోని జి.రాగంపేట పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్లో రెవెన్యూ ఉద్యోగులకు భూముల సర్వేపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులకు ఏదైనా సర్వే నంబరుకు చెందిన భూములను ఏ విధంగా గుర్తించాలి. సర్వే చేసే సమయంలో ఏ విధంగా కొలతలు వేయాలి. గ్రామాలు, ప్రాంతాలకు సంబంధించిన పటాలపై ఎలా అవగాహన పెంచుకోవాలనే దానిపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్లకోటలోని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వే అకాడమీలో 42 రోజుల పాటు వీఆర్వోలు, రెవెన్యూ సబ్‌ఆర్డినేటర్స్‌కు భూసర్వేపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్వే సిబ్బంది రామారావు, ఓంనమశ్శివాయ, బ్రహ్మారావు పాల్గొన్నారు.

పెద్దాపురం

పట్టపగలే చోరీ

ఆర్.బి.పట్నం,(పెద్దాపురం రూరల్),న్యూస్‌టుడే: మండలంలోని ఆర్.బి.పట్నం గ్రామంలో గురువారం తాళమేసి ఉన్న ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది. వివరాల్లోకి వెళ్తే... గ్రామానికి చెందిన మన్యం వీర్రాజు గురువారం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో బయటికి వెళ్లారు. సాయంత్రం తిరిగి ఇంటికొచ్చి చూసేసరికి బీరువా తలుపులు తెరిచి ఉండటం, అందులోని వస్తువులు మొత్తం చిందరవందరగా పడి ఉండటంతో పెద్దాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. 40 గ్రాముల బంగారం, 10 గ్రాముల వెండి చోరీకి గురైందని, వీటి విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని బాధితులు తెలిపారు. ఇంట్లోకి తాళం తీయకుండా దొంగ ఎలా ప్రవేశించాడు, ఏమేమి దొంగిలించాడు అనే దానిపై పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై కృష్ణభగవాన్ పేర్కొన్నారు.



పెద్దాపురంలో చెంబుకు శవయాత్ర ప్రదర్శన

ఆరుబయట మలవిసర్జనకు దూరంగా ఉందాం

పెద్దాపురం, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన రహిత సమాజాన్ని సాధించాలంటూ పెద్దాపురం పట్టణంలో మున్సిపాల్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మహాత్మాగాంధీ ప్రాథమిక పాఠశాల నుంచి చెంబుకు శవయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శేషాద్రి మాట్లాడుతూ ఆరుబయట మలవిసర్జన వల్ల అనారోగ్యపాలవుతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నాగమణి, ఝాన్సీలక్ష్మి, కుండల హరిబాబు, వరలక్ష్మి, మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీద్ రాజు, ప్రసాద్, సీవో శైలజ, గాలి లక్ష్మి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థుల ర్యాలీ

సామర్లకోట: పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని పట్టణంలో పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చుఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి ర్యాలీని ప్రారంభించారు. గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బచ్చుఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో తిరుగుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ మలవిసర్జన నిర్మూలించాలని, ప్రతి ఇంటి వద్ద వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలంటూ ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేశారు. ప్రిన్సిపల్ శారద, ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, తోటకూర సాయి రామకృష్ణ, కళాశాల లైబ్రేరియన్ శాంతిశ్రీ, పిడి రత్నశామ్యేల్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

గాంధీనగర్: నగరంలోని సరస్వతి గానసభ ఆధ్వర్యంలో మూడురోజులపాటు సూర్యకళామందిరంలో జరిగే త్యాగరాజ ఆరాధనోత్సవాలను గురువారం సాయంత్రం సంగీత విద్వాంసురాలు పెద్దాడ సూర్యకుమారి ప్రారంభించారు. శ్రీసద్గురు సంగీత విద్యాలయంకు చెందిన సంగీత విద్యార్థులు త్యాగరాజస్వామి కీర్తనలను ఆలంపించారు. అనంతరం సంగీత వాయిద్య సమ్మేళన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. సరస్వతిగానసభ అధ్యక్షుడు కొమ్మిరెడ్డి శ్రీరామనరసింగరావు, ఉపాధ్యక్షురాలు ఎల్.శేషుకుమారి, కార్యదర్శి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు పాత్రలు అందజేత

తిరుపతి (పెద్దాపురం రూరల్): అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచి మొయిళ్ల కృష్ణమూర్తి పేర్కొన్నారు. తిరుపతిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు ఆయన వంట పాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించేందుకే వంట పాత్రలను అందజేస్తున్నట్లు చెప్పారు.

సాధికార మిత్ర.. మీదే కీలక పాత్ర

పెద్దాపురం రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, పథకాలపై ప్రజలందరికీ అవగాహన పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా పొదుపు సంఘాల నుంచి సాధికార మిత్రలను ఎంపిక చేసింది. ఈ సాధికార మిత్రలకు వెలుగు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగేలా ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన ప్రజలందరూ పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నారా? లేక పథకాల గురించి అవగాహన లేకపోవడం కారణంగా ప్రయోజనాల్ని పొందలేకపోతున్నారా అనే దానిపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఒక్కో సాధికార మిత్రకు గ్రామంలో 35 కుటుంబాలకు సంబంధించిన బాధ్యతలను అప్పగిస్తున్నారు. పథకాలను ఆ కుటుంబాలకు తెలియజేయడం ద్వారా ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం వ్యూహాత్మకంగా ప్రణాళిక రూపొందించింది. పథకాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించి, ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు వాటిని ఎదుర్కొని ఆ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన బాధ్యత సాధికార మిత్రలపై ఉంది. దీనికి సంబంధించి చురుగ్గా ఉండి, స్మార్ట్‌ఫోన్ కలిగిన మహిళలను గుర్తించి ఎంపిక చేశారు. పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట, పెద్దాపురం మండలాల్లో ఇప్పటికే సాధికార మిత్రలకు పూర్తిస్థాయిలో పథకాలపై అవగాహన కల్పించి శిక్షణ పూర్తిశారు.

మండలం	మొత్తం డ్వాక్రా సంఘాలు	శిక్షణ పొందిన సాధికార మిత్రలు	మొత్తం కుటుంబాలు
సామర్లకోట	1873	850	75000
పెద్దాపురం	1818	785	81000



పెద్దాపురం వెలుగు కార్యాలయంలో శిక్షణ పొందుతున్న సాధికార మిత్రలు

సాధికార మిత్రలు చేపట్టాల్సిన బాధ్యతలు

- ✦ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరిస్తున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు తమకు కేటాయించిన 35 కుటుంబాలకు వివరించాలి.
- ✦ పథకాల అమలులో తలెత్తుతున్న లోపాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. కాల్‌సెంటర్ ఫోన్ నంబరు 1100కు ఫోన్‌చేసి సమాచారాన్ని చేరవేయాలి.

సామాజిక బాధ్యతగా తీసుకోవాలి



సాధికార మిత్రలు దీన్ని ఒక సామాజిక బాధ్యతగా తీసుకుని సేవలందించాలి. దీనికి సంబంధించి ప్రభుత్వం అన్ని పథకాలు, అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. ఒక్కొక్కరికీ 35 కుటుంబాలను కేటాయించారు. పథకాలపై ప్రజలకు ఎలా అవగాహన పెంచాలి, సమస్యలు ఎదురైనపుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై మాకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

-నందిపాటి జ్యోతి,తాటిపర్తి

స్మార్ట్‌ఫోన్ వాడటం రావాలి



కనీసం తెలుగు రాయగలిగి, స్మార్ట్ ఫోన్ వినియోగంపై కనీస అవగాహన ఉన్న మహిళలను ఎంపిక చేశారు. వీరికి సామాజిక బాధ్యత తప్పనిసరి. మొత్తం ప్రభుత్వం 35కిపైగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. దీనిపై మాకు కేటాయించిన కుటుంబాలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మాపైనే ఉంది.

-దువ్వాడ దుర్గ, తాటిపర్తి

స్వచ్ఛభారత్ ధ్యేయంగా



గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సాధికార మిత్రలుగా మేమూ భాగస్వామ్యులమవుతున్నాం. గ్రామాల్లో ఎంతమందికి మరుగుదొడ్లు లేవో, ఎంత మంది నిర్మించుకున్నారో అనే వివరాలను సేకరించాలి. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తా. గ్రామాలను స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా.

-మల్లిరెడ్డి నాగవిజయ, చదలాడ.

నావంతు కృషి చేస్తా



అధికారులు సాధికార మిత్రలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. దీని ద్వారా మాకు కూడా పథకాలపై అవగాహన పెరిగింది. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు నావంతు కృషి చేస్తా. సాధికార మిత్రలు సామాజిక బాధ్యత కలిగి పట్టుదల, సమష్టి కృషితో పనిచేస్తే ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది.

-అడపా వెంకటలక్ష్మి, చదలాడ

ఇంకా ఎన్నాళ్లో..!

పెద్దాపురం, న్యూస్‌టుడే: రోజురోజుకు విద్యుత్తు వినియోగం విపరీతంగా పెరుగుతుండటంతో ప్రస్తుతం ఉన్న విద్యుత్తు ఉపకేంద్రాలపై భారం పడుతోంది. దీంతో కొన్ని సందర్భాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. వీటికి పరిష్కార మార్గం చూపాలని పట్టణ ప్రాంతాలకు ఐపీడీఎస్ పథకాన్ని, గ్రామీణ ప్రాంతాలకు డీడీజీయూవై పథకాల కింద విద్యుత్తు ఉపకేంద్రాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. వేగంగా పనులు చేసి వినియోగంలోకి తీసుకొని రావలసిన బాధ్యత గుత్తేదారులపై ఉంది. వారు ఇంకా పూర్తి చేయలేదు. పెద్దాపురం నియోజకవర్గంలో పెద్దాపురం మండలం ఆనూరు, పెద్దాపురంలో విద్యుత్తు ఉపకేంద్రాలు ఇంకా నిర్మాణాల్లోనే ఉన్నాయి.

✦ పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో డీడీజీయూవై పథకం కింద పంచాయతీ కార్యాలయం సమీపంలో 33/11కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టారు. పెద్దాపురం విద్యుత్తు సబ్‌స్టేషన్ నుంచి మెట్టలోని ఆనూరు, వాలుతిమ్మాపురం, సీబీ దేవం, ఆనూరు కొండపల్లి, రంగంపేట మండలంలోని కోటపాటు గ్రామాలకు విద్యుత్తు సరఫరా జరిగేది. పెద్దాపురం సబ్‌స్టేషన్‌పై తీవ్రమైన ఒత్తిడి పెరగడంతో ఈ గ్రామంలో ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ నిర్మాణం చేపట్టి సుమారు ఏడాది అవుతోంది. ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. డిసెంబర్ నాటికి దీనిని పూర్తిచేసి ఇవ్వాల్సి ఉంది. దీనికి సంబంధించి కాలపరిమితి కూడా దాటిపోయింది. ఇంకా పూర్తిచేయకుండా కాలయాపన చేస్తున్నా సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెద్దాపురం పట్టణంలోని సబ్‌స్టేషన్‌పై ఒత్తిడిని తగ్గించేందుకు సుధా కాలనీ సమీపంలో ప్రభుత్వ బాలుర వసతి గృహాల సమీపంలో 33/11కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టారు. ఇదికూడా ఇంకా నిర్మాణదశలోనే ఉంది. రెండుచోట్ల సమయం ప్రకారం గత ఏడాది అప్పగించాల్సి ఉంది. ఎవరూ పెద్దగా శ్రద్ధ చూపకపోవడంతో ఇంకా పూర్తికాకుండా ఉన్నాయి. పెద్దాపురం విద్యుత్తు సబ్‌స్టేషన్‌పై సుమారు 5 గ్రామాలు, పట్టణంలోని సుమారు 10 కాలనీల భారం పడుతుంది.



పెద్దాపురంలో ఇంకా నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్

సాంకేతిక ఇబ్బందులతో ఆగిపోయాయి

బిక్కవోలు మండలం బలభద్రపురం వద్ద ర.భ.శాఖ రహదారి విస్తరణ పనుల వల్ల పెద్దాపురం మండలం ఆనూరు విద్యుత్తు సబ్‌స్టేషన్ పనులు ఆగిపోయాయి. లైన్లు వేయడానికి రైతుల పంట పొలాల్లో తాడిచెట్లను నరకకుండా అడ్డగించడం వల్ల ఈ పరిస్థితి ఉంది. ఇకపోతే పెద్దాపురంలో సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయింది. మరో గుత్తేదారుడు లైన్ వర్క్‌చేయాల్సి ఉంది. దీని వల్ల జాప్యం జరిగింది. త్వరలో ఈ రెండు పనులు పూర్తవుతాయి.

-రఘురాజ్, ఏడీఏ, విద్యుత్తుశాఖ, సామర్లకోట

నియామకం

కాకినాడ నగరం: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ(ఏ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటుగా జిల్లాకు చెందిన అయినాపురపు సూర్యనారాయణను నియమించారు. కేంద్ర మంత్రి, జాతీయ ఆర్పీఐ అధ్యక్షుడు రాందాస్ అథవాలే అధ్యక్షతన ఇటీవల దిల్లీలో జరిగిన జాతీయ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సూర్యనారాయణ నియామకాన్ని ఖరారు చూస్తూ ఆర్పీఐ తెలుగు రాష్ట్ర కన్వీనర్ పేరం శివనాగేశ్వరరావు గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను గురువారం ఆర్పీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా వరప్రసాద్ తనకు అందచేశారని సూర్యనారాయణ తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదాం

జి.రాగంపేట,(పెద్దాపురం రూరల్),న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని నెలకొల్పుకోగలమని మండల కోఆప్షన్ సభ్యుడు బొడ్డు వెంకన్న పేర్కొన్నారు. మండలంలోని జి.రాగంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సెలెట్ రాజ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టు పక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉండాలని, చిన్నారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గ్రామస్థులతో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వీర్రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




జి.రాగంపేటలో గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న నాయకులు,అధికారులు

పి.గన్నవరం

చలన చిత్రాలు
పి.గన్నవరం: **శ్రీబాలబాలాజి** - ఉన్నది ఒకటే జిందగీ
పుల్లేటికుర్రు: **కనకదుర్గ** - అదిరింది

అంబాజీపేట అరటి మార్కెట్

రకం	గరిష్ఠం	కనిష్ఠం
కర్పూర	190	50
చక్రకేళి	190	70
అమృతపాణి	130	40
పచ్చఅరటి	130	40
కూరఅరటి	130	50



'తెదేపా ప్రభుత్వంలో ప్రచారానికే ప్రాధాన్యం'

ఊడిమూడి(పి.గన్నవరం), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వంలో చేసే పనుల కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని వైకాపా నియోజకవర్గ కోఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబు విమర్శించారు. ఏడాదికోసారి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సి పోయి ప్రతి పనికి జన్మభూమితో లింకు పెట్టి కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఊడిమూడిలో గురువారం నిర్వహించిన రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వంపై విమర్శలు చేశారు. జగన్ అధికారంలోకి వస్తే ఎటువంటి ప్రయోజనం చేకూరుతుందో ఆయన ప్రజలకు వివరించారు. వైకాపా నాయకులు విప్పర్తి వేణుగోపాలరావు, దొమ్మేటి వెంకటశివరామన్, పితాని నరసింహారావు, మెల్లం మహాలక్ష్మీప్రసాద్, పందిరి పూర్ణచంద్రరావు, సాధనాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లి ఆలయదర్శిని..



- సిద్ధివినాయకస్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజామున మేలుకొలుపు, సుప్రభాత సేవలుంటాయి. ఉదయం ఆరు గంటల నుంచి లఘున్యాసాభిషేకాలు నిర్వహిస్తారు.
- నిత్యలక్ష్మీగణపతి హోమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. దీనిలో భాగంగా ఆలయ అర్చకుడు అయినవిల్లి సురేష్ మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు.
- స్వామి వారికి గురువారం 36 ప్రత్యేకాభిషేకాలు జరిగాయి. భక్తులు 900 కొబ్బరి కాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.
- సిద్ధివినాయకుడి ఆలయానికి రూ.60,507 ఆదాయం సమకూరింది. నిత్యలక్ష్మీగణపతి హోమంలో 25 మంది భక్తులు పాల్గొని పూజలు చేశారు. 363 మంది కొత్త వాహనాలకు పూజలు చేయించుకున్నారు.
- నిత్యాన్నదాన పథకం ద్వారా దూర ప్రాంతాలకు చెందిన 466 మంది భక్తులకు ఉచిత భోజన వసతి కల్పించారు.

- న్యూస్‌టుడే, అయినవిల్లి(అంబాజీపేట)

శిలాఫలకంతో సరి..!



కొత్తగృహాల నిర్మాణానికి వేసిన శిలాఫలకం

గంగలకుర్రు అగ్రహారం (అంబాజీపేట), న్యూస్‌టుడే: పేదలకు పక్కా గృహాల నిర్మాణం శిలాఫలకానికే పరిమితమైంది. మండలంలోని గంగలకుర్రు అగ్రహారం పంచాయతీ పరిధిలోని దేవస్థానం భూములో మాజీ సర్పంచి అల్లాడ స్వామినాయుడు పేరిట 1997లో కాలనీని ఏర్పాటు చేశారు. 2016 ఏప్రిల్ 14న బి.ఆర్.అంబేడ్కర్ 125వ జయంతి సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో ఇక్కడ రూ. 85.50 లక్షలతో 48 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించి, ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అయితే ఇప్పటి వరకు ఇక్కడ ఒక్క ఇంటి నిర్మాణమైనా చేపట్టలేదు. దీనిపై మండల గృహనిర్మాణశాఖాధికారి డి.శ్రీనివాస్‌ను వివరణ కోరగా ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 2.75 లక్షలు చెల్లిస్తామని ఉత్తర్వులు ఇచ్చిందని, తర్వాత వాటిని రద్దు చేయటంతో ఇక్కడ ఇళ్ల నిర్మాణం చేపట్టలేకపోయామని చెప్పారు.

సరకుల పంపిణీకి సాంకేతిక గండం

చౌక ధరల దుకాణాల్లో లబ్ధిదారుల ఇక్కట్లు

న్యూస్‌టుడే, అంబాజీపేట

సరకుల కోసం చౌక ధరల దుకాణాల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరీక్షణకు ఫలితం దక్కుతుందా? చెప్పడం కష్టమే. అదేమంటే నెట్‌వర్కు పని చేయడం లేదు.. ఐరిస్ నమోదు కావడం లేదు.. వేలి ముద్రలు పడడం లేదని సమాధానం. దీనివల్ల లబ్ధిదారులతోపాటు రేషన్ డీలర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. సంక్రాంతి నేపథ్యంలో అందజేస్తున్న చంద్రన్న కానుకలతోపాటు రేషన్ సరకుల కోసం లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. సాంకేతిక ఇబ్బందుల కారణంగా దుకాణాల వద్ద సరకుల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. పి.గన్నవరం నియోజకవర్గంలోని అంబాజీపేట, అయినవిల్లి, పి.గన్నవరం, మామిడికుదురు మండలాల్లోని చాలా దుకాణాల వద్ద ఇదే పరిస్థితి.

సర్వర్ సక్రమంగా పని చేయకే..

చంద్రన్న సంక్రాంతి కానుకలతోపాటు రేషన్ సరకులు తీసుకునేందుకు చౌక ధరల దుకాణాల వద్ద ఈ-పోస్ యంత్రాల్లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలి. ఈ క్రమంలో సర్వర్ సక్రమంగా పని చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సరకులు తీసుకునే లబ్ధిదారుడు రెండు సార్లు ఇ-పోస్‌పై వేలిముద్రలు వేసేలా సాఫ్ట్‌వేర్‌ను మార్చారు. దీంతో ఆ ప్రభావం సర్వర్‌పై పడుతోంది. ఈ కారణంగా ఒక్కో కార్డుదారుకు సరకులు అందజేసేందుకు ఎక్కువ సమయం పడుతోంది.



చౌక ధరల దుకాణం వద్ద సరకుల కోసం నిరీక్షిస్తున్న లబ్ధిదారులు

మూడు మండలాల్లో రేషన్ కార్డుల వివరాలు

మండలం పేరు	దుకాణాల సంఖ్య	కార్డుల సంఖ్య	కొత్తగా మంజూరైనవి
అంబాజీపేట	31	19,984	121
పి.గన్నవరం	41	23,923	170
అయినవిల్లి	41	20,934	368

రెండు రోజులుగా తిరుగుతున్నా..



రేషన్ సరుకుల కోసం రెండు రోజుల నుంచి దుకాణం చుట్టూ తిరుగుతున్నా. వేలి ముద్రలు పడడం లేదు. మళ్లీ రమ్మంటున్నారు. ఇలా సరకులు అందకపోవటంతో రేషన్‌దుకాణం వద్దే నిరీక్షిస్తున్నా.

- పొచిరాజు వెంకటసుందరరావు, మాచవరం

ఆటంకాలు వాస్తవమే

సర్వర్ సక్రమంగా పని చేయకపోవడంతో ఐరిస్ నమోదు కావడం లేదు. వేలిముద్రలు పడడం లేదు. దీనివల్ల రేషన్ సరకుల పంపిణీకి ఆటంకాలు ఎదురవుతున్నాయి.

- దొమ్మేటి ఏడుకొండలు, రేషన్‌డీలర్ల సంఘం ప్రతినిధి, అంబాజీపేట

అందరికీ సరకులు అందిస్తాం

సాంకేతిక సమస్యలు వాస్తవమే. వాటిని అధిగమించి చంద్రన్న కానుకలతో పాటు రేషన్ సరకులు కార్డుదారులు అందరికీ అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాస్, తహసీల్దారు, అంబాజీపేట

రాకపోకలకు తీరనున్న వెతలు

రూ.68 లక్షలతో సిమెంట్ రహదారి నిర్మాణం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం పంచాయతీ పరిధిలోని డి.ఎస్.పాలెం రహదారి అధ్వానంగా ఉండేది. దీనిని చేర్చి పంట కాలువ ప్రవహిస్తోంది. గత ఏడాది ఆ కాలువను సుమారు రూ. రెండు కోట్లతో సిమ్మెంట్ కాంక్రీటు గోడలతో అభివృద్ధి చేశారు. దీంతో రహదారి వెడల్పు పెరిగింది. అయితే అభివృద్ధికి నోచుకోకపోవడంతో అధ్వానంగా కనిపిస్తోంది. దీనిని అభివృద్ధి చేసి, భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి రూ.68 లక్షలు మంజూరు చేయించారు. దీంతో సుమారు 550 మీటర్ల పొడవునా సిమెంట్ రహదారి నిర్మిస్తున్నారు. అలాగే సుమారు 650 మీటర్ల మేర భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నారు. దీని వల్ల ఏళ్ల తరబడి రాకపోకలకు ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తీరనున్నాయి.



డి.ఎస్.పాలెం రహదారి నిర్మాణ పనులు

పని తీరు మారకుంటే చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్యాధికారి చెంచయ్య

నగరం (మామిడికుదురు), న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడు, సిబ్బంది పని తీరుపై జిల్లా వైద్య ఆరోగ్యాధికారి ఎం.చెంచయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మారకుంటే చర్యలకు ఉపక్రమిస్తానని ఆయన హెచ్చరించారు. స్థానిక పీహెచ్‌సీని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. విధులకు ఎవరూ సక్రమంగా హాజరు కావడం లేదని, ఆసుపత్రిలో ఎవరూ అందుబాటులో ఉండటం లేదన్న విషయాలపై అందర్నీ ఆరా తీశారు. పుస్తకాల్లో నమోదులు కూడా సక్రమంగా లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. గత నెల 31వ తేదీ రాత్రి మామిడికుదురుకు చెందిన ఓ గర్భిణి ఇక్కడికి వచ్చినప్పుడు నర్సు మినహా ఎవరూ అందుబాటులో లేరని, ప్రసవం అనంతరం సరైన వైద్యం అందకపోవడంతో శిశువు చనిపోయిందని పీహెచ్‌సీ అభివృద్ధి సంఘ సభ్యుడు కొల్లాబత్తుల వెంకటరమణ ఆరోపించారు. ఈ సంఘటనపై పరిశీలన చేయాలని కోరారు. దీనిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపిస్తానని చెంచయ్య తెలిపారు. జిల్లా ఉప వైద్యాధికారి సీహెచ్ పుష్కరరావు ఆయన వెంట ఉన్నారు.



నగరం పీహెచ్‌సీలో వైద్యాధికారితో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యాధికారి చెంచయ్య

15న పూర్వవిద్యార్థుల సమ్మేళనం

అంబాజీపేట, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1992-93 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం 15న నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించడంతో పాటు తమ చదువుకున్న వారిలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తామని కార్యక్రమ నిర్వాహకులు ఎం.డబ్ల్యు.అబ్బాస్, వీరా సతీష్, గాదిరాజు శ్రీనివాసవర్మ, మహ్మద్‌లాల్ అహ్మద్, మద్దుల సత్తిబాబు, గరిమెళ్ల పద్మజ, రేవు జ్యోతి తెలిపారు.

14న 1972-73 బ్యాచ్...

స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1972-73లో పదో తరగతి చదివిన విద్యార్థుల సమావేశం 14న నిర్వహిస్తున్నట్లు స్నేహితుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యండమూరి ఫణింద్రనాథ్, నాగాబత్తుల నరసింహామూర్తి తెలిపారు. తమతో పాటు చదువుకుని వివిధ హోదాలల్లో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన వారిని ఈ సందర్భంగా సన్మానిస్తామన్నారు.

పి.గన్నవరం

సాగునీటి సరఫరాకు ఆటంకాలు కల్పిస్తే చర్యలు

అయినవిల్లి(అంబాజీపేట): సాగునీటి సరఫరాకు ఆటంకాలు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అమలాపురం జలవనరులశాఖ డీఈఈ ఎ.రాంబాబు అన్నారు. అయినవిల్లి మండలం పోతుకుర్రు మర్రి వద్ద ఆనధికారికంగా ఒక సంస్థ ఏర్పాటు చేసిన తూరలు, కట్టడాలను గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో తొలగించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మాగాం-అయినాపురం పంట కాలువ వెంబడి ఆ సంస్థ తూరలు వేయటంతో సాగునీరు ప్రవాహానికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో పరిసర ప్రాంతాల రైతులు జలవనరులశాఖ అధికారులను ఆశ్రయించారు. దీంతో వారు పొక్లెయిన్‌తో వాటిని తొలగించారు. సాగునీటి ప్రవాహానికి అడ్డు కట్టలు వేస్తే సహించేది లేదని డీఈఈ రాంబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈఈ కె.సునీతదేవి, ఎంపీటీసీ సభ్యుడు వి.శివరామకృష్ణంరాజు, రైతులు పాల్గొన్నారు.

చిట్టిబాబు అభిమానుల హర్షం

మామిడికుదురు: వైకాపా పి.గన్నవరం నియోజకవర్గం సమన్వయకర్త కొండేటి చిట్టిబాబును పార్టీ అభ్యర్థిగా అధిష్ఠానం నిర్ణయించడంపట్ల ఆయన అభిమానులు, కార్యకర్తలు పెదపట్నం బాబానగర్‌లో బుధవారం రాత్రి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కేకును కోసి అందరికీ పంచారు. భూపతి వెంకటపతి, లిఖితపూడి ఈశ్వరప్రసాద్, బళ్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : పులపర్తి

పోతవరం(పి.గన్నవరం), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం ప్రజాభిప్రాయం మేరకు పాలన పారదర్శకంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఈ విషయంలో ఎప్పటికపుడు చరవాణి ద్వారా ప్రజల నుంచి వివరాలు తెలుసుకుంటున్నారన్నారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాలు చేరుతున్నాయన్నారు. పోతవరం, ముంగండ గ్రామాల్లో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలకు సర్పంచులు గుత్తుల దాసు, నేలపూడి చిట్టికుమారి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పోతవరంలో పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, సామాజిక పింఛను మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై పోతవరంలో 116, ముంగండ గ్రామంలో 111 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్.భీష్మానంద్, తహసీల్దార్ డి.సునీల్‌బాబు, ఏడీఏ బి.నాగకుమార్, సీడీపీవో డి.శ్రీలక్ష్మి, హౌసింగ్ డీఈఈ ఎం.జి.కె.నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు కుసుమ లక్ష్మి, పిండి వరదరాజు, పెచ్చెట్టి దుర్గమ్మ, మండల తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముచ్చర్ల సాయిసత్యనారాయణ, కట్టా అబ్బు, తెదేపా నాయకులు తోట రామకృష్ణ, పెచ్చెట్టి వెర్రియ్య తదితరులు పాల్గొన్నారు.

వక్కలంక(అంబాజీపేట): అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. మండలంలోని వక్కలంకలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభకు సర్పంచి యనమదల పద్మావతి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే పులపర్తి పాల్గొని రూ. 15 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ప్రధాన రహదారి అధ్వానంగా ఉందని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించగా, మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కముజువారిలంకలో సర్పంచి నాగాబత్తుల మహాలక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ దాసరి వీరవెంకటసత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు బొంతు పెదబాబు, సొసైటీ అధ్యక్షుడు గణపతి వీరరాఘవులు, ఆత్మ ఛైర్మన్ పబ్బినీడి రాంబాబు, ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాథ్, తహసీల్దార్ శ్రీనివాస్, తెలుగు మహిళ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుమ్మడి నాగమణి, మట్టపర్తి భారతి, ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి పాల్గొన్నారు.



పోతవరంలో పంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి

తెదేపా పాలనలోనే అభివృద్ధి పనులు

అయినవిల్లి(అంబాజీపేట): తెదేపా పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. రహదారులను అభివృద్ధి చేశామని ఆయన చెప్పారు. మండలంలోని మాగాం, కె.జగన్నధపురంలలో గురువారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలకు సర్పంచులు వేటుకూరి రమాదేవి, మోర్త వరలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సభల్లో ఎమ్మెల్యే పులపర్తి పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు గంగుమళ్ల కాశీఅన్నపూర్ణ, ప్రత్యేకాధికారి విజయభాస్కరరెడ్డి, ఎంపీడీవో బండారు సూరన్న, తహసీల్దారు వి.సుస్వాగతం, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నేడునూరి వీర్రాజు, ఎంపీటీసీ సభ్యుడు వేటుకూరి శివరామకృష్ణంరాజు తదితరులు గ్రామసభల్లో పాల్గొన్నారు.

సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి.

నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:

పి.గన్నవరం -	80085 74229
అంబాజీపేట -	80085 74178
మామిడికుదురు -	80085 74174

గుంతలమయంగా రోడ్డు



అంబాజీపేటలోని మహిళ ఆసుపత్రి నుంచి గున్నేపల్లికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు సక్రమంగా లేక వాహనాలు దెబ్బతింటున్నాయి. గుంతలు పూడ్చి రహదారికి మరమ్మతులు చేపట్టాలి.

– పంపిన వారు : డి.శ్యామ్‌కుమార్, అంబాజీపేట

వివరణ: గుంతలు పూడ్చడానికి చర్యలు తీసుకుంటాం.

– అంబేడ్కర్, ర.భ.శాఖ ఏఈ

మురుగు పారక ఇక్కట్లు



మాచవరంలోని రోజువారీ మార్కెట్ సమీపంలోని మెట్ల కాల నీలో మురుగు పారుదల వ్యవస్థ లేదు. దీంతో వాడుక నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. దీని వల్ల దోమల ఉద్ధృతి అధికమై ఇబ్బందులు పడుతున్నాం. డ్రైనేజీ నిర్మించి సమస్యను పరిష్కరించాలి.

– పంపిన వారు: పి.బాలయోగి, మాచవరం

వివరణ: మెట్లకాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రావాల్సి ఉంది.

– ఎస్.బి.ఎస్.శర్మ, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, అంబాజీపేట

నీటి ఎద్దడి ఎదురవకుండా కార్యాచరణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: దాళ్వా వరి పంటకు ఎక్కడా సాగునీటి ఎద్దడి ఎదురవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు జలవనరుల శాఖ ఎస్ఈ ఎన్.కృష్ణారావు తెలిపారు. మామిడికుదురు వచ్చిన ఆయన గురువారం స్థానిక రైతులతో మాట్లాడారు. అనంతరం అక్కడి పంట కాలువ దుస్థితిని పరిశీలించారు. మామిడికుదురు-మాకనపాలెం మధ్య ఉన్న కాలువను పూర్తి స్థాయిలో చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా స్థానిక అధికారులకు ఆయన సూచించారు. మధ్య డెల్టాకు 1900 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నామని, శివారు ప్రాంతంలో ఎక్కడా సాగు నీటి ఎద్దడి ఎదురవకుండా అవసరమైతే అదనంగా 100 క్యూసెక్కులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వరి నాట్లు విషయంలో జాప్యం జరగడం వల్ల నీటి ఎద్దడి ఎదురవకుండా డ్రైన్ల నుంచి ఇంజిన్ల ద్వారా కాలువలోకి నీటిని మళ్లించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అనధికారికంగా తోటలకు కాలువ నీటిని మళ్లించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. డీఈఈ శ్రీనివాస్, ఏఈఈ కిషోర్‌బాబు, రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



మామిడికుదురులో పంట కాలువ తీరుపై స్థానిక అధికారులతో మాట్లాడుతున్న ఎస్ఈ కృష్ణారావు

మహాపాదయాత్ర జయప్రదానికి పిలుపు

అంబాజీపేట, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో నిర్వహించే మహాపాదయాత్రను కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని నాయకులు కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం ప్రధాన కార్యదర్శి ఆదుర్తి నారాయణమూర్తి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా మహాపాదయాత్ర గోడ పత్రికలను నాయకులు ఆవిష్కరించారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 7న ధవలేశ్వరం నుంచి మహాపాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. బీసీ విభాగం రాష్ట్రపార్టీ కోకన్వీనర్ మాచవరపు శివన్నారాయణ, డీసీసీ కార్యదర్శి ములపర్తి మోహనరావు, నాయకులు మహ్మద్ ఇస్మాయిల్, ముత్తాబత్తుల శ్యామలరావు, పులిదిండి బాలయోగి సమావేశంలో పాల్గొన్నారు.



మహాపాదయాత్ర గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మామిడికుదురులో...

మామిడికుదురు: పోలవరం ప్రాజెక్టు సాధనకు ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు చేపట్టనున్న మహా పాదయాత్రకు రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎంపీ, పీసీసీ ఉపాధ్యక్షుడు ఎ.జె.వి.బుచ్చిమహేశ్వరరావు కోరారు. మామిడికుదురులో పార్టీ స్థానిక నాయకులతో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధవళేశ్వరం నుంచి మొదలై 54 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగుతుందన్నారు. 10న అక్కడ పెద్ద ఎత్తున నిరాహార దీక్ష ఏర్పాటుకానుందన్నారు. దీనికి సంబంధించి మండలాల వారీగా పర్యటించి కార్యకర్తలతో సమావేశమై కార్యక్రమానికి సమాయత్తమవుతున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు సాధనకు అంతా కలిసికట్టుగా కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బొర్సు నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీసీసీ అధికార ప్రతినిధి ఎం.రామకృష్ణారావు, స్థానికులు వేగి పండు, గెడ్డం వెంకటేశ్వరరావు, అప్పన శ్రీరామకృష్ణ, తులా ఆది తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛ భారత్ లక్ష్య సాధనకు శ్రమించాలి

పుల్లేటికుర్రు(అంబాజీపేట), న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్ లక్ష్య సాధనకు యువత కృషి చేయాలని పుల్లేటికుర్రు ఏవీఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.చంద్రరావు అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత పురవీధుల్లో అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛ భారత్ ప్రదర్శన నిర్వహించారు. ఫ్లకార్డులు చేతపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



పుల్లేటికుర్రులో స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహిస్తున్న ఏవీఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు

పిఠాపురం

చలనచిత్రాలు **పిఠాపురం: శ్రీసత్య (ఎ.సి.):** హలో, **శివదుర్గ:** 2కంట్రీస్, **వెంకటేశ్వర:** ఒక్క క్షణం, **అన్నపూర్ణ:** ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి). **కాకినాడ: తిరుమల -** జుమాంజీ, **వీర్‌కమల్-** జవాన్, **ఆనంద్-** 2 కంట్రీస్, **అంజని -** చిలుకూరి బాలాజీ, **సంగీత్-** ఒక్కక్షణం, **గీత్-** అమెజాన్ అడ్వెంచర్, **దేవీస్క్రీన్ 1-** ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 2-** ఇన్సీడియస్, **దేవీస్క్రీన్ 3-** 2 కంట్రీస్, **శ్రీప్రియ-** ఎంసీఏ, **పద్మప్రియ -** హలో, **సిఅండ్‌సి 1-** మరణశాసనం, **సిఅండ్‌సి 2-** ఖాకీ, **లక్ష్మి -** ఇన్సీడియస్, **సత్యగౌరి -** జవాన్

ముగ్గురు జూదర్ల అరెస్టు

గొల్లప్రోలు: గొల్లప్రోలు పట్టణంలోని శెట్టిబలిజపేట సమీపంలోని పేకాడుతున్న బృందంపై పోలీసులు గురువారం దాడిచేశారు. పేకాడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి వారినుంచి రూ. 2,250 నగదును స్వాధీనపరుచుకున్నట్లు ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు.

పూడ్చిన మృతదేహానికి 6న పోస్టుమార్టం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలంలోని ఎ.విజయనగరం గ్రామానికి చెందిన శివకోటి చందు మృతిపై వచ్చిన ఫిర్యాదుమేరకు అనుమానాస్పద మృతిగా నమోదుచేసినట్లు గొల్లప్రోలు ఎస్సై బి.శివకృష్ణ గురువారం తెలిపారు. ఎ.విజయనగరం గ్రామంలో పూడ్చిన చందు మృతదేహాన్ని శనివారం బయటికి తీసి శవపరీక్ష నిర్వహించేందుకు కాకినాడ ప్రభుత్వాసుపత్రి వైద్యుల బృందం రానున్నట్లు చెప్పారు. మృతుడి కుటుంబాన్ని జడ్పీటీసీ సభ్యుడు మడికి సన్యాసిరావు, తెదేపా మండల అధ్యక్షుడు రాంబాబు, ఇతర ప్రజాప్రతినిధులు పరామర్శించి చందు మృతిపై సమగ్ర విచారణ జరిపేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



గొల్లప్రోలులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మరుగుదొడ్లు వినియోగిద్దాం...

గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణంలో బహిరంగ మలవిసర్జన చేయవద్దని, సంపూర్ణ పారిశుద్ధ్యానికి ప్రజలు సహకరించాలని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం సాయంత్రం జాతీయ రహదారి, ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకుని, స్వచ్ఛపట్టణంగా ఎంపికయ్యేందుకు అందరూ కృషిచేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రాజా రామ్మోహనరాయ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు

గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణంలోని కొత్తపేటవీధి రామాలయం దగ్గర నెలకొన్న మురుగు సమస్య పరిష్కారానికి నగర పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. ఆప్రాంతంలోని మురుగునీరంతా రామాలయం చుట్టూ నిలిచిపోతుండడంతో భక్తులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దీర్ఘకాలంగా నెలకొన్న మురుగు సమస్య పరిష్కారానికి ప్రధాన కాలువ తవ్వి సిమెంటుపైపులతో కల్వర్టు నిర్మించే పనులను సిబ్బంది చేపట్టగా గురువారం ఛైర్మన్ శీరం మాణిక్యం పరిశీలించారు.

ముగిసిన సప్తాహ మహోత్సవం

వన్నెపూడి (గొల్లప్రోలు) : వన్నెపూడి గ్రామంలో గతనెల 29వ తేదీ ముక్కోటి ఏకాదశి నుంచి ప్రారంభమైన ప్రథమ సప్తాహ మహోత్సవం గురువారంతో ముగిసింది, 7 రోజుల పాటు కొనసాగిన నిరవధిక భజన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 56 భజన సమాజాల సభ్యులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని శ్రీరామ సేవా భజనకమిటీ సభ్యులు తెలిపారు.

సంపూర్ణ పారిశుద్ధ్యంతో గ్రామాల అభివృద్ధి

గొల్లప్రోలు: బహిరంగ మలవిసర్జన జరగకుండా సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించడంద్వారా ప్రజలు ఆరోగ్యవంతులై గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని గొల్లప్రోలు మండల ప్రత్యేకాధికారి, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా ఏడీ సత్యనారాయణ అన్నారు. గొల్లప్రోలు మండలంలోని ఎ.విజయనగరం గ్రామంలో స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా బహిరంగ మలవిసర్జన చేయరాదంటూ ఓడీఎఫ్ ర్యాలీ గురువారం నిర్వహించారు. ఇదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఓడీఎఫ్ ర్యాలీలు నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ర్యాలీలు కొనసాగించారు.

ఇరుకు గదులు.. మరుగు లేదు

అంగన్‌వాడీ కేంద్రాల్లో కష్టాలు

బక్కచిక్కిపోతున్న బాల్యాన్ని బలోపేతం చేసేందుకు.. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడం, బాలలకు పూర్వ ప్రాథమిక విద్యనేర్పి వారికి అయిదేళ్లు వచ్చే సరికి బడికి హుషారుగా వచ్చేలా చేసేందుకు ప్రారంభించిన అంగన్‌వాడీ వ్యవస్థ ఇంకా బాలారిష్టాలు దాటడం లేదు. పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో పరిశీలన చేయగా పలు సమస్యలు వెలుగుచూశాయి. –న్యూస్‌టుడే, పిఠాపురం పట్టణం, గొల్లప్రోలు

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. చాలీచాలని ఇరుకు గదుల్లో చిన్నారులను బంధించేస్తున్నారు. అరకొర వసతుల మధ్య పూర్వ ప్రాథమిక విద్య అంతా మిథ్యగానే సాగుతోంది. పిల్లలకు తగిన సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆటపాటల విద్య కొనసాగడం లేదు. పిఠాపురం పట్టణ పరిధిలోని 38 అంగన్‌వాడీ కేంద్రాలుండగా అన్నీ ఇరుకైన అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఒకటి రెండు గదులు తీసుకుని అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. పౌష్టికాహారం సక్రమంగానే అందిస్తున్నా ఇతర అంశాల ఊసే లేదు. ఒక్కో కేంద్రానికి 30నుంచి 40మంది చిన్నారులు, గర్భిణులు, బాలింతలు వస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు అన్న అమృతహస్తం పథకం ద్వారా భోజన సదుపాయం కల్పించగా అందుకు తగ్గ వసతుల్లేవు. ప్రథమ చికిత్స పెట్టెలున్నా అందులో మందులు, కనీసం కాటన్ కూడా లేదు.



అరకొర వసతుల మధ్య కొనసాగుతున్న మూలపేటలోని అంగన్‌వాడీ కేంద్రం

పట్టణంలోని సీతయ్యగారితోట, మంగాయమ్మరావుపేట, సొసైటీ కార్యాలయం సమీపంలో కేంద్రాలను పరిశీలించగా ఇరుకు గదులు ఇబ్బందిపడుతున్నారు. గుడ్లు చిన్నవి వస్తున్నాయి. ఆటపాటలకు తగిన వసతులు ఏమీ లేవు. పిఠాపురం మండలంలోని విరవాడ కేంద్రాన్ని పరిశీలించగా మరుగుదొడ్డికి తలుపుల్లేవు. తగిన వసతులు లేక పిల్లల్ని పంపిచేందుకు తల్లిదండ్రులు ఇష్టపడడం లేదు.



పిఠాపురంలో అద్దెభవనంలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

నూతన భవనాల్లోను ఇబ్బందులే...

గొల్లప్రోలు మండలంలో అధికంగా అంగన్‌వాడీ కేంద్రాలు కనీస వసతులులేని అద్దె పెంకులషెడ్లలో కొనసాగుతుండగా ఇటీవల నిర్మించిన నూతన భవనాల్లోనూ కనీసం మరుగుదొడ్లు నిర్మించలేదు. కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారు. గొల్లప్రోలు మండలంలోని ఎ.కె.మల్లవరం గ్రామంలోని 3 అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించగా వీటికి సొంత భవనాలు నిర్మించినా మరుగుదొడ్డి, తాగునీటి వసతి కల్పించలేదు. కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్య 10 నుంచి 14 మంది ఉన్నారు. మధ్యాహ్న భోజనానికి అంగన్‌వాడీ కేంద్రాలకు ముగ్గురి నుంచి 8 మంది గర్భిణులు, బాలింతలు మాత్రమే వస్తున్నారు. గతంకన్నా కందిపప్పు, బియ్యం వంటి నిత్యావసర సరకులు నాణ్యమైనవి సరఫరా చేస్తుండగా కోడిగుడ్లుమాత్రం చిన్నగా ఉన్నాయి.

యు.కొత్తపల్లిలో...

యు.కొత్తపల్లి మండలంలోని మూలపేటలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించగా సొంతభవనం ఉన్నప్పటికీ సౌకర్యాల కొరత తీవ్రంగా ఉంది. తాగునీటి సదుపాయం లేదు. మరుగుదొడ్లు నిర్మించలేదు. మండలంలోని చాలా కేంద్రాలకు చిన్నారుల రాక తగ్గిపోతోంది. పిల్లలను కేంద్రాలకు పంపిచేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు.



విరవాడలో తలుపుల్లేని మరుగుదొడ్డి

విద్యార్థులకు ఉపకారవేతనాల మంజూరు

చేబ్రోలు (గొల్లప్రోలు) : గొల్లప్రోలు మండలంలోని వివిధ గ్రామాల్లో 2,030 మంది విద్యార్థులకు రూ. 24,36,000 ఉపకారవేతనాలు మంజూరైనట్లు డీఆర్‌డీఏ (వెలుగు) ఏపీఎం ప్రియదర్శిని గురువారం విలేకరులకు తెలిపారు. ఒక్కొక్కరికి రూ. 1200 చొప్పున విద్యార్థుల బ్యాంకుఖాతాల్లో నేరుగా సొమ్మును జమచేస్తామన్నారు. చంద్రన్న బీమా పథకంలో చేరినవారి పిల్లలు 1,522 మందికి, అభయహస్తం పథకంలో చేరినవారి పిల్లలు 228 మంది, ఆమ్‌ఆద్మీ పథకం లబ్ధిదారుల పిల్లలు 280 మందికి ఉపకారవేతనాలు మంజూరయ్యాయన్నారు.

సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

కొత్తపల్లి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను గురువారం కొత్తపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. కొత్తపల్లి మండలంలోని రావివరపోడు గ్రామానికి చెందిన గురజాపు శ్రీను, గురజాపు గోవిందు అనే వ్యక్తులు గురువారం రాత్రి 8 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై సారా తరలిస్తుండగా సమాచారం అందుకున్న ఎస్సై సత్యనారాయణ తన సిబ్బందితో వారిని వెంబడించి మూలపేట బొమ్మల పరిశ్రమ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. వారినుంచి 30 లీటర్ల సారా, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.



మల్లవరం సమీపంలో పీబీసీ ప్రధాన కాలువలో నీటిప్రవాహం

వరినాట్లకు సాగునీరు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: వరినాట్లు వేసేందుకు సాగునీటి కొరత లేకుండా ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈనెల 3వ తేదీన ఈనాడు దినపత్రికలో 'పంటకాలువలు ఇలా... దాళ్వాసాగు ఎలా ...?' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ స్పందించారు. ఆయకట్టు పొలాలకు సాగునీరందేలా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దీంతో ఏలేరు కాలువల ద్వారా నీటి విడుదల శాతాన్ని పెంచి, ఎగువప్రాంతాల్లో నీటిని మళ్లించుకోకుండా నిఘా పెట్టి పీబీసీ ప్రధాన కాలువకు మళ్లించారు. ఇన్నాళ్లు ప్రవాహం లేక ఎండిపోయిన పీబీసీకాలువకు సాగునీరు చేరడంతో గొల్లప్రోలు, మల్లవరం తదితర ప్రాంతాల్లోని ఆయకట్టు పొలాల్లో రైతులు పనులు ప్రారంభించారు. క్రమపద్ధతిలో సాగునీరు విడుదల చేస్తామని, వృథా చేయకుండా రైతులు అవసరం మేరకే వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

వామపక్షాలు, దళిత సంఘాల ధర్నా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పూణేలో దళితులపై దాడిచేసిన ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ వద్ద వామపక్షాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ఏడాది జనవరి 1న కోరేగాం స్థూపం వద్ద నివాళులు అర్పించి తిరిగి వెళుతున్న దళితులపై ఆకస్మాత్తుగా దాడికి పాల్పడ్డారని, దీనిలో ఒకరు మృతి చెందగా, 16 మంది ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నారని, దీనికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు అయితాబత్తుల రామేశ్వరరావు మాట్లాడుతూ దళితులపై దాడికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడినాటి నుంచి దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై దాడులు అధికమయ్యాయని ఆరోపించారు. ఇటువంటి ఘటన పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం డీఆర్వో నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి కెఎస్ శ్రీనివాస్, గుడాల కృష్ణ, నూకరాజు, సీహెచ్ అజయ్‌కుమార్, బి.రత్నం, దాసరి వెంకట్, ఎం.వీరలక్ష్మి, సబ్బతి ఫణేశ్వరరావు, బయ్యా రాజేంద్ర తదితరులు నాయకత్వం వహించారు.



ధర్నా నిర్వహిస్తున్న వామపక్షాలు, దళిత సంఘాల కార్యకర్తలు

పిఠాపురం

కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: పిఠాపురం పట్టణంలోని కోదండ రామాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అభిషేకాలు, పూజలు చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొన్నారు.

నేడు హుండీల లెక్కింపు

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల దేవాదాయశాఖలో విలీనమైన పిఠాపురం పట్టణంలోని శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానంలోని హుండీలను శుక్రవారం ఉదయం 10.30 గంటలకు భక్తుల సమక్షంలో తెరిచి లెక్కిస్తామని ఈవో దారబాబు తెలిపారు. ఆసక్తిగల భక్తులు హుండీల లెక్కింపులో పాల్గొవచ్చున్నారు.



ఎ.కె.మల్లవరం గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు

చురుగ్గా మల్లవరం రోడ్డు విస్తరణ పనులు

ఎ.కె.మల్లవరం (గొల్లప్రోలు) : మండలంలోని ఎ.కె.మల్లవరం గ్రామంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. గ్రామంలో ప్రధాన రహదారి ఇరుకుగా ఉండడంతో రోడ్డు విస్తరణ పనులకు రూ. 11 లక్షలు కేటాయించారు. నాలుగు రోజుల్లో పనులు పూర్తవుతాయని అధికారులు తెలిపారు. ప్రధాన రహదారి విస్తరణ పనులతో గ్రామంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సొసైటీ కార్యాలయానికి వెళ్లేదారిలో మురుగు

కాలువలు నిర్మించరూ...

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: పిఠాపురం పట్టణంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. పలుచోట్ల డ్రైనేజీల్లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లల్లో వాడిననీరు బయటకు పోయే మార్గం లేక వీధుల్లో నిలిచిపోయి దుర్వాసన, దోమల బెడద తీవ్రంగా ఉంది. ముఖ్యంగా సొసైటీ కార్యాలయం సమీపం, చిట్టోడితోటల్లో కాలువలులేవు. అధికారులు స్పందించి తమప్రాంతాల్లో మురుగనీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వర్మ



ఉపాధి కూలీలకు గునపాలు పంపిణీ చేస్తున్న గొల్లప్రోలు ప్రజాప్రతినిధులు



కొత్తపల్లిలో సంక్రాంతి సరకుల పంపిణీ

స్వచ్ఛత వైపు అడుగులేద్దాం

జన్మభూమి సభలో ఎమ్మెల్యే వర్మ పిలుపు

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: పిఠాపురం పట్టణవాసులంతా స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని, పట్టణాన్ని పరిశుభ్రంగా మార్చాలని ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ పిలుపునిచ్చారు. పిఠాపురంలోని 17,18, 3, 4 వార్డుల్లో గురువారం జరిగిన జన్మభూమి సభల్లో వర్మ మాట్లాడుతూ పుర వీధులను అందంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామని, ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మురుగు సమస్య లేకుండా పట్టణమంతా డ్రైనేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఎక్కడా బహిరంగ మలవిసర్జన చేయకూడదని, అధికారులు ఎంతబాధ్యతగా ప్రచారం చేస్తున్నారో వార్డుల్లో ప్రజలు కూడా అంతే బాధ్యతగా వ్యహరించాలని సూచించారు. రహదారులపై చెత్తవేయకుండా ఇళ్లవద్దకు వచ్చే పారశుద్ధ్య కార్మికులకు అందజేయాలని ఇలా ప్రతి ఒక్కరూ సహకరిస్తే పిఠాపురాన్ని స్వచ్ఛపట్టణంగా తీర్చిదిద్దవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, వైస్ ఛైర్మన్ పిల్లి చిన్న, గుడా డైరెక్టర్ పిల్లి రవికుమార్, తెదేపా పట్టణాధ్యక్షుడు రెడ్డెం భాస్కరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సుజాత, వార్డు కౌన్సిలర్లు కొరుప్రోలు శ్రీను, అమలదాసు రాంబాబు, వాసంశెట్టి రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం రూరల్: కుమారపురం, ఎఫ్.కేపాలెం, వెల్దుర్తి, దొంతమూరు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వర్మ పాల్గొన్నారు. తనహయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, విడుదల చేయించిన నిధుల వివరాలు వెల్లడించారు. జడ్పీటీసీ సభ్యుడు అప్పారావు, ఎంపీపీ విజయలత, ఎంపీడీవో సుబ్బారావు, తహసీల్దారు సుగుణ, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలవద్దకే పరిపాలన

ఎ.విజయనగరం(గొల్లప్రోలు): ప్రజలవద్దకే పరిపాలన తీసుకువెళ్లి అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టేందుకే జన్మభూమి- మాఊరు సభలు నిర్వహిస్తున్నట్లు గొల్లప్రోలు జడ్పీటీసీ సభ్యుడు మడికి సన్యాసిరావు తెలిపారు. గొల్లప్రోలు మండలంలోని ఎ.విజయనగరం గ్రామంలో గురువారం జన్మభూమి సభ నిర్వహించారు. ప్రజల సహకారంతోనే ప్రభుత్వ పథకాలు విజయవంతమవుతాయని ఎంపీపీ సత్యఅనంతలక్ష్మి అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకుని ఆర్థికంగా అభివృద్ధి పొందాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ సత్యనారాయణ, తెదేపా మండల అధ్యక్షుడు రాంబాబు, ఎంపీడీవో విజయధామస్, తహసీల్దారు వై.జయ, ఎంఈవో సలాది సుధాకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎ.విజయనగరం గ్రామంలో చేబ్రోలు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.



వివిధ వేషధారణల్లో అలరించిన విద్యార్థులు

నేడు సభలు జరిగే వార్డులు

పిఠాపురం పట్టణం: పిఠాపురం పట్టణంలో ఉదయం 28,27, మధ్యాహ్నం 26, 6 వార్డుల్లో జన్మభూమి సభలు జరుగుతాయని ఎమ్మెల్యే వర్మ తెలిపారు. పిఠాపురం మండలంలో ఉదయం మాధవపురం, జల్లూరు, నవఖండ్రవాడ, గొల్లప్రోలు మండలంలో మధ్యాహ్నం చేబ్రోలు, యు.కొత్తపల్లిలో ఉదయం పొన్నాడ, మూలపేట, మధ్యాహ్నం కొత్తమూలపేట, గొల్లప్రోలు పట్టణంలో ఉదయం 5,6వార్డులు, మధ్యాహ్నం 7, 8 వార్డుల్లో సభలు జరుగుతాయన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే సభలు

వాకతిప్ప(కొత్తపల్లి): ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే జన్మభూమి కార్యక్రమం ముఖ్యఉద్దేశమని కొత్తపల్లి ఎంపీపీ పిర్ల సత్యవతి అన్నారు. కొత్తపల్లి మండలంలోని వాకతిప్ప గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమిలో ఆమె మాట్లాడారు. కార్యక్రమం ప్రారంభంలో వాకతిప్ప జడ్పీ పాఠశాల విద్యార్థులు దేశనాయకుల వేషధారణలో ప్రదర్శన నిర్వహించి ఆకట్టుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, ఉపాధి కూలీలకు జాబ్ కార్డులు, గునపాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బత్తుల చైతన్యరాజేష్‌కుమార్, వైస్ ఎంపీపీ సత్యానందరెడ్డి, సర్పంచి ఈగల అప్పలరాజు, ఎంపీడీవో నారాయణమూర్తి, తహసీల్దారు రత్నకుమారి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పాత ఇసుకపల్లి గ్రామంలో సర్పంచి దాసరి లక్ష్మి అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు.

7న గొల్లప్రోలులో 5కె రన్

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు పట్టణంలో ఈనెల 7వ తేదీ ఉదయం జరిగే 5 కె రన్ విజయవంతానికి అధికారులు కృషిచేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, కాకినాడ ఆర్డీవో రఘుబాబు పిలుపునిచ్చారు. గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాయంత్రం మండలస్థాయి అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ఆర్డీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయం నుంచి ఉదయం 7 గంటలకు 5 కె రన్ ప్రారంభమవుతుందని చెప్పారు. విద్యార్థులు, యువకులు ఎక్కువగా పాల్గొనేలా చూడాలని, రన్‌జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈ రన్ ఏర్పాటుచేస్తున్నట్లు ఆర్డీవో వివరించారు. పాఠశాలల్లో రోజువారిగా కోతికొమ్మచ్చి, కర్ర-బిళ్ల, బొంగరాలు, చెస్, త్రోబాల్, తొక్కుడుబిళ్ల వంటి ఆటలపోటీలు నిర్వహించాలని పాఠశాలల హెచ్‌ఎంలను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో విజయథామస్, తహసీల్దారు వై.జయ, ఎంఈవో సలాది సుధాకర్ పాల్గొన్నారు.

రహదారులు ఇలా.. ప్రయాణాలు ఎలా..?

కొత్తపల్లి, న్యూస్‌టుడే: గ్రామం నుంచి బయలుదేరి పని ముగిసిన అనంతరం క్షేమంగా తిరిగి గ్రామానికి రావాలంటే ప్రయాణంలో మనం తీసుకునే జాగ్రత్తలతోపాటు ప్రయాణించే రహదారి కూడా బాగుండాలి. కానీ మండలంలోని రహదారులను చూస్తుంటే ప్రయాణికులు భయపడుతున్నారు. ఏళ్ల తరబడి మరమ్మతులు చేయక రోజురోజుకూ గోతులు పెరిగిపోతున్నాయి. కొత్తపల్లి మండలంలో ప్రధానంగా కొత్తపల్లి నుంచి నిదానందొడ్డి మధ్య ఉన్న రోడ్డు సుమారు 2 కిలోమీటర్లు చాలా దారుణంగా ఉంది. ఈ రహదారి ధ్వంసమై అయిదేళ్లయినా కనీసం గోతుల్లో మట్టికూడా వేయలేదు. ఒకపక్క గోదావరి కాలువ, మరోపక్క భారీలోతులో పొలాలు ఉన్న ఈ మార్గంలో ప్రయాణించడానికి జనం వణికిపోతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

అదేవిధంగా కొత్తపల్లి నుంచి యండపల్లి మధ్య రోడ్డుకూడా ఇలానే ఉంది. ఇరువైపులా గుబురుగా పెరిగిన తుప్పలతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఎదురెదురుగా వాహనాలు వస్తే తప్పుకోవడానికి చాలా ఇబ్బంది కలుగుతోంది. తుప్పల కారణంగా మలుపుల్లో వాహనాలు సరిగా కనిపించడం లేదని వాహనచోదకులు అంటున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత జనం ప్రయాణాలు రద్దుచేసుకునేంత అధ్వానంగా ఉంది. మండలంలోని శ్రీరాంపురం, రావివరపోడు తదితర గ్రామాల రోడ్ల పరిస్థితి కూడా ఇలానే ఉంది. అధికారులు స్పందించి కనీసం గోతులైనా పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.



రాళ్లులేచిన నిదానందొడ్డి రహదారి



అధ్వానంగా యండపల్లి రోడ్డు

చలనచిత్రాలు **ఏలేశ్వరం: వెంకటసూర్య** - ఎం.సి.ఎ., **జయశ్రీ** - ఇన్సీడియస్, **రౌతులపూడి - మహాలక్ష్మి** - ఒక్క క్షణం, **కత్తిపూడి - శ్రీసత్యనారాయణ** - హలో, **తుని: వీర్రాజు** - ఒక్క క్షణం, **శ్రీనివాసా** - ఎం.సి.ఎ., **పాయకరావుపేట: గౌతమ్** - 2 కంట్రీస్, **సాయిమహల్** - హలో, **సూర్యమహల్** - ఒక్క క్షణం, **ఎస్వీసీ శ్రీలక్ష్మి** - ఎంసీఏ, **కాకరాపల్లి: శ్రీలక్ష్మి** - హలో.

ప్రత్తిపాడు

ప్రమాదాలు జరగకుండా చర్యలు

రౌతులపూడి, న్యూస్‌టుడే : కత్తిపూడి జాతీయ రహదారుల కూడలిలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నవరం ఎస్సై పార్థసారథి తెలిపారు. జాతీయ రహదారులు 16, 216 కూడలిలో జరుగుతున్న పనులను గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో కలిసి ఎస్సై పరిశీలించి పలు సూచనలు చేశారు. పనుల వల్ల వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చేశామని తెలిపారు.

పథకాలపై మరింత ప్రచారం చేయాలి : జేసీ

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ మల్లికార్జున ఆదేశించారు. సి.రాయవరంలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభను ఆయన ఆకస్మికంగా వచ్చి పరిశీలించారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ గృహ నిర్మాణ బిల్లుల చెల్లింపుపై లబ్ధిదారుల్లో గందరగోళం నెలకొందన్నారు. ఉపాధి పథకం ద్వారా, గృహ నిర్మాణ సంస్థ ద్వారా వచ్చే మొత్తాల వివరాలను వారికి ముందుగానే తెలియజెప్పాలన్నారు. మంచినీటి పథకాల శుభ్రతపై ఆరా తీశారు. ట్యాంకులను శుభ్రం చేసే తేదీలను విధిగా పొందుపరచాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దారు లక్ష్మీకల్యాణికి జేసీ సూచించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామంలో జరిగిన సభకు హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అధికారులను ప్రజల వద్దకు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. సభలో జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, ఎంపీడీవో రత్నకుమారి, ఈవోపీఆర్డీ డి.శ్రీనివాసరావు, అధికారులు అబ్బాయి, అశోక్, నాయుడు, దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు. సిరిపురంలో సర్పంచి ధనేకుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభకు జడ్పీటీసీ సభ్యుడు పెదబాబు, ఎంపీటీసీ సభ్యురాలు నూకరత్నం, మాజీ సర్పంచి ఎంపీ సూర్యనారాయణ, విశ్రాంత ఈవోపీఆర్డీ భాను పాల్గొన్నారు. రహదారి సమస్య, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు గ్రామాల్లోనూ 43 మందికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు.



సి.రాయవరంలో రేషన్‌కార్డు అందిస్తున్న జేసీ

ఏలేశ్వరం ప్రగతికి సహకారం

ఏలేశ్వరం: ఏలేశ్వరం అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు తెలిపారు. పట్టణంలోని 8, 9 వార్డుల్లో గురువారం కౌన్సిలర్లు శిడగం కన్నారావు, సుంకర నాగమణి అధ్యక్షతన జన్మభూమి సభలు జరిగాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకర్షణీయ వార్డులుగా తీర్చిదిద్దేందుకు తెదేపా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందన్నారు. అభివృద్ధికి పునరంకితమవుతామని ఎమ్మెల్యే, ఛైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ ఛైర్మన్ పైల సత్యనారాయణ, సీడీవో జ్యోతి, కమిషనర్ ఎం.ఏసుబాబు, తెదేపా నాయకులు కడింశెట్టి వాసు, సతివాడ రాజు, బూర్లె సత్తిబాబు, సుంకర రాంబాబు తదితరులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రేషన్‌కార్డులు అందజేశారు. జన్మభూమి సభలకు వచ్చే వారు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందజేస్తే పరిశీలన, పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని ఎమ్మెల్యే సూచించారు.

విద్యార్థుల 'జన్మభూమి' ర్యాలీ

అన్నవరం : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించేందుకు సత్యదేవా డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన, వ్యక్తిగత మరుగుదొడ్లు, స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో డి.త్రిమూర్తులు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై నినదించిన విద్యార్థులు

రౌతులపూడి: మండలంలోని పాఠశాలల విద్యార్థులు గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై నినదించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ సంకల్పం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బలరాంపురం ఉన్నతపాఠశాలలో ర్యాలీని ఎంఈవో ఎస్వీనాయుడు ప్రారంభించారు. శంఖవరం మండలం జి.కొత్తపల్లిలో విద్యార్థులు చెంబుకు శవయాత్ర నిర్వహించారు. మండలంలోని పాఠశాలల్లో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్.. అంశంపై పలు పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. మరుగుదొడ్ల ఆవశ్యకత, పరిసరాల శుభ్రత వల్ల కలిగే లాభాలను వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు తెలియజేశారు.


జన్మభూమిలో వేడుక..

ప్రత్తిపాడు: ఉపప్రణాళిక ప్రాంత గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు కళకళలాడాయి. స్వచ్ఛాంధ్రప్రదేశ్ అంశంతో గ్రామసభలు నిర్వహించగా.. పలు వేడుకలు.. ప్రజల హాజరుతో బురదకోట, పెద్దిపాలెం, ఇ.గోకవరం గ్రామాల్లో సందడిగా జరిగాయి. సబ్‌ప్లాన్‌లో కులధ్రువీకరణ పత్రాల జారీ గురించి అడిగారు. రోడ్లు నిర్మించాలని కోరారు. ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దారు నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో వెంకటాచలం, ఏపీవో కొండలరావు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు సూర్యనారాయణ, నాగమణి, మార్తమ్మ, ఆయా గ్రామసభలకు అధ్యక్షత వహించారు. స్త్రీ, శిశుసంక్షేమశాఖ సామూహిక సీమంతాలు, పోషకాహార ప్రదర్శనలు నిర్వహించింది. మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామసభలకు హాజరయ్యారు. ఇ.గోకవరంలో జరిగిన గ్రామసభను ఆ గ్రామానికి చెందిన చిన్నారి చరవాణిలో చిత్రీకరించి అధికారులను ఆకర్షించింది.



జన్మభూమి గ్రామసభను చిత్రీకరిస్తున్న బాలిక

బోధనోపకరణం.. విద్యార్థులకు ప్రయోజనకరం



డివిజన్ స్థాయిలో ఏబీనగర్ పాఠశాలకు తృతీయ స్థానం

న్యూస్‌టుడే, ఏలేశ్వరం

బోధన సజావుగా సాగేందుకు విద్యాశాఖ ఎప్పటికప్పుడు నూతన విధానాలను అమల్లోకి తీసుకువస్తోంది. పథకమేదైనా.. విద్యార్థులు ఇష్టపడి పాఠశాలకు వచ్చేందుకు సంసిద్ధులను చేయడమే లక్ష్యం. గతేడాది వరకు విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించి బాలల మేధాశక్తికి పదును పెట్టేవారు. ప్రస్తుతం అనుబంధంగా బోధనోపకరణాల(టీఎల్‌ఎం) నమూనా తయారీకోసం పండుగ తరహాలో ప్రదర్శనలు ఏర్పాటు చేయించారు. ఈనెల తొలి పక్షోత్సవంలో పాఠశాల సముదాయ కేంద్రాలైనా ఏలేశ్వరం, లింగంపర్తి, సిరిపురం ఉన్నత పాఠశాలల్లో ఈ ప్రదర్శనలు నిర్వహించాయి. ఒక్కో సముదాయానికి పదికిపైగా పాఠశాలల నుంచి నమూనాలు తయారు చేసి తీసుకొచ్చారు. మండల స్థాయిలో ఉత్తమంగా ఎంపికైనా వాటిని డివిజన్, జిల్లా స్థాయి ప్రాతిపదికన బహుమతులు అందజేశారు.

లక్ష్యం ఇదీ..

బోధన విద్యార్థుల మనస్సుకు హత్తుకునేలా ఉండాలి. నోటితో చెప్పే విషయం కన్నా ప్రత్యక్షంగా చూసిన అంశమే విద్యార్థులకు బాగా గుర్తిండిపోతుంది. ఈ తరహా ప్రయోజనాన్ని అందజేసే కార్యక్రమమే బోధనోపకరణాల నమూనా తయారీ ప్రక్రియ. నమూనాలను ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు తయారుచేయడమే ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వం ఇప్పటికే పలు టీఎల్‌ఎంలను పాఠశాలకు సమకూర్చింది. అదనంగా నమూనాలను రూపొందించి వాటిని ఇటీవలే సముదాయ కేంద్రాల్లో ప్రదర్శించారు. రెండు పాఠశాలలకు ప్రశంసలు నమూనా ప్రదర్శనను రెండు విభాగాలుగా కేటాయించారు. ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాల కేటగిరీల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పలు అంశాలను రూపొందించి తీసుకొచ్చారు. పట్టణం, మండల వ్యాప్తంగా ఉన్న 32 పాఠశాలల నుంచి టీఎల్‌ఎం నమూనాలను ప్రదర్శించారు.

మరింతగా కృషి చేస్తాం

బోధనోపకరణాల పండుగను పట్టణం, గ్రామాల్లో మంచి వాతావరణంలో నిర్వహించాం. విద్యార్థులు, ఉపాధ్యాయులు మంచి, మంచి అంశాలను తయారు చేశారు. సులభంగా విద్యార్థులకు అర్థమైతే లక్ష్యం నెరవేరినట్లే. ఏలేశ్వరం ఎబీనగర్ పాఠశాలకు డివిజన్ పరిధిలో మూడో స్థానం దక్కడం ఆనందంగా ఉంది. వచ్చే ఏడాది మొదటి స్థానాల్లో మన పాఠశాలలు ఉండేందుకు కృషి చేస్తాం.



- అబ్బాయి, ఎంఈవో, ఏలేశ్వరం

ఏబీనగర్ ప్రాథమిక పాఠశాల ప్రత్యేకత

మండల స్థాయిలో ఏలేశ్వరం అంబేడ్కర్‌నగర్ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ప్రాథమిక పాఠశాల విభాగంలో ప్రథమ స్థానం దక్కించుకుంది. ప్రాథమికోన్నత విభాగంలో తూర్పులక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాల మొదటి స్థానం పొందింది. ఈ రెండు నమూనాలను జిల్లా కేంద్రంలో జరిగిన ప్రదర్శనకు పంపారు. ఏబీనగర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దేవదేవి, ఎన్.కామేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావు, ఎన్.రాజు సహకారంతో విద్యార్థులు బంక మహేష్, బి.అఖిలసౌజన్య టీఎల్‌ఎంని తయారు చేశారు. సులభంగా భాగహారాలు, పద నిర్మాణం, ఇబ్బందులు లేకుండా అంకెల లెక్కింపు తదితర అంశాలతో చేసిన బోధనోపకరణానికి పిఠాపురం డివిజన్ స్థాయిలో తృతీయ స్థానం దక్కింది. డివిజన్ పరిధిలోని 11 మండలాలకు సంబంధించి 145 కిపైగా ప్రాథమిక పాఠశాలల టీఎల్‌ఎం నమూనాలో మూడో స్థానం పొందడంపై స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. తూర్పులక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, ఉపాధ్యాయులు పి.హరిశ్చంద్రప్రసాద్, పి.గంగాభవానీ తయారు చేసిన అంశానికి మండల స్థాయిలో ఉత్తమంగా ఎంపికైంది. సమాజంలో వృత్తులను సూచిస్తూ చిత్రాలతో నమూనాను రూపొందించారు.



పిఠాపురం డివిజన్ స్థాయిలో మూడో స్థానం పొందిన బోధనోపకరణం



మండలంలో 'ప్రథమ' నమూనాను పరిశీలిస్తున్న ఎంఈవో



శుభ్రతపై నినదిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

స్వచ్ఛ సర్వేక్షణ్ విజయవంతం చేయాలి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : పరిశుభ్రతతోనే వ్యాధులు దూరంగా ఉండవచ్చునని ఏలేశ్వరం కమిషనర్ ఎం.ఏసుబాబు అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ విజయవంతం కోరుతూ గురువారం పట్టణంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శుభ్రతే లక్ష్యంగా ఈ సంవత్సరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో అవగాహన కార్యక్రమాలు, పరిశుభ్రతకు ఉపకరించే చర్యలను తీసుకుంటున్నామన్నారు. అందరినీ భాగస్వాములను చేస్తున్నామన్నారు. కళాశాల విద్యార్థులు సహకరించి తమ తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఛైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ ఛైర్మన్ పైల సత్యనారాయణ, ప్రిన్సిపల్ పేర్రాజు, అధ్యాపకులు పలివెల శివాజీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలిచ్చే గౌరవమే పనితీరుకు గీటురాయి..

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ప్రజల సంతృప్తే కొలమానంగా సేవలందించడం పౌర సేవకుని విధి.. అని తహసీల్దారు నాగమల్లేశ్వరరావు అన్నారు. ప్రతి ఉద్యోగి తన బాధ్యతను నిర్వర్తించడంలోనే అది సాధ్యమవుతుందన్నారు. ప్రత్తిపాడు రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పదవీ విరమణ చేసిని కర్రి మాధవకృష్ణకు వీఆర్‌వోలు, కార్యాలయ సిబ్బంది, రేషన్‌డీలర్లు గురువారం సన్మానించారు. ఆ సందర్భంగా జరిగిన సభకు సూపరింటెండెంటు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. రెవెన్యూశాఖలో వివిధ బాధ్యతలు నిర్వర్తించిన మాధవకృష్ణ మెట్ట ఏజెన్సీ మండలాల్లో సేవలందించారు. విధినిర్వహణలో సహచరులకు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం మాధవకృష్ణ దంపతులను తహసీల్దారు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.



మాధవకృష్ణను సత్కరిస్తున్న తహసీల్దారు తదితరులు

ప్రత్తిపాడు

నియోజకవర్గంలో నేడు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ఏలేశ్వరంలోని 14, 15, 16, 19 వార్డులకు సంబంధించిన జన్మభూమి గ్రామసభ పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహిస్తారు. ప్రజానీకం సభను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఎం.ఏసుబాబు కోరుతున్నారు. యర్రవరం, పెద్దనాపల్లి గ్రామాల్లోనూ జన్మభూమి-మాఊరు సభలు జరుగుతాయని ఈవోపీఆర్డీ డి.శ్రీనివాసరావు తెలిపారు.

మంత్రి పర్యటన విజయవంతానికి పిలుపు

రౌతులపూడి, న్యూస్‌టుడే : ఈనెల 6వ తేదీన పంచాయతీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్తిపాడు పర్యటనను విజయవంతం చేయాలని తెదేపా నాయకులు పిలుపునిచ్చారు. పర్యటన విజయవంతానికి సంబంధించి కత్తిపూడిలో నాయకులు వెన్నా శివ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. మండలవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని సాల్మన్‌రాజు, జేమ్సువిక్టర్, లక్ష్మిబాబు, శివ, బుజ్జి, వెంకన్న తదితరులు కోరారు.

కదిలితే యంత్రాంగం.. యాతనేల ప్రతినిత్యం



వాహనచోదకులు జారిపడేలా..

సమస్య : నల్ల రాయిని రవాణా చేసే లారీలు, టిప్పర్ల చోదకులు నిబంధనలు పాటించడం లేదు. పరిమితికి మించి మెటల్‌ని వాహనాలకు ఎక్కిస్తున్నారు. ఫలితంగా పలు ప్రాంతాల్లో రాళ్లు రహదారిపై పడిపోతున్నాయి. ఏలేశ్వరం మండలంలోని కొత్త యర్రవరంలో ప్రధాన ర.భ.శాఖ రహదారిపై ఉన్న రాళ్లతో ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు పట్టించుకోవాలి.

– రాంబాబు, యర్రవరం

సమాధానం : వాహన యజమానులకు, చోదకులకు ఆదేశాలిస్తాం. మెటల్ రవాణాలో కచ్చితంగా నిబంధనలు పాటించాలి. ఖాతరు చేయకపోతే కేసులు నమోదు చేస్తాం. రహదారిపై ఉన్న రాళ్లను తొలగించే బాధ్యత వారే తీసుకోవాలి. పరిశీలన చేస్తాం.

– ఎం.అప్పలనాయుడు, ఎస్సై, ఏలేశ్వరం

ఆదమరిస్తే అంతే..

సమస్య : యర్రవరంలోని స్టేట్‌బ్యాంకు ఏటీఎం కేంద్రానికి వెళ్లే మార్గం ఇబ్బందికరంగా మారింది. మురుగును తొలగించేందుకు కాలువపై అమర్చిన స్లాబు దిమ్మెలను తొలగించారు. వెంటనే పనులు చేపట్టకపోవడంతో అవస్థలు పడుతున్నాం. ఇకనైనా సమస్యను పరిష్కరించాలి.

– రాజేష్, యర్రవరం

సమాధానం : పరిశుభ్రతకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకుంటాం. కాలువపై వెంటనే స్లాబు దిమ్మెలను అమర్చేందుకు సిబ్బందికి ఆదేశాలిస్తాం.

– బసా ప్రసాద్, వార్డు సభ్యుడు, యర్రవరం





కాలువలు లేక ఇబ్బంది

సమస్య : మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ప్రధాన రహదారి వెంట మురుగునీటి కాలువలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పంచాయతీ కార్యాలయ సమీపంలో రహదారిపైకి మురుగునీరి చేరి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడంతో అవస్థలు పడుతున్నాం. అధికారులు చర్యలు తీసుకోవాలి.

– వెంకట్, లచ్చిరెడ్డిపాలెం

సమాధానం : కాలువల నిర్మాణానికి సంబంధించి పాలకవర్గంతో చర్చిస్తాం. ఉన్నతాధికారుల అనుమతులు కోరి సమస్యను పరిష్కరిస్తాం.

– శ్రీవల్లి, పంచాయతీ కార్యదర్శి



విద్యుత్తు వృథా

సమస్య : మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో విద్యుత్తు వృథాగా పోతోంది. పగలు, రాత్రి తేడా లేకుండా వీధిదీపాలు వెలుగుతున్నాయి. దాంతో విలువైన విద్యుత్తు వృథా అవుతోంది. విద్యుత్తు ఆదాకు చర్యలు చేపట్టాల్సిన అధికారులకు ఈ విషయం పట్టడం లేదు.

– వినోద్, లచ్చిరెడ్డిపాలెం

సమాధానం : వీధి దీపాలకు విద్యుత్తు సరఫరా చేసే లైనులో లోపంతో పగలు కూడా వెలుగుతున్నాయి. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం.

– జి.సోమరాజు, సర్పంచి, లచ్చిరెడ్డిపాలెం

– న్యూస్‌టుడే, ఏలేశ్వరం, రౌతులపూడి

సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబరు: 80085 65588



సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలుర వసతి గృహం



స్లాబు పెచ్చులూడి ఇలా..

వసతి కూలేలా..

శిథిలస్థితిలో కత్తిపూడి వసతిగృహ భవనం

రౌతులపూడి, న్యూస్‌టుడే : శంఖవరం మండలం కత్తిపూడిలోని సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలుర వసతి గృహం శిథిలస్థితిలో ఉంది. గతంలో ఇక్కడ బాలికల వసతి గృహాన్ని నిర్వహించేవారు. ప్రస్తుతం అన్నవరానికి చెందిన బాలుర వసతి గృహాన్ని ఇక్కడ కొనసాగిస్తున్నారు. 104 మంది విద్యార్థులు ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం శిథిలస్థితిలో ఉండి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉంది. స్లాబు పెచ్చులూడి ఉండడంతో విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు. తాత్కాలిక మరమ్మతులకు సుమారు రూ.3లక్షలు మంజూరు కావడంతో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. పూర్తి స్థాయిలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి సైన్సు ఫెయిర్‌కు ఎంపిక

ఎ.కొత్తపల్లి(తొండంగి), న్యూస్‌టుడే : ఇటీవల జరిగిన జిల్లాస్థాయి సైన్సు ఫెయిర్‌కు తొండంగి మండలం ఎ.కొత్తపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి పి.సాయిగౌతమ్ ఎంపికైన విషయం తెలిసిందే. నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి సైన్సు ఫెయిర్‌కు కూడా ఈ విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శైలేంద్రకుమార్ గురువారం తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సంజయ్, శ్రీరామ్, ఇతర ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించారు.

వాసవీక్లబ్ సభ్యులకు కార్యశాల

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ఏలేశ్వరంలోని వేంకటేశ్వర ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వాసవీ క్లబ్ కపుల్స్ కార్యవర్గాలకు శిక్షణ తరగతులు, కార్యశాల నిర్వహిస్తున్నామని ప్రాంతీయ ఛైర్మన్ విశ్వనాథుని వీఎస్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమానికి అంతర్జాతీయ మల్టిపుల్ ఉపాధ్యక్షులు నూకరాజు, కాశీ విశ్వేశ్వరరావు, శిక్షకుడు శ్రీరాములు, ప్రాంతీయ కార్యదర్శి భూషణం పాల్గొని సూచనలు ఇస్తారన్నారు. తుని, పిఠాపురం, గొల్లప్రోలు తదితర ప్రాంతాలకు చెందిన వాసవీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొంటారన్నారు.

సూర్యమిత్ర శిక్షణ బృందం పరిశీలన



శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఈవో

అన్నవరం, న్యూస్‌టుడే : సూర్యమిత్ర వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్న విద్యార్థులు అనేక మంది గురువారం అన్నవరంలో పరిశీలించారు. హరిహరసదన్‌పై ఉన్న సోలార్ ప్యానల్‌ను పరిశీలించి పనితీరు అడిగి తెలుసుకున్నారు. సత్య, రత్నగిరిలపై ఉన్న మిగిలిన వసతి సముదాయాలను కూడా పరిశీలించారు. వసతిసముదాయాలపై కూడా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి భక్తులకు వేడి నీళ్లు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని విద్యార్థులకు దేవస్థానం అధికారులు వివరించారు. శిక్షణ బృందం దేవస్థానం ఈవో జితేంద్రను కూడా కలిశారు.



స్వామిదర్శనానికి వచ్చిన ఓఎన్‌జీసీ ఈడీ

సత్యదేవుని దర్శించుకున్న ఓఎన్‌జీసీ ఈడీ

అన్నవరం, న్యూస్‌టుడే : ఓఎన్‌జీసీ ఈడీ(ఆఫ్ సోర్) అలోక్‌నందా కుటుంబ సమేతంగా గురువారం సత్యదేవుని దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు ఆలయమర్యాదలతో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచనం గావించారు. ఈవో జితేంద్ర ప్రసాదం అందించారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

చలనచిత్రాలు **కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** అమెజాన్అడ్వేంచర్, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** ఇన్నీడియస్, **నాగదేవి:** మరణశాసనం, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జుమాంజీ, **రాజా:** గృహం, కడియం: **విజయ:** 2కంట్రీస్, **వెంకట సూర్య:** ఎంసీఏ, ధవళేశ్వరం: **మురళీకృష్ణ:** ఒక్కక్షణం.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



రాజమహేంద్రవరం నేరవార్తలు: గోదావరిలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటనపై 3వ పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పుష్కరఘాట్ వద్ద నదిలో మృతదేహం తేలియాడుతుండడాన్ని అక్కడికి స్నానానికి వచ్చినవారు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. 3వ పట్టణ హెడ్‌కానిస్టేబుల్ కె.కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. అనుమానాస్పద స్థితి మృతిగా కేసు నమోదు చేశారు. మరణించిన వ్యక్తి సుమారు 55 ఏళ్ల వయసు కలిగి తెల్లని ఛాయలో ఉన్నాడు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాలకు చెందినవాడై ఉంటాడని భావిస్తున్నారు. వివరాలు తెలిసిన వారు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

కారు ఢీకొని మరొకరు..



కారు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటనపై ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఎస్సై కె.వెంకన్న వివరాలు తెలిపారు. గురువారం రాత్రి 7 గంటల సమయంలో నగరంలోని ఆర్టీవో కార్యాలయం ఎదుట రోడ్డుపై నడిచి వెళుతున్న సుమారు 65 ఏళ్ల వయసుగల వ్యక్తిని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడు తీవ్ర గాయాలపాలై దుర్మరణం చెందాడు. అతడిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అతడు కొంతకాలంగా స్థానికంగా తిరుగుతున్నాడని పోలీసులు చెబుతున్నారు.

విద్యార్థుల రక్తదానం

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని డైట్ కళాశాలలో గురువారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మొబైల్ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డా. మాధవి పర్యవేక్షణలో విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది రక్తదానం చేశారు. అనంతరం వైద్యురాలు మాట్లాడుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా కళాశాలల్లో 18 ఏళ్ల వయసు నిండిన యువతీ యువకుల నుంచి రక్తం సేకరిస్తున్నామని తెలిపారు. ఆపదలో రక్తం అవసరమైనవారికి, బాలింతలకు, శస్త్రచికిత్స చేయించుకున్నవారికి అవసరానికి అనుగుణంగా ఉపయోగిస్తామని తెలిపారు.



చౌకధర దుకాణాల వద్ద లబ్ధిదారుల పడిగాపులు

సర్వర్లు పనిచేయక ఇబ్బంది

ధవళేశ్వరం (రాజమహేంద్రవరం నగరం): మూడు రోజులుగా ధవళేశ్వరం గ్రామ పరిధిలోని వివిధ చౌక దుకాణాల వద్ద లబ్ధిదారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. చంద్రన్న సంక్రాంతి కానుక, ఇతర సరకులను పొందేందుకు అవస్థలు తప్పడం లేదు. చౌక దుకాణాల వద్దకు వచ్చినా సాంకేతిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని లబ్ధిదారులు అంటున్నారు. ఇబ్బంది ఉన్నమాట వాస్తవమేనని, తాము ఉదయం 8 గంటల నుంచి రాత్రి వరకు సరకులు అందించడానికి ప్రయత్నిస్తున్నామని డీలర్లు చెప్పారు. లబ్ధిదారులు వేలిముద్ర వేసినా ఒక్కో సాంకేతిక సమస్య తలెత్తుతుందన్నారు. అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిరుపేదలకు అన్నదానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఆర్యాపురంలోని సత్యనారాయణస్వామి ఆలయంలో గురువారం ఉదయం బండారు అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు.

పేదలకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు

కొంతమూరు(క్వారీసెంటర్), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కొంతమూరులో గురువారం జన్మభూమి-మాఊరు సభ నిర్వహించారు. ఎంఈవో కె.నరసింహారెడ్డి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. మండల ప్రత్యేక అధికారి ఎ.రామసాయి అధ్యక్షత వహించారు. సమావేశం మొదలైన కాసేపటికే వైకాపా నాయకుడు ఆకుల వీర్రాజు, మాజీ సర్పంచి అత్తిలి భీమశంకరరావు ఆధ్వర్యంలో కొంతమూరు జంగాల కాలనీ వాసులు అక్కడికి చేరుకుని తమ గోడును చెప్పుకునేందుకు ప్రయత్నించారు. అగ్ని ప్రమాదంలో పాకలు కాలిపోయి సంవత్సరం గడిచిపోయినా తమకు ఇళ్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ న్యాయం చేస్తామని, వినతులు స్వీకరించడానికి ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశామని, ఎవరూ సభకు ఆటంకం కలిగించకూడదని తహసీల్దార్ కె.పోసియ్య వారిని కోరారు. వివాదం ఎక్కువ కావడంతో నియోజక వర్గ ప్రత్యేక అధికారి అనంత శంకర్, పోలీసులు కాలనీవాసులకు సర్ది చెప్పారు. కాసేపటికి ముఖ్య అతిథులుగా గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు హాజరయ్యారు. పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆకుల వీర్రాజు కోరగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జంగాల కాలనీలో సుమారు 135 మందికి ఇళ్లు మంజూరు కావాల్సి ఉందని, అందరికీ స్థలాలు ఇవ్వాలంటే చోటు సరిపోనందు వల్ల వాంబే గృహాలు నిర్మిస్తామన్నారు. మార్చిలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో చేపట్టిన చేపట్టబోయే పనుల గురించి వివరించారు. ఎమ్మెల్సీ చిక్కాల మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. పథకాలను అందరూ వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా విద్యార్థులకు ఉపకార వేతనాలు, కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా చెక్కులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలోని పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మార్ని వాసుదేవరావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో సుబ్బారావు, గృహనిర్మాణ శాఖ డీఈ రామ్మోహనరావు, ఈఈ సోములు, వైద్యాధికారి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీరామమూర్తి, జన్మభూమి కమిటీ సభ్యులు దండమూడి సత్యప్రసాదు, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, గోక శ్రీను, కాసులమ్మ, సుగుణ, కొండబాబు, రత్నరాజు, నటరాజు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు అందిస్తున్న మార్గాని సత్యనారాయణ తదితరులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

కడియం: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. గురువారం కడియంలోని పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి గిరజాల తులసి అధ్యక్షతన జరిగిన జన్మభూమి- మాఊరు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి కాశీ విశ్వనాథ్‌చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఇప్పటికే నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమం ద్వారా అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకం నిరు పేద, కార్మిక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలపై జన్మభూమి కమిటీలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మండల ఉపాధ్యక్షుడు వెలుగుబంటి నాని మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఎంపీడీవో కె.రత్నకుమారి మాట్లాడుతూ జన్మభూమిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 7వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు కడియం హైస్కూల్ నుంచి 5కే రన్ ప్రారంభమవుతుందన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. 11న కడియం హైస్కూల్ వద్ద కాపు, బీసీలకు రుణ మేళా జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్గాని లక్ష్మి, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంఈవో వి.లజపతిరాయ్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, చిత్రంలో ఎమ్మెల్సీ చిక్కాల తదితరులు

కడియపుసావరంలో...

కడియపుసావరంలో సర్పంచి శీలం వీరమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, చందన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. వ్యక్తిగత మరుగుదొడ్లపై ఎంపీడీవో అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాభివృద్ధికి పాటుపడిన పెద్దలను అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామస్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి వరభోగుల వెంకటేశ్వరరావు, శీలం రవి, రావిపాటి రామకృష్ణ, పంపన అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

ధవళేశ్వరం (రాజమహేంద్రవరం నగరం): అయిదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ధవళేశ్వరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎ.వి.వి.రమణ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇటీవల మరికొంత మంది తాత్కాలిక సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని, పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరమన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ర్యాలీని ప్రారంభించిన ప్రిన్సిపల్ టి.ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయదుర్గ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పారిశుద్ధ్యంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థినులకు ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బహిరంగ మలవిసర్జన విడనాడాలని, సొంత మరుగుదొడ్లను నిర్మించుకోవాలనే నినాదాలతో ప్రజలను చైతన్య పరుస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. రైల్వేస్టేషన్ రోడ్డులో గల కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ రైల్వే స్టేషన్, గోదావరి గట్టు, కోటిపల్లి బస్టాండ్ మీదుగా తిరిగి కళాశాలకు చేరుకుంది. ప్రిన్సిపల్ కొత్తపల్లి వీర్రాజు, ఎన్ఎస్ఎస్ పీవో-2 సుధారాణి, నరసింహం, సుజాత, శ్రీనివాసరావు, రమణ, అరుణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీగా బయలు దేరుతున్న విద్యార్థినులు, అధికారులు, ప్రజాప్రతినిధులు



విద్యార్థినులకు కరాటే నేర్పిస్తున్న షీటీం

ఆత్మరక్షణపై అవగాహన

తొర్రేడు(క్వారీసెంటర్), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణ మండలం తొర్రేడులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆత్మరక్షణపై షీ టీం వారు అవగాహన కల్పించారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు ఆత్మ రక్షణ కోసం కరాటే, కొన్ని మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. క్రమ శిక్షణతో మెలుగుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, షీ టీంకు చెందిన ఎన్.సీత, పి.శేఖర్, ఎ.భాను, ఎం.సునీత, ఎం.జయలక్ష్మి పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: బహిరంగ మలమూత్ర విసర్జన రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కావాలని కోరుతూ ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులతో కలిసి కొంతమూరు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డా.అబ్బిరెడ్డి పేరయ్యానాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటింటికీ తిరుగుతూ బహిరంగ మలమూత్ర విసర్జన ద్వారా కలిగే అనర్థాలను వివరించామన్నారు. ఈ ర్యాలీలో పి.ఎ.రాజబాబు, కె.నీలకంఠేశ్వరరావు, జి.వి.ఎస్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

నిన్నటి రైతుబజారు ధరలు.

దానవాయిపేట: టమాట: 10, తెల్లవంకాయలు: 14, నల్లవంకాయలు: 12, గులాబీవంకాయలు: 12, దొమ్మేర్ల వంకాయలు: 16, బెండకాయలు: 28, పచ్చిమిర్చి: 22, కాకరకాయలు 26, బీరకాయలు: 36, క్యాబేజి 15, క్యారెట్: 27 నుంచి 38, దొండకాయలు: 27, బంగాళాదుంపలు: 10, ఉల్లిపాయలు: 36 నుండి 40, గోరుచిక్కుళ్లు 26, చిక్కుళ్లు: 26, బీట్‌రూట్ 25, అల్లం: 34.



సభలో మాట్లాడుతున్న పెరుమాళ్ల రఘునాథ్

తెలుగు సాహిత్యంపై మక్కువ పెంచుకోవాలి

బొమ్మూరు, న్యూస్‌టుడే: తెలుగు సాహిత్యంపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని సీసీసీ ఛానల్ ఎండీ పంతం కొండల రావు అన్నారు. బొమ్మూరులోని డైట్ కళాశాలలో భారతీయ సాహిత్య పరిషత్తు రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో తిరుపతి వేంకటీయం- సాహిత్య రూపకం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల (తణుకు) విద్యార్థులు తిరుపతి వేంకటీయం అనే అంశంపై సాహిత్య రూపకం ప్రదర్శించారు. సభాధ్యక్షుడు పెరుమాళ్ల రఘునాథ్ మాట్లాడుతూ తెలుగుకు పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. కొండలరావు మాట్లాడుతూ విద్యార్థులు పెదబాలశిక్ష, చందమామ వంటి పుస్తకాలతోపాటు తెలుగుదనం ఉట్టిపడే పుస్తకాలను చదవాలని సూచించారు. ప్రిన్సిపల్ జయప్రకాష్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యం కోసం తిరుపతి వెంకటకవులు చేసిన కృషి అందరికీ స్ఫూర్తి దాయక మన్నారు. అనంతరం సాహిత్య రూపకం ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాహిత్య పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా డి.ఎస్.వి.సుబ్రహ్మణ్యం, రామశాస్త్రి, తాడేపల్లి వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మురుగు కదలదు... సమస్య తీరదు

❑ ఆల్కాట్‌తోట వాసులకు తప్పని ఇక్కట్లు

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి. దీనికి సమీపంలో పలు వ్యాపార సముదాయాలు, కల్యాణ మండపాలు, బ్యాంకులు, నివాసగృహాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో అయిదుబళ్ల మార్కెట్ నుంచి ఐఎల్‌టీడీ వరకు ఉన్న మురుగు కాలువ పరిస్థితిపై అధికారులకు ఎన్నో వినతులు ఇచ్చారు. అయినా వారు స్పందించలేదని స్థానికులు వాపోతున్నారు. రాజమహేంద్రవరం ఆల్కాట్‌తోటలోని రైల్వే నివాసగృహ సముదాయాల ప్రహరీకి ఆనుకుని దివ్యజ్ఞాన సమాజం వైపుగా ఐఎల్‌టీడీ వరకు గతంలో ప్రధాన మురుగు కాలువ ఉండేది. దానిని సరిగా శుభ్రం చేయకపోవడంతో క్రమంగా మధ్యలో కొన్ని చోట్ల మూసుకుపోయింది. దుర్వాసన భరించలేక చిరు వ్యాపారులు కాలువను మూసివేశారు. మిగిలిన ప్రాంతంలో మురుగునీరు ముందుకు కదలకపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో అధికారులు వచ్చినప్పుడు పరిశీలించి పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



కాలువ దుస్థితి

చాలా ఇబ్బంది పడుతున్నాం



గతంలో ఇక్కడ కాలువ ఉండేది. క్రమంగా కనుమరుగు కావడంతో సమీపంలోని కల్యాణ మండపాలు, దుకాణాల నుంచి వ్యర్థాలను ఉన్న కాలువలోకే వదిలి వేయడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. ఇప్పటికే పలుమార్లు అధికారులను ఈ విషయంపై వినతిపత్రం అందజేశాం. అయినా ఫలితం లేదు.

-సి.హెచ్.సత్యనారాయణ, స్థానికుడు


పరిష్కారం చూపాలి



ప్రస్తుతం జన్మభూమి సభలు జరుగుతున్న నేపథ్యంలోనైనా ఈ సమస్యపై అధికారులు స్పందించాలి. మురుగు ముందుకు కదలక పోవడంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. భరించలేకపోతున్నాం. వర్షాలు పడినప్పుడు పరిస్థితి మరీ అధ్వానంగా ఉంటోంది. తక్షణమే పరిష్కారం చూపాలి.

- డాక్టర్ పీడీ.చంద్రశేఖర్, స్థానికులు

కాలువ నిర్మాణం చేపడతాం



క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసినప్పుడు ఈ సమస్య మా దృష్టికి వచ్చింది. ఈ కాలువ పూడిక తీసినా ఉపయోగంలోకి వచ్చే పరిస్థితి లేదు. అందువల్ల నూతనంగా కాలువ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. ఆమోదం లభించిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. అప్పటి వరకు స్థానికులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటాం.

-డాక్టర్ ఎం.వి.ఆర్.మూర్తి, ఆరోగ్య అధికారి, రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ



అనుమానాస్పద వ్యక్తులను విచారిస్తున్న డీఎస్పీ మనోహర్

రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

రాజమహేంద్రవరం నేరవార్తలు: రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో ప్రభుత్వ రైల్వే డీఎస్పీ ఎస్.మనోహర్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్లాట్‌ఫామ్‌లపై అనుమానాస్పదంగా తిరుగుతున్న, టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. ప్రయాణికుల లగేజీలు, పార్సిల్స్ తనిఖీ చేశారు. రైళ్లలో ఫుట్‌బోర్డులపై ప్రయాణం చేస్తున్న వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనుమానాస్పద వ్యక్తులను స్టేషన్‌కు తరలించి వారి పూర్తి వివరాలు నమోదు చేసుకుని వారి రక్త సంబంధికులకు ఫోన్‌చేసి నిర్ధారించుకుని వ్యక్తిగత పూచీకత్తుపై విడిచిపెట్టారు. ఈ తనిఖీల్లో కె.మావుళ్లు, ఏఆర్ఎస్సై సత్యనారాయణ, ఆర్పీఎఫ్ ఏఎస్సై రాజారావు సిబ్బంది పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీకి నివాళి

కోలమూరు (క్వారీసెంటర్): కోలమూరులోని మదర్ థెరిసా దివ్యాంగుల యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. బాల్యంలోనే కళ్లను పోగొట్టుకున్న బ్రెయిలీ తనకున్న ఇబ్బందిని గ్రహించి కళ్లులేని వారు చదువుకు దూరం కాకూడదని బ్రెయిలీ లిపిని కనుగొన్నారని దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి ముత్యాల పోసికుమార్ అన్నారు. అనంతరం బ్రెయిలీకి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, సురేష్, చిన్న, పడాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: స్థానిక రాజమహేంద్రి మహిళా కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ టి.కె. విశ్వేశ్వరరెడ్డి, ప్రిన్సిపల్ నాళం రజని పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో రంగవల్లుల పోటీలు, గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, పాలపొంగలి, భోగి మంటలు తదితర సంబరాల్లో విద్యార్థినులు సంప్రదాయ వస్త్రాలతో హాజరై సందడి చేశారు.

కొంతమూరులో రచ్చబండ

కొంతమూరు (క్వారీసెంటర్): రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కొంతమూరు గ్రామంలోని అంబేడ్కర్ కాలనీలో గురువారం వైకాపా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకాపా రూరల్ కోఆర్డినేటర్ గిరజాల బాబు నాయకులతో కలిసి అంబేడ్కర్, బాలయోగి, బత్తిన సుబ్బారావు విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు అర్హులకు రావడం లేదని, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు తెదేపా కార్యకర్తలకు మాత్రమే వచ్చాయని పలువురు బాబుకు తెలిపారు. దీనికి స్పందించి ఆయన వైకాపా అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. అందరూ ఆలోచించి ఓట్లు వేసి జగన్‌ను ముఖ్యమంత్రిగా చెయ్యాలన్నారు. అనంతరం వంద మంది పేద వృద్ధులు, వికలాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ఎం. అలీ, ఎం.వెంకటేశ్వరరావు, నక్కా రాజేంద్ర, జుత్తుక చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



దుస్తులు అందిస్తున్న గిరజాల బాబు తదితరులు

జన్మభూమి సభలు విజయవంతం చేయండి

సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న జన్మభూమి సభలను విజయవంతం చేయాలని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం డివిజన్‌లోని తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు వేదికల్లో అధికారులు విధిగా పాల్గొని సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ సభల్లో ప్రజల ఫిర్యాదులపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు కృషి చేయాలన్నారు.

ప్రకటన

కడప జిల్లా, కడప, సంతకొవ్వూరు, తొండూర్, D.No.1-37 కాపురస్తులు దాసరి కొళ్ళాయిరెడ్డి గారి కుమారుడు దాసరి భీమారెడ్డి గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికిని తెలియజేయునది ఏమనగా, రాజమండ్రి నగర కాపురస్తులు మోతా హరినాథ్ గారి భార్య మోతా శారద గారు వారికి ఉండుకున్న ఆస్తి అనగా బొమ్మూరు గ్రామంలో R.S.No.50/1A భూమిలో Layout చేసిన ప్లాట్లలో ప్లాటు నెం. 4 మరియు 5లలోని తూర్పువైపు భాగం వెరశి 295 చ॥గజాలు ఖాళీ నివాస స్థలము క్రయ దస్తావేజు ద్వారా 1989 కొని ఉంటిరని, సదరు ఆస్తిని పైన తెలిపిన వారికి అమ్ముచూపగా వారు కొనుగోలుకు ఏర్పాటు చేసికొనుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్స్/ హక్కులు ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులలో క్రింద తెలిపిన అడ్రసు వార్కి, లిఖితపూర్వకముగా ఆధారములతో తెలియచేయవలసినదిగా యావన్మందికిని ఈ ప్రకటన పూర్వకముగా తెలియజేయుచున్నాను. సదరు గడువు లోపల ఏవిధమైన క్లెయిమ్స్ రానిఎడల సదరాస్తి నిర్వివాద నిష్పేచితమైనదని నా క్లయింటు తదుపరి చర్యలు తీసుకొనెదరు. గడువు దాటిన తరువాత వచ్చు క్లెయిమ్స్ నా క్లయింటుపై బైండు అవ్వవు.

సత్యవోలు శ్రీరామచంద్రమూర్తి
అడ్వకేట్
D.No. 78-14-16, శ్యామలానగర్, రాజమండ్రి-533 103
Cell: 94408 90852

రాజమండ్రి,
ది.4-1-2018.

విద్యుత్తు సమస్యపై ఉద్యమ బాట

కడియం, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలపై నర్సరీ రైతులు సంఘటితంగా ఉద్యమ బాట పట్టేందుకు నిర్ణయించారు. ఈ మేరకు భవిష్యత్తు కార్యాచరణపై గురువారం స్థానికంగా నర్సరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఉచిత విద్యుత్తు కోసం నర్సరీ రైతులు ఐక్యంగా పోరాడాలన్నారు. చంద్రబాబు నాయుడు పాదయాత్ర సమయంలో నర్సరీలకు ఉచిత విద్యుత్తు ఇస్తానని హామీ ఇచ్చారని, ఇప్పుడు విద్యుత్తు బకాయిల పేరుతో ఆ శాఖ అధికారులు కనెక్షన్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనిపై నర్సరీ రైతులు మార్గాని సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యుత్తు శాఖ మంత్రిని కలిసి సమస్యను వివరించామన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే విద్యుత్తు శాఖ అధికారులతో మాట్లాడి సమస్య తేలే వరకూ విద్యుత్తు కనెక్షన్లు తొలగించవద్దని ఆదేశాలు ఇవ్వడంతో తాత్కాలికంగా సమస్య తీరిందన్నారు. నర్సరీ రైతులందరూ అమరావతికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కొన్ని రోజులు ఎగుమతులు, అమ్మకాలు నిలిపి వేసి సమస్యను పరిష్కరించుకోవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో వైకాపా నేత గిరజాల వీర్రాజు (బాబు), కడియం నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లా చంటి, ఐఎన్ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం, ఆదిమూలం సాయిబాబా, తడాల చక్రవర్తి, ఈలి గోపాలం, తడాల వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎన్ఏ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం

రాజమహేంద్రవరం నగరం

చలనచిత్రాలు కుమారి: ఎంసీఎ, అనుశ్రీ సినిమాస్: ఒక్కక్షణం, రంభ: 2 కంట్రీస్, ఊర్వశి: మళ్లీరావా, మేనక: జుమాంజి, స్వామి: హలో, అశోక: అమె జాన్ అడ్వెంచర్, గీతాఅప్సర: ఎంసీఎ, శివజ్యోతి: ఇన్నీడి యన్, నాగదేవి: మరణశాసనం, సూర్యాప్యాలెస్: ఒక్కక్షణం, సూర్యమినీ: జుమాంజి, రాజా: గృహం.

స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: బహిరంగ మలమూత్ర విసర్జన రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కావాలని కోరుతూ ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులతో కలిసి కొంతమూరు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డా.అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటింటికీ తిరుగుతూ బహిరంగ మల మూత్ర విసర్జన ద్వారా కలిగే అనర్థాలను వివరించామన్నారు. ఈ ర్యాలీలో పి.ఎ.రాజబాబు, కె.నీలకంఠేశ్వరరావు, జి.వి.ఎస్. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ నగర అధ్యక్షుడిగా రమేష్

దానవాయిపేట: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ నగర అధ్యక్షుడిగా వైద్యుడు తిర్నాతి రమేష్ ఎన్నికైనట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సుధాకరరాజు ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం రాజమహేంద్రవరంలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గన్ని భాస్కరరావు, నగర వైద్యులు పాల్గొన్నారన్నారు.

'ప్రసంగాలకే పరిమితం'

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి- మాఊరు కార్యక్రమం కేవలం పార్టీ ప్రసంగాలకే పరిమితమవుతుందని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి మేడపాటి షర్మిళరెడ్డి ఓ ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. జన్మభూమి గ్రామసభల్లో కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అర్హులు ఏడాది కాలంగా ఎదురుచూస్తున్నా ప్రయోజనం లేదన్నారు. రేషన్‌కార్డులు కంటి తుడుపు చర్యగా పంపిణీ చేస్తున్నారన్నారు. ఇక సొంత గృహాల మంజూరు పేదలకు కలగానే మిగిలిందన్నారు. ప్రజాప్రతినిధులు తమ మాటల గారడీలను ప్రజల ముందు ప్రదర్శించేందుకు మాత్రమే సభలను వినియోగించుకుంటున్నారన్నారు.

సేవలు అభినందనీయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: విద్యుత్తు బ్లడ్ డోనర్స్ అండ్ వలంటరీ అసోసియేషన్ సేవలు అభినందనీయమని ఈపీడీసీఎల్ సీఎండీ హెచ్.వై.దొర అన్నారు. అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ డైరెక్టర్ బి.శేషుకుమార్, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిల్ ఎస్ఈలు వై.ఎస్.ఎన్.ప్రసాద్, సి.హెచ్.సత్యనారాయణరెడ్డి, ఏఈటీ చైతన్యవర్మ, అసోసియేషన్ అధ్యక్షుడు జి.శ్యాంబాబు, ఉపాధ్యక్షుడు పి.రామారెడ్డి, కార్యదర్శి డి.శ్రీధర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిజర్వేషన్ వివరాలు



దానవాయిపేట: జిల్లా మీదుగా బెంగళూరు, హైదరాబాదుకు వెళ్లే బస్సుల్లో రిజర్వేషన్ చేసుకోవడానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆర్టీసీ జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్‌వీఎస్. నాగేశ్వరరావు తెలిపారు. ప్రయాణికులు ఆన్‌లైన్, అడ్వాన్స్ టిక్కెట్ బుకింగ్, సంబంధిత రిజర్వేషన్ కౌంటర్లలో టిక్కెట్లు తీసుకోవచ్చని సూచించారు.

రూటు	5వ తేదీ	6వ తేదీ	7వ తేదీ	8వ తేదీ
బెంగళూరు ఏసీ	63	72	70	87
హైదరాబాద్ ఏసీ	196	221	202	275
హైదరాబాద్ నాన్‌ఏసీ	876	904	856	973

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

✧ 'జన్మభూమి' సభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ పేర్కొన్నారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం 23, 24, 25, 29, 30, 31, 32, 33 డివిజన్లలో సభలు నిర్వహించారు. సబ్‌కలెక్టర్‌తోపాటు, కమిషనర్ విజయ్‌రామరాజు, మేయర్ పంతం రజనీశేషసాయి, గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా పథకాల కోసం దరఖాస్తు చేసుకునే వారంతా సంబంధిత అర్హత పత్రాలను జత చేయాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రణాళికాబద్ధంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. గడిచిన మూడున్నరేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరేందుకు సహకరించాలని కోరారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు యిన్నమూరి రాంబాబు, రాజ్‌కుమార్, కురగంటి ఈశ్వరి, కె.అనురాధ, మెర్సీప్రియ, నూకరత్నం, ద్వారా పార్వతి సుందరి, గాదిరెడ్డి నరసింహారావుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



అన్నపూర్ణమ్మపేట సభలో నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు



వేదికపై సంక్రాంతి సరుకులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

31వ డివిజన్‌లో నిరసన..

31వ డివిజన్ అన్నపూర్ణమ్మపేటలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పింఛన్ల కోసం స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కొంత గందరగోళం నెలకొంది. అప్పటికే అధికారులు వెనుదిరగడంతో స్థానికులు వారిని నిలదీశారు. అక్కడున్న అధికార పార్టీ నాయకుడికి చెందిన మద్దతుదారులు వారిపై ప్రతిఘటించారు. దీంతో వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి నిలువరించే ప్రయత్నం చేశారు. అలాగే డివిజన్‌లో దీర్ఘకాలిక సమస్యలపై ప్లకార్డులు ప్రదర్శించి స్థానికులు నిరసన వ్యక్తం చేశారు.

జన్మభూమి సభలు విజయవంతం చేయండి

సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న జన్మభూమి సభలను విజయవంతం చేయాలని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం డివిజన్‌లోని తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు వేదికల్లో అధికారులు విధిగా పాల్గొని సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ సభల్లో ప్రజల ఫిర్యాదులపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు కృషి చేయాలన్నారు.

పౌర స్పందనలో భాగస్వాములు కావాలి

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పౌర స్పందనకు ప్రజలు సహకారం అందించాలని కమిషనర్ విజయ్‌రామరాజు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పౌర స్పందనకు ప్రాధాన్యం కల్పించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా నగరంలోని పౌరులు 'డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు ఎస్‌డబ్ల్యుఎస్ఎస్‌హెచ్‌ఎస్‌యుఆర్‌విఇకెహెచ్ఎన్ 2018 ఓఆర్‌జీ' వెబ్‌సైట్‌ను క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాల్సి ఉందన్నారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ 18 పౌర స్పందన ప్రశ్నాపత్రం వస్తుందని, దానికి సమాధానాలు సంతృప్తికరంగా పూరిస్తే మంచి మార్కులు వస్తాయన్నారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది పౌర స్పందన విషయంపై స్థానికులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత వివరాలు నమోదు చేశాక వచ్చే ప్రశ్నాపత్రంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాల్సి ఉందన్నారు. గూగుల్‌లో ఇందుకు సంబంధించిన యాప్‌ను దిగుమతి చేసుకోవాల్సి ఉందన్నారు.

పారిశుద్ధ్యంపై విద్యార్థుల ప్రదర్శనలు

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం ఆనం కళాకేంద్రంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బహిరంగ మల విసర్జన వల్ల కలిగే అనర్థాలపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్‌కే డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక నృత్య కార్యక్రమం నిర్వహించారు. ఓల్డ్ టౌన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే నష్టాలు, చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల కలిగే లాభాలను విద్యార్థులు ప్రదర్శన రూపంలో వివరించారు. అల్లు రామలింగయ్య హోమియో కళాశాల విద్యార్థులు వై-జంక్షన్ నుంచి ఆనం కళాకేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. నగరపాలక సంస్థ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో చెంబుకు శవయాత్ర చేపట్టారు. ఆరోగ్యాధికారి డాక్టర్ ఎంవీఆర్ మూర్తి నేతృత్వంలో ఈ ప్రదర్శన సాగింది.

వైకాపా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా రాఘవులు

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: వైకాపా నగర దివ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా దొడ్డ రాఘవులు నియమితులయ్యారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పార్టీ కోఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పథకంలో భాగంగా దివ్యాంగులకు రూ. 2 వేల పింఛను ప్రకటించారన్నారు. ప్రోత్సాహక రుణాలు బ్యాంకర్ల సహాయంతో అందించే విధంగా కార్యాచరణ రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిళరెడ్డి, పార్టీ నాయకులు మార్తి లక్ష్మి, పెంకే సురేష్, సాగర్, వాకచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అనుమానాస్పద వ్యక్తులను విచారిస్తున్న డీఎస్పీ మనోహర్

రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

రాజమహేంద్రవరం నేరవార్తలు: రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో ప్రభుత్వ రైల్వే డీఎస్పీ ఎస్.మనోహర్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్లాట్‌ఫామ్‌లపై అనుమానాస్పదంగా తిరుగుతున్న, టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. ప్రయాణికుల లగేజీలు, పార్సిల్స్ తనిఖీ చేశారు. రైళ్లలో ఫుట్‌బోర్డులపై ప్రయాణం చేస్తున్న వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనుమానాస్పద వ్యక్తులను స్టేషన్‌కు తరలించి వారి పూర్తి వివరాలు నమోదు చేసుకుని వారి రక్త సంబంధికులకు ఫోన్‌చేసి నిర్ధారించుకుని వ్యక్తిగత పూచీకత్తుపై విడిచిపెట్టారు. ఈ తనిఖీల్లో కె.మావుళ్లు, ఏఆర్ఎస్సై సత్యనారాయణ, ఆర్పీఎఫ్ ఏఎస్సై రాజారావు సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గణిత ప్రదర్శన

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: కోరుకొండ రోడ్డులో గల ప్రతిభా ఎడ్యుకేర్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శన ఆకట్టుకుంది. స్థానిక మౌనిక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో గణిత శాస్త్రంలో ప్రయోగాలు, సులువైన సూత్రాలు తదితర వాటిని వివరించారు. 'పై' విలువ, వర్గసమీకరణ సాధన తదితర అంశాలను విశదీకరించారు. లాజిక్ ప్లే అనే అంశంలో భాగంగా విద్యార్థులతో తార్కిక జ్ఞానాన్ని ఇనుమడింపజేసే విధానాలు ప్రదర్శించారు. గణితంలో స్ఫూర్తి ప్రదాత శ్రీనివాస రామానుజం జీవిత చరిత్రను చిత్రపటాలతో తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ ప్రతిభ మూర్తి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో వివిధ అంశాలను తెలుసుకుంటున్న విద్యార్థినులు

రాజమహేంద్రవరం నగరం

నిరుపేదలకు అన్నదానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఆర్యాపురంలోని సత్య నారాయణస్వామి ఆలయంలో గురువారం ఉదయం బండారు అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు.

నిన్నటి రైతుబజారు ధరలు

దానవాయిపేట: టమాట: 10, తెల్లవంకాయలు: 14, నల్లవంకాయలు: 12, గులాబీవంకాయలు: 12, దొమ్మేరు వంకాయలు: 16, బెండకాయలు: 28, పచ్చిమిర్చి: 22, కాకరకాయలు 26, బీరకాయలు: 36, క్యాబేజి 15, క్యారెట్: 27 నుంచి 38, దొండకాయలు: 27, బంగాళాదుంపలు: 10, ఉల్లిపాయలు: 36 నుండి 40, గోరుచిక్కుళ్లు 26, చిక్కుళ్లు: 26, బీట్‌రూట్ 25, అల్లం: 34.

చెత్త ఎత్తండి బాబూ!



దానవాయిపేటలో...

దానవాయిపేట తితిదే కల్యాణ మండపం రోడ్డులోని సెయింట్ పీటర్ చర్చి వద్ద డ్రైనేజీలు పూర్తిగా చెత్తతో పేరుకుపోయాయి. దీనివల్ల చాలా దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

- పంపినవారు: సతీష్, స్థానికుడు

వికాస్‌నగర్‌లో...



జేఎన్‌రోడ్డు వద్దగల వికాస్‌నగర్‌లోని రవీంద్ర భారతి పాఠశాల వద్ద డ్రైనేజీలను చాలా రోజులుగా శుభ్రం చేయడం లేదు. సంబంధిత అధికారులు చొరవ చూపి కాలువలోని పూడికలను తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

- పంపినవారు: రాజేశ్వరరావు, స్థానికుడు

లలితానగర్‌లో ...

లలితానగర్ బోధి పాఠశాల వద్ద వీధి కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉంటుంది. వాటివల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు స్పందించి శునకాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

- పంపినవారు: రాంబాబు, స్థానికుడు.



అయ్యప్పనగర్‌లో ...



తాడితోట వద్దగల అయ్యప్పనగ రోడ్డులో చెత్తను తొలగించి రెండు రోజులవుతుంది. మళ్లీ పేరుకుపోయింది. పారిశుధ్య సిబ్బంది ఈ చెత్తను తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- పంపినవారు: శ్రీనివాస్, స్థానికుడు

సమాధానం: వెంటనే పారిశుధ్య సిబ్బందిని పంపించి మురుగు కాలువల్లోని, రోడ్లపై ఉన్న చెత్తను శుభ్రం చేయిస్తాం. కుక్కల నివారణకు తగు చర్యలు తీసుకుంటాం.

-డాక్టర్ ఎం.వి.ఆర్.మూర్తి, నగరపాలక సంస్థ ఎంహెచ్‌వో

న్యూస్‌టుడే, దానవాయిపేట

వాట్సాప్ నంబర్లు:
80086 22144
79950 67051

మురుగు కదలదు... సమస్య తీరదు

❏ ఆల్కాట్‌తోట వాసులకు తప్పని ఇక్కట్లు

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి. దీనికి సమీపంలో పలు వ్యాపార సముదాయాలు, కల్యాణ మండపాలు, బ్యాంకులు, నివాసగృహాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో అయిదుబళ్ల మార్కెట్ నుంచి ఐఎల్‌టీడీ వరకు ఉన్న మురుగు కాలువ పరిస్థితిపై అధికారులకు ఎన్నో వినతులు ఇచ్చారు. అయినా వారు స్పందించలేదని స్థానికులు వాపోతున్నారు. రాజమహేంద్రవరం ఆల్కాట్‌తోటలోని రైల్వే నివాసగృహ సముదాయాల ప్రహరీకి ఆనుకుని దివ్యజ్ఞాన సమాజం వైపుగా ఐఎల్‌టీడీ వరకు గతంలో ప్రధాన మురుగు కాలువ ఉండేది. దానిని సరిగా శుభ్రం చేయకపోవడంతో క్రమంగా మధ్యలో కొన్ని చోట్ల మూసుకుపోయింది. దుర్వాసన భరించలేక చిరు వ్యాపారులు కాలువను మూసివేశారు. మిగిలిన ప్రాంతంలో మురుగునీరు ముందుకు కదలకపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో అధికారులు వచ్చినప్పుడు పరిశీలించి పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



కాలువ దుస్థితి


చాలా ఇబ్బంది పడుతున్నాం



గతంలో ఇక్కడ కాలువ ఉండేది. క్రమంగా కనుమరుగు కావడంతో సమీపంలోని కల్యాణ మండపాలు, దుకాణాల నుంచి వ్యర్థాలను ఉన్న కాలువలోకి వదిలి వేయడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. ఇప్పటికే పలుమార్లు అధికారులను ఈ విషయంపై వినతిపత్రం అందజేశాం. అయినా ఫలితం లేదు.

-సి.హెచ్.సత్యనారాయణ, స్థానికుడు


పరిష్కారం చూపాలి



ప్రస్తుతం జన్మభూమి సభలు జరుగుతున్న నేపథ్యంలోనైనా ఈ సమస్యపై అధికారులు స్పందించాలి. మురుగు ముందుకు కదలక పోవడంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. భరించలేకపోతున్నాం. వర్షాలు పడినప్పుడు పరిస్థితి మరీ అధ్వానంగా ఉంటోంది. తక్షణమే పరిష్కారం చూపాలి.

- డాక్టర్ పీడీ.చంద్రశేఖర్, స్థానికులు

కాలువ నిర్మాణం చేపడతాం



క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసినప్పుడు ఈ సమస్య మా దృష్టికి వచ్చింది. ఈ కాలువ పూడిక తీసినా ఉపయోగంలోకి వచ్చే పరిస్థితి లేదు. అందువల్ల నూతనంగా కాలువ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. ఆమోదం లభించిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. అప్పటి వరకు స్థానికులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటాం.

-డాక్టర్ ఎం.వి.ఆర్.మూర్తి, ఆరోగ్య అధికారి, రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ

స్వచ్ఛతపై అవగాహన

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పీవో శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బహిరంగ మలవిసర్జన విడనాడాలని, సొంత మరుగుదొడ్లను నిర్మించుకోవాలనే నినాదాలతో ప్రజలను చైతన్య పరుస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. రైల్వేస్టేషన్ రోడ్డులో గల కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ రైల్వే స్టేషన్, గోదావరి గట్టు, కోటిపల్లిబస్టాండ్ మీదుగా తిరిగి కళాశాలకు చేరుకుంది. ప్రిన్సిపల్ కొత్తపల్లి వీర్రాజు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో-2 సుధారాణి, నరసింహం, సుజాత, శ్రీనివాసరావు, రమణ, అరుణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: స్థానిక రాజమహేంద్రి మహిళా కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి, ప్రిన్సిపల్ నాళం రజని పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో రంగవల్లుల పోటీలు, గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, పాలపొంగలి, భోగి మంటలు తదితర సంబరాల్లో విద్యార్థినులు సంప్రదాయ వస్త్రాలతో హాజరై సందడి చేశారు.

గోదావరిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



గోదావరిలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటనపై 3వ పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పుష్కరఘాట్ వద్ద నదిలో మృతదేహం తేలియాడుతుండడాన్ని అక్కడికి స్నానానికి వచ్చినవారు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. 3వ పట్టణ హెడ్‌కానిస్టేబుల్ కె.కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. అనుమానాస్పద స్థితి మృతిగా కేసు నమోదు చేశారు. మరణించిన వ్యక్తి సుమారు 55 ఏళ్లు వయసు కలిగి తెల్లని ఛాయలో ఉన్నాడు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాలకు చెందినవాడై ఉంటాడని భావిస్తున్నారు. వివరాలు తెలిసిన వారు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

కారు ఢీకొని మరొకరు..



కారు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి దుర్మణం పాలైన సంఘటనపై ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఎస్సై కె.వెంకన్న వివరాలు తెలిపారు. గురువారం రాత్రి 7 గంటల సమయంలో నగరంలోని ఆర్టీవో కార్యాలయం ఎదుట రోడ్డుపై నడిచి వెళుతున్న సుమారు 65 ఏళ్ల వయసుగల వ్యక్తిని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడు తీవ్ర గాయాలపాలై దుర్మరణం చెందాడు. అతడిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అతడు కొంతకాలంగా స్థానికంగా తిరుగుతున్నాడని పోలీసులు చెబుతున్నారు. అతడి వివరాలు తెలిసిన వారు సమాచారం అందించాలని కోరారు.

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నేరవార్తలు



విద్యార్థులను అభినందిస్తున్న ఆర్ఐవో వెంకటేశ్వరరావు తదితరులు

క్రికెట్ పోటీల్లో విజేతలకు అభినందన

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: కాకినాడలోని రంగరాయ కళాశాల మైదానంలో ఇటీవల 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ కప్ ఫైనల్ పోటీల్లో విజేతగా నిలిచిన రాజమహేంద్రవరం శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులను ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐవో వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ మేరకు గురువారం ఐఆర్‌వో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విజేతలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ జనార్దన్, ఏవో సరోజిని, ఏజీఎం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



నిర్లక్ష్యానికి నిలువుటద్దం

స్వచ్ఛత మాటెలా ఉన్నా నగరానికి మురుగు బెడద తప్పడం లేదు. కాలువల నిర్మాణం అస్తవ్యస్తంగా ఉండడంతో స్టేడియం రోడ్డు కూడలిలో మురుగునీరు పోటెత్తింది. వాహన చోదకులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందిపడ్డారు.

–ఈనాడు, రాజమహేంద్రవరం

రాజానగరం

ఎరువుల దుకాణాల బంద్

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాలు గురువారం బంద్ పాటించాయి. మండల వ్యవసాయాధికారి వైఖరికి నిరసనగా దుకాణాల డీలర్లు ఆందోళనకు దిగారు. గురువారం సాయంత్రం సమావేశమైన డీలర్లు తమ సమస్య పరిష్కారమయ్యే వరకు నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ దుకాణాల రెన్యువల్‌కు వెళ్లిన డీలర్లపై మండల వ్యవసాయాధికారి అసభ్యకరంగా ప్రవర్తించారని, ఇందుకు నిరసనగా నిరవధిక బంద్ పాటించేందుకు నిర్ణయించుకున్నామన్నారు. వేంకటేశ్వర, శ్రీదేవి, పద్మ, శ్రీనరసింహ, కేపీఆర్, పవన్, హరి, రేవతి, గ్రోమోర్, లక్ష్మీగణేష్, శ్రీనివాస తదితర ఏజెన్సీల డీలర్లు సమావేశంలో పాల్గొన్నారు.

అనధికారిక ఇంగ్లిషు మందుల స్వాధీనం

కోరుకొండ, న్యూస్‌టుడే: అనధికారికంగా నిల్వ ఉంచిన సుమారు రూ.1.50 లక్షల విలువైన ఇంగ్లిషు మందులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజమహేంద్రవరం గ్రామీణం ఔషధ తనిఖీ అధికారిణి వి.అభిప్రియ, అర్బన్ ఔషధ తనిఖీ అధికారి బి.గోపాలకృష్ణ గురువారం కోరుకొండలోని ఒక వ్యక్తి ఇంట్లో దాడులు నిర్వహించారు. అక్కడ సుమారు రూ.1.50 లక్షల విలువ చేసే 71 రకాల ఇంగ్లిషు మందులను స్వాధీనం చేసుకుని కోర్టుకు అప్పగించారు. ఔషధ నియంత్రణ పరిపాలన సహాయ సంచాలకుడు టి.శ్రీరామమూర్తి ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించి, కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

శాసనసభ్యుడి సంతాపం

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండలంలోని సింగవరం మాజీ సర్పంచి ముత్యం రామారావు భార్య లక్ష్మీ నరసింహమ్మ(60) మృతి చెందడంతో శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ గురువారం సాయంత్రం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. లంకూరుకు చెందిన వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగి యర్రా సుబ్బారాయుడు తల్లి గంగాయమ్మ(89) మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను కలిసి తన సంతాపాన్ని తెలిపారు. శాసనసభ్యుడితోపాటు నియోజకవర్గ వ్యవహారాల బాధ్యుడు గద్దే వెంకటకృష్ణ, పెందుర్తి అచ్యుతరామారావు తదితరులు ఉన్నారు.

తొర్రిగెడ్డ నుంచి సాగునీటి విడుదల

సీతానగరం, న్యూస్‌టుడే: ఏటిపట్టున మొక్కజొన్న పంటకు అవసరమైన సాగునీటిని పూర్తిస్థాయిలో వదిలేందుకు చర్యలు తీసుకున్నామని ధవళేశ్వరం జలవనరుల శాఖ కార్యనిర్వహణాధికారి వేలూరి శ్రీనివాసరావు తెలిపారు. సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నంలో గురువారం ఉదయం ఆయన మాట్లాడారు. తొర్రిగెడ్డ ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు సవ్యంగా రాకపోవడం, మొక్కజొన్న రైతుల అవస్థలపై 'మోడువారుతున్న మొక్కజొన్న' అనే శీర్షికన 'ఈనాడు' తీసుకొచ్చిన కథనంపై అటు ప్రజాప్రతినిధుల్లోనూ ఇటు అధికారుల్లోనూ కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో పథకం కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ 24 గంటల పాటు ఒక మోటారు ద్వారా 120 క్యూసెక్కుల నీటిని, మరో మోటారు ద్వారా 12 గంటలపాటు మరో 120 క్యూసెక్కుల నీటిని అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. తొర్రిగెడ్డ ఎత్తిపోతల పథకం వద్ద మరో ఆపరేటర్ అవసరం కావడంతో రాజానగరం శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ ఆదేశాలతో చాగల్నాడు నుంచి తాత్కాలికంగా సిబ్బందిని తీసుకొచ్చి నియమించామన్నారు. ఇక నుంచి రాత్రి సమయంలో ఎత్తిపోతల నుంచి పంపులు తిరిగేందుకు ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు.

ఓడీఎఫ్‌పై విద్యార్థుల ర్యాలీ

కోరుకొండ, న్యూస్‌టుడే: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా బహిరంగ మలవిసర్జ రహిత సమాజంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి టి.కుశలవదొర ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు స్వచ్ఛాంధ్రప్రదేశ్ - ఓడీఎఫ్ అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అందరికీ ఆరోగ్యం- అందరిదీ బాధ్యత, చెత్త వేయకు - పాపం చేయకు తదితర నినాదాలతో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు. మండలంలోని 52 పాఠశాలలకు చెందిన సుమారు 7 వేల మంది విద్యార్థులు ఈ ర్యాలీల్లో పాల్గొన్నారు. మండల విద్యాశాఖాధికారి టి.కుశలవదొర మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన రహిత సమాజానికి అందరూ కృషి చేయాలన్నారు. స్థానిక ప్రభుత్వ రాజబాబు జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రధాన రహదారులగుండా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.రామన్నదొర, ఆయా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

చలనచిత్రాలు

కోరుకొండ: **శ్రీరామకృష్ణ:** అదిరింది, **రాజమహేంద్రవరం: కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2 కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** అమెజాన్ అడ్వేంచర్, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** ఇంచీడియస్, **నాగదేవి:** మరణశాసనం, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జుమాంజి, **రాజా:** గృహం

జన్మభూమి కమిటీలు
సంక్షేమ పథకాల వారధులు
శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్



నాగంపల్లి జన్మభూమి కార్యక్రమంలో పిల్లలకు బహుమతులు అందించిన శాసనసభ్యుడు

సీతానగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించే వారధిలా జన్మభూమి కమిటీలు పనిచేస్తున్నాయని దీని వల్ల అధికారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయికు వెళ్లి విచారణ నిర్వహించుకునేందుకు వీలు కలిగిందని శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ అన్నారు. సీతానగరం మండలంలోని సీతానగరం, రఘుదేవపురం, నాగంపల్లి, కూనవరం పంచాయతీల్లో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పక్కాగృహం కావాలంటే రూ.70 వేలు మంజూరు చేసేవారని అందులో రూ.25 వేలు మాత్రమే ప్రభుత్వ రాయితీ అన్నారు. మిగతాది అప్పుగా చూపించి వాయిదాలు చెల్లించకపోతే ఇళ్లకు తాళాలు వేసే పరిస్థితులు ఉండేవన్నారు. ప్రస్తుతం పునాది పూర్తిచేసుకుని ఇళ్లు కావాలని వచ్చేవారికి రూ.1.50 లక్షల రాయితీతో పక్కాగృహం అందిస్తున్నామన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు ఇస్తున్నామన్నారు. సామాజిక ఆరోగ్య అధికారి రాధాకృష్ణతో పీహెచ్‌సీలో ఇచ్చే సేవలపై చదివి వినిపించారు.

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ఏలేరుకు వరం

ఏలేరు ఆయకట్టుకు సాగునీరు కొరత తీర్చడంతోపాటు విశాఖనగర వాసులకు తాగునీరు ఇచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పురుషోత్తపట్నం ఎత్తిపోతలను తీసుకురావడం ఆయన జలదీక్షకు నిదర్శనమని శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ కొనియాడారు. కూనవరంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూములిచ్చిన రైతులకు ప్రకటించిన పరిహారం కూడా సకాలంలో ఇవ్వడంతో వారంతా ప్రత్యామ్నాయంగా జీవనోపాధులు పెంచుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్టూరి శారద, జడ్పీటీసీ సభ్యురాలు కాండ్రు త్రివేణి, సర్పంచులు అడపా గణేశ్వరరావు, పసలపూడి పాప, ప్రత్యేక కలెక్టర్ శ్రీరామచంద్రమూర్తి, ఎంపీడీవో దబ్బాడ శ్రీనివాసరావు, తహసీల్దారు కనకం చంద్రశేఖరరావు, ఏడీఏ డీవీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తోకాడలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

శ్రీకృష్ణపట్నం(రాజానగరం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. మండలంలోని శ్రీకృష్ణపట్నం గ్రామంలో గురువారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమాల ద్వారా ఇప్పటికే గ్రామాల్లో చాలా వరకు సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్ని వినిపించారు. అనంతరం వ్యవసాయశాఖ, పంచాయితీరాజ్, పశుసంవర్ధకశాఖ, విద్యాశాఖ, ఉపాధి హామీ పథకం, గృహనిర్మాణ తదితర శాఖల ద్వారా సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సమావేశంలో సర్పంచి దేనేటి వెంకటలక్ష్మి, తెదేపా నాయకులు బచ్చు ప్రసాద్, బత్తుల త్రిమూర్తులు, బత్తుల నాగేశ్వరరావు, కొల్లం బాపిరాజు, కొట్టి రాజు, మార్గాని ఆదినారాయణ, దొడ్డా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి నిర్వహణపై శాసనసభ్యుడి ఫిర్యాదు

కోరుకొండ: మండలంలోని దోసకాయలపల్లి గ్రామంలో జన్మభూమి నిర్వహణపై శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో జన్మభూమికి ఏర్పాట్లు చేయకపోవడంతో పాటు సమయాన్ని పాటించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశ్వారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన అధికారులు లేకపోవడాన్ని గుర్తించారు. ఈ విషయంపై రాజమహేంద్రవరం సబ్ కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టరు స్పందించి ఈవోపీఆర్డీకి తెలియజేస్తూ గ్రామ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ విషయంపై శాసనసభ్యుడు మాట్లాడుతూ జన్మభూమి ప్రారంభించాల్సిన సమయానికి అరగంట ఆలస్యంగా తాను వెళ్లానని, అయినా అక్కడ కనీసం ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు, వినేందుకు అధికారులు లేకపోవడమే కాకుండా, కనీస ఏర్పాట్లు కూడా చేయలేదన్నారు. అధికారులు సక్రమంగా పనిచేయకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సబ్‌కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రాజానగరం గ్రామీణం: మండలంలోని తోకాడ, రాజానగరం, ముక్కినాడ గ్రామాల్లో గురువారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చదివి, అనంతరం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాజానగరంలో మండల తెదేపా నాయకుడు బచ్చు ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తోందన్నారు. ఇంకా అందని వారెవరైనా ఉంటే అర్జీలు ఇస్తే పరిశీలిస్తామన్నారు.

❒ తోకాడలో జరిగిన జన్మభూమి కారక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో ఉమామహేశ్వరావు, తహసీల్దారు అనంతలక్ష్మీసత్యవతీదేవి, డిప్యూటీ తహసీల్దారు రామకృష్ణ, విద్యుత్తు శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఏఈ నగేష్, సీడీపీవో సుశీలకుమారి, పశుసంవర్ధక శాఖ ఏడీఈ వెంకటేశ్వరరావు, ఉపాధిహామీ ఏపీవో వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి కె.సూర్యరమేష్, సీడీపీవో వై.సుశీలాకుమారి, వెలుగు ఏపీఎం జయంతిరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవికుమార్, తెదేపా నేతలు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చిత్రం

స్కేటింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నామవరం(రాజానగరం), న్యూస్‌టుడే: జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలలో భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించారని ఆ పాఠశాల ఛైర్మన్ చెఱుకువాడ శ్రీరంగనాథరాజు, డైరెక్టర్ శేషగిరిరావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2017 డిసెంబర్ 27వ తేదీ నుండి 29 వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో రోలర్ రిలే స్కేటింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో భారతీయ విద్యా భవన్స్‌కు చెందిన మోహన్‌సాయి(9వ తరగతి) విద్యార్థి 300 మీటర్ల విభాగంలో రజతపతకం, 500 మీటర్ల విభాగంలో బంగారు పతకం, 1000 మీటర్ల విభాగంలో రజత పతకం, స్కేటింగ్, రిలే విభాగంలో రజత పతకాలు సాధించారని తెలిపారు.. అలాగే ఎస్.హర్షవర్ధన్ (9వ తరగతి), మొహ్మగ్ దేలా(6వ తరగతి), తనుష్ 4వ తరగతి విద్యార్థులు వివిధ విభాగాలలో బంగారు, రజత, తామ్ర పతకాలు సాధించారని వివరించారు.. ఈ సందర్భంగా డైరెక్టర్ బి.వి.శేషగిరిరావు, ప్రిన్సిపల్ ఉషాకుమారి, అధ్యాపకులు, స్కేటింగ్ కోచ్ కె.లక్ష్మణ్, విద్యార్థులను అభినందించారు.



సాధించిన పతకాలతో విద్యార్థులు

పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కూనవరం(సీతానగరం), న్యూస్‌టుడే: న్యాయస్థానం ఆదేశాలతో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందేలు వేసే వారిపై కఠినచర్యలు తీసుకునేలా జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశామని ఎస్ఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. సీతానగరం మండలంలోని కూనవరంలో తహసీల్దారు కనకం చంద్రశేఖరరావుతో కలిసి అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేలా స్థానికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇప్పటికే పందేలు నిర్వహించేవారిని గుర్తించామన్నారు. గతంలో కోళ్లకు కత్తులు కట్టినవారిని గుర్తించి, బైండోవర్ కేసులు పెట్టామన్నారు. కోడి పందేల కంటే గుండాట, జూదం, మద్యం దుకాణాల వద్ద ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని పలువురు పోలీసులకు విన్నవించారు. అందుకే పందేలే లేకుండా చేస్తే ఇవన్నీ ఉండవని తహసీల్దారు చంద్రశేఖరరావు పేర్కొన్నారు. ఎక్కడైనా పందేలు వేసినా గుండాట బోర్డులు పెట్టినా తమకు సమాచారం అందించాలని ఎస్ఐ తన చరవాణి నంబరు 94409 04832 అందించారు. సమాచారం ఇచ్చినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

రాజానగరం

జన్మభూమి సభలు విజయవంతం చేయండి
సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న జన్మభూమి సభలను విజయవంతం చేయాలని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం డివిజన్‌లోని తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు వేదికల్లో అధికారులు విధిగా పాల్గొని సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ సభల్లో ప్రజల ఫిర్యాదులపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయలు మెరుగుపర్చేందుకు కృషి చేయాలన్నారు.

విద్యార్థులకు స్టీలు కంచాల పంపిణీ

రాజానగరం, న్యూస్‌టుడే: గోదావరి ఇంజినీరింగ్ కళాశాలలోని ఎంసీఏ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు సమకూర్చిన 100 స్టీలు కంచాలను పాలచర్లలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యవర్గసభ్యుడు గంగిశెట్టి సోమేశ్వరరావు, గైట్ ఎంసీఏ విభాగాధిపతి ఆర్.తమిళ్‌కోడి విద్యార్థులకు కంచాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలచర్ల గ్రామ ప్రముఖులు తమ్మన సూర్యచంద్రరావు, నాళం రోశయ్య, కె.సత్తిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిజర్వేషన్ వివరాలు



దానవాయిపేట: జిల్లా మీదుగా బెంగళూరు, హైదరాబాదుకు వెళ్లే బస్సుల్లో రిజర్వేషన్ చేసుకోవడానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆర్టీసీ జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్‌వీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. ప్రయాణికులు ఆన్‌లైన్, అడ్వాన్స్ టికెట్లు బుకింగ్, సంబంధిత రిజర్వేషన్ కౌంటర్‌లలో టికెట్లు తీసుకోవచ్చని సూచించారు.

రూటు	5వ తేదీ	6వ తేదీ	7వ తేదీ	8వ తేదీ
బెంగళూరు ఏసీ	63	72	70	87
హైదరాబాద్ ఏసీ	196	221	202	275
హైదరాబాద్‌నాన్‌ఏసీ	876	904	856	973

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే...
మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.



వాట్సాప్ నంబర్లు:
రాజానగరం - 91775 06086
కోరుకొండ - 80085 74213
సీతానగరం - 80085 74215

నేటి జన్మభూమి గ్రామసభలు

కోరుకొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరగనుందని మండల అభివృద్ధి అధికారి ఇ.మహేశ్వరరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు కాపవరం, జగన్నాథపురం, మధ్యాహ్నం 2 గంటలకు మునగాల, బుచ్చెంపేటలో గ్రామసభలు జరగనున్నాయని తెలిపారు. ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం.. సాంకేతిక పథం

✦ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు - ఇంటింటా సర్వే
✦ పెరగనున్న జవాబుదారీతనం



సీతానగరంలో ఇంటింటా సర్వే చేపట్టిన అంగన్‌వాడీ సిబ్బంది

న్యూస్‌టుడే, సీతానగరం

ప్రభుత్వ పనులు సులభతరంగా పూర్తిచేయడంతోపాటు, పారదర్శకత ఉండేందుకు సర్కారు అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగిస్తోంది. ఇందులో భాగంగానే ఐసీడీఎస్‌లో కూడా స్మార్ట్‌ఫోన్‌తోనే వ్యవహారాలన్నీ చక్కబెట్టేలా అందరికీ చరవాణిలు అందించారు. ఇప్పటికే వివిధ శాఖల్లో క్షేత్రస్థాయిలో జరిగే పనులను ఎప్పుటికప్పుడు సీఎం తన కోర్‌డ్యాష్ బోర్డు నుంచే పర్యవేక్షిస్తున్నారు. స్త్రీశిశు సంక్షేమశాఖలో మార్పులు తీసుకొచ్చేందుకు అంగన్‌వాడీలకు చరవాణిలు అందించారు. ఇక నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే అన్ని వ్యవహారాలు ఆన్‌లైన్ కానున్నాయి.

512 కేంద్రాలకు చరవాణిలు

రాజానగరం, కోరుకొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 512 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల కార్యకర్తలంతా ఇప్పటి వరకు దస్త్రాలపైనే రాతలు రాసి నివేదికలు ఇచ్చేవారు. ఉన్నతాధికారులు వాటినే ప్రామాణికంగా తీసుకునే పరిస్థితులు ఉండేవి. ఇక నుంచి వీరికిచ్చిన స్మార్ట్ ఫోన్ ద్వారానే పిల్లల హాజరు నుంచి గర్భిణుల పోషకాహారం, బాలింతల, శిశువుల సమగ్ర సమాచారం అప్‌లోడ్ చేయాలి. కార్యకర్తలు తమ పరిధిలో సర్వే చేసి గర్భిణులను, బాలింతలను గుర్తించాలి. పిల్లలకు అందించే పోషకాహారం నివేదిక కూడా ఆన్‌లైన్ అవుతోంది. అంగన్‌వాడీలకు ఇచ్చిన స్మార్ట్‌ఫోన్‌లకు ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తోంది. 'కామన్ అప్లికేషన్' సాఫ్ట్‌వేర్‌తో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



స్మార్ట్‌ఫోన్‌లో ఇచ్చిన యాప్

ఇక మొక్కుబడికి చెల్లు

అంగన్‌వాడీ కేంద్రాలను ఉదయం ఏదో సమయంలో తెరిచి మధ్యాహ్నం నుంచి మూసివేయడం పర్యవేక్షణకు ఎవరైనా వస్తే ఇప్పుడే పిల్లలు ఇంటికెళ్లిపోయారని సమాధానాలు చెప్పేందుకు వీలు లేదు. ఉదయం స్మార్ట్‌ఫోన్ ద్వారానే పిల్లల హాజరు తదితర వివరాలు నమోదు చేయాలి. ఫోన్ తీసుకుని పరిశీలించినా కేంద్రంలో జరిగే సేవలు తెలుస్తాయి. గర్భిణులు ఎంత మంది కేంద్రానికి వచ్చి పోషకాహారం తీసుకెళ్లారో తెలుసుకోవచ్చు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యకర్తలు గర్భిణులకు, పిల్లలకు అందించిన వైద్యసేవలు నమోదవుతాయి. కేంద్రాల్లో నిల్వ ఉంచిన పప్పు, బియ్యం, కోడిగుడ్లు తదితరవాటి గురించి తెలుసుకోవచ్చు. ఆటపాటలతో కూడిన బోధన ఎలా సాగుతుందో అధికారులు తెలుసుకోవచ్చు. కేంద్రాల్లో ఉండే ఇబ్బందులను దృశ్యశ్రవణం ద్వారా పరిశీలించవచ్చు. పోషకాహార లోపం ఉన్నవారిని గుర్తించడం తేలికవుతుంది. జవాబుదారీతనం పెరుగుతుంది. పిల్లలకు, గర్భిణులకు పోషకాహారం సక్రమంగా అందించకపోవడం వంటి పనులకు చెక్ పెట్టొచ్చు.

ముగిసిన శిక్షణ

ఇప్పటికే స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా కామన్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్‌తో కోరుకొండ, రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో కార్యకర్తలకు శిక్షణ పూర్తిచేశారు. వారం రోజుల పాటు ఆయా మండలాల్లో, సెక్టార్ల పరిధిలో వీటిపై శిక్షణ ముగించారు. మొదట గృహ ఆధారిత సర్వే చేపట్టేలా నిర్ణయం తీసుకుని ఇంటింటా సర్వే మొదలుపెట్టారు. 512 కేంద్రాల పరిధిలో అన్నిచోట్లా ఈ సర్వేను పూర్తిచేసేలా ఐసీడీఎస్ అధికారులు కార్యాచరణ ప్రణాళికను సిద్ధంచేశారు. ఈ నెల 6వ తేదీలోగా గృహాధారిత సర్వే పూర్తి చేయాల్సి ఉంది.

ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దేలా సాంకేతికతను పెంచాం. కార్యకర్తల్లో జవాబుదారీతనం పెరగనుంది. కొత్తగా ఇచ్చిన స్మార్ట్‌ఫోన్‌ల వల్ల సమాచారం త్వరితగతిన తెలుసుకునేందుకు వీలవుతుంది. సమస్యలను వెంటనే పరిష్కరించడంతోపాటు ఇబ్బందులను అధిగమించేందుకు దోహదపడతాయి. గృహాధారిత సర్వేలో కార్యకర్తలంతా పనిచేస్తున్నారు. మరోసారి కార్యకర్తలకు శిక్షణ అందిస్తాం.

–యాళ్లబండి సుశీలకుమారి, సీడీపీవో, ఐసీడీఎస్ ప్రాజెక్టు, రాజానగరం

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ నగర అధ్యక్షుడిగా రమేష్

దానవాయిపేట: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ నగర అధ్యక్షుడిగా వైద్యుడు తిర్నాతి రమేష్ ఎన్నికైనట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సుధాకరరాజు ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం రాజమహేంద్రవరంలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులను సత్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గన్ని భాస్కరరావు, నగర వైద్యులు పలువురు పాల్గొన్నారన్నారు.

ఉద్యోగమేళాకు ఏర్పాట్లు పూర్తి

రాజానగరం, న్యూస్‌టుడే: శుక్రవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు మెగా ఉద్యోగ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలునాయుడు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందుకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. కౌశల్ గోదావరి - ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక మెగా ఉద్యోగ మేళాను ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. జెన్‌పాక్ట్, కాన్సెన్‌ట్రిక్స్, మణిపాల్ గ్లోబల్ అకాడమీ ఆఫ్ ఐటీ, మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టీసీఎస్, హెచ్‌జీఎస్, హెచ్‌సీఎల్, పరదేశి సొల్యూషన్స్ వంటి 40 ప్రముఖ కంపెనీలు దీనిలో పాల్గొంటాయన్నారు. సుమారు 4,160 మందికి ఉద్యోగావకాశాలు ఉన్నాయని 10వ తరగతి నుంచి పీజీ చేసిన ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన అభ్యర్థులు దీనికి అర్హులన్నారు. 5వ తేదీ ఉదయం 8.00 గంటల నుంచే రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందని, అర్హులైన ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో వచ్చి పేర్లు నమోదు చేయించుకుని ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.



సిద్ధమైన రిజిస్ట్రేషన్ కౌంటర్లు

సద్వినియోగం చేసుకోవాలి

రాజానగరం గ్రామీణం: శుక్రవారం నన్నయ విశ్వవిద్యాలయంలో ఉదయం 9 గంటలకు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ మేళా జరుగుతున్నట్లు రాజానగరం తెదేపా నేత రాపాక మోషే తెలిపారు. ఈ ఉద్యోగ మేళాను శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ పాల్గొంటారన్నారు. 18 నుంచి 50 సంవత్సరాల లోపున్న ఎస్సీ, ఎస్టీలకు చెందిన, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ పూర్తయిన వారు వివిధ సంస్థలు నిర్వహిస్తున్న ఈ మేళాను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలన్నారు.



చెత్తను ఊడుస్తున్న ఉపకులపతి తదితరలు

సమాజ వికాసానికి కృషిచేయాలి

రాజానగరం, న్యూస్‌టుడే: ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న అన్ని కళాశాలల విద్యార్థులు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల్లో పాల్గొని గ్రామాభివృద్ధికి, గ్రామ వికాసానికి పాటుపడాలని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం. ముత్యాలు నాయుడు పిలుపునిచ్చారు. గురువారం విశ్వవిద్యాలయంలోని జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. విశ్వవిద్యాలయ అధికారులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి రోడ్లు ఊడ్చారు. ఈ సందర్భంగా ముత్యాలు నాయుడు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని దానిలో భాగంగానే జన్మభూమి - మాఊరు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయానికి చెందిన అన్ని కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనాలన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ కార్యక్రమాన్ని ఇప్పటికే విశ్వవిద్యాలయం తరఫున విజయవంతం చేశామని ఇప్పుడు జన్మభూమి కార్యక్రమాల్లో కూడా పాల్గొని గ్రామీణ ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, రెడ్ క్రాస్ వలంటీర్లు దీనిలో చురుకైన పాత్ర పోషించాలన్నారు.

తుని

చలనచిత్రాలు తుని: **వీరాజు** - ఒక్క క్షణం, **శ్రీనివాసా** - ఎంసీఏ, పాయకరావుపేట: **గౌతమ్** - 2 కంట్రీస్, **సాయిమహల్** - హలో, **సూర్యమహల్** - ఒక్క క్షణం, **ఎస్వీసీ శ్రీలక్ష్మి** - ఎంసీఏ, కాకరాపల్లి: **శ్రీలక్ష్మి** - హలో.

భక్తిశ్రద్ధలతో రుద్రహోమం

తుని, న్యూస్‌టుడే : పట్టణంలోని కొట్టాం సెంటర్ వద్ద ఉన్న శ్రీతాండవ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణ మందిరంలో గురువారం రుద్రహోమం సంప్రదాయబద్ధంగా వేదపండితులు నిర్వహించారు. ధర్మకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు ఆచరించారు.



శివరామకృష్ణన్‌కు వినతి పత్రాన్నిస్తున్న ఉపాధ్యాయులు

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి

తొండంగి, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని మండలంలోని పలువురు ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. మండలంలోని దానవాయిపేట పంచాయతీ పరిధి గ్రామాల్లో పనిచేస్తున్న 25 మంది ఉపాధ్యాయులు యూటీఎఫ్ డైరెక్టరు టి.సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి శివబాబు ఆధ్వర్యంలో గురువారం అయిదో విడత జన్మభూమి సదస్సులో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని పాలకుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

భూసారం.. పంటకు ఆధారం

- నియోజకవర్గంలో 3,800 మట్టి నమూనాల సేకరణ
- ఫిబ్రవరి నాటికి భూసార పరీక్ష పత్రాల పంపిణీకి చర్యలు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

పంటకు భూసారమే ఆధారం. భూసారాన్ని తెలుసుకోవడం ద్వారా వివిధ రకాల ఎరువులు ఏ మోతాదులో వాడాలో అవగాహనకు రావచ్చు. దాంతో రైతులకు ఆర్థిక భారం తగ్గడంతోపాటు మెరుగైన ఉత్పత్తులు సాధించేందుకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో వ్యవసాయాధికారులు ప్రతి రైతు పొలంలో మట్టి నమూనాలు సేకరించి ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి, సంబంధిత వివరాల పత్రాన్ని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టారు.

3,800 నమూనాల సేకరణ

నియోజకవర్గ పరిధిలో ఉన్న మూడు మండలాల్లో సుమారు 3,800 మట్టి నమూనాలను సేకరించేందుకు వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టారు. తుని మండలంలో 1,130, తొండంగి మండలంలో 1,570, కోటనందూరు మండల పరిధిలో 1,100 నమూనాలు సేకరించేందుకు సన్నాహాలు చేశారు. దానికోసం ఉన్నతాధికారులు ఆయా మండలాల్లో విధులు నిర్వహిస్తున్న ఏఈవోలు, ఎంపీహెచ్ఈవోలకు బాధ్యతలు అప్పగించారు. నిబంధనల ప్రకారం రైతు పొలంలో మట్టి నమూనాలను సేకరించి వ్యవసాయశాఖ కార్యాలయ సమీపంలో ఉన్న భూసార పరీక్ష కేంద్రానికి తరలించనున్నారు. ఈనెల చివరి నాటికి సేకరణ ప్రకియ పూర్తిచేయనున్నారు.



రైతులకు అందించనున్న భూసార పరీక్ష వివరాల పత్రం

నిర్వహించే పరీక్షలు ఇవీ..

రైతు పొలంలో సేకరించిన మట్టిని భూసార పరీక్ష కేంద్రంలో విశ్లేషణ చేస్తారు. ప్రధానంగా మట్టిలోని సూక్ష్మ, స్థూల పోషకాలైన నత్రజని, బాస్వరం, పొటాషియం, జింక్, మెగ్నీషియం, జిప్సం తదితర మోతాదులను పరీక్షించి ఆ వివరాలతో కూడిన పత్రాన్ని రైతులకు అందించనున్నారు. ఈ పత్రం ఆధారంగా ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వినియోగించాలో తెలియజేస్తారు. కానీ.. ప్రస్తుతం రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలనే లక్ష్యంతో ఉన్న వ్యవసాయశాఖ అధికారులు భూమిలోని సూక్ష్మ, స్థూల పోషకాల లోపాలను సవరించేందుకు సేంద్రియ ఎరువులను ఏ విధంగా వినియోగించాలో సూచించనున్నారు. పంట భూమిలో జింక్, జిప్సం లోపం ఉంటే ఆయా రైతులకు వాటిని ఉచితంగా అందించేందుకు కార్యాచరణ చేస్తున్నారు.



భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలను సేకరిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

ఈ విధానం రైతుకు మేలు చేస్తుంది



భూసార పరీక్షలను ఆధారంగా చేసుకుని ఎరువులు వినియోగించడం ద్వారా గతంలో కంటే మెరుగైన ఉత్పత్తులు సాధించగలుగుతున్నాం. ఈ వివరాలు తెలియనప్పుడు ఎరువులను అధికంగా వేయడం ద్వారా ఖర్చు తప్ప పంటకు ఏ విధంగానూ ఉపయోగపడేది కాదు. భూసార పత్రాలు ఆధారంగా ఎరువులు వేయడంతో పెట్టుబడులు తగ్గాయి.

- చిన్నా, రైతు, సుభద్రయ్యమ్మపేట, తుని మండలం

మార్పు వచ్చింది



గతంలో భూసార పరీక్షలు నిర్వహించి సంబంధిత పత్రాలు ఇచ్చినా, వాటిని పక్కన పెట్టేవారు. ప్రస్తుతం వాటి ఆధారంగా ఎరువులు వేయడంతో వచ్చిన మార్పును గమనించారు. దాంతో రైతులు భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగుచేసే క్రమంలో పడ్డారు. ప్రస్తుతం వ్యవసాయశాఖ ద్వారా ఉచితంగా చేపడుతున్న భూసార పరీక్షలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నాం.

- అరుణ్‌కుమార్, తుని, తొండంగి మండల వ్యవసాయాధికారి



వల్లూరులో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

స్వచ్ఛభారత్ సాధనే లక్ష్యం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే : స్వచ్ఛభారత్ సాధనే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని, అందుకు అనుగుణంగా గ్రామాలను తీర్చిదిద్దాలని వల్లూరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూర్తి సూచించారు. మండలంలోని వల్లూరు, వి.కొత్తూరు, డి.పోలవరం, కేవో మల్లవరం, తేటగుంట తదితర గ్రామాల్లో గురువారం పాఠశాల విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమంపై ప్రజలను చైతన్యం చేసేందుకు ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కంటి సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

తుని పట్టణం, న్యూస్‌టుడే : కంటి సమస్యలపై చిన్నాపెద్దా నిర్లక్ష్యం చేయకూడదని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యురాలు యోగీశ్వరి సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు గురువారం ఆమె కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లజోళ్లను అందించారు. అనంతరం మాట్లాడుతూ గతేడాది జూన్ నుంచి ఇప్పటివరకూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సుమారు 3,800 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి వారిలో 109 మందికి కళ్లజోళ్లు ఇచ్చామన్నారు. మెల్లకన్ను ఉన్న ఇద్దరు విద్యార్థులను గుర్తించి వారికి శస్త్రచికిత్స చేయించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానోపాధ్యాయిని నూకరత్నం, ఉపాధ్యాయులు ఆంజనేయప్రసాద్, కోరుకొండ సత్యనారాయణ, కిషోర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

తొండంగిలో చంద్రన్న కిట్ల పంపిణీ

తొండంగి, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన తొండంగిలో చంద్రన్న సంక్రాంతి కిట్లు తెదేపా నాయకులు పక్కుర్తి నూకరాజు, దూలం బుజ్జి, పెదిరెడ్ల సత్యనారాయణ, మాకినీడి సురేష్ లబ్ధిదారులకు అందజేశారు. మురాలశెట్టి వెంకటేశ్వరరావు, వంశీకృష్ణ, ముత్యాల శ్రీను పాల్గొన్నారు.

తుని గ్రామీణం: మండలంలోని డి.పోలవరం గ్రామంలోని లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను గ్రామ సర్పంచి పెనుపోతుల సింహాచలం గురువారం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పండుగ పూట ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిండి వంటలకు సంబంధించిన సరకులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నూకరాజు, నానాజీ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



పాతకొట్టాం ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న చిన్నారులు

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌పై విద్యార్థులకు పోటీలు

కోటనందూరు, న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను ప్రతిబింబించేలా ఈ పోటీలు జరిగాయి. మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయం, గిరిజన ఆశ్రమ పాఠశాలలోపాటు 21 ప్రాథమిక,4 ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను ఎంఈవో శ్రీనివాస్, సముదాయ ఛైర్మన్లు రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ పర్యవేక్షించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు నిలుపుదల కోరుతూ దీక్ష

కోటనందూరు, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణకోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ మాల మహానాడు నాయకులు రిలే నిరహార దీక్ష చేపట్టారు. మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం కోటనందూరు బస్టాండ్ సమీపంలో ఒక రోజు రిలే నిరహార దీక్ష చేశారు. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ భాజపా పట్ల దళితులు ఎక్కువ శాతం మొగ్గుచూపని కారణంగా వారిలో చిచ్చురేపేందుకే వర్గీకరణ ప్రక్రియ చేపట్టిందన్నారు. వాస్తవ పరిస్థితులు గ్రహించి మొండి వైఖరిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షలో జడ్పీటీసీ మాజీ సభ్యురాలు పెదపాటి అమ్మాజీ, మాజీ సర్పంచి బోడపాటి సత్యనారాయణ, దళిత నాయకులు మోరా దేవదానం, రాందాసు, గంటా జోగిరాజు, వీరబాబు, గంగాధర్, రామారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కోటనందూరులో దీక్ష నిర్వహిస్తున్న నాయకులు



కోదాడ : గ్రామం నుంచి గొర్సపాలెం వెళ్లే రహదారి గోతులమయంగా ఉంది. దాంతో వాహన చోదకులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ శాఖ అధికారులు స్పందించి గోతులు పూడ్చాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చోడిపల్లిపేట : గ్రామంలో వీధి దీపాలు లేక చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. వీధి దీపాలు వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కొత్తపాకలు : బీచ్ రహదారిలో అడ్డంగా సరుగుడు కలప వేసి లారీల్లో లోడింగ్ చేస్తున్నారు. దాంతో రహదారిలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని చోదకులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, తొండంగి

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

రౌతులపూడి : మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో రైతులకు సిమ్‌ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. పథక నిర్వాహకురాలు లత సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే లాభాలను వివరించారు. గ్రామంలో ఇప్పటికే ఉద్యానశాఖతో కలిసి ఎరువులు అందించామన్నారు. ఈ విధానంలో ఉత్పత్తులకు ఎక్కువ ధర లభించడం ద్వారా రైతులకు లాభం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో బత్తిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరంలో పరీక్షలకు నమోదు

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని వీరవరపుపేటలో వాయిస్ ఫర్ ది రైట్ కామన్ మేన్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించే మెగా ఉచిత వైద్య శిబిరంలో పరీక్ష చేయించుకోవడానికి ముందుగానే పేర్లు నమోదు చేయించుకోవాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపాటి శివదత్, ఉపాధ్యక్షురాలు కాంతం కోరారు.

ప్రతి కుటుంబానికి పది వేల ఆదాయం లక్ష్యం

అంతటా జన్మభూమి సభలు ▶ ప్రజల వినతులు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రతి కుటుంబానికి రూ.10 వేల ఆదాయం సమకూర్చేలా ప్రభుత్వం ప్రణాళిక చేస్తోందని తాండవ షుగర్సు ఛైర్మన్ సుర్ల లోవరాజు తెలిపారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వి.కొత్తూరులో గ్రామసభ నిర్వహించారు. ముందుగా సీఎం చంద్రబాబు ప్రసంగ సారాంశాన్ని చదివి వినిపించారు. అనంతరం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. జన్మభూమి కార్యక్రమం రాష్ట్ర పరిశీలనాధికారి సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం అధికారులను



కృష్ణాపురం సదస్సులో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుబ్బారావు

నియమించిందన్నారు. కార్యక్రమం మధ్యలో చిన్నారులు చేసిన నృత్యాలు అధికారులను, ప్రజలను ఆకట్టుకున్నాయి. హంసవరంలో నిర్వహించిన సదస్సులో జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు శేష గిరిరావు మాట్లాడుతూ జన్మభూమిలో చేసిన దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులకు ప్రభుత్వ పథకాలను అందజేస్తామని తెలిపారు. సర్పంచి వరలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు కిల్లి శ్రీను, గంపల కృష్ణ, ఎం.ఉదయ భాస్కర్, ఎంపీడీవో భీమేశ్వర్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో సదస్సులు

తొండంగి: ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణన్ తెలిపారు. ఏవీ నగరం, పెరుమాళ్లపురం, దానవాయి పేట, కృష్ణాపురం గ్రామాల్లో ఇన్‌ఛార్జి ఎంపీడీవో భీమేశ్వర్, తహసీల్దారు అప్పారావు, కార్యదర్శులు బుచ్చిరాజు, మూర్తి, కుమార్, ఆధ్వర్యంలో గురువారం సదస్సులు జరిగాయి. ప్రత్యేకాధికారులు అబ్రహం, ఎన్.సుబ్బారావు హాజరయ్యారు. పలువురు వృద్ధులు తమకు పింఛను రావడం లేదంటూ అధికారులకు విన్నవించారు. కొత్తగా వచ్చిన పింఛన్లు, రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, చంద్రన్న కిట్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి. వైద్యాధికారులు రవికుమార్, నాగభూషణం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, శ్యాంకుమార్, రెడ్డి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు, అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో వివిధ రకాల పోషకాహార ప్రదర్శన, వ్యవసాయాధికారి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాయితీపై రైతులకు అందిస్తున్న పరికరాలు, తదితరాలను ఏర్పాటు చేశారు. నాయకులు యడ్ల బేతాళుడు, కాలిబోయిన చంద్రరావు, చవల రాజేంద్ర, యనమల వెంకటరమణ, చొక్కా హరిబాబు, కోడ వెంకటరమణ, పేకేటి హరికృష్ణ, మాకినీడి రాంబాబు, చందు, యన్నా మురళి తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరు : పారదర్శక పాలనతో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ఎంపీపీ గాడి రాజబాబు అన్నారు. గురువారం మండలంలోని కేవోఅగ్రహారం, జగన్నాథపురం గ్రామాల్లోని జన్మభూమి-మాఊరు గ్రామ సభలు జరిగాయి. కేవోఅగ్రహారం గ్రామసభలో రాజబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరిగేందుకు సాంకేతికత జోడిస్తుందన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. విద్య, ఆరోగ్య, పశుసంవర్ధక శాఖలు ఏర్పాటు చేసిన శిబిరాలను పరిశీలించారు.

జగన్నాథపురంలో నిరసన : జగన్నాథపురంలో సర్పంచి ఎర్రా జోగిరత్నం అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో పథకాల అమలుపై వివక్ష చూపుతున్నారంటూ పలువురు నిరసనలు వ్యక్తం చేశారు. సొసైటీ అధ్యక్షుడు గొర్లి రామచంద్రరావు, మాజీ ఎంపీపీ గొర్లి అచ్చియ్యనాయుడు అర్హులైన వారికి పింఛన్లు అందించడంలో తీవ్ర వివక్ష చూపుతున్నారని అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు. దీనిపై ఇరు వర్గాల మధ్య వాదనలు జరుగుతుండగా ఎస్సై ఇరువర్గాలను శాంతింపచేయడంతో ఎంపీడీవో మధుసూదన్ సమావేశాన్ని కొనసాగించారు. కార్యక్రమాల్లో యలమంచిలి దేవుళ్లు, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసీల్దారు వరప్రసాద్, ఏవో వాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జన వద్దు..

తుని పట్టణం: బహిరంగ మల విసర్జన చేయవద్దని విద్యార్థులు గళమెత్తారు. పట్టణంలోని రాజాప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెయిన్‌రోడ్డు, గొల్లప్పారావు సెంటర్, జీఎన్‌టీ రోడ్డు, ప్రకాశం రోడ్డు మీదుగా గురువారం సాయంత్రం జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా ప్రదర్శన నిర్వహించి నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సీహెచ్‌వీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, మోహన్ గాంధీ, క్రిస్టఫర్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

★ రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చెంబు శవయాత్ర పేరిట ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్యం చేశారు. బహిరంగ మల, మూత్ర విసర్జన సిగ్గుచేటు... మరుగుదొడ్డి నిర్మాణం ఆరోగ్యానికి సోపానం... నా ఆరోగ్యం నాహక్కు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మణ్, ఎన్ఎస్ఎస్ అధికారి సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

★ బ్యాంకు కాలనీలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు, అధ్యాపక బృందం కూడా ఆ ప్రాంతంలో ప్రదర్శన నిర్వహించారు. ప్రజలు అవగాహనతో మెలిగి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నూకరాజు, అధ్యాపకులు పొన్నాడ శ్రీనివాస్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

తుని పట్టణం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ యనమల కృష్ణుడు అన్నారు. పట్టణంలోని గాంధీ సత్రంలో 11, 12, 13 వార్డులకు జరిగిన జన్మభూమి-మాఊరు వార్డు సభలో ఆయన గురువారం ఉదయం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై వివరించారు. పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. మధ్యాహ్నం సమితి ఆఫీసు వీధిలో 16, 26, 27 వార్డులకు సభ నిర్వహించారు. తెదేపా జిల్లా యువత ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణన్, పురపాలక ఛైర్మన్ యినుగంటి తదితరులు మాట్లాడుతూ అన్నివార్డుల్లో సమస్యలు తీర్చి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. కమిషనర్ వెంకట్రావు, డీటీ షరీఫ్, సీడీపీవో అమ్మాజీ, కౌన్సిలర్లు షేక్‌ఖాదర్ వలీ, కుక్కడపు బాలాజీ, ఆడారి పద్మావతి, మళ్ల గణేష్, జల్లు వాసు, కలిదిండి సత్యనారాయణరాజు, జన్మభూమి కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిని అందిస్తున్న యనమల కృష్ణుడు, యినుగంటి తదితరులు

నేడు వార్డు సభలు

తుని : శుక్రవారం ఉదయం 14, 15 వార్డులకు ఉర్దూ పాఠశాల వద్ద, మధ్యాహ్నం 17, 18, 24 వార్డులకు గైరమ్మ గుడి వీధిలో వార్డు సభలు నిర్వహిస్తున్నామని పురపాలక కమిషనర్ ఎ.వెంకట్రావు తెలిపారు.

బహిరంగ మలవిసర్జన రహితం దిశగా..

కోటనందూరు, న్యూస్‌టుడే : అన్ని గ్రామాలను బహిరంగ మల విసర్జన రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలని, అందుకు విద్యార్థి లోకం కదిలిరావాలని ఎంపీడీవో ఎస్.మధుసూదన్ అన్నారు. విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ ఆదేశాల మేరకు గురువారం కోటనందూరులో మదర్ విద్యాసంస్థల విద్యార్థులతో ఎంఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ర్యాలీలో అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వండి

కోటనందూరు, న్యూస్‌టుడే : పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడంతోపాటు విద్యార్థుల హాజరు నిలకడ సాధించేందుకు పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు సహకారం అందించాలని ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు కోరారు. సంగవాక, ఆశ్రమ పాఠశాలలో గురువారం యాజమాన్య కమిటీ ఛైర్మన్ శ్రీను అధ్యక్షతన సమావేశం జరిగింది. పాఠశాల అభివృద్ధితోపాటు ప్రభుత్వం పాఠశాలకు అందిస్తున్న సౌకర్యాల అమలుపై చర్చించారు. ఉపాధ్యాయులు నూకరాజు, మధులత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.